ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
21-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 50 పేజీలు: 16 వెల: 6.50

సంతోషకరమైన దేశాలలో భారత్‌కు 126వ స్థానం
కల్తీ మద్యం సేవించి నలుగురి మృతి
5లో

# అన్ని ప్రాంతాల్లో గట్టి నిఘా

## కోడ్ కారణంగా కొత్త ప్రాజెక్టులు, వాగ్దానాలు, శంకుస్థాపనలపై నిషేధం
## టీజర్లలో ఎన్నికల గుర్తు ప్రచారానికి ఓకే, అనుమతి తప్పనిసరి
## 46 మంది గ్రామ వలంటీర్లు, ఒప్పంద ఉద్యోగుల తొలగింపు
## రాష్ట్రమంతా 144 సెక్షన్ అమలు: సిఇఒ ముఖేష్ కుమార్ మీనా




బుధవారం అధికారులతో జరిపిన సమావేశంలో సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,మార్చి20, ప్రభాతవార్త:** ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా చేసే ఎటువంటి రాజకీయ ప్రచారాన్ని అనుమతించ కూడదని అన్ని జిల్లాల ఎలక్షన్ ఆఫీసర్లను ఎపి ఇసి సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి మద్యం,ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల అక్రమ రవాణాపై చెక్‌పోస్టులు ఉన్న చోట వెబ్ క్యాస్టింగ్ ద్వారా పటిష్ట నిఘా పెట్టాలని సూచించారు. ఉద్యోగులు, ఓటర్లుకు బహుమతులు పంచకుండా నియంత్రించాలన్నారు. గ్రామ వాలంటీర్లు ఎన్నికల ప్రచారం, ఓటరు ప్రభావితం అంశాల్లో పాల్గొనకూడదని స్పష్టం చేసారు. ప్రధాన మంత్రి భద్రతాంశం మా పరిధిలోని కాదు,కేంద్ర హోంశాఖకు ఈ విషయమై వచ్చిన ఫిర్యాదు పంపామన్నారు. పవన్ కల్యాణ్ సినిమా టీజరులో ఎన్నికల ప్రచారం చేసుకోవచ్చు నన్నారు. అయితే ఈ అంశంలో ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ లేకుండా టీజర్లులు, సినిమాల్లో ప్రచారంపై చర్య లుంటాయని స్పష్టం చేసారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన క్రమంలో బుధవారం ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా కీలక సమీక్షను అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులతో సమీక్షించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డిలతో కలిసి ఆయన కీలకంగా సైబర్ సెక్యూటిరిటీ, ఐటి,స్వీప్, శాంతి భద్రతలు, సెక్యూరిటి, కమ్యూనికేషన్ ప్లాన్, కంప్లెయింట్ రిడ్రసల్, ఓటరు హెల్ప్‌లైన్, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఏదైనా రాజకీయ పార్టీకి లేదా అభ్యర్థికి అనుకూల రీతిలో ఎన్నికల ప్రచారం చేసినా, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల నుంచి ప్రయోజనం, బహుమతి పొందటం ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించటమే నన్నారు. అటువంటి ఉద్యోగులపై ఐపీసీ సెక్షన్ 171,123,129 ప్రజాప్రాతినిధ్యం చట్టంలోని 134,134ఏ సెక్షన్ల కింద చట్టపరమైన చర్యలతో పాటు సర్వీసు నియామావళిని అనుసరించి క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నం >>2

# జగన్ ప్రభుత్వం ప్రజల నమ్మకం కోల్పోయింది..
## - మాజీ సీఎం చంద్రబాబు



## వైఎస్సార్సీ కుట్రలను అడ్డుకోండి
## ఏప్రిల్ 15 దాకా ఓటర్ల నమోదు

**అమరావతి, మార్చి 20, ప్రభాతవార్త:** సిఎం జగన్‌కు తన అయిదేళ్ల పాలనపై నమ్మకం లేదని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో ప్రజల నమ్మకం, మద్దతు కోల్పోయిన జగన్ రానున్న ఎన్నికల్లో అక్రమాలను చివరి అస్త్రంగా ఎంచుకున్నారని అన్నారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైఎస్సార్సీని ఇంటికి పంపించేందుకు ఇపుడు రాష్ట్ర పౌరులు బాధ్యత తీసుకుని ముందడుగు వేయాలని కోరారు.. ఎన్నికల నిబంధనలు సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. డబ్బు పంపిణీ, ఓటర్లను ప్రలోభ పెట్టటం, ప్రభుత్వ ఉద్యోగులతో నిబంధనలకు విరుద్ధంగా ఉల్లంఘనలపై సి-విజిల్ అనే యాప్ ద్వారా ప్రజలే నేరుగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ప్రజలు తమ దృష్టికి వచ్చిన ప్రతి తప్పును సి-విజిల్ యాప్ ద్వారా అత్యంత సులభంగా ఇసి దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు.. తద్వారా ప్రజలుకూడా పారదర్శక, ఎన్నికల నిర్వహణకు తమవంతుగా కృషిచేసినట్టు అవుతుందని అన్నారు.పౌరులు నేరుగా సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే ఇసి వెంటనే తగు >>2



# వడివడిగా నీటి ప్రాజెక్టులు..

## పోలవరం హెడ్‌వర్క్‌ల పురోగతి 70 శాతం
## సంగం బ్యారేజ్, నెల్లూరు బ్యారేజ్‌లు ప్రారంభం
## కావలి కాలువ, కనుపూర్ కెనాల్ కింద 2.85 లక్షల ఎకరాలు, పెన్నా డెల్టా కింద ఆయకట్టు స్థిరీకరణ: సిఎం జగన్

**విజయవాడ, మార్చి20,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జలవనరుల రంగంలో గత అయిదేళ్లలో అద్భుత విజయా లను ప్రభుత్వం సాధించిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.గత ప్రభుత్వం పట్టించుకోని అనేక సాగునీటి ప్రాజెక్టులను వ్యవసాయ రంగానికి అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. రాయలసీమ కరువు నివారణలో భాగంగా సేద్యపు,మంచినీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపట్టిన పథకాలు, పూర్తిగా ప్రజలకు అంకితమిచ్చిన ప్రాజెక్టులు తదితర అంశాలను ప్రజలకు వివరించాలని సిఎం జగన్ పార్టీ శ్రేణులను ఆదేశించారు.వైకాంగ్రెస్ పార్టీలో కీలక నేతలు, అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులతోను సిఎం జగన్ చర్చలు జరిపారు.ఆయా నియోజకవర్గాల్లో పార్టీ ప్రచార విధానం తదితర అంశాలపై ఆయన వారికి సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం ప్రాధాన్యతా రంగాల్లో చేసిన కృషిని ప్రాంతాల వారిగా అమలులోకి తెచ్చిన ప్రాజెక్టుల గురించి వివరించాలన్నారు. ప్రాధాన్య ప్రాజెక్టులన్నింటిని సకాలంలో పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రభుత్వం కీలక అడుగులు వేసిందన్నారు. వాటిని పూర్తి చేసే దిశలో అంకిత భావంతో కృషిచేసిందన్నారు.

ఉత్తరాంధ్ర సృజల స్రవంతి ప్రాజెక్టు, తారక రామ తీర్దసాగర్, వంశధార, నాగావళి లింక్, హీరమండలం రిజర్వాయర్, గొట్టా ఎల్ఐఎస్, తోటపల్లి రిజర్వాయర్, మహేంద్ర తన ఆఫ్‌షోర్ రిజర్వాయర్, తాండవ ఎల్ఐఎస్, రాయల సీమ కరువు నివారణ పథకాలకు సంబంధించిన పనులన్ని పురోగతిలో ఉన్నాయన్నారు. అత్యవసర ప్రాజెక్టులను చరిత్ర సృష్టించే రీతిలో అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఆంధ్రుల జీవనాడైన పోలవరం జాతీయ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు మన ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నిర్మాణ కార్యకలపాలను వేగవంతం చేయడంతో పాటుగా ప్రాజెక్టుకు సవరించిన సవరించిన వ్యయ అంచనాలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు.మే 2019లో 42 శాతం ఉన్న హెడ్‌వర్క్‌ల పురోగతి ఇప్పుడు 70శాతంగా ఉందన్నారు. గోదావరి నది చరిత్రలో తొలిసారిగా రేడియల్ గేట్లను సక్రమంగా ఏర్పాటు చేసి స్పిల్‌వే ద్వారా వరద నీటిని మళ్లించడం జరిగిందన్నారు. డయాఫ్రమ్ వాల్ విషయంలో గత ప్రభుత్వ తప్పిదాలను గుర్తించి,శాస్త్రీయంగా సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో పూర్తి చేసే కృషి జరుగుతుందన్నారు. రెండవ అవుకు టన్నెల్‌ను ప్రారంభించామన్నారు.అందుబాటులోకి వచ్చిన ఈ ప్రాజెక్టు ద్వారా 10వేల క్యూసెక్కుల నీటిని గండికోట రిజర్వాయర్‌కు తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. మూడవ టన్నెల్‌ను రూ.1,079 కోట్లు అంచనా వ్యయంతో నిర్మించడం >>2

# ఏప్రిల్ 27నే పాలిసెట్-2024

## ఎలాంటి మార్పులేదు: సాంకేతిక విద్యా కమిషనర్



**విజయవాడ, మార్చి20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాలిటెక్నికల్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్దేశించిన పరీక్ష ముందు ప్రకటించినట్లుగానే ఏప్రిల్ 27న జరుగుతుందని రాష్ట్ర సాంకేతిక విద్యాకమిషనర్ చదలవాడ నాగరాణి స్పష్టంచేసారు. ఎపి పాలిసెట్-2024లో నిర్వహణ తేదిలో మార్పుఉంటుందనే ప్రచారంలో నిజం లేదన్నారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం నిర్దేశిత వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.ఆమె మీడియా విడుదల చేసిన ప్రకటనలో పాలిటెక్నికల్ కోర్సుల సెమిస్టర్లు ముందే నిర్దేశించిన తేదిల్లో జరుగుతాయన్నారు. పాలిటెక్నిక్ (సి20) 4.5 సెమిష్టరుల సాధారణ పరీక్షలు ఏప్రిల్ 18 నుండి ప్రారంభం >>2




# తొలి విడతకు నామినేషన్లు

## 102 నియోజకవర్గాలలో ఏప్రిల్ 19న పోలింగ్
## విడుదలైన నోటిఫికేషన్




**న్యూఢిల్లీ, మార్చి 20:** సార్వత్రిక ఎన్నికలకు తొలి నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మొదటి విడతలో భాగంగా 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ నియోజకవర్గాలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించేందుకు మార్చి 27 గడువు. 28న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఈనెల 30వ తేదీలోగా ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఏప్రిల్ 19న ఈ నియోజకవర్గాల్లో తొలి విడత పోలింగ్ జరగనుంది. ఎన్నికలు జరగనున్న వాటిలో తమిళనాడులోని 39, రాజస్థాన్‌లోని 12, ఉత్తరప్రదేశ్‌లోని 8, మధ్యప్రదేశ్‌లోని 6, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, అసోంలలోని అయిదేసి, బీహార్‌లోని 4, పశ్చిమబెంగాల్‌లోని 3, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయాల్లో రెండేసి, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్, జమ్మూకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లో ఒక్కో లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. మొత్తం ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడత పూర్తి అయినా మొత్తం ఎన్నికల ప్రక్రియ జూన్ ఆరవ తేదీతోనే ముగుస్తుంది.

# విభిన్న రూపాల్లో ఎన్నికల ప్రచారం

## 27 నుంచి జగన్ బస్సుయాత్ర ఆరంభం
## మొదట ప్రొద్దుటూరు, 28న నంద్యాల, 29న ఎమ్మిగనూరు: మంత్రి పెద్దిరెడ్డి


బుధవారం కర్నూలులో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

**కర్నూలుకలెక్టరేట్,మార్చి20,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూకుడు పెంచింది.సిద్ధం సభలకు ధీటుగా మేమంతా సిద్ధమంటూ ఈనెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయ నుండి బసు స్ యాత్ర ప్రారంభిస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.బుధవారం కర్నూలులో విలేకరుల సమావేశం జిల్లా నాయకులతో, కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రి టూర్ కోఆర్డినేటర్ తలశిల రఘురామ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కర్నూలు,నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఎమ్మె >>2

## లోకేష్ కాన్వాయ్‌ని తనిఖీ చేసిన పోలీసులు

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి నారా లోకేష్ కాన్వాయ్‌ని ఉండవల్లి కరకట్టపై పోలీసులు నిలిపివేసి,తనిఖీలు చేపట్టారు.కరకట్ట మీద ఉన్న తన నివాసగృహం నుంచి ఆయన ఎన్నికల ప్రచారానికి బుధవారం బయలుదేరిన కొద్దిసేపటికే ఈ పరిణామం చోటుచేసుకుంది.ఈ అంశంపై తొలుత లోకేష్ అసహనం వ్యక్తం చేయబోయారు. తాము ఎన్నికల విధుల్లో భాగంగా తనిఖీలు చేస్తున్నామని పోలీసులు లోకేష్ వివరించారు.దాంతో లోకేష్ ఈ విషయంలో తప్పకుండా సహకరిస్తానంటూ,తనిఖీలు చేసుకోమని వారిని అనుమతించారు.

కాన్వాయ్‌లోని కార్లు అన్నింటిని పోలీసులు తనిఖీ చేసారు.ఎన్నికల కోడ్ నిబంధనలకు అనుగుణంగానే లోకేష్ కాన్వాయ్‌లోని కార్లు అన్ని ఉన్నాయని తనిఖీలు అనంతరం పోలీసులు స్పష్టం చేసారు. తాడేపల్లిలోని అపార్ట్‌మెంట్ వాసులతో ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖాముఖి కార్యక్రమానికి నారా లోకేష్ వెళ్తుండగా పోలీసు >>2



బుధవారం న్యూఢిల్లీలో మహాకుంభ్ ఎగ్జిబిషన్‌ను పరిశీలించడానికి వచ్చిన ప్రధాని మోడీ తదితరులు

# అన్ని ప్రాంతాల్లో గట్టి నిఘా

>> దున కొత్త పథకాలు ప్రకటించడానికి వీల్లేద న్నారు. బడ్జెట్ ప్రొవిజన్ ఉన్నప్పటికీ కొత్త ప్రాజెక్టులు, పథకాలు, రాయితీలు, గ్రాంట్లు మంజూరు, వాగ్దానాలు, శంకుస్థాపనలు పూర్తిగా నిషేధమన్నారు.పూర్తయిన పనులకు సంబంధించి నిధుల విడుదలకు ఎటువంటి అడ్డంకి లేదు.వివిధ రకాల పింఛన్లు పంపిణీకి అభ్యంతరం లేదు,వర్క్ ఆర్డరు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రారంభం కాని పనులేవీ ఇప్పుడు చేపట్టకూడదన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రాకముందు ఏవైనా పనులకు టెండర్లు పిలిచి ఉంటే ఆ ప్రక్రియ కొనసాగించవచ్చు. వాటిని ఖరారు చేయ టానికి వీల్లేదన్నారు. ప్రభుత్వ ఆస్తులు, బహిరంగ ప్రదేశాలపై ఉన్న గోడరాతలు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగ్‌లు, బ్యానర్లు, జెండాలు తొలగించాల న్నారు. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రజాప్రతినిధుల ఫోటోలు, ఆడియో,వీడియోలు వంటివి వెంటనే తీసేయాలన్నారు.ప్రైవేటు భవనాల గోడలపై ఉన్న రాతలను సైతం చెరిపేయాలన్నారు. ప్రభుత్వ, వాణిజ్య స్థలాల్లో రాజకీయ ప్రకటనలు, హోర్డింగ్‌లు, పోస్టర్లు,బ్యానర్లను అనుమతించ వద్దన్నారు. సీ-విజిల్ ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్ మెంట్ వ్యవస్థను ఓటర్లు పెద్ద ఎత్తున వినియో గించుకునేలా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలపై ఒత్తిడి పెంచాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే లోపే సిబ్బందికి మరో రెండుసార్లు శిక్షణ ఇవ్వా లన్నారు. రాష్ట్రంలో 144 సెక్షన్ అమలులో ఉందన్నారు.ఇక డీఎస్పీపై పలు ఫిర్యాదు వచ్చాయన్నారు.వీటిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపామన్నారు.అక్కడ నుంచి అనుమతి వస్తేనే డీఎస్పీ నిర్వహిస్తారన్నారు.

# ప్రజల నమ్మకం కోల్పోయింది..

>> చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ కారణంగా వెంటనే ఈ యాప్‌ను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని పిలుపునిచ్చారు.. నిబం ధనల అమలు విషయంలో టెక్నాలజీని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.. అధికార పార్టీ అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ఇప్పటికే టిడిపి, జనసేన పోరాటం కలిసి పోరాటం చేస్తున్నాయని, ఈ పోరాటంలో ప్రజలుకూడా భాగస్వా ములు కావాలన్నదే తన అభిమతమని చంద్రబాబు పేర్కొ న్నారు. ప్రజా భాగస్వామ్యం ఉంటే ఎన్నికల్లో అక్రమాలను మరింత సమర్థవంతంగా అరికట్ట వచ్చని చంద్రబాబు పేర్కొన్నారు.

**యువతకు చంద్రబాబు పిలుపు:**

జగన్‌రెడ్డి రివర్స్ పాలనలతో రాష్ట్రంలో ఎక్కువ నష్టపోయింది యువతే అని అన్నారు.. యువత తమ భవిష్యత్ కోసం సమర్థవంతమైన నాయక త్వాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కూడా కొత్తగా ఓటర్ నమోదు చేసుకునే అవకాశం ఉందని, దీన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకో వచ్చని అన్నారు.. ఆన్‌లైన్ ద్వారా సులభంగా ఓటు హక్కు పొందాలని యువతకు చంద్రబాబు సూచించారు. రాక్షస పాలన అంతంలో ప్రతి ఓటూ.. ప్రతి సీటూ కీలకమని, యువత తమ ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు ఓటు నమోదు చేసుకుని మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. ఈమేరకు బుధవారం చంద్రబాబు ప్రకటన విడుదల చేశారు.

# నీటి ప్రాజెక్టులు..

>> జరిగిందన్నారు. దీని వలన కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లోని 2.06లక్షల ఎకరాలకు సాగునీరు,640 గ్రామాల పరిధిలోని 20లక్షల మందికి మంచినీరు అందుతుందన్నారు.77 చెరువుల అనుసంధాన ప్రాజెక్టును 2023 సెప్టెంబర్‌లో ప్రారంభించామన్నారు.సాగు నీరు అందించడంతో పాటుగా, ఆ చుట్టు పక్కల గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి మంచినీటి స్థిరీకరణ చేసామన్నారు.ఇందువలన స్థానిక కరువు పీడిత ప్రాంతాల్లో కేవలం వర్షాలుపైనే ఆధారపడిన రైతులకు మంచి జరుగుతుందన్నారు.మేకపాటి గౌతమరెడ్డి సంగం బ్యారేజీ, నెల్లూరు బ్యారేజీని 2022 సెప్టెంబరు6న ప్రారంభించుకున్నాం,వీటి వలన కావలి కాలువ,కనుపూరు కాలువ కింద 2.85లక్షల ఎకరాలు, పెన్నార్ డెల్టా వ్యవస్థ కింద రూ.99,525 ఆయకట్టు స్థిరీకరణ జరుగు తుందన్నారు. ప్రకాశం,నెల్లూరు,కడప జిల్లాలలోని 30 కరువు పీడిత,ఫ్లోరైడ్ ప్రభావిత మండలాల్లోని 15.25లక్షల మందికి మంచినీటి సౌకర్యాన్ని అందించడానికి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు అమలు చేయబడుతుందన్నారు. హెచ్‌ఎన్ ఎస్‌ఎస్ రెండవ దశలో భాగంగా కుప్పం బ్రాంచ్ కాల్వను నిర్మాణం చేసామన్నారు.ఇటీవలే ఈ కాల్వను ప్రారంభించామన్నారు.దీని వలన 110 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను నీరు లభ్యమవుతుం దన్నారు. తొమ్మిది జిల్లాలలో మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలలో రూ.10,137 కోట్ల వ్యయంతో 9 మంచినీటి పథకాలు పథకాలు మంజూరు చెయ్యబడ్డాయి. దశాబ్దాల తరబడి దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులు ప్రబలుతున్న ఉద్దానం ప్రాంతంలోని 7 మండలాలల్లోని 807 గ్రామాల సమస్యను పరిష్కరిస్తూ 1.12 టిఎంసిల శుద్ధి చేసిన సురక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టును ప్రారంభించా మన్నారు, గత ప్రభుత్వం సాగు,మంచినీరు పథకాలను నిర్లక్ష్యం చేసిందన్నారు.ఏమీ చేయ కుండానే చంద్రబాబు ప్రజలను వంచించారన్నారు. మనం ఎంతో చేసామన్నారు.వాటిని ప్రజలకు వివరించాలన్నారు.

ప్రజలను తప్పుత్రోవ పట్టించే దిశలో విపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టా లన్నారు.ఈ ఎన్నికల్లో ప్రజలు మన పక్షాన ఉన్నారు. మనం మంచి విజయం సాధిస్తా మన్నారు. మన లక్ష్యాలకనుగుణంగానే మన గెలుపు ఉంటుందన్నారు.మేమంతా సిద్ధం పేరిట తాను ప్రజల్లోకివస్తున్నానన్నారు,వారితో మాట్లాడి, వారు మన నుంచి ఇంకా ఏమి ఆశిస్తున్నారో అవి చేస్తామన్నారు.

## బిజెపితో దినకరన్ పొత్తు: రెండు స్థానాల్లోపోటీ

**చెన్నై,మార్చి 20:** తమిళనాడుకు చెందిన అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం బీజేపీతో పొత్తు పెట్టుకున్నది. లోక్‌సభ ఎన్నికల్లో రెండుస్థానాల నుంచి పోటీ చేయనున్నది. శశికళ మేనల్లుడైన టీటీవీ దినకరన్ ఈ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. 2017లో అన్నాడీఎంకే నుంచి విడిపోయిన ఆయన ఏఎంఎంకే పార్టీని ఏర్పాటు చేశారు.కాగా, బీజేపీ తమ పార్టీకి ఎక్కువ సీట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని దినకరన్ తెలిపారు. అయితే తమ పార్టీకి రెండు సీట్లు చాలాని చెప్పమన్నారు. తమకు సీట్ల సంఖ్య పట్టింపు లేదన్న దినకరన్,ఎన్డీయే గెలుపే ప్రధానమని అన్నారు. కుక్కర్ ఎన్నికల ఎన్నికల గుర్తు కోరామని, ఈసీ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తున్నారా లేదా అన్నది స్పష్టం చేయలేదు. మరోవైపు అన్నాడీ ఎంకేపై దినకరన్ మండి పడ్డారు.కొంతమంది స్వార్థ ప్రయోజనాల వల్ల ఆ పార్టీ రోజురోజుకు బలహీనపడుతోందని విమర్శించారు. ఎడప్పాడికే పళనిస్వామి పై పరోక్షంగా ఆరోపణలు చేశారు.



బుధవారం సిఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన పిఠాపురం జనసేన ఇన్‌ఛార్జ్ మాకినీడి శేషుకుమారి

# వైఎస్సార్సీలోకి పిఠాపురం జనసేన ఇన్‌ఛార్జ్

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త:** జనసేన పార్టీ కీలకనేత మాకినీడి శేషుకుమారి సిఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరారు.2019లో శేషుకుమారి పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా శాసనసభకు పోటీ చేసారు.ఆ ఎన్నికల్లో పరాజితురాలైన మాకినీడు అప్పటి నుంచి జనసేన పిఠాపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా ఉన్నారు.ఇటీవల పిఠాపురం అసెంబ్లీ పరిధిలో చోటు చేసుకున్న పరిణామాలు,సొంత పార్టీ కార్యకర్తలనే చులకన చేసే రీతిలో పవన్ కల్యాణ్ మాట్లాడుతున్నారని,కార్యకర్తల మనోభావాలకు ప్రాధాన్యతను ఇవ్వడంలేదని ఆరోపిస్తూ ఆమె జనసేనకు రాజీనామా చేసారు.బుధవారం ఆమెను తన క్యాంపు కార్యాలయంలో పార్టీ కండువా కప్పి వైఎస్సార్సీపీలో సిఎం జగన్ ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీ ప్రాంతీయ సమన్వయకర్త పి.వి.మిధున్‌రెడ్డి, పిఠాపురం వైఎస్సార్సీపీ అసెంబ్లీ సమన్వయకర్త వంగా గీతా పాల్గొన్నారు.పార్టీలో చేరిన అనంతరం మాకినీడు శేషుకుమారి మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ చంచల మన సత్వం అన్నారు. రాజకీయకుడి లక్షణాలు, సామాజిక అవగాహన లేవన్నారు. ఆయన మాట్లాడుతున్న దాంట్లో అర్థం లేదన్నారు. ఆయన మనోభావాలకు అనుగుణంగా ఇష్టంలేని రీతిలో కాపులు,పార్టీ కార్యకర్తలు ఎలా నడుస్తారన్నారు.తాను ఈ ఎన్నికల్లో వంగా గీతకు అండగా నిలుస్తానన్నారు.ఆయనకు ఒక నిబద్ధత లేదన్నారు.సీఎం జగన్‌తో పవన్ అసలు పోల్చుకోలేరన్నారు. సిఎం జగన్ స్థాయి వేరు, పవన్ చెప్పే సిద్ధాంతాలు మైకులకే పరిమితం అన్నారు.ఆయన కార్యాచరణ మరో విధంగా ఉంటుందన్నారు.

**జనసేనలోకి నన్ను రమ్మని పవన్ పిలవడం ఆయన అవివేకం**

డబ్బులతో రాజకీయం చేయాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని ఎంపీ,పిఠాపురం అసెంబ్లీ వైఎస్సార్సీ అభ్యర్థి వంగా గీత అన్నారు.గత అయిదేళ్లు తాము చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని చూసి ఓట్లేయమని ప్రజలను అడుగుతామని అన్నారు.నేను కాపు కుల మహిళా నేతగా ఉన్నాను, పిఠాపురంలో తనకు మంచి ఇమేజ్ ఉందన్నారు.తనకు బంధువులు, స్నేహితులు పిఠాపురంలో ఎక్కువన్నారు. బడుగు, బలహీన వర్గాల కుటుంబాలతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందన్నారు,చిరంజీవిగారు పిలిచి టిక్కెట్టు ఇస్తే పిఠాపురం ఎంఎల్‌ఏగా పోటీ చేసి గెలిచానన్నారు. ఆ పార్టీ కాంగ్రెస్‌లో విలీనమంద న్నారు.తనను సిఎం జగన్ ఎంపీ చేసారన్నారు. నా రాజకీయ నేపథ్యం, స్థానికత ఇతరంశాలపై పవన్‌కు తగిన అవగాహన లేదన్నారు.ఆయన తనను జనసేనలోకి రమ్మనడం అయన అవివేకం,ఆయన పార్టీలోకి రమ్మనడం బాగుం టుందా అన్నారు.

ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు సరికాదు, సుదీర్ఘకాలం నుంచి రాజకీయాల్లో, ప్రజాసేవలో ఉన్నాను. మాట్లాడే ముందు పవన్ ఆలోచించు కుని మాట్లాడాలన్నారు. సిఎం జగన్‌పై ప్రజలపై నమ్మకం ఉందన్నారు. పవన్ ఆ నమ్మకం ఎదన్నారు.ప్రజలు డబ్బులకు అమ్ముడుపోతారని ఆయన వ్యాఖ్యానించడం చూస్తే ఆయనకు వారి పట్ల ఎంతటి చులకన భావన ఉందో అర్థమవు తుందన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 172590
2nd Prize Rs.7000/- 81050
3rd Prize Rs.3500/-
24284 28398 38318 39209 39478
47376 57855 65721 80496 96327
4th Prize Rs.200/-
0062 1067 2828 2901 6507 7794 8932
9843 9926 9949
5th Prize Rs.100/-
1473 3468 3543 5923 6628 7019 7665
8341 8595 9976
6th Prize Rs.50/-
0180 1672 3068 4966 6162 7564 9187
0262 1756 3368 5187 6280 7580 9258
0478 1879 3673 5439 6607 7582 9311
0516 1906 3701 5516 6623 7753 9397
0518 1934 3966 5534 6627 7787 9538
0582 2221 4076 5545 6631 7856 9707
0790 2376 4256 5604 6653 8087 9746
0811 2380 4417 5816 6655 8187 9760
0815 2462 4422 5833 6962 8215 9777
0993 2489 4534 5880 7024 8719 9861
1284 2522 4612 5898 7132 8859
1377 2730 4634 5929 7136 8887
1507 2742 4646 6069 7389 8977
1614 2749 4804 6100 7463 9028
1645 2975 4917 6130 7556 9099

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 664745
2nd Prize Rs.7000/- 62718
3rd Prize Rs.3500/-
15501 33241 40963 42310 51625
71825 72421 83760 83872 86398
4th Prize Rs.200/-
1119 1499 2944 3686 5508 5734 6046
7800 8550 8836
5th Prize Rs.100/-
0244 0892 1571 4103 4871 6229 7997
8498 8973 9673
6th Prize Rs.50/-
0284 1071 2411 4065 6024 7503 8416
0309 1078 2553 4082 6035 7616 8417
0333 1277 2599 4211 6053 7703 8487
0335 1339 2601 4501 6239 7742 8546
0447 1427 2623 4503 6366 7750 8966
0451 1461 2714 4801 6465 7759 9060
0612 1485 3068 4817 6569 7871 9387
0691 1532 3400 4926 6705 7879 9493
0749 1754 3454 5022 6723 7959 9592
0768 1761 3488 5081 6839 7963 9654
0785 1872 3516 5613 6950 8010
0838 1902 3575 5658 7060 8140
0868 2061 3647 5730 7117 8174
0908 2223 3928 5790 7188 8193
1058 2243 3971 5875 7384 8304

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 195326
2nd Prize Rs.7000/- 68372
3rd Prize Rs.3500/-
06297 23633 31983 33093 35998
39542 41625 45229 72334 91591
4th Prize Rs.200/-
0661 2273 2815 2861 3003 3403 5376
5878 7164 7681
5th Prize Rs.100/-
0800 0947 2022 5064 6018 7749 8790
9067 9543 9631
6th Prize Rs.50/-
0297 1350 2883 4130 6126 7272 9093
0343 1362 2920 4136 6232 7452 9192
0345 1478 2982 4298 6322 7789 9220
0350 1502 2993 4526 6519 7894 9336
0382 1923 3285 4764 6612 8079 9395
0444 2020 3351 4775 6615 8283 9425
0555 2101 3376 4804 6649 8312 9549
0703 2249 3453 5325 6772 8403 9678
0716 2250 3463 5458 6825 8494 9813
0878 2570 3539 5517 6899 8568 9993
0913 2649 3767 5632 6918 8585
0952 2692 3990 5670 6956 8602
1191 2769 4034 5945 7175 8609
1253 2803 4088 5984 7243 8720
1285 2838 4114 6022 7260 8916

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 837812
2nd Prize Rs.7000/- 12175
3rd Prize Rs.3500/-
00267 03064 04117 10592 24433
34495 40182 59583 72422 80389
4th Prize Rs.200/-
4534 5191 6065 6321 6970 7540 7609
7883 8052 9901
5th Prize Rs.100/-
0394 2611 2911 3785 4123 6330 6844
8245 8954 9939
6th Prize Rs.50/-
0106 1654 3011 4671 6220 7322 8346
0190 1763 3055 4719 6278 7368 8487
0523 1973 3148 4732 6292 7391 8816
0615 2027 3171 4739 6467 7407 8818
0678 2043 3310 4861 6567 7569 9239
0679 2215 3342 4883 6745 7624 9515
0720 2293 3554 5245 6800 7719 9566
0725 2342 3706 5295 6823 7776 9577
0771 2358 3934 5348 6861 7810 9593
0913 2402 4090 5533 6910 8065 9632
1017 2575 4206 5587 7032 8076
1024 2649 4296 5601 7061 8081
1218 2742 4383 5672 7166 8096
1278 2910 4400 5691 7193 8303
1547 2941 4417 6112 7220 8316

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 525654
2nd Prize Rs.7000/- 99495
3rd Prize Rs.3500/-
06898 13824 29821 41004 45267
52624 65444 66846 71476 73103
4th Prize Rs.200/-
0697 1736 2214 3204 3271 5656 6931
7150 9747 9885
5th Prize Rs.100/-
1216 1434 2871 3583 3825 4023 5084
7305 9602 9906
6th Prize Rs.50/-
0077 1420 2948 4527 5806 7094 9032
0079 1613 3009 4554 5819 7251 9069
0129 1768 3017 4564 6063 7347 9093
0177 2101 3276 4570 6071 7366 9173
0184 2260 3437 4581 6121 7786 9355
0190 2285 3551 4727 6161 7867 9379
0214 2409 3684 5072 6198 8127 9545
0741 2517 3731 5187 6298 8162 9597
0765 2535 3828 5377 6316 8179 9668
0803 2537 3838 5479 6438 8598 9901
0893 2552 4199 5494 6472 8685
0904 2592 4244 5570 6593 8691
0955 2640 4271 5587 6671 8959
0982 2794 4339 5783 6780 8965
1157 2864 4451 5797 6787 9012

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 417411
2nd Prize Rs.7000/- 99831
3rd Prize Rs.3500/-
05248 11852 54848 60202 70491
71442 78453 87122 97790 99421
4th Prize Rs.200/-
0329 0569 0912 1870 4600 5031 6397
6726 8511 9031
5th Prize Rs.100/-
1066 2149 2270 6494 6757 7019 9555
9595 9692 9808
6th Prize Rs.50/-
0299 1862 3706 4822 6526 8060 9465
0426 1863 3843 5378 6612 8064 9495
0583 2037 3871 5451 6649 8150 9530
0596 2106 4042 5573 6842 8243 9576
0633 2109 4057 5675 6913 8279 9653
0641 2161 4136 5677 6972 8397 9693
0726 2390 4141 5836 7234 8446 9786
0917 2435 4192 5886 7329 8524 9903
1043 2992 4427 6023 7341 8560 9908
1128 3044 4484 6069 7420 8872 9947
1166 3062 4547 6071 7500 8953
1455 3190 4704 6308 7577 8991
1642 3317 4706 6358 7695 9041
1666 3398 4723 6423 7707 9089
1733 3446 4727 6502 8052 9095

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 341114
2nd Prize Rs.7000/- 19193
3rd Prize Rs.3500/-
10339 10420 13872 25098 27456
35999 42817 59633 74278 75216
4th Prize Rs.200/-
0551 1257 2295 3748 3784 3914 4997
7179 8021 8920
5th Prize Rs.100/-
2671 2737 3869 4724 6124 6481 7184
7485 8011 9690
6th Prize Rs.50/-
0167 1782 3086 4474 5659 6939 8843
0268 1790 3223 4506 5843 7097 9099
0342 1836 3392 4658 5857 7190 9273
0537 1896 3407 4667 5892 7384 9526
0734 2159 3562 4682 6000 7395 9582
0973 2217 3609 4777 6014 7398 9740
1171 2235 3727 4935 6209 7614 9804
1190 2315 3803 5007 6295 7624 9871
1200 2341 3847 5301 6609 7679 9888
1217 2345 3948 5306 6626 7802 9924
1432 2555 3994 5318 6764 7963
1464 2633 4218 5391 6783 8344
1617 2636 4251 5426 6881 8367
1654 2835 4333 5632 6896 8392
1695 3085 4407 5644 6921 8637

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 241276
2nd Prize Rs.7000/- 00615
3rd Prize Rs.3500/-
05536 13796 24156 37179 37894
49252 59344 73445 77598 87245
4th Prize Rs.200/-
0087 1879 1906 4061 4522 5517 7053
7054 8079 8772
5th Prize Rs.100/-
1194 1314 2418 2542 2790 6128 6504
7970 8067 8500
6th Prize Rs.50/-
0197 1555 3666 5394 7059 8552 9652
0330 1660 3884 5451 7100 8598 9748
0426 1688 3907 5472 7105 8634 9778
0533 1784 3956 5519 7118 8703 9830
0791 2194 4155 5527 7226 8733 9859
0890 2406 4258 5579 7247 8748 9895
0922 2499 4454 5663 7265 8819 9904
0923 2510 4537 5792 7372 8905 9914
1048 2539 4539 5910 7459 8916 9950
1083 2558 4867 6030 7943 8957 9997
1095 2819 5189 6058 8168 9005
1140 2835 5304 6422 8220 9010
1393 3184 5325 6662 8468 9065
1401 3213 5332 6980 8499 9213
1430 3349 5368 7009 8551 9567

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 744903
2nd Prize Rs.7000/- 34915
3rd Prize Rs.3500/-
01952 14234 18353 34306 36135
37208 53083 59370 63750 86838
4th Prize Rs.200/-
1911 3278 3306 3610 4420 4651 4669
7063 7866 8422
5th Prize Rs.100/-
1683 2590 3146 3625 4698 7040 7406
7543 8953 9467
6th Prize Rs.50/-
0092 1356 3551 5125 6146 7650 8986
0192 1445 3583 5161 6167 7678 9088
0251 1498 3612 5383 6353 7721 9089
0274 1666 3633 5396 6518 8186 9256
0338 2148 3638 5469 6608 8198 9426
0380 2331 3688 5505 6698 8252 9502
0643 2468 3983 5514 6705 8286 9520
1012 2720 4078 5545 6726 8368 9526
1108 2790 4147 5564 6784 8377 9730
1117 2945 4340 5567 6822 8487 9960
1185 2955 4410 5577 6897 8604
1187 2968 4656 5834 6965 8786
1237 2979 4820 5846 7190 8823
1256 3260 5011 5995 7304 8889
1261 3534 5058 6124 7566 8970

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 843857
2nd Prize Rs.7000/- 73866
3rd Prize Rs.3500/-
12912 16481 17553 27306 42889
74600 75318 78667 85230 87170
4th Prize Rs.200/-
2543 2771 3321 4400 5120 5130 6344
6756 7080 9112
5th Prize Rs.100/-
2195 4207 4420 5102 6390 6517 8094
8865 9194 9575
6th Prize Rs.50/-
0035 0991 1931 3130 5312 7093 9332
0039 1000 2240 3235 5427 7169 9361
0085 1053 2454 3288 5647 7171 9454
0110 1069 2482 3414 5670 7177 9477
0128 1123 2486 3958 5701 7404 9597
0421 1182 2550 4015 5733 8001 9598
0496 1280 2553 4016 6313 8056 9743
0511 1376 2615 4045 6401 8242 9752
0536 1462 2629 4230 6499 8437 9877
0540 1591 2670 4459 6858 8560 9901
0619 1633 2740 4471 6881 8914
0703 1750 2782 4479 6929 9042
0733 1763 2919 4645 6985 9113
0771 1816 3065 4884 6991 9229
0820 1832 3100 5152 7008 9315

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:20/03/24

SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 831238
2nd Prize Rs.7000/- 42899
3rd Prize Rs.3500/-
18512 29421 31769 53517 53805
64960 75504 86254 97238 97503
4th Prize Rs.200/-
1119 2489 2974 4415 4787 5691 5850
5944 6540 7533
5th Prize Rs.100/-
0750 3241 3763 7451 8538 8696 8881
9097 9141 9780
6th Prize Rs.50/-
0084 1514 3118 4249 5790 7239 9119
0186 1617 3150 4308 5846 7251 9261
0220 1889 3170 4427 6365 7265 9361
0264 1995 3249 4603 6376 7301 9436
0344 2311 3349 4746 6425 7364 9541
0719 2370 3421 4881 6464 7592 9609
0725 2372 3478 4884 6467 7616 9658
0799 2394 3481 5008 6519 7864 9907
0965 2628 3541 5092 6712 8034 9913
1068 2757 3551 5255 6745 8380 9924
1076 2796 3673 5307 6754 8476
1141 2798 3747 5387 6852 8607
1194 2806 3806 5399 6935 8753
1331 2937 4047 5778 7022 8817
1493 2973 4080 5781 7099 9043

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 139103
2nd Prize Rs.7000/- 74107
3rd Prize Rs.3500/-
17546 28850 39762 41207 52246
63206 63769 74532 85904 96309
4th Prize Rs.200/-
1914 3605 4703 5905 6530 7392 7494
7938 9200 9719
5th Prize Rs.100/-
2974 3858 4750 6266 6610 7748 9071
9739 9957 9998
6th Prize Rs.50/-
0001 1199 3244 4169 6161 7588 8884
0032 1249 3484 4380 6232 7686 8888
0080 1518 3510 4439 6330 7822 9014
0095 1897 3559 4578 6339 7934 9033
0294 1984 3637 4708 6502 8076 9053
0322 2082 3686 4894 6670 8219 9233
0327 2130 3740 4931 6675 8352 9354
0367 2224 3849 5054 6693 8508 9370
0439 2276 3894 5302 6848 8572 9669
0724 2367 3989 5320 6866 8621 9909
0814 2402 4022 5485 6907 8630
0820 2548 4064 5629 6950 8749
0902 2554 4108 5975 7147 8831
0981 2657 4138 6027 7337 8870
1102 2961 4156 6091 7587 8871

# ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ మనదే: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 20:** దేశాభివృద్ధిలో అంకుర సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రధాని మోడీ తెలిపారు. మూడోవిడత అధికారంలోకి వచ్చాక భారత్‌ను ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఢిల్లీలోని భారత మండపంలో 'స్టార్టప్ మహాకుంభ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. '1.25 లక్షల స్టార్టప్‌లు, 110 యూనికార్న్‌లతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించింది. సరైన సమయంలో కచ్చితమైన నిర్ణయాలతో అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు రోడ్‌మ్యాప్ రూపొందించాం.

దేశ యువత స్టార్టప్‌ల ద్వారా వినూత్న ఆలోచనలతో సరికొత్త ఆవిష్కరణలు చేపట్టి పెట్టుబడులను ఆకర్షించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదిగారు. దేశంలో 45 శాతం స్టార్టప్‌లను నడిపిస్తున్నది మహిళలే. మధ్యంతర బడ్జెట్‌లో పరిశోధనలు, ఆవిష్కరణల కోసం రూ. లక్ష కోటి బడ్జెట్ కేటాయించడం స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం' అని ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని రాజకీయాల్లో స్టార్టప్‌లపై లోక్తులు విసిరారు.

'చాలా మంది స్టార్టప్‌లను ప్రారంభించారు. రాజకీయాల్లో ఇవి ఎక్కువ. ప్రతిసారీ కొత్త స్టార్టప్‌లు ప్రారంభించాల్సిందే. కానీ, మీ స్టార్టప్‌లకు రాజకీయాల్లో వాటిని చాలా వ్యత్యాసం ఉంది. మీరు ప్రయోగాత్మకంగా వ్యవహరిస్తారు. ఒక ఆలోచన కార్యరూపం దాల్చకుండా మరో ఇండియాతో ముందుకు సాగుతారు' అని మోడీ పేర్కొన్నారు.

# లోకేష్ కాన్వాయ్‌ని తనిఖీ చేసిన పోలీసులు

>> తనిఖీలు జరిగాయి.పోలీసు తనిఖీల సందర్భంగా టీడీపీ నాయకులు వ్యాఖ్యానిస్తూ నారా లోకేష్ ఎన్నికల కోడ్‌ను అతిక్రమించి వ్యవహరించరన్నారు.కాన్వాయ్‌ని తనిఖీ చేసిన పోలీసులు అదే విషయాన్ని తనిఖీ చేసిన అనంతరం స్పష్టం చేసారన్నారు.మంచి ఉద్దేశంతో పోలీసులు తమ విధులను నిర్వహిస్తే సహకరిస్తామన్నారు. తాడేపల్లి,ఉండవల్లి సెంటరు,కరకట్ట, ప్రకాశం బ్యారేజీ, కనకదుర్గమ్మ వారధిపై ఎన్నికల విధుల్లో భాగంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు.మంత్రులు,కీలక రాజకీయ నేతలు అనేక ఉపేక్ష లేకుండా పోలీసుల తనిఖీలు జరుగుతున్నాయి.అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని వారు తనిఖీ చేస్తున్నారు.

# విభిన్న రూపాల్లో ఎన్నికల ప్రచారం

>> ల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, నియోజకవర్గ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాలల్లో భిన్నమైన రూపాల్లో ప్రచారం చేస్తూ ప్రజలను ఆకట్టుకుంటుందని అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళుతూ ఏ ప్రభుత్వం మేలు చేసిందో జనాలను ఆలోచించే విధంగా చేస్తుందని అందులో భాగంగానే మేమంతా సిద్ధం అనే బస్సుయాత్ర కార్యక్రమాన్ని ఈనెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయ నుండి ప్రారంభిస్తున్నారని మొదటి బస్సుయాత్ర కార్యక్రమం కడప జిల్లా ప్రొద్దుటూరులో జరుగుతుందని,28వ తేదిన నంద్యాలలో,29వ తేదిన కర్నూలుపార్లమెంట్ పరిధిలోని ఎమ్మిగనూరులో జరుగుతుందని తెలిపారు.అలాగే రాబోవు 30 రోజుల్లో ప్రతి రోజు ప్రతి జిల్లాలో బస్సుయాత్ర ద్వారా బహిరంగ సభలను నిర్వహించడం జరుగుతుందని అలాగే ముఖ్యమంత్రి ఎన్నుకున్న ఒక గ్రామంలో ప్రజలతో ముఖాముఖి ఉంటుందని అక్కడ జిల్లాలోనే బస చేస్తారని కావునా ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు,ఎంపిలు,పార్టీ సమన్వయకర్తలు ప్రతిఒక్కరు మేమంతా సిద్ధం సభలను విజయవంతం చేయడం పై దృష్టిపెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా సిద్ధం సభ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.రాష్ట్రంలో కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని రాయలసీమలో మరింత ఉత్సాహం కనిపిస్తుందని ఇదే ఉత్సాహాన్ని మే 13న ఓటింగ్ రూపంలో చూపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

**పొత్తులులేకుండా చంద్రబాబు నిలబడలేడు :**

చంద్రబాబు రాజకీయ వికలాంగుడని ఇప్పుడు అతనికి ఊతకర్రలుగా జనసేన,బిజెపి వచ్చాయని ఎంత మంది కలిసి పోటీచేసినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒంటరిగానే ఎన్నికల్లో పోరాడుతారని మేం మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామని కర్నూలులో న్యాయరాజధాని ఉంటుందని వచ్చే వైఎస్సార్సీ ప్రభుత్వంలో న్యాయ రాజధానిని ఇక్కడే ఏర్పాటు చేస్తామని ఇప్పటికే ఈ ప్రాంతంలో లా యూనివర్శిటీ శంకుస్థాపన జరిగిందని ఈ విషయాన్ని ప్రతిఒక్క విద్యావంతుడు,కార్యకర్తలు,ప్రతిఒక్కరు గమనించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ ఇన్‌చార్జ్ రామసుబ్బారెడ్డి,కర్నూలు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు, మేయర్ బి.వై.రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి,నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రాకిషోర్‌రెడ్డి,నంద్యాల ఎంపి పోచాబ్రహ్మానందరెడ్డి,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి,రాష్ట్ర జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి,ప్రస్తుత పోటీలో ఉన్నటువంటి బుట్టా రేణుక, ఎ.ఎం.డి.ఇంతియాజ్, డిప్యూటీ మేయర్లు,

# పాలిసెట్-2024

>> కానున్నాయన్నారు.పరీక్షల షెడ్యూల్‌ను అనుసరించి సి20, సి-16/ఇఆర్-91/ ఇఆర్-20 స్కీమ్‌లకు సంబంధించిన అన్ని సప్లిమెంటరీ పరీక్షలు సైతం అదే తేదిన ప్రారంభమవుతా యన్నారు. ఈ పరీక్షలకు అపరాధ రుసుము లేకుండా ఎగ్జామ్ ఫీ కట్టడానికి మార్చి 26 ఆఖరు తేదిగా ఉందన్నారు. సి23 ఫస్ట్ ఇయ్యర్ పరీక్షలు మే 2వ తేదినుంచి జరుగుతాయన్నారు.ఇందుకు సంబంధించి విడుదల చేస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

**తేది: 21-03-2024,గురువారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
ద్వాదశి తె 4:45 , ఆశ్లేష రా 1:26
వ,మ 12:55 -2:42,
దు:ఉ 10:22 - 11:10, 2) మ 3:12-4:00,
శుభసమయం-లేదు ,
రాహుకాలం - మ . 01:30-3:00 వరకు

## వార్తాఫలం

**మేషం**:సోదరుల నుంచి శుభవార్తలుఅందుకుంటారు.నూతన వ్యాపారాలు కలిసి వస్తాయి.

**వృషభ**:వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు.

**మిథునం**: నూతన కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. పరీక్షల్లో విజయం.

**కర్కాటకం**: దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

**సింహం**: కొత్త మిత్రులను కలిసి సమాచారం అందుకుంటారు. అనారోగ్య సమస్యలు వస్తాయి.

**కన్య**: ఇంటాబయట అనుకూల వాతావరణం నెలకొంటుంది. ప్రయాణాలలో అసౌకర్యం.

**తుల** : రాజకీయ పైరవీలు లభిస్తాయి. ముఖ్య పనులలో విజయం సాధిస్తారు .

**వృశ్చికం**:ఉద్యోగస్తులకు అనుకూల మార్పులు. పనులలో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు.

**ధనుస్సు**: ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. పొగడ్తలకు పొంగిపోవద్దు.

**మకరం** :పనులలో ఏర్పడిన ఆటంకాలు కొంత వరకు తగ్గుతాయి.

**కుంభం**:ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కొత్త పనులకు శ్రీకారం చుడతారు.

**మీనం**: వివాదాలకు దూరంగా వుండటం అన్ని విధాలా మంచిది. నేత్రవ్యాధులు బాధిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

21-3Pg3exHMNWJQE.qxd:21-3Pg3exHMNWJQE.qxd 1/1/02 6:00 AM Page 1



### భారత అంతరిక్ష పరిశోధన సంస్థకి

# ఏవియేషన్ వీక్ లారియేట్స్ అవార్డు

**- షార్‌లో శాస్త్రవేత్తలకు పలువురు ప్రశంసలు**

**శ్రీహరికోట (తడ), మార్చి 20 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకుంది. చంద్రయాన్-3 మిషన్ సాధించిన గఘన విజయానికి ఏవియేషన్ వీక్ లారియేట్స్ అవార్డు ఇస్రోని వరించింది. ఇస్రో తరపున అమెరికాలోని ఇండియన్ ఎంబసిలో డిప్యూటీ అంబాసిడర్ శ్రీప్రియా రంగనాథన్ ఈ అవార్డును అందుకున్నారు. ఇస్రో ఈ అవార్డుకు ఎంపిక కావడాన్ని పలువురు శాస్త్రవేత్తలను ప్రశంసించారు. శాస్త్రవేత్తలు కూడా అవార్డు రావడం పట్ల ఎంతో సంబరపడ్డారు. శ్రీహరికోటలోను ఒకరినొకరు అభినందించుకున్నారు. ఇటీవల చంద్రయాన్-3తో పాటు పలు కీలక పరిశోధనలు, పరీక్షలు, ప్రయోగాలు ఇస్రో ఆధ్వర్యాన విజయవంతం అవుతున్నాయి. ఏరోస్పేస్ ఇండస్ట్రీలో అసాధారణ విజయాలను సాధించినందుకు ఏవియేషన్ వీక్ ఇటువంటి అంతర్జాతీయ అవార్డు అందజేస్తోంది.



# ఎపి సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మద్దతు

### లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మద్దతును ఇస్తున్నట్లు లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ తెలిపారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాంగ్రెస్ పార్టీ విధానాలపై పలు విమర్శలు చేసారు. శాంతి భద్రతల పరిస్థితులపై అనుమానాలు వ్యక్తం చేసారు. రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయా? అనే సందేహం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకుంటారా ? అనే రీతిలో ఇక్కడి పరిస్థితులున్నాయన్నారు. ఓటర్లు ఎవ్వరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. నిర్భయంగా నమ్మిన వారికి ఓటు వేయండి. సామాన్యుల జీవితాలు మారాలంటే అభివృద్ది చూసి ఓటేయాలన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమతూకం పాటించాలన్నారు. అలా కాకుండా చేయడం వలన ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందన్నారు. ఇవి ప్రజల జీవన విధానం మీద ఆధారపడతాయన్నారు. పలు వర్గాల ప్రయోజనాలకు భంగం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో అందరికి సమన్యాయం జరుగకుండా అభ్యున్నతి ఎలా సాధ్యమవుతుందన్నారు. ఇవన్ని తాము ఆలోచించిన తరువాతే ప్రజలు ఒక స్థిర నిర్ణయం తీసుకోవాలన్నారు. ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఆర్థిక భవిష్యత్తు కాపాడే దిశలో ఆలోచన జరగాలన్నారు. పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని నేతలు ఆడుకుంటున్నారన్నారు. ఏపీ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎన్డీఏ కూటమి(టీడీపీ, బీజేపీ, జనసేన)కు తాము మద్దతును ఇస్తున్నామన్నారు.

# కడప పై కాంగ్రెస్ ఫోకస్

### పార్లమెంట్ బరిలో వైఎస్ షర్మిల

**కడప,ప్రభాత వార్త బ్యూరో మార్చి 20** ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంభంలో తాజాగా నెలకొన్న రాజకీయ పరిణామాల నేపధ్యంలో కాంగ్రెస్ పార్టీ కడప పై పోకస్ పెట్టింది. కడప పార్లమెంట్ పై దృష్టి సారించిన హస్తం పార్టీ ఈ ఎన్నికల్లో ఇక్కడి నుండి పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిళాను పోటీ చేయించాలని నిర్ణయించినట్లు సమాచారం. వైయస్ వివేకానందర రెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పై షర్మిళను పోటీలో దించితే అనుకున్న స్థాయిలో ఫలితాలు రాబట్టుకోవచ్చని కాంగ్రెస్ పార్టీ పెద్దలు బావిస్తున్నారు. షర్మిళాకు వివేకానందరెడ్డి కుమార్తె సునీతా రెడ్డి కూడా సహకరిస్తుందని తద్వారా వివేకానంద రెడ్డిపై వస్తున్న సానుభూతిని తనకు అనుకూలంగా మలచుకుని ఆశించిన పలితం రాబట్టుకోవచ్చని కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఈ విషయాన్ని జిల్లాకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నేత దృవీకరించారు. ముందుగా వివేకా నంద రెడ్డి కుమార్తె సునీత లేదా ఆమెతల్లి సౌబాగ్యమ్మ పోటీ చేస్తారని అనుకున్నప్పటికీ హస్తం పార్టీ పెద్దలు షర్మిళా వైపే మొగ్గు చూపినట్టు తెలిసింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తెగా షర్మిళాను కడప వాసులు ఆదరిస్తారని కాంగ్రెస్ గట్టిగా నమ్ముతుంది. దీంతో ఎన్నికల్లో షర్మిళా పోటీ చేయడం దాదాపుగా ఖాయమైనట్లు పార్టీ వర్గాల సమాచారం. కడప పార్లమెంట్ ఎన్నికల చరిత్రలో వైయస్ కుటుంబానికి తిరుగులేదు. 1989లో మొదటి సారి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి కడప పార్లమెంట్ స్థానంలో పోటీ చేసి ఎంపీ గా గెలిచారు.

అప్పటి నుండి ఇప్పటి వరకు వైయస్ కుటుంభం జైత్రయాత్ర కొనసాగుతుంది.



# పవన్ కాదంటే నేనే పోటీ

## - నియోజకవర్గం అభివృద్ధిపై ఎంపి, ఎమ్మెల్యేలు చర్చకు సిద్ధమా?

**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్ఎన్ వర్మ**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, పిఠాపురం, మార్చి 20, ప్రభాతవార్త :** పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేయకుండా కాకినాడ ఎంపీగా పోటీ చేస్తే పిఠాపురం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానని మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ అన్నారు. బుధవారం చేబ్రోలులో ఎస్‌విఎస్ గార్డెన్స్‌లో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మ మీడియాతో మాట్లాడుతూ పవన్ పిఠాపురం నుండి పోటీ చేస్తానని ప్రకటించడంతో చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు పొత్తు ధర్మంలో భాగంగా ఆయన గెలుపుకు శక్తి వంఛన లేకుండా సహకరిస్తామన్నారు. ఒకవేళ నియోజకవర్గం నుండి పవన్ పోటీ చేయకుండా వేరే ఎవరినైనా పోటీలో పెడితే కార్యకర్తల అభీష్టం మేరకు తానే ఖచ్చితంగా పోటీలో ఉండి తీరుతానని వర్మ అన్నారు. అలాగే పవన్ కాకుండా ఎవరైనా పోటీ చేయాల్సి వస్తే టిడిపి నుంచి తనకే పోటీ చేసే అవకాశం ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని వర్మ తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో మత్స్యకారులు, రైతులు అష్టకష్టాలు పడుతుంటే వారిని పట్టించుకునే వారే కనిపించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ సర్కార్‌లో నియోజకవర్గ అభివృద్ధి శూన్యమని వర్మ విమర్శించారు. అదేవిధంగా ఎంపి వంగా గీత, ఎమ్మెల్యే పెండెం దొరబాబు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చూపాలని, అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని వర్మ ప్రశ్నించారు. ప్రభుత్వం కనీసం రైతు పంట పండించుకోవడానికి నీళ్లు కూడా ఇవ్వలేకపోతున్నారన్నారు. కష్టకాలంలో ప్రజలను ఆదుకోని నాయకులు ప్రజల్లోకి వెళ్లి ఏ విధంగా ఓట్లను అడుగుతారన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మాజీ జడ్పిటిసి బర్ల అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు సఖుమళ్ళ గంగాధర్, నాయకులు నల్ల శ్రీను, రాజుబాబు, దేవేంద్రుడు, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# చేనేతలకు కొత్త మగ్గాలు, మార్కెట్ సదుపాయం

### - మంగళగిరిలో చేనేతకు పూర్వవైభవం తీసుకొస్తా - సొసైటీల ప్రతినిధులతో నారా లోకేష్



బుధవారం సమావేశంలో మాట్లాడుతున్న లోకేష్, చిత్రంలో డాక్టర్ పెమ్మసాని తదితరులు

**అమరావతి, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి చేనేతకు పూర్వవైభవం తీసుకొస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.. మంగళగిరి అంటేనే చేనేతకు ప్రసిద్ధిఅని చెబుతూ, ఒడిదుడుకుల్లో ఉన్న ఈరంగానికి చేయూతనిస్తామని ఆయన చెప్పారు.. బుధవారం ఉండవల్లిలోని నివాసంలో చేనేత సొసైటీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడారు.. ఇప్పటికే మంగళగిరిలో వీవర్స్ శాలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించటం జరిగిందని తెలిపారు. టాటా తనేరియాతో ఒప్పందం కుదుర్చుకుని సాంకేతిక పరిజ్ఞానానిన జోడించామనితెలిపారు. సరికొత్త డిజైన్స్‌ను తీసుకురావాల్సిన అవసరంఉందని అన్నారు.. అధికారంలోకి వచ్చాక చేనేతకు సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. కొత్త మగ్గాలను తీసుకొచ్చి, మార్కెట్ సదుపాయాలను పెంచుతామని లోకేష్ హామీనిచ్చారు. కేంద్రంతో మాట్లాడి చేనేత రంగంపై జీఎస్టీ లేకుండా చేస్తామని తెలిపారు. చేనేతలను ప్రైవేటు కంపెనీలతో అనుసంధానించి, అవకాశాలను విస్తృతం చేస్తామని పేర్కొన్నారు.. ఆప్కోపై ఆధారపడకుండా, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. 'యువగళం' పాదయాత్ర సమయంలో ధర్మవరం, వెంకటగిరి చేనేత కార్మికులు పడుతున్న కష్టాలపై నాకు పూర్తి అవగాహన ఉందన్నారు. మగ్గాలను అప్‌గ్రేడ్ చేఇస మెరుగైన కొత్త డిజైన్లు తీసుకొస్తామని చెప్పారు. మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయభూమి వివాదాన్ని పరిష్కరిస్తామని లోకేష్ తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ఉద్యోగాల కల్పనలో వ్యాపారులు, రిటైల్ వ్యాపారులదీ కీలకపాత్రే అని చెప్పారు.. మన ప్రభుత్వం వచ్చాక మీరు అడిగినవి చేస్తానని తెలిపారు. కానీ ఉద్యోగావకాశాలు కల్పించాలని అన్నారు. కాస్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని తీసుకొస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల ఆదాయాన్ని రెట్టింపుచేయటంమే లక్ష్యమని లోకేష్ తెలిపారు.. గత ఎనిననకల్లో ఓడిపోయినా, ప్రజలకు సేవ చేయాలన్న కసి, పట్టుదలతోనే మంగళగిరి ప్రజలను అంటిపెట్టుకుని సొంత నిధులతో సేవలందిస్తున్నానని చెప్పారు. అభివృద్ధి చేయాలనే తపన నాలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు.. మంగళగిరిలో పుట్టి పెరగకపోయినా, సొంత ఊరులా భావించే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానని లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ప్రజలకు శక్తిచందన లేకుండా సేవ చేస్తున్నానని తెలిపారు. ఈసందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ, చెత్తపన్ను చెల్లించకపోతే చెత్తను తీసుకెళ్లటం లేదని, హోటళ్ల నుంచి నెలకురూ.3వేల చెత్తపన్నులు వసూలు చేస్తున్నారని అన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే వాహనాల నుంచి ఆశీలు వసూలు చేస్తున్నారనితెలిపారు. .'ప్రజాప్రభుత్వం' వ్యాపారులపై పన్ను భారం తగ్గిస్తామని లోకేష్ హామీనిచ్చారు.

# స్వేచ్ఛగా పోలింగ్ జరిగితే పుంగనూరులో 'పెద్దిరెడ్డి' ఓటమి ఖాయం

### - మాఫియాల పొత్తులేకుండా నిలబడలేరు
### - హత్యకు బలైనవారిచే పెద్దిరెడ్డి వికలాంగుడవుతారు
### - రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



బుధవారం టెక్కలి నియోజకవర్గంలో పర్యటించిన అచ్చెన్నాయుడు

**అమరావతి, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ పార్టీ అధినేత చంద్రబాబు రాజకీయ వికలాంగుడంటూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అహంకారపూరితంగా నోరుపారేసుకుంటున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. పెద్దిరెడ్డి ఎన్నో హత్యలు చేయించారని, ఈ హత్యలకు బలైన కుటుంబాల చేతుల్లో ఎపుడో ఒకప్పుడు ఆయన వికలాంగుడవుతారేమో ఆయన అంతరాత్మ చెబుతున్నట్టుగా ఉందని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. అందుకే పెద్దిరెడ్డి తన స్థితిని చంద్రబాబుకు అంటగట్టి నోరుపారేసుకుంటు న్నారని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. రౌడీలు, మాఫియాలు , కళంకిత పోలీసుల పొత్తులేకుండా పెద్దిరెడ్డి పుంగనూరులో గెలవలేరనేది కొండంత సత్యమన్నారు. అందుకే 700 మందిపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. ప్రతిపక్ష నేతల ఇల్లు, కార్యాలయాల ధ్వంసం చేయించారన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో హింసకు పాల్పడి, నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని అన్నారు.. పొత్తులు పెట్టుకున్నందుకు చంద్ర బాబును రాజకీయ వికలాంగుడన్న పెద్దిరెడ్డికి దమ్ముంటే.. ప్రధాని మోడీ పొత్తులపై ఆ మాట అనగలా? అని ప్రశ్నించారు. టిడిపి పొత్తులు బహిరంగ మని, జగన్ రెడ్డివి చీకటి పొత్తులు కాదా? అని ప్రశ్నించారు.. మాఫియాలతో కళంకితులతో జగన్ పొత్తుల సంగతి ప్రజలకు తెలుసు అని అనాననరు.. రావణ వధ కోసం శ్రీరాముడే వానరులతో పొత్తుపెట్టుకున్నారని అన్నారు.. దోపిడీ, నేరాల నుంచి రాష్ట్రాన్ని కాపాడు కోవటానికి ప్రజాకాంక్ష మేరకు టిడిపి పొత్తులు అని అన్నారు. వైసిపికి సత్తా ఉంటే పొత్తులపై ఎందుకు విషయం కక్కుతున్నారు? అంటూ అచ్చెన్నాయుడు నిలదీశారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో టిడిపి తన ప్రచార జోరును పెంచింది.. కోటబొమ్మాళి మండలం కిట్టయ్యపేట, సోమనాధపురం, ఎండపేట, పట్టుపురం గ్రామాల్లో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పర్యటించారు.. సూపర్‌సిక్స్ పథకాలే టిడిపి కూటమిని అధికారంలోకి తెస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.. ఇంటింటికీ కరపత్రాలను పంచి 'కూటమి'ని గెలిపించాలని అచ్చెన్నాయుడు ఓటర్లను అభ్యర్థించారు.. కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడుతోపాటు పార్టీ ముఖ్య నాయకులు, 'కూటమి' నేతలు పాల్గొన్నారు.

# తండ్రిపై తనయుడి దాడి, చికిత్స పొందుతూ మృతి

**నెల్లూరు క్రైమ్ 20, ప్రభాతవార్త** తన తల్లిపై తండ్రి కొడవలితో దాడి చేస్తూండడం చూస్తూ, అతనిని అడ్డుకునే ప్రయత్నంలో, తనయుడు తండ్రిపై కత్తితో దాడి చేసిన సంఘటన. బుధవారం ఇందుకూరుపేట మండలం, దేవిస్‌పేట గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో బాధిత తండ్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ఇందుకూరుపేట మండలం దేవిస్‌పేటలో నెల్లూరు ప్రసాద్(40), వెంకటరమణమ్మ దంపతులు జీవనం సాగిస్తున్నారు. గత కొద్దికాలం క్రితం భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. దీంతో వెంకటరమణమ్మ భర్తను వదిలేసి, అదే గ్రామంలో మరోచోట తన ఇద్దరు పిల్లలతో కలిసి వేరుగా జీవిస్తోంది. ఈ క్రమంలో నెల్లూరు ప్రసాద్ భార్య వెంకటరమణమ్మ ఇంటి వద్దకు వచ్చి ఆమెతో గొడవపడి, తనవద్ద ఉన్న కొడవలితో దాడికి దిగాడు. ఆమెకు ఒంటిపై గాయాలు అయ్యాయి, ఈ గొడవను చూస్తున్న వారి కుమారుడు ఇద్దరిని సముదాయించేందుకు ప్రయత్నించాడు. అయితే వెంకటప్రసాద్ కుమారుడి మాట వినకపోవడంతోపాటు, భార్యపై పదేపదే దాడికి ప్రయత్నిస్తుండడంతో అతని కుమారుడు క్షణికావేశంలో ప్రసాద్‌పై కత్తితో దాడి చేశాడు.

తీవ్రగాయాలు పాలైన ప్రసాద్‌ని స్థానికులు నెల్లూరులోని ఒ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. సంఘటన సమాచారం అందుకున్న ఇందుకూరుపేట ఎస్సై వీరేంద్రబాబు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేపట్టారు.

# అధైర్యపడొద్దు అండగా మేమున్నాం: నారా భువనేశ్వరి

### - నిజం గెలవాలి కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గంలో పర్యటించిన భువనేశ్వరి

### - అన్యాయాన్ని ఎదుర్కొని నిజాన్ని గెలిపిద్దాం అంటూ పిలుపు



**రాయచోటి, మార్చి 20, ప్రభాత వార్త :** అన్యాయాన్ని ఎదుర్కొని నిజాన్ని గెలిపించుకోవాలని నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం పట్టణంలోని రాజుల కాలనీలో టిడిపి కార్యకర్త ఎం. రవీంద్రరాజు కుటుంబాన్ని పరామర్శించారు. ఆమెకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున చేరుకొని స్వాగతం పలికారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు మనోవేదనతో రవీంద్రరాజు మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి తెలుగుదేశం పార్టీ ఎళ్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై నారా భువనేశ్వరి విరుచుకుపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు అనేక రకాల సమస్యలను ఎదుర్కోవాల్సిన వచ్చిందన్నారు. కక్ష్య సాధింపు చర్యలతోనే అనేక మందిని అక్రమ అరెస్టులకు గురి చేసి మానసిక క్షోభకు గురి చేశారన్నారు. రానున్న రెండు నెలల్లో ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ ధైర్యంగా నిలబడి నిర్భయంగా ఓటు వేసి వేయించి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడును సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేను కూడా రాయలసీమ పౌరుషం కలిగిన బిడ్డనని, ఎటువంటి భయాలకు భయపడే ప్రసక్తే లేదని, వైసిపి ఆరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు మీ అందరి కృషితో ముందుకు వెళతానని ఆమె స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడు ప్రజలకు మేలు చేసే వ్యక్తి గాని కీడు చేసే వ్యక్తి కాదని, జగన మోహన్‌రెడ్డి కక్ష్య సాధింపులతోనే అక్రమ అరెస్టులు చేసినప్పటికీ తప్పు చేసినట్లు నిరూపించ లేకపోయారని విమర్శించారు.

# తిరుమల సమాచారం

## తెప్పపై విహరించిన సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తి



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో సాయంసంధ్యవేళ చల్లటిగాలులు వీస్తుండగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తి బుధవారం సాయంత్రం తెప్పపై విహరించారు. తిరుమల ఆలయానికి ఉత్తరభాగాన వున్న పవిత్ర పుష్కరిణిలో ప్రత్యేకంగా నిర్మించిన తెప్పపై సాయంత్రం స్వామివారిని ఆలయ అర్చకులు కొలువుదీర్చారు. ఇక్కడ వేదోక్తంగా మంత్రోచ్చరణ చేసి, కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలించారు. ఇలా స్వామివారు పుష్కరిణిలో మూడు ప్రదక్షణలు చేస్తూ భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య కళాకారులు స్వామివారిపై భక్తిసంగీతాలను ఆలపించారు. భక్తులు తమదైన రీతిలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా గోవింద నామాలతో పులకించారు. గృహస్థభక్తులు కూడా తెప్పోత్సవాలను వీక్షించి ముగ్దులయ్యారు. ఈ తెప్పోత్సవంలో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు ,టిటిడి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స విభాగం సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు. పుష్కరిణి చుట్టూ దశావతారాలు విద్యుద్దీపాలంకరణలు ఆకట్టుకున్నాయి.

## నడకమార్గాల్లో భక్తుల భద్రతకు టిటిడి సిద్ధం ! - అదనపు భద్రత సిబ్బందితో గస్తీ



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అటవీప్రాంతంలోని అలిపిరి -తిరుమల కాలినడక మార్గంలో మళ్ళీ తాజాగా ఎలుగుబంటి కదలికలు గుర్తించడంతో టిటిడి అప్రమత్తమైంది. గత ఏడాది చవిచూసిన విషాద ఘటనలు, వరుసగా కాలినడక మార్గాల్లో చిరుతలు, ఎలుగుబంటి సంచారంతో భక్తులు హడలిపోయారు. ఏకంగా మూడునెలలు భక్తులకు పూర్తిరక్షణ కల్పించారు. పలు చర్యలు తీసుకున్నారు. గత ఐదునెలలుగా ప్రశాంతంగా ఉన్న కాలినడక మార్గంలో తాజాగా ఎలుగుబంటి కనిపించడంతో టిటిడి అటవీశాఖ కూడా అప్రమత్తమైంది. భక్తుల భద్రతకు రెండు ప్రధానమైన అంశాలపై దృష్టి సారించారు. సిసి కెమెరాల ఫుటేజీలో ఎలుగుబంటి సంచారం గుర్తించారు. నడకదారి భక్తులను వందమంది లెక్కన గుంపుగా భద్రత సిబ్బంది గట్టి బందోబస్తు నడుమ అనుమతించేలా నిర్ణయించారు. ప్రతిరోజూ అలిపిరి కాలినడక మార్గంలోనే 20వేలమంది వరకు భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కొండకు చేరుకుంటున్నారనేది టిటిడి వర్గాల సమాచారం.

## తిరుమలకు చేరుకున్న నారా లోకేష్ కుటుంబం

### - స్వామిసన్నిధిలో నేడు దేవాన్ష్ పుట్టినరోజు

**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి యువనేత ,జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ కుటుంబంతో కలసి బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. గురువారం (నేడు) ఆయన కుమారుడు నారా దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా కులదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోనున్నారు. అంతేగాక ప్రతి ఏడాది స్వామివారి సన్నిధిలో ,అన్నప్రసాదం భవనంలో దేవాన్ష్ పేరున భక్తులకు అన్నప్రసాదాలు అందించేందుకు విరాళాలిస్తారు. స్వయంగా వీళ్ళంతా కలసి భక్తులకు అన్నప్రసాదాలను వడ్డిస్తారు. బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్న నారా భువనేశ్వరి, నారా లోకేష్, నారా బ్రాహ్మణి, దేవాన్ష్‌తో బాటు కుటుంబసభ్యులకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఎన్నికల కోడ్ అమలుతో అధికారులు ఎవరూ వీరిని కలవలేదు. గురవారం స్వామివారి దర్శనంలో పాల్గొని అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు వడ్డిస్తారు.

## అలిపిరి నడకమార్గంలో మళ్లీ ఎలుగుబంటి ! - ట్రాఫ్ కెమెరాల్లో గుర్తించిన అటవీశాఖ

**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** వేసవికాలం కావడంతో అడవుల్లోని వన్యప్రాణులు ఆహారం, తాగునీటికోసం జనా వాసంలోకి వచ్చేస్తున్నాయి. గత ఏడాది మూడునెలలు అలిపిరి కాలినడకమార్గంలో చిరుతపులి, ఎలుగుబంటి సంచారంతో హడలిపోయిన శ్రీవారి భక్తులు మళ్ళీ ఇప్పుడు నడకమార్గంలో ఎలుగుబంటి కదలికలు గుర్తించడంతో ఎప్పుడు ఎటు వస్తుందోనని భక్తులు హడలిపోతున్నారు. అటవీప్రాంతంలో కాలినడక మార్గానికి అనుబంధంగా ఏర్పాటుచేసిన ట్రాఫ్ కెమెరాల్లో దీన్ని గుర్తించారు. ఇప్పుడు ఎలుగుబంటి కదలికలు నిశితంగా గమనిస్తూ దాన్ని పట్టివేయడానికి ప్రత్యేక బోన్లు ఏర్పాటు చేసే దిశగా అటవీఅధికారులు ముందుకు కదలుతున్నారు. చిరుతపులులు, ఎలుగుబంట్లు సంచారం ఉన్న అలిపిరి కాలినడక మార్గంలో 7వ మైలు నుండి మొదటిఘాట్‌రోడ్డు కలిసే లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఇప్పటికే హైఅలర్ట్‌జోన్‌గా టిటిడి ప్రకటించి తగిన విధంగా భద్రతను కట్టుదిట్టం చేసింది. కాలినడక భక్తులను గుంపులుగా పంపడం, వారితో బాటు భద్రత సిబ్బందిని నియమించడం తెలిసిందే. అయినా నడకదారి పూర్తిగా దట్టమైన అటవీప్రాంతం మధ్యలో ఉండటంతో వన్యప్రాణులు ఆహారం, తాగు నీటికోసం ఇటుగా వచ్చేస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఎలుగుబంటి కదలికలపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి బుధ వారం అటవీ, విజిలెన్స్ సిబ్బందిని అప్రమత్తం చేసి సూచనలు చేశారు. సోమ,మంగళవారాలు రాత్రివేళల్లో గాలిగోపురం నుంచి 7వ మైలు వరకు, లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం మార్గంలో ఎలుగుబంటి సంచరిం చినట్లు సిసి కెమెరాల ఫుటేజీ గుర్తించారు. దీంతో ఇప్పుడు భక్తులను రక్షణ కల్పించేందుకు చర్యలు తీసు కుంటున్నారు.

# ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలకు సన్నద్ధం

### - ఏప్రిల్ 16న అంకురార్పణ, 22న కల్యాణం
### - తలంబ్రాలు ప్యాకింగ్‌కు 300మంది శ్రీవారిసేవకులు



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న కడప జిల్లా ఒంటిమిట్టలోని కోదండరామ ఆలయంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా స్వామివారి కల్యాణోత్సవం రోజు అవసరమైన తలంబ్రాలు సిద్ధం చేసేందుకు, భక్తులకు ఇతోధికంగా సేవలందించేందుకు 2వేలమంది శ్రీవారి సేవకులు అవసరమని, అందుకు తగ్గట్లు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఆలయం ఆవరణలో ఎండ వేడిమినుండి ఉపశమనం కల్పించేందుకు భక్తులు నడిచే ప్రాంతాల్లో కూల్‌పెయింట్ వేయాలని, అవసరమైన చోట్ల చలువపందిళ్ళు ఏర్పాటుచేయాలన్నారు. ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలపై బుదవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఎస్ఇలు, డిప్యూటీ ఇఒలతో కలసి ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు. ఒంటిమిట్ట కోదండరాముని ఆలయంలో ఏప్రిల్ 16న అంకురార్పణ, 17న శ్రీరామనవమి పర్వదినం ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయన్నారు. ఏప్రిల్ 22న స్వామివారి కల్యాణోత్సవం జరుగుతుందన్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు ఇప్పటినుంచే ప్రణాళికాబద్దంగా సిద్ధం చేయాలన్నారు.

వార్త

చేయబోయే పనిని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం. పూర్తి చేయడమే సామర్థ్యం.

-సెక్కర్

# ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు!

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెదరడు ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తికి విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకు తానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలోఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే అన్నంపెట్టే రైతన్నలు ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహాలతో తమలోతాము కృంగి కృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు వందలుకాదు వేల సంఖ్యలో ఆత్మాహుతైపోతున్నారు. ఎవరు ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడంలేదు. రైతుసంక్షేమమే తమ ధ్యేయమని, అందుకు శాయశక్తుల కృషి చేస్తున్నామని ఆయా రాష్ట్రాల పెద్దలు, అటు కేంద్రపెద్దలు ఎన్నిమార్లు ప్రకటించినా మరెన్ని కార్యక్రమాలు చేపట్టినా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. తెలంగాణలో ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా లాంటిపథకాలు ప్రవేశపెట్టడంతో రైతులకు కొంత ఊరట కలిగించినమాట వాస్తవమే. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వాటిని పేరుమార్చో మరోరకంగానో కొనసాగించడమే కాదు మరింతగా పెంచి అందిస్తామని హామీలిచ్చారు. రైతు భరోసా కింద ఐదు ఎకరాల లోపు ఉన్నవారికి డబ్బు బ్యాంకుల్లో వేసే కార్యక్రమం ప్రారంభించారు. రుణమాఫీ ఈ కసరత్తు చేస్తున్నట్లు చెపుతున్నారు. ఇప్పుడే కాదు అంతకుముందు ప్రభుత్వాలు కూడా స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం సాగించేందుకు ప్రోత్సాహకాల కింద వేలాది కోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చారు. అయినా రైతుల పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా రోజురోజుకూ మరింత దిగజారిపోతున్నది. వ్యవసాయరంగం ఒక పెద్ద సంక్షోభంలో కూరుకుపోతున్నది. ఇప్పుడు తాజాగా తలతాకట్టుపెట్టి శక్తికి మించిన అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి శ్రమంతా చేసిన తర్వాత తీరా నోటికి అందే సమయంలో గత మూడురోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో పంటలు తుడిచిపెట్టుకొని పోవడంతో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. పిట్టల్లా రాలిపోతున్నారు. ఒకవైపు అప్పుల భారం, మరోవైపు పంటల పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆదిలాబాద్, హన్మకొండ జిల్లాల్లో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత శనివారం నుండి మొదలైన అకాల వర్షాలు రైతులను అతలాకుతలం చేస్తున్నాయి. వడగండ్లతో కూడిన వర్షాల వల్ల దాదాపు యాభైవేల ఎకరాలకుపైగా నోటికి అందనున్న పంటను ధ్వంసం చేశాయి. నష్టం వందకోట్లపైనే ఉండొచ్చని అధికార వర్గాల అంచనాను బట్టి తెలుస్తున్నది. ఇక మామిడి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. యేడాదంతా కష్టపడి శ్రమంతా చేసి పెట్టుబడి అంతా పెట్టి మరో రెండు నెలల్లో పండ్లు చేతికి అందుకోనున్న దశలో ఈ అకాల వర్షాలతో పూతలు, పిందెలు, మరికొన్ని చోట్లకాయలు కూడా భారీగా రాలిపోయాయి. మార్చి మూడో వారంలోనే ఈపరిస్థితి ఉంటే ఏప్రిల్, మేలో ఎలా ఉంటుందోననే ఆందోళన రైతుల్లోనెలకొన్నది. వారిలో ఆత్మ స్థైరం కలిగించాల్సిన అవసరం ఉన్నది. నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన తరుణమిది. ఇలాంటి సమయంలో సబ్సిడీలు, మాఫీలు ఇచ్చి రైతులను భిక్షగాళ్లుగా మారుస్తున్నారని కొందరు విమర్శలు చేసేవారు ఉన్నారు. ఆర్థికవ్యవస్థ కుప్పకూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేయడానికి కూడా వెనుకాడడం లేదు. కానీ ఒక్కవిషయం దేశంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాల కింద ఎన్నిలక్షల కోట్లు మాఫీలు ఇస్తున్నారో, సబ్సిడీలు అందచేస్తున్నారో పెద్దలకు తెలియంది కాదు. ఖాయిలాపడ్డ పరిశ్రమల యాజమాన్యాలకు ఎంతటి చేయూతనిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. అలా ఇవ్వడం తప్పని చెప్పడం లేదు. అదే సిద్ధాంతాన్ని ఇక్కడ కూడా వర్తింప చేయడం ధర్మసమ్మతం. వ్యవసాయానికి ప్రోత్సాహకాలు అందివ్వడంలో మనదేశం చాలా వెనుకబడి ఉందనే విషయం వాస్తవం. జపాన్, అమెరికా వంటి దేశాలు అత్యంత ప్రోత్సాహకాలు ప్రకటించి రైతును ఆదుకుంటున్న విషయం అందరికి తెలిసిందే. ఒక పక్క అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు, లెక్క కు మించిన ప్రోత్సాహకాలతో ఆయాదేశాల రైతులు ఉత్ప త్తుల్లో నిమగ్నమవుతుంటే మనదేశంలో అంతంత మాత్రం ప్రోత్సాహకాలతో కాలం చెల్లిన పద్ధతులతో పోటీపడాలని ఆశించడం ఎంత సమంజసమో ఆలోచిం చాలి. ప్రధానంగా ప్రకృతి కన్నెర్ర చేసినా తట్టుకొని అన్న దాతలు బయటపడగలుగుతున్నారు. కానీ తోటి మనిషి చేస్తున్న దగా నుంచి కోలుకోలేకపోతున్నాడు. ముఖ్యంగా వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీ, నాసిరకం కావడంతో విత్తిన తర్వాత మొలకెత్తకపోవడం, మొలిచినా తీరా పంట దిగుబడులు రావాల్సిన సమయంలో కాపు లేకపోవడంతో రైతులు కృంగిపోతున్నారు. ఏమి చేయాలో తెలియడం లేదు. ఎవరికి ఫిర్యాదు చేయాలో వారికి అర్థం కాదు. ఇలాంటి ఎన్నో సమస్యలతో వ్యవసాయరంగం కుదేలైపోతున్నది. రైతుల్లో ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతున్నది. ఇది ఏమాత్రం దేశానికి క్షేమంకాదు. వారికి ఉన్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత

> కోపం పట్టుపురుగు లాంటిది. ఆకులా మనల్ని తిన్న తర్వాతనే ఆవేశమనే దారాన్ని బయటకు కక్కుతుంది.
>
> ఫ్రాంక్లిన్

> నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.
>
> రామకృష్ణ పరమహంస

# ప్రజాస్వామ్యంలో ఎన్నికల సంఘం ఎంతో కీలకం

**ఎలక్షన్ కమిషనర్ల నియామక కమిటీలో ప్రధాన మంత్రితో కూడిన ముగ్గురు సభ్యులలో ఇరువురు అధికార పార్టీకి చెందినవారు కావడం వల్ల కమిషనర్ల ఎంపికలో ఏదైనా పక్షపాతం కనిపించినా నియమితులైన అధికారులు చిత్తశుద్ధి కలిగినవారైతే ఎటువంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదు. గతంలో ఎన్నికల కమిషనర్ల నియామకానికి నిర్దిష్టమైన విధానం లేకపోయినా ఎన్నికల కమిషనర్లుగా పని చేసినవారు ఎన్నో ప్రజామోదమైన సంస్కరణలను అమలు చేశారు. 1990నుంచి 1996 సంవత్సరం వరకు భారత ఎన్నికల కమిషనర్గా పనిచేసిన టి.ఎన్.శేషన్ రాజకీయ పార్టీలను, ఆ పార్టీలనేతలకు సింహస్వప్నమయ్యారు. కొత్త నియమితులైన కమిషనర్లు త్వరలో జరగనున్న జనరల్ ఎలక్షన్ను సజావుగా సమర్థంగా నిర్వహిస్తారని ఆశిద్దాం.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

ప్రజాస్వామ్యంలో ప్రజలేప్రభువులు. ప్రజలు తమ సర్వసత్తాక హక్కును ఎన్నికలసమయంలో ప్రజా ప్రతినిధులకు దకలు చేస్తారు. ఎన్నికల ప్రక్రియను నిర్వహించే బాధ్యత ఎన్నికల సంఘానిది. ప్రజాస్వామ్యం పరిరక్షించడంలో ఎన్నికల సంఘం పాత్ర చాలా కీలకమైనది. ప్రజల మనోభావాలకు అనుగుణమైన ప్రభుత్వం ఏర్పడాలంటే ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించాలి. ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించకపోతే అసలు ప్రజాస్వామ్యానికే అర్థం లేకుండాపోతుంది. అయితే ప్రస్తుతంఎన్నికల సంఘం కమిషనర్ల ఎంపిక విధానం పట్ల విమర్శలు వస్తున్నాయి. విమర్శలు పట్టించుకోకుండానే ప్రధానమంత్రిమోడీ ఖాళీగా ఉన్న రెండు ఎన్నికల కమిషనర్ల పోస్టులలో జ్ఞానేష్ కుమార్, సుఖ్బీర్ సింగ్ అనే ఉన్నతాధికారులను నియమిం చినట్టు ప్రకటించారు. భారత రాజ్యాంగంలోని 324 ఆర్టికల్ లో ఎన్నికల సంఘం ఏర్పాటుకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. ఈ ఆర్టికల్ 324లో ఎన్నికల సంఘం స్వతంత్ర, నిష్పక్షపాత పనితీరును పరిరక్షించడానికి నిర్ధారిం చే నిబంధనలను నిర్దేశించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ కు పదవీకాలానికి భద్రత కల్పిస్తారు. సుప్రీంకోర్టు న్యాయ మూర్తిని తొలగించాలంటే ఎటువంటి పద్ధతులను అవలం భిస్తారో ఎన్నికల కమిషనర్ను తొలగించాలన్నా అదే పద్ధ తులను పాటించాల్సి ఉంటుంది. మరో మాటలో చెప్పా లంటే, నిరూపితమైన దుష్ప్రవర్తన లేదా అసమర్థత కార ణంగా, ప్రత్యేక మెజారిటీతో పార్లమెంటు ఉభయ సభలు చేసిన తీర్మానం ఆధారంగా మాత్రమే రాష్ట్రపతి అతన్ని తొలగించడం సాధ్యం అవుతుంది. 1950 జనవరి 25న రాజ్యాంగం ప్రకారం భారత ఎన్నికల సంఘం ఏర్పడింది. ఇది శాశ్వత రాజ్యాంగ సంస్థ. 1990వ సంవత్సరం వరకు ఎన్నికల కమిషనర్గా ఒకే వ్యక్తి బాధ్యతలు నిర్వహించినప్పటికీ ఎన్నికల కమిషన్గా ఒకసారి నియమితులైన తర్వాత తన సర్వీసులను ఎవరి దయాదక్షిణ్యాలపై ఆధారపడకుండా నిష్పాక్షికంగా నిర్వహించడానికి ఈ ఏర్పాటు చేశారు. మొదట్లో ఒక కమిషనరు ఉండేవాడు. 1989 అక్టోబరు 16న మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించారు. అయితే అది కేవలం 1990 జనవరి 1వరకు మాత్రమే కొనసాగింది. మళ్లీ 1993 అక్టోబరు 1న ఈ నియమకాలు జరిగాయి. అప్పటి నుండి ముగ్గురు సభ్యుల కమిషను బాధ్యతలు నిర్వహిస్తూ వస్తూంది. రాష్ట్రాలకు చెందిన ఎన్నికల కమిషనర్లను ప్రధాన ఎన్నికల కమిషనర్ సిఫార్సుపై తప్ప ఇతర విధానాల ద్వారా తొలగించలేరు. అయితే 324 ఆర్టికల్లో రాజ్యాంగం ఎన్నికల కమిషన్ సభ్యుల అర్హతలను (చట్టపరమైన విద్యా, పరిపాలనా, లేదా న్యాయపరమైన) విధానాన్ని నిర్దేశించలేదు. ఇందుకు సంబంధించిన బాధ్యతలను పార్లమెంటుకు అప్పగించింది. 1990వ సంవత్సరం వరకు ఎన్నికల సంఘం ప్రధాన అధికారిని పార్లమెంటు సూచన మేరకు భారత రాష్ట్రపతి నియమిస్తూ వచ్చారు. ప్రధాన




మంత్రి అధ్యక్షతతో కూడిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు లేదా అత్యధిక సభ్యులు కలిగిన ప్రతిపక్షపార్టీకి చెందిన సభ్యుడుతో కూడిన కమిటీ ప్రధాన ఎన్నికల అధికారి, ఇతరు ఇరువురు సభ్యులను ఎంపిక చేస్తే వారిని రాష్ట్రపతి నియమించే విధంగా ఉండాలంటూ ఎన్నికల సంస్కరణలలో భాగంగా 1990 దినేష్ గోస్వామి కమిషన్, 2015వ సంవత్సరంలో లా కమిషన్ల సూచన చేసింది. ఎన్నికల కమిషన్కు చెందిన చీఫ్ ఎలక్షన్ కమిషన్, ఎలక్షన్ కమిషనర్లను కొలిజియం విధానంలో నియమించాలని కోరుతూ 2015వ సంవత్సరంలో అనూప్ బరన్వాల్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సంస్కరణ కమిషన్లు చేసిన సూచన ఆర్టికల్ 142కు అను కూలంగా ఉందా? లేదా? అని సుప్రీంకోర్టు పరిశీలించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతోకీలకమైన చీఫ్ఎలక్షన్ కమి షనర్, ఎలక్షన్ కమిషనర్ల నియామకం గౌరవంగా ఉండాల ని వ్యాఖ్యానించింది. అందువల్ల ఎలక్షన్ కమిషనర్లకు సం బంధించి పార్లమెంటులో నిర్దిష్టమైన చట్టం చేయాలని, అంతవరకు సంస్కరణ కమిషన్ల సూచనలను పరిగణనలో కి తీసుకోవాలని పేర్కొంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్ల నియామకానికి సంబంధించిన బిల్లుకు డిసెంబరు 12వ తేదీన రాజ్యసభ ఆమోదం తెలుపగా, శీతాకాలం సమావేశాలలోనే లోక్సభ ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లులో 1990లో దినేష్ గోస్వామి కమిషన్, 2015వ సంవత్సరంలో లా కమిషన్లు సూచినట్టుగా ఎలక్షన్ కమిషన్ నియామక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సభ్యునిగా పేర్కొనకుండా ప్రధాన మంత్రి సూచించిన కేంద్రమంత్రి, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా ప్రధానమంత్రి అధ్యక్షునిగా పేర్కొన్నారు. నియామక కమిటీలో ప్రధాన న్యాయమూర్తికి స్థానం కలిపించకపోవడమే కాకుండా ప్రధాన మంత్రి సూచించిన మరో కేంద్ర మంత్రి సభ్యునిగా నియమించడం వల్ల ఎలక్షన్ కమిషనర్ల నియామకంలో అధికారపార్టీ పక్షపాతం చూపించే అవకాశం ఉంటుందనే ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఎన్నికల కమిషనర్లను నియమించడానికి ముందు కేంద్ర న్యాయశాఖ మంత్రితో కూడిన సెర్చ్కమిటీ ఎన్నికల కమిషనర్లుగా నియమించడానికి అర్హతకలిగిన అధికారుల జాబితాలను రూపొందిస్తుంది. ఆ జాబితాను ఎలక్షన్ కమిషనర్ల నియామక కమిటీకి సమర్పిస్తుంది. ప్రస్తుతం ఖాళీలను పూర్తి చేయడానికి సెర్చ్ కమిటీ 200 మంది అధికారుల దరఖాస్తులు పరిశీలించిన తర్వాత పంపిన అయిదుగురు అధికారులలో ఇరువుని ప్రధాన మంత్రి కమిటీ ఎంపిక చేసింది. అయితే ఆరోపణలను పట్టించుకోకుండానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇరువురు సెక్రటరీ స్థాయి అధికారులను ఎన్నికల కమిషనర్లుగా నియమిస్తూ మార్చి 14వ తేదీఉత్తర్వులు జారీ చేశారు. ఎలక్షన్ కమిషనర్ల నియామక కమిటీలో ప్రధాన మంత్రితో కూడిన ముగ్గురు సభ్యులలో ఇరువురు అధికార పార్టీకి చెందిన వారు కావడం వల్ల కమిషనర్ల ఎంపికలో ఏదైనా పక్షపాతం కనిపించినా నియమితులైన అధికారులు చిత్తశుద్ధి కలిగినవారైతే ఎటువంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదు. గతంలో ఎన్నికల కమిషనర్ల నియామకానికి నిర్దిష్టమైన విధానంలేకపోయినా ఎన్నికల కమిషనర్లుగా పని చేసినవారు ఎన్నో ప్రజామోదమైన సంస్కరణలను అమలు చేశారు. 1990నుంచి 1996 సంవత్సరం వరకు భారత ఎన్నికల కమిషనర్గా పనిచేసిన టి.ఎన్.శేషన్ రాజకీయ పార్టీలను, ఆ పార్టీలనేతలకు సింహస్వప్నమయ్యారు. కొత్త

# గాజాలో తరుముకొస్తున్న కరవును ఆపేదెలా?

డి.జె.మోహన రావు

ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ 2024 మార్చి 18న విడుదల చేసిన నివేదిక ప్రకారం గాజాలో మారణహోమం ఆగకపోతే మే నెల 2024 నాటికి పాలస్తీనా లోని గాజా ఉత్తర ప్రాంతం కరవుకోరల్లో చిక్కుకుంటుందని అలాగే మిగిలిన ప్రాంతం కూడా ప్రమాదకరంగా మారబోతుందని హెచ్చరించింది. కరవు పరిస్థితులను గుర్తించడంలో మిలి యన్ల మంది ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన ప్రతిస్పం దనను తెలియచేయడంలో ఐపిసి కీలకపాత్ర పోషిస్తుంది. ఐపిసి ప్రకటన గాజా ప్రజలు ఎదుర్కొంటున్న భయంకరమైన పరిస్థితిని ఎత్తిచూపింది. సంక్షోభానికి ముందు గాజాలో జనాభాకు సరిపోయినంత ఆహారం ఉండేది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో 0.8శాతం మంది మాత్రమే తీవ్రమైన పోషకాహార లోపంతో ఉండేవారు. ఉత్తర ప్రాంతాలలో ఈ ఫిబ్రవరి నాటికి ఆ సంఖ్య 12.4 శాతం, 16.5శాతం మధ్య ఉంది. ఇప్పుడు ప్రజలు చనిపోతున్నారు. ఇంకా చాలామంది అనారోగ్యంతో ఉన్నారు. బయట నుండి ఎక్కువ ఆహారాన్ని అనుమతించకపోతే మిలియన్ మందికిపైగా ప్రజలు ఆకలి విపత్తు ఎదుర్కొంటారు. గాజాలో సగం మంది సుమారు 10లక్షల ప్రజలు ఆహార భద్రతను కలిగిలేరు. ఉత్తర భాగం జనాభాలో 70 శాతం అంటే సుమారు 2,10,000 మంది కరవు విపత్తులో భాగం అవుతారు. మానవతా సంస్థలు పంపించే ఆహారంతో కూడిన ట్రక్కులను గాజాలోనికి పంపించకుండా మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్ దళాలు ఈ విపత్తుకు కారకులవుతారు. ఇప్పటికీ ఈ ప్రాంతాలలో సరిపడినంత తాగునీరు లభ్యం కావడంలేదు. పిల్లలు తినడానికి పెద్దలు తమ భోజనాన్ని తగ్గిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితి వేలాది మంది జీవితాలు, ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలను



చూపుతుంది. తీవ్రమైన పోషకాహార లోపం వలనఇతరేతర అంటువ్యాధులు సోకి పిల్లలు మరణిస్తున్నారు. పరిశుభ్రత, పారిశుధ్య సేవల లోపం దీర్ఘకాలిక ప్రభావాలు చూపిపిల్లలు మొత్తం ఎదుగుదలను నిరోధిస్తుంది. కరవు పరిస్థితుల్లో గాజా ప్రాంతంలో ప్రాణాలను రక్షించే శస్త్రచికిత్సలు లేకపోవడం, అవయవాలను కోల్పోయే జనాలు, కేన్సర్ డయాబెటిస్తో బాధపడుతున్న రోగులు, జన్మనిచ్చిన తల్లులు, నవ జాత శిశువులు, అందరూ ఆకలితో బాధపడటం దానిని వెంటాడే వ్యాధుల నుండి కోలుకోవడానికి ప్రయత్నించడం కరవు పరిస్థితుల్లో కలగొచ్చు. కరవు రాకుండా ఉండాలంటే ప్రపంచ దేశాలు దృష్టి పెట్టాలి. గాజాలోని అన్ని కీలకమైన ఆస్పత్రులలో మరింత పోషకాహారం, స్థిరీకరణ కేంద్రాలను జోడించాల్సిన అవసరం ఉంది. స్థానికంగా పోషకాహార లోపాన్ని నివారించడానికి స్వచ్ఛంద కమ్యూనిటీలకు మద్దతు అవసరం. గాజా స్ట్రిప్కు మానవతావాద అందుబాటు పునరుద్ధరించేందుకు కృషిచేయాలి. ఆహారం, నీరు, మందులు, పౌరులకు రక్షణ, అలాగే ఆరోగ్యం, నీరు, పారిశుధ్య సేవలు, విద్యుత్, డీజిల్ ఇతర ఇంధనాలు పునరుద్ధరించడానికి అందించడానికి అన్ని ప్రయత్నాలుచేయాలి. ఆహారం, మందులు, స్పెషలిస్ట్ న్యూట్రిషన్ ఉత్పత్తులు, ఇంధనం ఇతర అవసరాలకు మాత్రమే పరిమితం కాకుండా తగినన్ని సహాయ వస్తువుల నిరంతర సరఫరానిమొత్తం గాజాస్ట్రిప్లో రోడ్డుమార్గంలో ప్రవేశించడానికి తరలించడానికి అనుమతించబడాలి. అవసరమైన వస్తువుల పరిణామానికి అనుగుణంగా వాణిజ్య వస్తువుల ట్రాఫిక్ను కూడా పూర్తిగా పునరుద్ధరించాలి. చిన్న పిల్లలకు, గర్భిణీ, పాలిచ్చే స్త్రీలకు, దీర్ఘకాలికంగాఅనారోగ్యంతో ఉన్నవారికి, వృద్ధులకు కాంప్లిమెంటరీ ఫుడ్స్ మైక్రోన్యూట్రియెంట్ సప్లిమెంట్లను అందించాలి. సాధ్యమయ్యే చోట మార్కెట్ సదుపాయాలు కల్పించాలి. హార్టికల్చర్, చేపలు పట్టడం వంటి ఆహార ఉత్పత్తివ్యవస్థలను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలి. అన్నింటికీ మించి యుద్ధం ఆగడానికి ఐక్య రాజ్యసమితితోపాటు ప్రాపంచిక దేశాలు ప్రయత్నించాలి.

# మానవ మనుగడ అడవుల సంరక్షణతోనే

డాక్టర్ పి.ఎస్.చారి

భూమిపై జీవన చక్రాన్ని సమతుల్యం చేయడానికి అడవుల విలువలు, ప్రాముఖ్యత సహకారం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవం జరుపుకుంటారు. ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ 1971 నుండి అంతర్జాతీయ అటవీ దినోత్సవం అడవుల ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి జరుపుకుంటారు. భూమి, భౌగోళిక ప్రాంతంలో 4.06 బిలియన్ హెక్టార్లు (31 శాతం) అడవులు ఉన్నాయి. అంతర్జాతీయ అటవీ దినోత్సవం 2024 నినాదం 'అడవులు ఆవిష్కరణ, మెరుగైన ప్రపంచానికి కొత్త పరిష్కారాలు' అటవీ నిర్మూలనకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి కొత్త సాంకేతిక పురోగతులు అవసరం. ప్రతి అంతర్జాతీయ అటవీ దినోత్సవం నాడు చెట్ల పెంపకం ప్రచారాల వంటి అడవులు చెట్లతో కూడిన కార్యకలాపాలను నిర్వహించడానికి స్థానిక, జాతీయ, అంతర్జాతీయ ప్రయత్నాలను చేపట్టడానికి దేశాలు ప్రోత్సహించబడతాయి. అడవులు మనకు ఆక్సిజన్, ఆశ్రయం, ఉద్యోగాలు, నీరు, పోషణ, ఇంధనాన్ని అందిస్తాయి. చాలా మంది ప్రజలు అడవులపై ఆధారపడి ఉన్నందున, సొంత భవిష్యత్తును కూడా నిర్ణయించవచ్చు. అడవులు భూమి ఆక్సిజన్లో దాదాపు 28శాతం ఉత్పత్తి చేస్తాయి. వర్షపాతాన్ని ప్రోత్సహించడం, శబ్దకాలుష్యాన్ని తగ్గించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం, భారీ గాలుల నుండి గాలి అవరోధంగా పని చేయడం, తేమను అందించడం ఉష్ణోగ్రతలను తగ్గించడం మొదలైనవాటి ద్వారా పర్యావరణాన్ని రక్షించడంలో అడవులు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అడవులు లేకపోతే మనకు స్వచ్ఛమైన గాలి ఉండదు. తాగునీరు, జీవించడానికి అవసరమైన చాలా ఆహారం ఉండదు. అందుకే వాటికి రుణపడి ఉంటాం. ది స్టేట్ ఆఫ్ ది వరల్డ్స్ ఫారెస్టర్స్ అనేది యునైటెడ్ నేషన్స్ ఫుడ్అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ప్రధాన ప్రచురణ 2022లో ప్రపంచంలో మొత్తం అటవీ ప్రాంతంలో 420 మిలియన్ హెక్టార్లను కోల్పోయిందని నివేదించింది. అటవీ నిర్మూలన కారణంగా గత 30 ఏళ్లలో అటవీ నిర్మూలన రేటు క్షీణిస్తున్నప్పటికీ, 2015, 2020 మధ్య ప్రతి సంవత్సరం 10 మిలియన్ హెక్టార్లు అడవులుపోతున్నాయి. ఇది అడవులలో నివసించే 68శాతం క్షీరద జాతులు, 75శాతం పక్షి జాతులు, 80 శాతం ఉభయచర జాతులకు తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తుంది. అటవీ నిర్మూలన నుండి అటవీ జీవవైవిధ్యం ముప్పులో ఉంది. 1960 నుండి నివేదించబడిన30 శాతం కొత్త వ్యాధులకు అటవీ నిర్మూలన భూ వినియోగ మార్పులే కారణమని నివేదిక పేర్కొంది. ఆహారం కోసం ప్రపంచ డిమాండ్ ఇప్పుడు 2050 మధ్య 50 శాతం పెరుగుతుంది. భద్రత, ఆహార స్థిరత్వాన్ని పెంచడానికి మరిన్ని పంటలు అవసరం. అటవీ నిర్మూలనను నివారించడానికి అటవీ అనుకూల వ్యవసాయ విధానాలు దీనికి అవసరం. ప్రపంచంలోని 33 శాతం కంటే ఎక్కువ అతి పెద్ద నగరాలకు అడవులు తాగునీటిని అందచేస్తున్నాయి. గ్రామీణ, పట్టణ, ఆరోగ్యం అభివృద్ధికి అవసరమైన వనరుల నాణ్యత అటవీ నిర్వహణతో ముడిపడి ఉంది. ప్రపం



చంలోని పునరుత్పాదక శక్తిలో 40శాతం అడవులు అందచేస్తున్నాయి. అందువల్ల అడవుల క్షీణతను తగ్గించడానికి మొక్కల ఇంధనాన్ని మరింత స్థిరమైన పద్ధతిలో పొందడం అవసరం. మంచి అటవీ నిర్వహణ వాతావరణ మార్పులకు సంబంధించిన ప్రకృతి వైపరీత్యాలకు, గ్లోబల్ వార్మింగ్ను ఎదుర్కోవడానికి ప్రపంచ చర్యలమద్దతు పొందడం అవసరం. అటవీ నిర్మూలనకు ప్రత్యక్ష కారణాలు వ్యవసాయ విస్తరణ, కలప వెలికితీత, రోడ్డు నిర్మాణం, పట్టణీకరణ వంటి మౌలిక సదుపాయాల విస్తరణ. వాణిజ్య లేదా పారిశ్రామిక వ్యవసాయం, పెరిగిన జనాభా, మైనింగ్, అటవీ ప్రాంతాలను నరికివేయడం మొదలైనవి. వాతావరణంలో మార్పుకూడా అడవులను కోల్పోవడం. ప్రకృతి వైపరీత్యాలు, అస్థిరమైన అటవీ నిర్వహణ వంటి వాటికి ప్రధాన సహజ కారణాలలో ఒకటి. అటవీ నిర్మూలన కారణంగా వివిధ జంతు వృక్ష జాతుల నివాసాలను కోల్పోవడం. పర్యావరణ అసమతుల్యత, తీవ్రమైన వాతావరణ మార్పులు, నేల నాణ్యత తగ్గడం, నీటి చక్రం చెదిరిపోవడం జరుగుతాయి. 2030 నాటికి హరిత పునరుద్ధరణను సాధించడానికి పర్యావరణ సంక్షోభాలను పరిష్కరించడానికి, క్షీణించిన భూములను పునరుద్ధరించడం, వ్యవసాయ అటవీ విస్తరణ, అడవులను స్థిరంగా ఉపయోగించడం, స్థిరమైన అటవీ సంరక్షణకు మద్దతివ్వడానికి 140 కంటే ఎక్కువ దేశాలు ప్రతిజ్ఞ చేసిన ప్రకటన కీలకం. ఈ క్రమంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రపంచంలో అడవుల పెంపకాన్ని సాధించడంలో సహాయపడటానికి అదనంగా 19 బిలియన్ డాలర్లు కేటాయించబడ్డాయి. ఇందులో భాగంగాభారత జాతీయ అటవీ విధానం 1988 ప్రధానలక్ష్యం పర్యావరణ స్థిరత్వం, పర్యావరణ సమతుల్యతతో సహా పర్యావరణ సమతుల్యతను నిర్ధారించడం. ఇది అన్ని జీవ రూపాలు, మానవులు, జంతువులు, వృక్షాల జీవనోపాధికి కీలకం. మొత్తం భూభాగంలో మూడింట ఒకవంతు అటవీ విస్తీర్ణంలో ఉండాలి. భూమి నేల కోత, క్షీణత నివారించడానికి పర్వత కొండప్రాంతాలలో మూడింట రెండువంతుల విస్తీర్ణం అటవీ విస్తీర్ణంలో నిర్వహించబడుతుంది. ఈ విధానం అడవుల పెంపకం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత నివ్వాలని సూచించింది. ఈ విధానం ప్రకారం ఏటవాలులు, అసమాన భూభాగాలు, సరస్సుల పరీవాహక ప్రాంతాలు, నదులు, రిజర్వాయర్లు, తేమతో కూడిన వర్షారణ్యాలు, ఇతర సున్నితమైన ప్రాంతాలకు సంబంధించిన ప్రాజెక్టులకు పూర్తిగా రక్షణ కల్పించాలి. అటువంటి ప్రాంతాల్లో ఆపరేషన్ నిర్వహించడానికి ప్రభుత్వ అనుమతి తప్పనిసరి చేయాలి. కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని మార్గదర్శకాలను అందించాలి. వ్యవసాయాన్ని మార్చే పద్ధతిని తగ్గించడాన్ని సామాజిక అటవీ, శక్తితోటల ద్వారా భర్తీ చేయాలి. వనరుల పరిరక్షణ, రక్షణ సమర్థవంతమైన వినియోగం గురించి అవగాహన కల్పించేందుకు అటవీ విద్య, పరిశోధనలు నిర్వహించబడాలి. పథకం కింద చేపట్టిన వ్యూహాల ప్రభావవంతమైన పనితీరు కోసం సరైన చట్టాన్ని రూపొందించి, పాలసీని అమలు చేయాలి. ప్రత్యేక నిర్వహణ పద్ధతులను అనుసరించడం ద్వారా అడవి మంటలకు దారితీసే కార్యకలాపాలను నియంత్రించడం, మేత నియంత్రించడం చేయాలి. 1988 అటవీ విధానాన్ని ప్రవేశపెట్టడంతో చెట్లవిస్తీర్ణం, అటవీ విస్తీర్ణం, భౌగోళిక ప్రాంతంలో 20శాతం నుండి 25శాతానికి పెరిగింది. ప్రపంచంలో ఎక్కడైనా అడవుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలకు, అడవులను రక్షించేందుకు ప్రజలసహకారం

# ప్రజావాక్కు



## మాతృభాషనే అమలు చేయాలి

కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్లాన్ని విద్యాబోధన మాధ్యమంగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలు రెండూ ప్రాథమిక విద్యనుంచే ఆంగ్లమాధ్యమంలో బోధన ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపడుతున్నాయి. అందుకు అనుగుణంగా వచ్చేవిద్యాసంవత్సరం నుంచేఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించడానికి, ఆంధ్రప్రదేశ్ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. జపాన్, ఐర్లాండ్, పోలాండ్, ఫిన్లాండ్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగుతోంది. భారత రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీస్థాయిలో వీలైనంతవరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం కూడా ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే బోధన జరగాలి అని చెబుతోంది. మాతృభాషలో విద్యా బోధన వల్ల విద్యార్థికి బోధన అంశం సమగ్రంగా అర్థమవుతుంది. నైపుణ్యాలు పెరుగుతాయి.

-ఎసి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## టెట్ తెలుగు పేపర్ మూడు నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టెట్ లోపాలను సవరించాలని డిఈడి, బిఈడి, అభ్యర్థులకు న్యాయంచేయాలి. టెట్ పేపర్ రెండు తెలుగు భాషా పండితులకు సంబంధంలేని సోషల్ సబ్జెక్టు టెట్లో 60మార్కులు ఉండటం వల్ల చాలా నష్టపోతున్నారు. ప్రతిసారి టెట్విషయంలో నష్టం జరుగుతుంది. భాషా పండితులకోసం స్పెషల్ టెట్ తెలుగు పేపర్ మూడు నిర్వహించాలి. పేపర్ 1 నుంచి 8వ తరగతిలోపు పేపర్ 2లో 10వ తరగతి లోపు ఉండేలా చూడాలి. టెట్ లోపాలు సవరించి న్యాయం చేయాలి.

-దేవులపల్లి రమేశ్, హైదరాబాద్

## బృహత్తరమైన తీర్పు

సుప్రీంకోర్టు బృహత్తరమైన తీర్పును వెలువరించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను వివిధ పార్టీలకు సంబంధించిన బాండ్ల వివరాలు పేర్లతో సహా బయటపెట్టాలి అని చెప్పడమే ఆ మహత్తర తీర్పుకు కారణం. అయితే మేము చెప్పేవరకు ఆ పని చేయరా అంటూ కోర్టు కొంత అసహనం వ్యక్తం చేయడం ఇక్కడ గమనించదగ్గ అంశం.

-భారత అవినాష్, జనగామ

## ఉపాధ్యాయులు జాగ్రత్తలు పాటించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్నికలకోడ్ నియమాలు ఉల్లంఘించినందుకు కొన్ని చోట్ల వీఆర్వోలను, వాలంటీర్లను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కాబట్టి ఉపాధ్యాయులు జాగ్రత్తలు పాటించాలి. మధ్యాహ్న భోజన పథకం కొరకు పంపిణీ చేసే గ్రుడ్లపై నిర్దిష్ట దశ రంగు కోడ్ మాత్రమే ఆమోదించబడుతుంది. ఎలాంటి స్టాంప్ ఉండకూడదు. చిక్కీలుఇప్పటికే పంపిణీ చేయబడినందున, రేపర్ లేకుండా చిక్కీలు పిల్లలకు పంపిణీ చేయాలి. తొలగించబడిన చిక్కీరేపర్లను సేకరించిసురక్షితంగా పారవేయాలి. అలాగే బియ్యం సంచులను, రాగి, బెల్లం పొడులు కవర్లను సురక్షితంగా పారవేయాలి. పాఠశాలలో వివిధ పథకాలకి సంబంధించిన పోస్టర్స్ తొలగించాలి. టాబ్ల స్టిక్కర్లు తొలగించాలి. ఎన్నికల నియమావళి ఉన్నంతవరకు విద్యార్థులు బెల్టులు ధరించరాదని తెలపాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## ఒకే దేశం ఒకే ఎన్నిక

ఒకేదేశం ఒకే ఎన్నిక ద్వారా జమిలిఎన్నికలు జరపాలనుకోవడం అభినందించదగ్గదే. అయితే వివిధ రాష్ట్రాల్లో విస్తీర్ణం, ఓటర్లు తక్కువగా ఉన్నా చట్టసభ స్థానాలు ఎక్కువగా ఉన్నాయి. వివిధ కులాల రిజర్వేషన్ల శాతం, ప్రభుత్వ ఉద్యోగుల నియామకం, పదవీ విరమణ వయస్సు, కరవు భత్యం, కిస్తీలు, విద్యుత్, రవాణా చార్జీలు, ఉన్నత విద్యాభ్యాస రుసుములు వంటి ఎన్నో రాష్ట్రానికి, రాష్ట్రానికి పొంతన లేకుండా ఉన్నాయి. ఒకే కులం ఓ రాష్ట్రంలో ఉన్నత, పక్క రాష్ట్రంలో వెనుకబడిన లేదా మరో వర్గం పరిధిలో ఉండడంతో సామాజిక సమతుల్యం బీటలు వారుతున్నాయి. వ్యత్యాసాలన్నీ సరిచేసి ఒకే ప్రజా, ఒకే దేశం ప్రజా హక్కులను పరిగణనలోకి తీసుకొని జమిలి ఎన్నికలపై నిర్ణయం ప్రకటిస్తే బాగుంటుంది.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

## మంచినీళ్ల అక్రమ దందా

రాష్ట్రంలో మినరల్ వాటర్ పేరిటకోట్ల రూపాయల అక్రమ వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పల్లెలు, పట్టణాలు, నగరాలలో గుర్తింపు లేని వాటర్ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చిప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్లవ్యాపారం నడుస్తుంది

-కె.సతీష్రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి..

Jn??, ? ?`f ˝??, < ¥? /"˝ `?J? ` '???
¤??·?C ?*ł" N´ x??? ?"t?? ¢ u? '˝

21-3pg5.qxd:21-3pg5.qxd 1/1/02 5:55 AM Page 1



# అత్యంత సంతోషకరమైన దేశాలివే..



## 126వ స్థానంలో భారత్

**న్యూయార్క్, మార్చి 20:** ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశాల్లో ఫిన్లాండ్ మరోసారి అగ్రభాగాన నిలిచింది. ఏడు దఫాలుగా అదే స్థానంలో కొనసాగుతుండడం విశేషం. 'అంతర్జాతీయ ఆనంద దినోత్సవమైన బుధవారం మార్చి 20న యుఎన్ ఆధారిత సంస్థ తాజా ర్యాంకులను విడుదల చేసింది. ప్రపంచంలోని 143కి పైగా దేశాల ప్రజల మనోభావాలను తెలుసుకుని దీన్ని రూపొందించారు. సంతోష సూచీల్లో నార్డిక్ దేశాలైన ఫిన్లాండ్ మొదటి స్థానం, డెన్మార్క్ రెండవ స్థానం, ఐస్‌లాండ్ మూడవ స్థానంలో వరుసగా తొలి మూడు ర్యాంకులను దక్కించుకున్నాయి. ఈ జాబితాలో భారత్ 126వ స్థానంలో నిలిచింది. చైనా 60వ స్థానం, నేపాల్ 93వ స్థానం, పాకిస్థాన్ 108వ స్థానం, మయన్మార్ 118వ స్థానాల్లో నిలిచాయి. అయితే ఈ విషయంలో మనకన్నా మెరుగైన స్థితిలో ఉన్నాయని నివేదిక పేర్కొంది. తాలిబన్ల పాలన లోకి వెళ్లిన తర్వాత తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న అఫ్గానిస్థాన్ ఈ జాబితాలో అట్టడుగున నిలిచింది.

ఆత్మ సంతృప్తి, తలసరి జిడిపి, సామాజిక మద్దతు, జీవన కాలం, స్వేచ్ఛ, దాతృత్వం, అవినీతివంటి అంశాల ఆధారంగా ఈ జాబితాను రూపొందిస్తారు. దాదాపు దశాబ్దకాలంలో అమెరికా, జర్మనీ మొదటిసారిగా తొలి 20 స్థానాల నుంచి ఈ యేడాది కిందకు దిగజారాయి. కోస్టారికా, కువైట్ తొలిసారి టాప్-20లోకి చేరాయి. వరుసగా 12, 13 స్థానాలు దక్కించుకున్నాయి. తొలి పది దేశాల్లో పెద్ద దేశమేదీ లేదని నివేదిక తెలిపింది. తొలి పదింటిలో 1.5కోట్ల కంటే ఎక్కువ జనాభా కలిగినవి నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా మాత్రమే. టాప్-20లో కెనడా, యూకే మాత్రమే మూడు కోట్ల కంటే అధిక జనాభా ఉన్న దేశాలు. 2006-10 నుంచి అఫ్గానిస్థాన్, లెబనాన్, జోర్డాన్ ప్రజలు సంతోషాన్ని గణనీయంగా కోల్పోయినట్లు నివేదిక తెలిపింది. సెర్బియా, బల్గేరియా, లాత్వియా వంటి దేశాల్లో పరిస్థితి గణనీయంగా మెరుగుపడింది. పెద్ద వారితో పోలిస్తే తక్కువ వయసు వారే ఆనందంగా ఉన్నట్లు ఈ యేడాది నివేదిక పేర్కొంది.

అయితే ప్రపంచవ్యాప్తంగా ఇది ఒకేరకంగా లేదని తెలిపింది. ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో 30 యేళ్ల కంటే తక్కువ వయసున్న వారిలో సంతోషం గణనీయంగా తగ్గింది. అక్కడి పెద్దలే ఆనందంగా ఉన్నట్లు తేలింది. మధ్య, తూర్పు ఐరోపాలో మాత్రం అన్ని వయసుల వారిలో సంతోషం పెరిగినట్లు వెల్లడించింది. పశ్చిమ ఐరోపాలో అందరూ ఒకేరకమైన ఆనంద స్థాయులను అనుభవిస్తున్నట్లు తేలింది. సంతోషకర స్థాయిలో అసమానత ఒక్క ఐరోపా మినహా ప్రపంచవ్యాప్తంగా పెరిగిందని, ఇది ఆందోళన కలిగించే విషయమని నివేదిక అభిప్రాయపడింది.

**ఫిన్లాండ్ ప్రజల సంతోషానికి కారణాలివే..**

ఫిన్లాండ్ ప్రజలు ఆనందంగా ఉండడానికి ప్రకృతితో దగ్గరి సంబంధం, ఆరోగ్యకరమైన వర్క్-లైఫ్ బ్యాలెన్స్ కారణమని యూనివర్సిటీ ఆఫ్ హెల్సింకీ పరిశోధకురాలు జెన్నిఫర్ డీ పావోలా తెలిపారు. 'జీవితంలో విజయం' అనే అంశంపై అక్కడి ప్రజలకు మెరుగైన అవగాహన ఉందని పేర్కొన్నారు. అమెరికా వంటి దేశాల్లో ఆర్థిక ఎదుగుదలను జీవితంలో విజయానికి ముడిపెడతారని, ఫిన్లాండ్‌లో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటాయని వివరించారు. ప్రభుత్వ వ్యవస్థలపై విశ్వాసం, చాలా తక్కువ స్థాయిలో అవినీతి, ఉచిత ఆరోగ్య సంరక్షణ, విద్య కూడా వారి సంతోషకరమైన జీవితానికి మరికొన్ని కారణాలుగా పేర్కొన్నారు.



# రాజకీయాల్లో స్టార్టప్‌లను పదేపదే లాంచ్‌చేయాలి..!

## రాహుల్‌పై ప్రధానిమోడీ సెటైర్లు

**న్యూఢిల్లీ, మార్చి 20:** ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌పార్టీ, రాహుల్‌గాంధీలపై సెటైర్లు ఎక్కువ పేలుస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఒక వెంచర్‌పనిచేయకపోతే ఇతర మార్గాల్లోకివెళ్లే స్టార్టప్‌ల మాదిరిగా కాకుండా రాజకీయాల్లో కొందరిని పదేపదే లాంచ్‌చేయాల్సిన అవసరం ఉంటుందని రాహుల్‌పై సెటైర్లువేసారు. స్టార్టప్ మహా కుంభ్‌లో ఆయన మాట్లాడుతూ స్టార్టప్‌లను చాలామంది ప్రారంభిస్తారని రాజకీయాల్లో ఆసంఖ్య చాలా ఎక్కువగా ఉంటుందని అన్నారు. కొందరినయితే పదేపదే లాంచ్‌చేయాల్సి ఉంటుందని ఎద్దేవాచేసారు. తాము మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని, ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్‌ను సమర్పిస్తామని స్పష్టం చేసారు. 2014లో మనదేశంలో 100 కంటే తక్కువ స్టార్టప్‌లు ఉండేవని కానీ ఇపుడు 1.25 లక్షల రిజిస్టర్డ్‌స్టార్టప్‌లు ఉన్నాయన్నారు. 12 లక్షలమంది యువత నేరుగా వాటితో అనుబంధం కలిగి ఉన్నారన్నారు. ఈరోజు భారత దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్దస్టార్టప్ ఎకోసిస్టమ్‌గా అవతరించిందని, మనవద్ద 100కు పైగా యూనికార్న్‌లు ఉన్నాయని అన్నారు. ఇండియన్ స్టార్టప్స్ 12 వేలకంటే ఎక్కువ పేటెంట్లను దాఖలుచేసాయని, అయితే పేటెంట్ల ప్రాముఖ్యతను గ్రహించనివారు ఇంకా చాలా మంది ఉన్నారన్నారు.

ప్రపంచం వేగంగా దూసుకుపోతున్న తరుణంలో పేటెంట్‌లకోసం దాఖలుచేయాలని పారిశ్రామిక వేత్తలను ఆవిష్కర్తలను సూచించారు. ఒకప్పుడు చదువుకుంటే ఉద్యోగం వచ్చేదని, ప్రభుత్వ ఉద్యోగం ఉంటే స్థిరపడొచ్చని అనుకునేవారని కానీ ఇపుడు ఆ మైండ్‌సెట్ పూర్తిగా మారిపోయిందని ప్రధాని అన్నారు. అంతకుముందు ఆవిష్కర్తలు నిధులగురించి ఆందోళన చెందేవారని ఫైనాన్సింగ్ ఉన్నవారు మాత్రమే వ్యాపారం చేయగలరని నమ్మేవారని కానీ స్టార్టప్ సంస్కృతి ఆ ఆలోచనా విధానాన్ని విచ్ఛిన్నంచేసిందన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి కార్యక్రమాలతో దేశ యువత తమ సత్తా నిరూపిస్తోందని అన్నారు. ఇండియన్‌స్టార్టప్స్ స్పేస్ వంటి కీలకరంగాల్లోకూడా తమ పనితనం చాటుతున్నాయని, ఇప్పటికే కొన్ని స్టార్టప్‌లు స్పేస్ షటిల్‌నుప్రారంభించాయనిమోడీ ప్రశంసించారు.



## 22 వరకు హెచ్ 1బి వీసా దరఖాస్తు గడువు

**వాషింగ్టన్, మార్చి 20:** విదేశీ వృత్తి నిపుణులు 2025 ఆర్థిక సంవత్సరానికి హెచ్ 1బి వీసా దరఖాస్తు పెట్టుకోవడానికి ఈ నెల 22తో గడువు ముగుస్తుంది. భారతీయ సాంకేతిక నిపుణుల్లో విపరీతమైన గిరాకీ ఉన్న ఈ వీసా కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ మార్చి 6న మొదలైంది. విదేశీ ఉద్యోగులు అమెరికాలో పనిచేయడానికి అనుమతించే హెచ్ 1 బి వీసా కోసం ఐ129 ఫారంను, ప్రీమియం ప్రాసెసింగ్‌కు ఐ907 ఫారంను నింపవలసి ఉంటుంది. ఇవి రెండూ మైయు. ఎస్.సి.ఐ.ఎస్ వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. హెచ్1బి క్యాప్ పిటిషన్లకు ఆన్‌లైన్‌లో ఫారాల దాఖలు ప్రక్రియ ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానుంది. ప్రతి యేటా 65,000 హెచ్1 బి వీసాలను మంజూరు చేస్తారు. దీన్నే హెచ్ 1 బి క్యాప్ అంటారు. మరో 20,000వీసాలను అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన వారికి కేటాయిస్తారు. హెచ్ 1బి వీసాలలో అత్యధికం భారతీయ, చైనా టెక్ నిపుణులకే అందుతున్నాయి.

## 'ఉచిత హామీల్లు విచారణకు అంగీకరించిన సుప్రీం



**న్యూఢిల్లీ, మార్చి 20:** ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇస్తున్నతీరుపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని విచారించేందుకు భారత సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. సార్వత్రిక ఎన్నికలకు తొలి నోటిఫికేషన్ విడుదలైన రోజు కీలక పరిణామం చోటు చేసుకుంది ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇస్తున్న తీరుపై దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని విచారించేందకు భారత సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. త్వరలోనే దీన్ని లిస్ట్ చేస్తామని పేర్కొంది. ఉచిత హామీలు ప్రకటించే పార్టీల గుర్తుతు, రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసేందుకు ఎన్నికల సంఘం తన అధికారాలను ఉపయోగించేలా ఆదేశించాలని పిటిషన్ సుప్రీం కోరుటనకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చే వాగ్దానా లపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృ త్వంలో త్రిసభ్య ధర్మాసనం పరిశీలించింది లోక్ సభ ఎన్నికల కంపేట మందు దీనిపై విచారణ జరపాలని పిటిషన్‌తరఫున హాజరైన సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది విజయ్ హన్సా రియా చేసిన విజ్ఞప్తిని న్యాయస్థానం పరిగణన లోకి తీసుకుంది. ఇది ముఖ్యమైన అంశం. దీనిని రేపు బోర్డు ముందు ఉంచుతాం త్రిసభ్య ధర్మా సనం పేర్కొంది.

రాజకీయ పార్టీలు ఇచ్చే వాగ్దానాలపె చర్యలు తీసుకునేలా ఈసీని ఆదేశం చాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ సుప్రీం కోర్టులో పిల్ దాఖలుచేశారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే పథకాలపై రాజకీయ పార్టీలు ఇచ్చే అసంబద్ధ హామీలు ఓటర్లను ప్రభావితం చేస్తాయన్నారు. ఇవి నిష్పక్షపాతం ఎన్నికల ప్రక్రియ ఆటంకం కలిగిస్తాయన్నారు. రాజకీయ లబ్ధి పొందే ఉద్దేశంతో ఇచ్చే ఇటువంటి ప్రజాకర్ష ణీయ చర్యలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని, వీటిపై నిషేధ విధించాలని అందులో పేర్కొన్నారు. వీటిపై ఎన్నికల సంఘం తగు చర్యలు తీసుకునేలా ఆదేశించాలని పిటిషన్ కోరారు.

## రామనవమి అల్లర్లలో మరో 11 మందిని అరెస్టుచేసిన ఎన్ఐఎ

**న్యూఢిల్లీ, మార్చి 20:** పశ్చిమబెంగాల్‌లో శ్రీరామనవమి సందర్భంగాజరిగిన అల్లర్లకు సంబంధించి దర్యాప్తుచేపట్టిన ఎన్ఐఎ 11 మందిని అరెస్టుచేసింది. ఇప్పటికే ఈకేసులో గతనెల 26వ తేదీ 16 మందిని అరెస్టుచేసింది. గత ఏడాది మార్చినెలలోజరిగిన రామనవమి వేడుకల్లో భారీ ఎత్తున హింస ప్రజ్వరిల్లింది. దీనిపై దర్యాప్తుచేపట్టిన ఎన్ఐఎ ఆరుకేసులు నమోదుచేసింది. ప్రత్యేకించి ఒక కులానికిచెందిన వారిని టార్గెట్‌చేస్తూ అల్లర్లుజరిగాయని, రామ నవమి రోజున శిబ్‌పూర్‌లో జరిగిన ర్యాలీ నిర్వహిస్తుండగా ఈ అల్లర్లు చెలరేగినిట్లు హౌరా పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసారు. విచారణల్లో ఎన్ఐఎ నిందితులను వీడియో ఫుటేజిద్వారా గుర్తించి వివిధప్రాంతాల్లో ఉన్న వారందరినీ అరెస్టులుచేసింది.

షమీమ్ అహ్మద్, బల్వంత్‌సింగ్, మెహూద్ ఆలమ్, మేఫూజ్ ఆలం, షంషాద్ ఆలమ్, డేనిష్; మహ్మద్ ఆలీ., సూరజ్, సలీమ్‌జావేద్, సర్ఫరాజ్ ఆలమ్, లాలన్, ఫిరోజ్‌ఖాన్, ఎండి సమీర్ అన్సారి, షంషాద్ హుస్సేన్‌ఖ,షంసాద్ ఆలీ అలియాస్ రాజా వంటి వారున్నారని ఎన్ఐఎ ప్రకటించింది. వీరంతాకూడా శిబ్‌పూర్‌కు చెందినవారేనని, ప్రాథమికంగా ఈకేసును పశ్చిమబెంగాల్ పోలీసులు 36 మందిపై నమోదుచేసారు. పిఎంబస్తీలో చెలరేగిన ఈ అల్లర్లకు సంబంధించి హౌరాపోలీసులు కేసు నమోదుచేసారు. కోల్‌కత్తా హైకోర్టు గత ఏడాది ఏప్రిల్‌నెలలో అన్ని కేసులను ఎన్ఐఎకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

# 'నో రోడ్, నో ఓట్'..

## రోడ్డు వేయకపోతే ఓట్లు వేయమంతే!: వివిఐపి సిట్‌లో ఓ విలేజ్ నిరసన

**లక్నో, మార్చి 20:** ఇంకొన్ని రోజుల్లో లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలు జరగనున్న క్రమంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అమేథీ లోక్‌సభ నియోజకవర్గంలోని జామో బ్లాక్ పరిధిలోని పురే అల్పి తివారీ అనే కుగ్రామం ప్రజలు తమ గ్రామానికి రోడ్డు వేయాలని నిరసనకు దిగారు. గ్రామం వెలుపల స్థానికులు నినాదాలు చేస్తూ వచ్చే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరిస్తూ రోడ్డు వేయకపోతే ఓట్లు వేయబోమని బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. వివిఐపి నియోజకవర్గంగా పరిగణించే అమేథీ 2019లో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ గెలిచే వరకు నెహ్రూ, గాంధీ కుటుంబం ప్రాతినిథ్యం వహించింది. గ్రామస్తుల నిరసన గురించి సమాచారం అందిందని తదుపరి విచారణ తర్వాత సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని గౌరీగంజ్ ఎస్‌డిఎం దిగ్విజయ్ సింగ్ వెల్లడించినట్లు ఒక వార్తా సంస్థ తెలిపింది. ఆ కుగ్రామానికి చెందిన ఓం ప్రకాష్ ఓఝా అనే వ్యక్తి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా తమ గ్రామ దుస్థితిని తెలియజేశారు. గ్రామాన్ని సమీప ప్రాంతాలకు కలుపుతున్న ఏడు చిన్న అస్తవ్యస్తమైన రోడ్లు ఉన్నప్పటికీ సరైన రోడ్లు లేకపోవడాన్ని ఎత్తిచూపారు. గ్రామానికి సరైనరోడ్డు లేకపోవటంతో గ్రామానికి చెందిన యువతీ యువకుల వివాహాలు వేరే చోట చేయాల్సివస్తోందని, వర్షం పడితే బైక్‌లు కదిలే పరిస్థితి లేదని వాపోయాడు.



## చైనాలో ఘోర బస్సు ప్రమాదం

### 14 మంది మృతి

**బీజింగ్, మార్చి 20:** చైనాలో ఘోర బస్సు ప్రమాదం సంభవించింది. ఉత్తర చైనాలోని షాంగ్సీ ప్రావిన్స్‌లో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఎక్స్‌ప్రెస్‌వే టన్నెల్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో పదిమందికిపైగా మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. స్థానిక మీడియా వెల్లడించిన ప్రకారం హుబేయ్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ ఘటన చోటు చేసుకుంది. సుమారు 51 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు టన్నెల్‌ను ఢీకొట్టడంతో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 37 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రత్యర్థులపై 'ప్రైవేట్ కన్ను!'

**న్యూఢిల్లీ, మార్చి 20:** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో దేశవ్యాప్తంగా రాజకీయ వేడి రాజుకుంది. ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు, టికెట్లు కోరుతున్న ఆశావహులు వారి ప్రత్యర్థులు, సహచరుల కదలికలపై దృష్టి పెడుతున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు కూడా ఇతర పార్టీల వ్యూహాలను పసిగట్టేందు ప్రయత్నిస్తున్నాయి. ఇందుకోసం ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుంటున్నాయి. దీంతో ప్రైవేట్ డిటెక్టివ్ ఏజెన్సీలకు భారీ గిరాకీ పెరుగుతున్నట్లు తెలుస్తోంది. రాజకీయ ఫిరాయింపులు, క్యాంపులు మార్చడం వంటి వ్యవహారాల నేపథ్యంలో కీలక సమాచారాన్ని ప్రత్యర్థులకు అందించే అవకాశం ఉన్న వారిపై నిఘా ఉంచే పనిని డిటెక్టివ్ ఏజెన్సీలకు రాజకీయ పార్టీలు అప్పగిసున్నాయట. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఎవరు పార్టీలు మారే అవకాశం ఉందనే విషయాన్ని గుర్తించడం వీరి పని. అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు ఎంత ఖర్చు చేసేందుకైనా రాజకీయ పార్టీలు వెనుకాడటం లేదని నిఘా సంస్థలు చెప్పడం గమనార్హం. ప్రత్యర్థుల అవినీతి, నేర చరిత్ర, కుంభకోణాలు, అక్రమ సంబంధాలు, వీడియో సంబంధిత సమాచారం.

అనుసంచాల్సిన వ్యూహాలే ప్రధాన అంశాలుగా డిటెక్టివ్‌లను నియమించుకుంటున్నారు. ప్రత్యర్థులతో తమ సహాయకులు, సిబ్బంది కుమ్మక్కు అవుతున్నారా? అనే విషయాన్ని ముందుగానే పసిగట్టేందుకు రాజకీయ నాయకులు, అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. అభ్యర్థుల జాబితాలో పేర్లు లేకపోవడంతో నిరాశకు గురైన వారితో పాటు, సీటు పొందిన వారు తమ ప్రత్యర్థుల బలాలను తెలుసుకునేందుకు డిటెక్టివ్‌లను సంప్రదిస్తున్నారని ఢిల్లీ కేంద్రంగా పనిచేసే జిడిఎక్స్ డిటెక్టివ్స్ లిమిటెడ్ ఎండి మహేశ్ చంద్ర శర్మ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నిఘా అనేది ఎంతోకాలంగా ఉందన్నారు. ప్రత్యర్థుల సమాచారమే కాకుండా అభ్యర్థుల బలాలు, ఎన్నికల్లో విజయం సాధిస్తే పదవులు నిర్వర్తించే సామర్థ్యాలపై నివేదికలు రూపొందించాలని కోరుతున్నట్లు చెప్పారు. అభ్యర్థులే కాకుండా పార్టీలకు నగదు, మద్యం ఎక్కడ నుంచి వస్తోంది? వాటిని ఎక్కడ నిలువ చేస్తారు? వంటివి కనిపెట్టే పనులను డిటెక్టివ్‌లకు అప్పగిస్తారన్నారు. ప్రత్యర్థుల ప్రజాదరణతో పోలిస్తే తమ అభ్యర్థి బలాబలాలు, రాజకీయాల్లో కొత్త ముఖాలను దించే అంశంపైనా తమను సంప్రదిస్తున్నారని ఢిల్లీ కేంద్రంగా పనిచేసే మరో డిటెక్టివ్ ఏజెన్సీ ఎండి పేర్కొన్నారు. సమగ్ర సర్వేల ద్వారా ఎన్నికల ఫలితాలను కూడా అంచనా వేయడం మరో ముఖ్య అంశమన్నారు. ఇలా ఎన్నికల ప్రచార సమయంలో డిటెక్టివ్‌ల పాత్ర ఇటీవల గణనీయంగా పెరిగిందని తెలిపారు.

# నన్ను క్షమించండి..నా మాటలు వెనక్కి తీసుకుంటున్నా: కేంద్రమంత్రి

**బెంగళూరు, మార్చి 20:** రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసులో నిందితుడికి సంబంధించిన ప్రాంతం గురించి కేంద్రమంత్రి శోభా కరంద్లాజే చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో మంత్రి క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది. తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నట్లు పోస్టు పెట్టారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. నిందితుడు మల్నాడు వాసి అని, గతంలో తమిళనాడులోని కృష్ణగిరి అటవీ ప్రాంతంలో ఆయుధాలను వినియోగించడంలో ఇచ్చే శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నాడని ప్రాథమికంగా తేలింది. దాంతో మంత్రి చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అనుసరిస్తోన్న బుజ్జగింపు రాజకీయాలే కారణమంటూ విమర్శలు చేశారు. ఈ ఆరోపణలపై స్టాలిన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమెపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తన వ్యాఖ్యలు దుమారం రేపడంతో సామాజిక మాధ్యమాల వేదికగా ఆమె క్షమాపణలు తెలియచేశారు. 'నేను చేసిన వ్యాఖ్యలు ఏ ఒక్క వర్గాన్ని ఉద్దేశించినవి కాదని తమిళనాడు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని అనుకుంటున్నాను. కృష్ణగిరిలో శిక్షణ పొందిన నిందితుడిని ఉద్దేశించే నేను మాట్లాడాను. అయితే నా మాటలు కొందరిని బాధించాయని అర్థమైంది. అందుకు క్షమాపణలు తెలియచేస్తున్నాను. నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నాను' అని ఆమె పోస్టు పెట్టారు. ఈ నెల ఒకటో తేదీన బెంగళూరులోని బ్రూక్‌ఫీల్డ్‌లో ఉన్న రామేశ్వరం కెఫేలో బాంబు పేలిన ఘటనలో 9 మంది గాయపడిన విషయం విదితమే.

## కల్తీమద్యం సేవించి నలుగురు మృతి


**చండీగఢ్, మార్చి 20:** పంజాబ్ రాష్ట్రంలో మరోసారి కల్తీ మద్యం వ్యవహారం కలకలం రేపింది. సంగ్రూర్ జిల్లాలో కల్తీ మద్యం సేవించి నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు పోలీసులు వివరాలు వెల్లడించారు. దిర్బా పోలీసుస్టేషన్ పరిధిలోని గుజ్రాన్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు వెల్లడించారు. కాగా, ఏప్రిల్ 2023లో సంగ్రూర్‌లో నకిలీ మద్యం తాగి ముగ్గురు వ్యక్తులు మరణించారు అదే విధంగా 2020 ఆగస్టులో రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో లూథియానాకు చెందిన ఓ దుకాణం తయారు చేసిన మద్యం తాగి కనీసం 112 మంది ప్రాణాలు కోల్పోయారు.

# ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుకు జీవిత ఖైదు



**ముంబయి,మార్చి 20:** నకిలీ ఎన్ కౌంటర్‌కేసులో మహారాష్ట్రకు చెందిన మాజీ పోలీసు అధికారి ప్రదీప్ శర్మకు జీవితఖైదు పడింది.2006లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో గ్యాంగ్‌స్టర్ చోటారాజన్ అనుచరుడు రామ్‌నారాయణ్ గుప్తాను ప్రదీప్ కాల్చి చంపిన కేసులో ఆయనకు ఈ శిక్ష ఖరారు చేశారు. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా వంద మందకి పైగా గ్యాంగ్‌స్టర్లను మట్టుపెట్టి,ఇప్పుడు దోషిగా మిగిలారు. ఇంతకీ ఎవరీ ప్రదీప్‌శర్మ? ప్రదీప్ శర్మ 1983లో పోలీసు ఉద్యోగంలో చేరారు. ముంబయి అండర్ వరల్డ్ డాన్ చోటా రాజన్, ఇతర గ్యాంగ్‌స్టర్లకు చుక్కలు చూపించారు. ఒకే ఏడాదిలో రాజన్ అనుచరుడు వినోద్ మట్కర్, దావూద్ ఇబ్రహీంకు చెందిన డి.కంపెనీ గ్యాంగ్‌స్టర్ సాదిక్ కాలియాను ఎన్‌కౌంటర్లలో కాల్చిచంపారు.2003లో తిరిగి బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. నకిలీ ఎన్‌కౌంటర్ కేసులో 2010లో ఆయన్ను అరెస్టు చేశారు. ఆ ఎన్‌కౌంటర్‌లో రామ్‌నారాయణ్ గుప్తా అలియాస్ లఖన్ భయ్యా మృతి చెందారు. ఈ కేసును విచారించి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. నాలుగు సంవత్సరాల శిక్షఅనంతరం 2013లో బయటకు వచ్చారు. 2019లో తన పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసిన ఆయన శివసేనలో చేరారు. తర్వాత పార్టీ అసెంబ్లీలో పోటీ చేసి, ఓటమని చవిచూశారు. ఇదిలా ఉండగా మూడేళ్ల క్రితం దక్షిణ ముంబయిలో ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ ఇంటికి సమీపాన పేలుడు పదార్థాన్ని గుర్తించిన ఘటన సంచలనం సృష్టించింది. ఆ వాహన యజమానిగా చెబుతున్న హిరేన్ మన్‌సుఖ్ శవమై కనిపించాడు. ఈ కేసుల విచారణ సమయంలో ప్రదీప్ పేరు వెలుగులోకి వచ్చింది. వీటికి సంబంధించి 2021లో జాతీయ దర్యాప్తు సంస్థ అరెస్టు చేసింది. ఒటిటి సిరీస్ ముంబయి మాఫియా పోలీస్ వర్సెస్ అండర్ వరల్డ్ తో 2023లో ఆయన పేరు మరోసారి తెరపైకి వచ్చింది.శర్మ, ఆయన బృందం ముంబయిలో డి-కంపెనీని ఎలా అణచివేసిందో అందులో చూపించారు. అందులో ప్రతీప్ శర్మ పాత్రలో ఆయనే నటించడం విశేషం.తాజాగా రామ్ నారాయణ్ గుప్తా ఎన్‌కౌంటర్ కేసులో దోషిగా నిర్ధారించిన బాంబేహైకోర్టు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఇచ్చింది. మూడువారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. అలాగే ప్రదీప్ నిర్దోషిగా ప్రకటిస్తూ 2013లో కింద కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు తప్పు పట్టింది. ఇదే కేసుకు సంబంధించిన పోలీసు సిబ్బందితో సమారు 13 మందికి జీవిత ఖైదీ విధిస్తూ కింద కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది.మరో ఆరుగురికి ఆ శిక్షను రద్దు చేసి నిర్దోషులుగా ప్రకటించింది.

# స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి వరుణ్ గాంధీ!



**లక్నో, మార్చి 20:** దేశంలో ఎన్నికల హడావిడీ ఉంది.లోక్‌సభతోపాటు పలు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో జాతీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపిక, ప్రచారాలపై దృష్టి సారించాయి. దీంతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. తమకు టెకెట్ దక్కుతుందని గంపెడు ఆశలు పెట్టుకున్న వారికి సీటు రాకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వతంత్ర్యగా లేదా వేరే పార్టీ తీర్థం పుచ్చుకొనైనా పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఈ క్రమంలో బిజెపి నేత వరుణ్ గాంధీ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని ఫిలిబిత్ నుంచి బిజెపి లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. అయితే కొంతకాలంగా వరుణ్ కాషాయ పార్టీ విధానాలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. దీంతో ఈ సారి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి టికెట్ ఇచ్చేందుకు సుముఖంగా లేనట్లు ప్రచారం నడుస్తోంది.పిలిభిత్ స్థానం నుంచి బిజెపి తకు టిక్కెట్ ఇవ్వకపోతే స్వతంత్ర్య అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఫిలిబిత్ స్థానానికి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను ఆయన ప్రతినిధులు ఢిల్లీ నుంచి యూపీకి ఇప్పటికే తీసుకొచ్చారని పేర్కొన్నాయి. ఫిలిబిత్ స్థానానికి బిజెపి ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదు. ఉత్తరప్రదేశ్ బీజేపీ ఇప్పటికే పలువురు అభ్యర్థులను ప్రకటించింది. అంబేద్కర్ నగర్ నుంచి బీఎస్పీ మాజీ ఎంపీ రితేష్ పాండేని పోటీకి దించగా.. హేమమాలిని, రవి కిషన్, అజయ్ మిశ్రాతేని, మహేష్ శర్మ, ఎస్‌పీఎస్ బాఘెల్, సాక్షి మహారాజ్‌లను తమ స్థానాల నుంచి మరోసారి అవకాశం ఇచ్చింది. ప్రధాని నరేంద్ర మోడీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసి నుంచి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నోనుంచి, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అమేథీ నుంచి పోటీ చేయనున్నారు. కాగా, ఉత్తర ప్రదేశ్‌నుంచి బిజెపి ఎంపీగా ఉన్న వరుణ్ గాంధీ బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలపై పలు సందర్భాల్లో తన అసమ్మతి గళాన్ని వినిపిస్తూ వస్తున్నారు.

# సిఎం జగన్ పోరాటాలు చేయకుండానే బలహీనవర్గాలకు అండగా నిలిచారు: ఎంపి ఆర్.కృష్ణయ్య



**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త:** బీసీ,ఎస్సీ,ఎస్టీ.మైనార్టీలకు చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయనంతగా మేలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందని వైకాంగ్రెస్‌పార్టీ రాజ్యసభ సభ్యుడు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు.బుధవారం ఆయన విజయవాడలో వైకాంగ్రెస్ పార్టీ నాయకుడు,తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్‌తో సమావేశమయ్యారు.రాజకీయంశాలపై మాట్లాడారు.అనంతరం ఆర్ కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సమర్దవంతంగా పనిచేస్తోందన్నారు.బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలుస్తోందన్నారు.50 ఏళ్ళ నుంచి బీసీల కోసం పోరాటాలు చేస్తున్నామన్నారు.12 వేల ఉద్యమాలను చేసామన్నారు.2 వేల జీవోలు సాధించామన్నారుఎటువంటి పోరాటాలు చేయకుండానే బీసీ ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు ఆఖరికి అగ్రవర్ణ పేదలకు సీఎం జగన్ అన్ని విధాలుగా అండగా ఉన్నారన్నారు.

సీఎం జగన్ చూసి దేశంలోని ఇతర రాష్ట్రాల సీఎంలు ఆశ్చర్యపోతున్నారన్నారు. సీఎం జగన్‌కి ఉన్నంత ధైర్యం ,సాహసం, నిజాయితీ ఎవరికి లేవన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు చరిత్రలో ఎప్పుడు చేయనంత మేలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు మమ్మల్ని ఓట్లు బ్యాంకులుగానే చూసాయన్నారు.సీఎం జగన్ మాత్రమే తన కుటుంబంలా చూసుకున్నారన్నారు.

వైఎస్ జగన్‌ను మళ్ళీ సీఎంగా చూసుకోవాలన్నారు. ప్రజల అభివృద్దే సీఎం జగన్ అభివృద్ధి, ప్రజలు దేవుడి ఫోటోతో పాటు సీఎం జగన్ ఫోటోన పెట్టుకుంటున్నారు. నేను కర్నూలులో స్వయంగా చూసానన్నారు. సీఎం జగన్ రాజకీయ నాయకుడు కాదన్నారు. సంఘ సంస్కర్త అన్నారు. ఏపీ సీఎంగా జగన్‌నే మళ్ళీ గెలవాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ఆంధ్రప్రదేశ్‌కు మహర్దశ

## రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి అప్పారావు



**జగ్గయ్యపేట, మార్చి 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు మహర్ధశ రావాలంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెప్పించే సత్తా కూడా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉన్నదని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉద్ఘాటించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో నాలుగు మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, సిపిఐ స్థానిక నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి అప్పారావు, సీనియర్ నాయకులు రేపాల మోహనరావు, దాచేపల్లి వీరభద్రరావు, పాలేటి సతీష్, నాగేశ్వరరావు, నంజాల ధనుంజయరావు, ఎస్‌డి వాజవలి, సన్నే రామారావు, బాషా, కుమారస్వామి, సిపిఐ నాయకులు శివాజీ తదితరులు పాల్గొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించాలని, రాష్ట్రంలో గాడితప్పిన పరిపాలనను సరిదిద్దటంతోపాటు వ్యవస్థలను పునర్వ్యవస్థీకరణ చేయటం జరుగుతుందన్నారు. అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని నేతలు పిలుపునిచ్చారు.

కాగా పలు గ్రామాల నుండి సమావేశానికి విచ్చేసిన బిజెపి, వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని పార్టీ కండువాలతో నేతలు స్వాగతించారు.

# జంట హత్యల కలకలం!

### - ఒకరితో పరిచయం.. మరొకరితో చనువే హత్యలకు ప్రధాన కారణం

### - ఘటనా స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పి, డిఎస్పిలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, పిఠాపురం, మార్చి 20, ప్రభాతవార్త :** గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలు గ్రామ శివారు లక్ష్మీపురం పంట పొలాల్లో బుధవారం జరిగిన జంట హత్యలు కలకలం రేపాయి. ఘటనా స్థలాన్ని అడిషనల్ ఎస్పి భాస్కరరావు, డిఎస్పి హనుమంతరావు, ట్రైనింగ్ డిఎస్పీ ప్రమోద్, సిఐ శ్రీనివాస్ పరిశీలించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేబ్రోలుకు చెందిన పి.శ్రీను (45), పి.లోవమ్మ (35)ను అదే గ్రామానికి చెందిన ఎల్ నాగబాబు పంట పొలంలో కత్తితో విచక్షణారహితంగా నరకడంతో ఇరువురు సంఘటన స్థలంలోనే మృతి చెందారని తెలిపారు. అనంతరం గ్రామంలోకి వెళ్లి మృతురాలు లోవమ్మ తల్లి రామలక్ష్మి పైన కూడా కత్తితో దాడి చేశాడు. ఆమెను వైద్యం కోసం తొలుత పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గత కొంత కాలంగా లోవమ్మ తన భర్తతో విభేదాలు కారణంగా దూరంగా ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఆమెకు ఒక కూతురు వివాహం అయ్యింది. ఇద్దరు కొడుకులు ఉన్నారు. నాగబాబు కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు భార్య , ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు. మృతుడు శ్రీను వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. లోవమ్మ, నాగబాబులు గత కొంత కాలంగా సహజీవనం సాగిస్తున్నారని, నాగబాబును దూరం పెట్ట్టడమే కాక శ్రీనుతో చనువుగా ఉండటం గమనించి ఇద్దరి మధ్య తరచూ గొడవలు అయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం బెండకాయలు కోసేందుకు లోవమ్మ, శ్రీను పొలంలోకి పనికి వెళ్లింది.దాంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన నాగబాబు పక్కా ప్రణాళికతో మాటువేసి ఈ హత్యలకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిసు ్తన్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పరారీలో ఉన్న నిందితుడు కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# రత్నం విద్యాసంస్థల అధినేత కేవి రత్నం కన్నుమూత



**నెల్లూరు, మార్చి20 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు, తిరుపతి,చిత్తూరు జిల్లాల్లో ఎంతో ప్రసిద్ది కలిగిన రత్నం విద్యాసంస్థల అధినేత కేవి రత్నం(79) బుధవారం కన్నుమూశారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యకారణాలతో బాధపడుతున్న ఆయన బుదవారం మృతి చెందారు. 1943 మే23న చలపనాయుడుపల్లి అనే కుగ్రామంలో జన్మించిన ఆయన అంచలంచలుగా ఎదిగి నెలూరు నగరంలోని విఆర్ కళాశాలలో అద్యాపకులుగా పనిచేశారు. అనంతరం జయంతి ట్యూటోరియల్‌ను ప్రారంభించిచారు. అప్పటి నుండి రత్నం విద్యాసంస్థలను ఏర్పాటుచేసి మూడు జిల్లాల్లో విస్తరించారు. ప్రస్తుతం వందల మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తుండగా వేలమంది విద్యార్థులు ఆయా విద్యాసంస్థల్లో అభ్యశిస్తున్నారు. కాగా రత్నం మాస్టార్ మృతి పట్ల పలువురువారి విచారాన్ని వ య్కంచేశారు. మరి కొందరు ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో వైకాపా నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి, నెల్లూరురూరల ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షులు, తూరు ్పరాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, విజయాడెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, తెలుగుదేశం పార ్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు తెలుగుదేశం అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కార్పోరేషన్ మేయర్ స్రవంతి దంపతులు, జెడ్పీ చెర్మన్ ఆనం అరుణమ్మ దంపతులు, శ్రీసిటీ ఎండీ రవీంద్రారెడ్డి, కోటంరెడ్డి బ్రదర్స్ తదితరులు ఉన్నారు.

# అందరి సహకారంతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతమయ్యాయి

### - సాంస్కృతిక కార్యక్రమాలకు విశేష స్పందన - నిర్వాహకుల తీరు అభినందనీయం:ఇఒ నాగేశ్వరరావు

**శ్రీకాళహస్తి,మార్చి 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని అన్ని శాఖల అధికారుల సహకారంతో మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు విజయవంత మయ్యాయని ఆలయ కార్య నిర్వ హణాధికారి ఎస్.వి. నాగేశ్వరరావు అన్నారు.ఇక సాంస్కృతిక కార్య క్రమాల నిర్వహణలో పలు మా ర్పులు చేసామన్నారు. ముఖ్యంగా దూర్జటి కళాప్రాం గణంను ప్రజలు అందుబాటులో ఉండేటట్లు రాజ గోపురం పక్కన ఏర్పాటు చేయ టంతో విశేష స్పందన వచ్చిం దన్నారు. ఉత్స వాల నిర్వహణకు తాము కొత్త అయినప్పటికి సిబ్బంది తమ ఇంటి కార్యక్రమంలా చేపట్టారన్నారు. ఓ వైపు ఉత్స వాల నిర్వహణతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికపై చేపట్టడంలో తమ ఇంజనీరింగ్ శాఖ పరుగులు తీసిందన్నారు. ఇక పారిశుధ్యం పర్యవేక్షణలో మున్సి పల్ శాఖ తీరు,శాంతి భద్రతల నిర్వహణలో పోలీసుశాఖ చొరవ ఎంతో అభినందనీయం అని ఇఒ వివరించారు. శ్రీకాళహస్తిలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఈ ఏడాది సాంస్కృతిక కార్యక్రమాల వేదికను రాజగోపురం వద్దకు మార్చటంతో ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది. ట్రాఫిక్ సమస్య లేకుండా భక్తులు అన్ని కార్యక్రమాలు తిలకించే అవకాశం కల్గింది. అయితే సెలబ్రెటీలు లేని శివరాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు గత 20 సంవత్స రాల్లో ఇదే మొదటి సారి అని చెప్పవచ్చు.ఇక ఈ కార్యక్రమాలను రిటైర్డ్ ఉపాధ్యాయుడు పోలసామి స్వర్ణమూర్తి సారధ్యంలో నిర్వహించారు. కార్యక్రమాల ఎంపిక నుంచి పాలకుల ఆదేశాలతో రూపకల్పన చేసారు.ఈ వేదికను సమర్ధవంతంగా నిర్వహించటం ఎంతో కష్టమైన పని. కళాకారులను దేవస్థానం సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ సకాలంలో కార్యక్రమాలు నిర్వహించటం ఎంతో క్లిష్టమైనదన్నారు.అయితే రేయింబవళ్ళు వీటిపై దృష్టి సారించిన స్వర్ణమూర్తి ఎంతో సంయమనంతో ఎవ్వరికి ఇబ్బంది లేకుండా నిర్వహించారు. అంతేకాక గతంలో 13రోజుల్లో కేవలం ఒకే ఒక రోజు 24గంటలు కార్యక్రమాలు నిర్వహించే వారు. కానీ ఈ ఏడాది స్వర్ణమూర్తి చొరవతో ఐదు రోజుల పాటు నిరాటకంగా కార్యక్రమాలను రూపకల్పన చేసుకొని అమలు చేసారు. సుమారు 600 మంది దరఖాస్తు చేసుకోగా సుమారు 250మంది కళాకారులకుఅ వకాశం కల్పించారు. 24గంటలు నిర్వహించిన ఐదు రోజులు స్వర్ణమూర్తి అక్కడే ఉంటూ నిర్వాహకుడుగా వ్యాఖ్యాతగా నిర్వహించటం ఆయనలోని జవాబుదారి తనానికి నిదర్శనం అని చెప్పవచ్చు.ఎంతో సంయమనం పాటిస్తూ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు.దేవస్థానం సిబ్బంది కూడా నిర్వహించలేని కార్యక్రమాలను స్వర్ణమూర్తి నిర్వహించారని చెప్పవచ్చు.



ధూర్జటి కళావేదికపై సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యం(ఫైల్‌ఫోటో)

# విఆర్‌ఓ అశోక్‌పై దాడి అమానుషం

**విజయవాడ, మార్చి 20, ప్రభాత'వార్త' :** సత్య సాయిజిల్లా ధర్మవరం లక్ష్మీ చెన్నకేశవపురంలో ఒక ప్రభుత్వ స్థలం కబ్జా విషయంపై ప్రశ్నించిన 26వ వార్డు సచివాలమ విఆర్ఓ అశోక్‌పై సాకే నరసింహులు అనే వ్యక్తి దాడి చేయడం అమానుషయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం రాష్ట్రాధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు తీవ్రంగా ఖండిస్తు న్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా రాజకీయ నాయ కులు రాష్ట్రవ్యాప్తంగా భూకబ్జాలకు పాల్పడు తున్నారన్నారని ఆరో పించారు. ఎన్నో మార్లు తాము ఖండించి నప్పటికి తిరిగి పునరావృ తమవుతున్నాయని, ఇలా దాడులకు పాల్పడే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని చాలామార్లు కోరామని తెలిపారు. ఏదైనా కింది స్థాయి అధికారికి ఇబ్బంది వస్తే మండలస్థాయి, డివిజన్ స్థాయి, జిల్లాస్థాయి అధికారులు, తోడుగా ఉద్యోగులకు అండగా వుండకుండా కేవలం రాజకీయ నాయకులకు భయపడి కిందిస్థాయి ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. ఈ తరహా దాడులు చేసేవారిపై ఎన్నికల కమీషనర్ దృష్టిపెట్టి ఆయా అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రేడ్2 విఆర్ఓల ప్రొబెషన్‌కు సంబంధించి ఈనెల 14న సర్వేఎగ్జాంస్, సిపిటి పాస్ కాని వారికి దాదాపు 850 మందికి ఒక సంవత్స రం సర్వే ఎగ్జాంస్, ఇతర ఎగ్జామ్స్ పాస్ కావడానికి అవకాశం కల్పిస్తూ, ప్రభుత్వం ఒక మెమొ ఇచ్చారని, ఈ లోపలవారందరికి ప్రొబేషన్ డిక్లేర్‌చేయాలని ఆదేశాలిచ్చారన్నారు. అయినా జిల్లా అధికారులు మాత్రం తమకు భూ పరిపాలనా శాఖ ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులు రాలేదని, అప్పటివరకు తామేమీ చేయలేమని తేల్చిచెప్పా రన్నారు. దీనిపై తాము భూపరిపాలనాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళామన్నారు.

# భక్తులకు సౌకర్యాల కల్పనపై ఇఒ సమీక్ష



**ఇంద్రకీలాద్రి, మార్చి 20, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను దర్శించుకోటానికి ఇంద్రకీలాద్రి కి వస్తున్న భక్తులకు రాబోయే వేసవి కాలంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఇఒ కెఎస్ రామారావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఈ మేరకు ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించి శ్రీ కనకదుర్గ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో భక్తులకు చేరువ చేయడం కోసం పూజలు లైవ్, కనకదుర్గ మాసపత్రికను భక్తులకు చేరువ చేయడం, ఆదాయం మెరుగు పరుచుట, వసతి గదులు, శానిటేషన్, అభివృద్ధి పనులు, రవాణా మెరుగుపరుచుట, ప్రోటోకాల్, విరాళములు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. భక్తులకు మెరుగైన వసతులు కలి ్పంచాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఇంజనీర్లు కెవిఎస్‌కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఇంజనీరింగ్‌సిబ్బంది, ఏఇఒలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిదే విజయం

## 600 మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలను పొట్టనబెట్టుకున్న వైఎస్సార్సీ

### - మీడియాతో టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఆగ్రహం



**అమరావతి, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల సంఘం వైకాసికి ఫ్యాన్ గుర్తును రద్దుచేసి గొడ్డలి గుర్తు కేటాయించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగూల్ మీరా ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. సొత బాబాయిని గొడ్డలితో చంపిన వాళ్ల నాయకులను వైసిపి కార్యకర్తలు ఆదర్శంగా తీసుకున్నారని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో మొన్న కర్నూలుజిల్లా చాగలమర్రిలో ఇమామ్ హుస్సేన్‌పై వైసిపి కార్యకర్తలు గొడ్డలితో దాడిచేసి హతమార్చారన్నారు.. తాజాగా గిద్దలూరులో గిరిజన యువకుడు మునెయ్యను గొడ్డలితో నరికి చంపారన్నారు. ఎన్నికల సంఘం వైసిపికి ఫ్యాన్ గుర్తును రద్దుచేసి గొడ్డలి గుర్తును కేటాయించాలని అన్నారు. జగన్‌కు ఓట్లేసి గెలిపించిన పాపానికి, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు దాడులు, హత్యలు రిటర్న్ గిఫ్ట్‌గా ఇస్తున్నారని ధ్వజమెత్తారు.. అయిదేళ్ల వైసిపా పాలనలో 600 మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు హత్యకు గురయ్యారని తెలిపారు. ఈ కేసుల్లో పోలీసులు ఎంతమందిపై చర్యలు తీసుకున్నారు? అని నిలదీశారు. పోలీసులు వైసిపి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని అన్నారు. వైసిపికి తొత్తులుగా పనిచేస్తూ చట్ట ఉల్లంఘనకు పాల్పడిన అధికారుల పేర్లు మా నాయకుడు లోకేష్ రెడ్‌బుక్‌లో రాసుకున్నారని తెలిపారు. మరో 50 రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో టిడిపి,జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. తప్పుచేసిన ఏ అధికారిని వదలం అని అనాననరు. చంద్రబాబు సిఎం అయితేనే తప్ప, రాష్ట్రాభివృద్ధి సాధ్యం కాదన్నారు. టిడిపి పానలో ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఎపి .నేడు వైసిపి పాలనలో హత్యలు, దౌర్జన్యాలు, దోపడీల్లో నెంబర్ 1 స్థానంలో ఉందన్నారు. దాచేపల్లిలో పట్టపగలు ముస్లిం యువకుడిపై వైసిపి గూండాలు దాడిచేశారన్నారు. అల్లా.. అల్లా.. అని అరుస్తూనే.. కనీసం జాలిలేకుండా కిరాతకంగా ప్రవర్తించారని తెలిపారు. వైసిపి పాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు ఎపుడు పోలింగ్ డేట్ వస్తుందా? చంద్రబాబుని సిఎంగా చేద్దామా? అని ఎదురుచూస్తున్నారని అన్నారు. కొంతమంది ఎస్పీలు,ఉన్నతాధికారులు వైసిపికి తొత్తులుగా పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు ఎన్నికలు ఎపుడు వచ్చినా,... ఎన్డీయే కూటమిదే విజయం అని నాగూల్ మీరా ధీమా వ్యక్తం చేశారు.

# మైనర్ బాలికపై బాలుడి అత్యాచారం

### - గర్భం దాల్చిన పదో తరగతి విద్యార్థిని

**కొత్తగూడెం, మార్చి 20 - ప్రభాతవార్త:** జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న సుజాతనగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికపై అదే పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థి అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే సదరు మైనర్ బాలిక గర్భం దాల్చింది. ఈ నెల 18వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. అయితే పరీక్ష రాసేందుకు వెళ్లిన సదరు బాలిక పరీక్షా కేంద్రంలో కళ్లు తిరిగి పడిపోవడంతో వెంటనే ఆస్పత్రిని తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు ఆమెను పరీక్షించగా బాలిక గర్భవతి అని తేలింది. ఈ విషయం విన్న తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయులు అవాక్కయ్యారు. అయితే సదరు బాలికను ప్రశ్నించగా తనతో పాటు చదువుకునే మైనర్ బాలుడే ఇందుకు కారణమని చెప్పింది. అయితే సుజాతనగర్ పోలీసులు సదరు బాలుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనపై ఐసీడీఎస్ అధికారులు విచారణ చేస్తున్నారు. ఈ విషయమై సుజాతనగర్ ఎస్సై జుబేదాను వివరణ కోరగా... అయితే ఈ విషయమై బాలిక తల్లిదండ్రులు సదరు విద్యార్థిపై ఫిర్యాదు చేశారు. అయితే పూర్తి విచారణ జరుగుతోంది. ఎఫ్ఐఆర్ నమోదు చేస్తాం.

# పెద్దాపురం లలితా రైస్‌మిల్‌లో ఇద్దరు కార్మికులు మృతి

### - ప్రమాదంలో చనిపోయిన కార్మికులు ఒక్కొక్కరికి రూ.25లక్షలు నష్టపరిహారం చెల్లించాలి: సిఐటియు డిమాండ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 20, ప్రభాతవార్త :** పెద్దా ్పురం శ్రీ లలితా ఎంటర్ప్రైజెస్ ఇండస్ట్రీ నందు జరిగిన ప్రమాదంలో చనిపోయిన మహిళా కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25లక్షలు పరిహారం చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు దువ్వ శేష బాబ్జి, చెక్కల రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. పెద్దా ్పురం మండలం, ఏపీఐఐసీ పరిధిలో గల లలితా రైస్‌మిల్ నందు బుధవారం పరిశ్రమ లోపల లోడ్ చేసి ఉన్న లారీని రివర్స్ చేస్తూ ఉండగా ఇద్ ్దరు మహిళా కార్మికులపైకి లారీ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే కామిశెట్టి కామేశ్వరి ( పెదా ్పురం ) మోటుపల్లి నాగరత్నం ( కట్టమూరు) అనే ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే చనిపోయారు. ప్రమాదానికి యాజమాన్య నిర్ల క్ష్యమే కారణమనిభద్రతా చర్యలపై ఎటువంటి తనిఖీలు నిర్వహించక పోవడం వల్లే ప్రమా దాలు జరుగుతున్నాయన్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని, భద్రత చర్యల పట్ల నిర్లక్ష ్యం వహించిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని

# మానవ జీవన గమనంలో కీలకపాత్ర పోషిస్తున్న బౌద్ధమతం

## ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 20,ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ మతాల్లో బౌద్ధమతం శాంతియుత మతంగా నిలుస్తుందటంలో సందేహం లేదని అమెరికాలోని కొలరాడో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఫెడరిక్ లారెన్స్ కూలిడ్జ్ అన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని బుద్ధిజం విభాగం ఆధ్వర్యంలో బుద్దిస్ట్ ఫిలాసఫీ ఆఫ్ మైండ్ అండ్ కాగ్నిటివ్ సైన్స్ విత్ హ్యూమన్ మోరల్ ఎక్స్‌పీరియన్స్ అనే అంశంపై మూడు రోజుల గ్లోబల్ సెమినార్ బుధవారం ప్రారంభమైంది.కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ అధ్యక్షత వహించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న ఆచార్య ఫెడరిక్ లారెన్స్ కూలిడ్జ్ మాటా ్లడుతూ బౌద్ధమతంలో హిందూ,జైన వంటి ఇతర మతాల భాగస్వామ్యం చేయబడినట్లు పేర్కొన్నారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ మానవ జీవన గమనంలో బౌద్ధమతం కీలకపాత్ర పోషిస్తుందన్నారు.క్రైస్తవం,హిందూ,పార్ ్సి,జైన్ వంటి మతాలతో పోలీస్తే బౌద్ధానిన సులభంగా అర్దం చేసుకోగలమని వివరించారు.బౌద్ధమతంలో శాంతి,దయ,సహాయం వంటివి కనిపిస్తాయని పేర్కొన్నారు.ప్రపంచ నలుమూలలనుంచి వచ్చిన 16మంది విదేశీయులతో విశ్వవిద్యాలయ చరిత్రలో బుద్ధిజం సదస్సు నిలిచిపోతుందని సంతోషం వ్యక్తం చేశారు.సదస్సు డైరెక్టర్ ఆచార్య ఎల్.ఉదయ్‌కుమార్ సదస్సు ఉద్దేశ్యాలను,లక్ష్యాలను వివరించారు.సదస్సులో ఆర్ట్ ్స కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్‌స్వరూపరాణి ,తైవాన్,వియత్నాం,అమెరికా,లావోస్ ,జపాన్,మయన్మార్, నేపాల్,శ్రీలంక వంటి దేశాల నుంచి 16మంది విదేశీ అధ్యాపకులు,ఐఐటిల నుంచి 17మంది అధ్యాపకులు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల నుంచి 20మంది,రాష్ట్ర స్థాయి యూనివర్సిటీల నుంచి 32మంది సదస్సుకు పరిశోధనా పత్రాలు పంపించారని పేర్కొన్నారు.ఈ సదస్సులో బుద్ధిజం విభాగం అధ్యాపకులు డాక ్టర్ దిలీప్‌కుమార్, డాక్టర్ శేషగిరిరావు,వర్సిటీ అధికారులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధకులు, మాంకులు పాల్గొన్నారు.




# జయప్రకాష్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: చంద్రబాబు

**అమరావతి, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రగతిశీల, ప్రజాస్వామ్య ఆంధ్రప్రదేశ్ కోసం టిడిపి, జనసేన, బిజెపి కూటమికి మద్దతు ఇవ్వాలనే జయప్రకాష్ నారాయణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ట్వీట్ చేశారు.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించటానికి ప్రజానీకం, పలు సంస్థలు అందరూ కలిసిరావాలని చంద్రబాబు కోరారు.

# తప్పులమీద తప్పులు చేస్తున్న పోలీసులు

### - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమా ధ్వజం

**అమరావతి, మార్చి20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని కొంత మంది ఐపిఎస్ అధికారులు తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలుపాటిస్తూ వైసిసి వలంటీర్లుగా వ్యవహరిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గతంలో అనేక సంఘటనల్లోనూ వీరు పక్కాగా దొరికిపోయినా.. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు ఉండటంతో వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అనాననరు. రాష్ట్రంలో పోలీసు అధికారుల ఏకపక్ష ధోరణి అంటూ బుధవారం ఇక్కడి పార్టీకేంద్ర కార్యాలయంలోఆయన మీడియాతోమాట్లాడారు. కొద్దిమంది పోలీసు అధికారులకు జగన్‌రెడ్డి ఆశీస్సులు ఉండటంతో బరితెగించి ప్రవర్తిస్తున్నారని తెలిపారు. చిలకలూరిపేటలో ప్రధాని మోడీ పాల్గొన్న కూటమి సభను భగ్నం చేయటానికి ఐపిఎస్ అధికారులే కుట్ర పట్టారని ధ్వజమెత్తారు. దీనిపై ఇప్పటికే రాష్ట్ర ఎనినకల సంఘాలకు ఫిర్యాదు చేశామని తెలిపారు.ఎన్నికల సంఘం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో మద్యం, మసీదులకు నేరుగా ఓటర్లకు పంపిణీ చేసే బాధ్యత ప్రవీణ్‌కుమార్ తీసుకున్నారని తెలిపారు. పోలీసులు ఇప్పటికే తప్పులపై తప్పులు చేశారన్నారు.

## హైదరాబాద్‌లో విదేశీ టెలిఫోన్ కాల్స్ గోల్‌మాల్

# గుట్టురట్టు చేసిన టాస్క్‌ఫోర్స్, టెలికాం శాఖ

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో విదేశీ టెలిఫోన్ కాల్స్ గోల్‌మాల్ వ్యవహారం మరోసారి బయట పడింది. గల్ఫ్ దేశాలలో వుండే వ్యక్తులు హైద రాబాద్ లోని తమ వారితో గంటల తరబడి మాట్లాడేందుకు ఈ గోల్‌మాల్ రాకెట్ ఉపయోగపడుతుంది. ఇంతకు ముందు పలుమార్లు ఈ తరహా అక్ర మాలు బట్టబయ లవగా తాజా గా సంతో ష్‌నగర్, బాలాపూర్ కేంద్రంగా ఇద్దరు వ్యక్తులు దీనిని కొనసాగిస్తుండగా టాస్క్‌ఫోర్స్, టెలికాం శాఖ సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. ఈ స ందర్భంగా ఈ అక్రమాలు సాగేందుకు అవసరమయ్యే సామాగ్రిని పెద్ద ఎత్తున జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రశ్మీ పెరుమాళ్ బుధవారం మీడి యాకు వెల్లడించారు. పాతబస్తీలోని యాకూత్‌పురాకు చెందిన హిదాయత్ అలీ (40), బోరబండకు చెందిన ముజహీద్ అహ్మద్ (40)లు కంప్యూటర్ల విని యోగంలో మంచి పరిజ్ఞానం కలిగివున్నారు. ముఖ్యంగా టెలికాం రంగంలో వాడే సాధనాల వాడకం గురించి వీరికి మంచి అనుభవం వుంది. వీటినే పెట్టుబడిగా పెట్టిన ఇద్దరు నేం ాగాళ్లు కొన్నిరకాల ఉపకరణాలను వాడి విదేశాల నుంచి ముఖ్యంగా గల్ఫ్‌లోని ఖతర్, సౌదీ అరేబియా, దుబాయ్ తదితర ప్రాంతాలలో నివసించే వారు హైద రాబాద్‌లో వుండే తమ కుటుంబీకులతో గంటల తరబడి మాట్లాడేం దుకు వీరిద్దరు అవకాశం కల్పిస్తారు. ఇందుకుగానూ ఆయా దేశాల నుంచి ఇక్కడకు వచ్చే అంతర్జాతీ య ఫోన్ కాల్స్‌ను తమ వద్ద వుండే ఉపకరణాల ద్వారా లోకల్ కాల్స్ గా మార్చి ఎవరికి తెలియకుండా చూడసాగారు. దీనివల్ల టెలికాం శాఖకు కోట్లాది రూపాయల న ష్టం వాటిల్లుతుండగా ఒకరకంగా ఇది జాతీయ భద్రతకు ముప్పుగా మారుతోంది. ఈ తరహా రాకెట్‌ను గుర్తించడం టెలికాం శాఖకు కూడా కొంత కష్టంగా మారడంతో నే రగాళ్ల దందా ధూంధాంగా కొనసాగుతోంది. కాగా ఇటీవల హైదరాబాద్‌కు వచ్చే అంతర్జాతీయ కాల్స్‌పై టెలికాం శాఖ నిఘా వుంచగా తేడా కనిపించింది. దీంతో టాస్క్ ఫోర్స్ రంగంలో దిగి మంగళవారం రాత్రి దీనిని రట్టుచేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26



## శ్రీభరత్ చొరవతో ప్రజలకు చేరువుగా వైద్యం

బసవతారకం కేన్సర్ ఆసుపత్రి శిబిరాలకు అనూహ్య స్పందన



8లో

## స్వర్ణాలంకరణలో శ్రీనివాసుని దర్శనం

బారులు తీరిన భక్తులు -గోవింద నామస్మరణతో మారు మ్రోగిన వెంకన్న ఆలయం





10లో

ఎంపీ వైవీ సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

## బెహరా భాస్కరరావు, గునిశెట్టి, గేదెల



8లో

# అనకాపల్లిపై కొనసాగుతున్న సస్పెన్స్



అనకాపల్లిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలు -ఉమ్మడి అభ్యర్థిగా రమేష్ దాదాపుగా ఖరారు -వైసీపీ అభ్యర్థిగా గండి బాబ్జి?

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయిలో అనకాపల్లికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. పార్లమెంటు స్థానమైన అసెంబ్లీ స్థానమైనా ప్రతి ఎన్నికల్లోనూ కీలకమే. గతంలో 9 ఓట్లతో కొణతాల రామకృష్ణ కాంగ్రెస్ నుంచి గెలుపు సాధించడంతో దేశమంతా అనకాపల్లి పేరు మారుమ్రోగింది. ప్రతిసారి ఎన్నికల్లోనూ వివిధ రంగాల్లో సెలబ్రిటీలు, పారిశ్రామిక వేత్తలు అనకాపల్లి నుంచి పార్లమెంటు బరిలోకి దిగడానికి ఆశక్తి కనపరుస్తుంటారు. ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్, సూర్య పత్రిక అధినేత నూకారపు సూర్య ప్రకాశరావు, గంటా శ్రీనివాసరావు, అవంతి శ్రీనివాసరావు, మిగతా 8లో

## అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సదస్సు నిర్వహణ

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ



8లో

## చీడిగుమ్మల ఘటనపై పోలీసులకు ఫిర్యాదు




8లో

## సంక్షేమంతో కూడిన అభివృద్ధే కూటమి ప్రధాన ఎజెండా



8లో

## ప్రజలతో మమేకం కావాలి

47, 54వ వార్డుల్లో పార్టీ ఎన్నికల కార్యాలయాలు ప్రారంభోత్సవం చేసిన కె.కె.రాజు



9లో

## మాకవరపాలెం మండలంలో వైసీపీకి భారీ షాక్

నర్సీపట్నం నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు



8లో

## సేవా కార్యక్రమాల్లో ముందున్న అరకు మాజీ ఎంపి కొత్తపల్లి గీత

### సేవే పరమావధిగా పలు సామాజిక సేవలు

అరకులోయ,మార్చి20,ప్రభాతవార్త

అరకు పార్లమెంట్ మాజీ ఎంపి కొత్తపల్లి గీత అల్లూరిసీతారామరాజు జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఈప్రాంత గిరిజనుల మన్ననలు పొందుతూ వస్తున్నారు.మాజీ ఎంపి కొత్తపల్లి గీత 2007 సంవత్సరంలో గీత సొసైటీని ఏర్పాటు చేసి గిరిజనుల కోసం పలు సేవా కార్యక్రమాలు చేపట్టి గిరిజనుల మన్ననలు పొందుతూ వస్తున్నారు. గీత సొసైటీ ద్వారా ఇప్పటి వరకూ ఐదు వేలకుపైగా గిరిజనులకు వైద్య సేవలందిస్తూ నేనున్నానంటూ మిగతా 8లో



## డిఆర్ఎంచే భద్రతా తనిఖీ ఆడిట్



8లో

## ఘనంగా ప్రపంచ నోటి ఆరోగ్యం దినోత్సవం




8లో

## ప్రచారంలో దూసుకెళ్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ

ఎంవీపీ కాలనీలో ఎంపీ ఎంవీవీ వినూత్న ప్రచారం -జయభారత్ పార్టీ అధినేత జెడీ లక్ష్మీనారాయణని తమకు మద్దతు తెలపాలని అభ్యర్థన -తూర్పు నియోజకవర్గం 19వ వార్డులో 66వ రోజుకు కొనసాగుతున్న పాదయాత్ర -తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ



8లో

## కేజీహెచ్‌లో ఘనంగా ప్రపంచ నోటి ఆరోగ్య సంరక్షణ దినోత్సవం



8లో

## నగరంలో తేలికపాటి వర్షం

ఉపశమనం పొందిన ప్రజలు.. నేడు కూడా ఇదే పరిస్థితి



8లో

## ఎన్నికలలో పోలీసుల ప్రాత కీలకం

### మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు ఏర్పాటు

విశాఖ క్రైం - ప్రభాతవార్త

ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు స్వేచ్ఛా యుత వాతావరణంలో, తమ ఓటును, నిర్భయంగా నిష్పక్షపాతంగా వినియోగించుకొనుటకు ఎన్నికల కమిషన్ ఎన్నికల నియమావళిని రూపొందించారు. ప్రత్యేకించి ఎన్నికల నిర్వహణలో పోలీసుల పాత్ర కీలకమని చెప్పొచ్చు. ఓటర్లను ఎవరైనా ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురిచేసిన వారిని గుర్తించి వారిపై మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన, ఎన్నికల నేరముల క్రిందచర్యలు తీసుకొనుటకు ప్రత్యేకంగా పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. వీరినే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్సు టీంలుగా పిలుస్తారు.

**మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీం...**

ఈ టీంలో ఒక ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, ఒక పోలీస్ అధికారి, ఒక వీడియోగ్రాఫర్ మొత్తం ముగ్గురు ఉంటారు. వీరు వారికి నిర్ధేశించిన నియోజకవర్గంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి అనుమతులు లేకుండా రాజకీయ పార్టీలు, వారికి సంబంధించిన పార్టీ జెండాలు, బేనర్లు, హోర్డింగ్స్ మొదలగునవి పెట్టినను వాటిని తొలగించి, అనుమతులు లేకుండా పబ్లిక్ ప్రదేశంలో మీటింగులు, రోడ్లను నిర్బంధించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం, ఎన్నికల ప్రచారంలో అనుమతి లేకుండా పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్ వినియోగించడం వంటి చర్యలకు మిగతా 10లో

## బసవతారకం కేన్సర్ ఆసుపత్రి శిబిరాలకు అనూహ్య స్పందన

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

కేన్సర్ చికిత్సలో జాతీయ స్థాయిలో పేరు పొందిన హైదరాబాద్‌లోని ప్రముఖ కేన్సర్ ఆసుపత్రి బసవ తారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆసుపత్రి గత వారం రోజులుగా విశాఖపట్నంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది గీతం విద్యా సంస్థల అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గంఅభ్యర్థి ఎమ్ శ్రీభరత్ చొరవతో మార్చి 14వ తేదీ నుంచి ఏర్పాటు అవుతున్న ఈ వైద్య శిబిరాలలో ఇప్పటివరకు 1160మంది విశాఖ ప్రజలు ఉచిత కేన్సర్ స్క్రీనింగ్‌కు హాజరు కాగా పలువురిలో కేన్సర్ లక్షణాలను వైద్య బృందం గుర్తించింది. నగరంలోని అక్కయ్యపాలెం చినవాల్తేరు మర్రిపాలెం పాత పోస్టాఫీస్ గాజువాక ఎండాడతో పాటు ఎస్ కోటలో ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాలలో సంచార వాహనం ద్వారా ఎక్స్‌రే ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాలలో సంచార వాహనం ద్వారా ఎక్స్‌రే అల్ట్రాసౌండ్ పాప్ స్మియర్ మమ్మోగ్రఫీ పరీక్షలను నిర్వహిస్తున్నారు. బసవతారకం ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ దివ్యసాయి, డాక్టర్ సులోచనా రాణి, డాక్టర్ శ్రావణ్‌కుమార్, డాక్టర్ సూర్య వంశీ,డాక్టర్ శరత్‌కుమార్, డాక్టర్ రవికిరణ్ లతో కూడిన వైద్య బృందం పర్యవేక్షణలో ప్రజలకు కేన్సర్ పై అవగాహన కల్పిస్తున్నారు. కేన్సర్ లక్షణాలను శరీరంలో వచ్చే మార్పులను ప్రజలకు వివరిస్తు చైతన్య పరుస్తున్నారు. గత కొద్ది సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా కేన్సర్ వ్యాధి బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతున్న నేపధ్యంలో ప్రజలలో అవగాహన కల్పించడానికి ఈ వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్టు శ్రీ భరత్ పేర్కొన్నారు. ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. కాగా బుధవా రం స్థానిక ఎండాడలో నిర్వహించిన వైద్య శిబిరంలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గంలో వైఎస్సార్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పార్లమెంటు సభ్యులు తూర్పు నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ పాదయాత్ర, ప్రచారం వినూత్న రీతిలో చేశారు. ఈసందర్భంగా విశాఖ స్థానిక జీవీఎంసీ 19వ వార్డు ఎంవీపీ కాలనీ సెక్టార్ 12లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంవివి సత్యనారాయణ జయభారత్ పార్టీ వ్యవస్థాపకుడు వివి లక్ష్మీనారాయణని కలిసి తమకు మద్దతు తెలపాలని అయనకు పార్టీ కరపత్రాన్ని ఇచ్చి అభ్యర్థించారు. అర్హులకు సంక్షేమ పథకాలను అభివృద్ధి సంక్షేమపథకాలను అభివృద్ధిని ఏకకాలంలో జగనన్న ఆదేశాల మేరకు అర్హులకు అందిచామని ఎంవివి సత్యనారాయణ తెలిపారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈమేరకు 66వ రోజు బుధవారం ఎంవీపీ కాలనీ లాసన్‌స్ బే కాలనీ, ప్రాంతాల్లో వార్డు వైసీపీ ఇన్చార్జి సూరాడ లక్ష్మీనాద్‌తో పాదయాత్ర నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసీపీ ఇన్చార్జి సూరాడ వెంకటలక్ష్మీ దాస్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పార్టీ శ్రేణులు అభిమానులు పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ నోటి ఆరోగ్యం దినోత్సవం

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విశాఖలో బుధవారం వరల్డ్ ఓరల్ హెల్త్ డే కార్యక్రమం నిర్వహించా రు. జిల్లా కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాలు మేరకు నేషనల్ ఓరల్ హెల్త్ ప్రోగ్రామ్ ద్వారా విశాఖ జిల్లాలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం 2024నిర్వహించడం జరిగింది. అలాగే ఐదేలు పాటు మార్చి 20నుండి ఏప్రిల్ 20వరకు ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం 2024 వేడుకలు నిర్వహించనున్నారు.అంగన్‌వాడి కేంద్రాలు ప్రీ స్కూల్స్ పాఠశాలల్లో స్క్రీనింగ్, ట్రీట్మెంట్ క్యాంపులు టూత్ బ్రషింగ్, సామాజిక బ్రషింగ్ నోటి పరిశుభ్రత తగిన పద్ధతులను ప్రదర్శించడం బలహీన జనాభాలో నోటి వ్యాధులను పరిక్షించడం చికిత్స చేయడం కోసం ప్రత్యేక శిబిరాలు వృద్ధాశ్రమాలువ ప్రత్యేక పిల్లలు పట్టణ మురికివాడలు, అనాధాశ్రమాలు గ్రామీణ మారుమూల ప్రాంతాలను, గిరిజన ప్రాంతాలలో వెనుకబడిన జనాభా ఉదయం నుంచి రాత్రి వరకు మనం ప్రతీపూట ఏదో ఒకటి తినడం తాగడం చేస్తూ ఉంటాం దీంతో నోరు మురికిగా మారుతుంటుంది. నోటిలో హానికర బ్యాక్టీరియా వృద్ధి చెందుతూ ఉంటుంది. కాబట్టి నోటి పరిశుభ్రత చాలా ముఖ్యం రోజువారీ బ్రషింగ్ ఫ్లాసింగ్ వంటివి బ్యాక్టీరియాను అదుపులో ఉంచుతాయి.రోజుకు రెండు సార్లు బ్రషింగ్ ఫ్లాసింగ్ వంటివి బ్యాక్టీరియాను అదుపులో ఉంచుతాయి అయితే రోజుకు కనీసం రెండు సార్లు దంతాలను బ్రష్ చేసుకోవడం ఉత్తమం అంతేకాకుండా ఏదైనా తిన్నవెంటనే నోటిని పుక్కిలించాలి సరైన నోటి పరిశుభ్రత లేకపోతే దంతాలను పసుపు రంగులోకి మారుతాయి నోటి నుంచి దుర్వాసన వస్తుంది దంత క్షయం చిగుళ్ల వ్యాధి సహా ఇతర నోటి ఇన్ఫెక్షన్లకు ఇది దారితీస్తుంది.నోటి పరిశుభ్రత దంతాల పరిశుభ్రత నోటి ఆరోగ్యానికి తీసుకోవాల్సిన సంరక్షణ చర్యలు మొదలైన వాటిని అవగాహన కల్పించేందుకు ఈ ప్రత్యేక్షమైన దినోత్సవాన్ని ప్రజలను జరుపుకోవడం వెనుక ఉన్న ఉద్దేశ్యం ప్రతి రోజు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా బ్రష్ చేయాలని, ప్రతీ మూడు నెలలకు బ్రష్ మార్చాలి. ఫ్లోరైడ్ ఉన్నపేస్టు వాడాలి. ఆహారానికి ముందు తరువాత చిరుతిళ్ళు తిన్న తరువాత నోటిని పరిశుభ్రం చేసుకోవాలి ఎక్కువ వంటికి అంటుకునే తీను బండారాలు తీనటం తగ్గించాలి ఒకవేళ తింటే శుభ్రం చేసుకోవాలి బ్రష్ చేసినపుడు చిన్న పిల్లలకు తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం ప్రతి ఆరునెలలకు ఒకసారి దంత వైద్యునికి సంప్రదించాలి ప్రతి ప్రాధమిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏరియా ఆసుపత్రి జిల్లా ఆసుపత్రి కె జి హెచ్ ఆసుపత్రులలో ప్రత్యేక పంటి విభాగం ప్రభుత్వం వారు ఏర్పాటు చేసి ఉన్నారు. ప్రజలందరూ నోటికి సంబంధించిన వ్యాధుల కొరకు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలికాకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జగదీశ్వరరావు, డా. సమత పిఓ, ఎన్‌సిడి, ఆర్‌బిఎస్‌కె జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సదస్సు నిర్వహణ

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక వి ఎం ఆర్ డి ఏ చిల్డ్రన్ ఎరీనాలో బుధవారం జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆధ్వర్యంలో సదస్సును ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. ఈకార్యక్రమంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ రవిశంకర్, జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప ,జీవీఎంసీ అదనపు కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌కుమార్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వై వి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

ఎండాడలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి స్వగృహంలో బుధవారం జీవీఎంసీ కార్పొరేటర్ మెంబర్ బెహరా భాస్కరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, గేదెల మురళీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి గునిశెట్టి శ్రీనివాసరావుకి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛమిచ్చి సాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా వై వి సుబ్బారెడ్డి గునిశెట్టి శ్రీనివాసరావుని అభినందించారు.

## మాకవరపాలెం మండలంలో వైసీపీకి భారీ షాక్

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు మండలంలో రాచపల్లి పంచాయతీ నుంచి సర్పంచ్ సూర్యప్రకాశ్(మాజీ సర్పంచ్) వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు చల్లా గణేష్,రాచపల్లిపాలెం పంచాయతీ శివారు (గ్రామం అయిన వెంకయ్యపాలెం గ్రామం నుంచి అడిగర్ల శ్రీనివాస్ (మండల బిసి సెల్ అధ్యక్షులు) అడిగర్ల నాగమణి (వార్డు మెంబర్), చిన రాజుపల్లి గ్రామం నుంచి వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు చింతల అప్పలనాయుడు, చింతల రాజేశ్వరి, చింతల రాజేశ్వరి, తెలుగు దేశం పార్టీలో చేరిన 60కుటుంబాలకు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న రోజుల్లో వైసీపీ నుంచి మరిన్ని చేరికలతో ఎన్నికలకు ముందే విజయోత్సవం చేసుకునే స్థాయిలో తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న రోజుల్లో వైసీపీ నుంచి మరిన్ని చేరికలతో ఎన్నికలకు ముందే విజయోత్సవం చేసుకునే స్థాయిలో తెలుగుదేశం పార్టీ వుందన్నారు.

## సంక్షేమంతో కూడిన అభివృద్ధే కూటమి ప్రధాన ఎజెండా

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

సంక్షేమంతో కూడిన అభివృద్ధే తెలుగుదేశం జనసేన, బీజేపీ కూటమి ఎజెండా అని దీనికి సంబంధించిన మేనిఫెస్టోకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలుగుదేశంపార్టీ పార్లమెంటరీ ఇన్చార్జ్ ఎమ్ శ్రీభరత్ పేర్కొన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం కార్యకర్తలతో బుధవారం జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఉమ్మడి మేనిఫెస్టోలోని బి సి లకు రక్షణ చట్టం, మహిళలకు దీపం పథకం వంటివి ఇప్పటికే ప్రజల నుంచి మంచి స్పందన అందుకుంటున్నాయన్నారు. అభివృద్ధి కోసం కూటమిని బలపరచాల్సిన న్న ఆలోచన అన్నివర్గాల్లో పెరుగుతోందని శ్రీభరత్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బీజేపీతో కలసి నడవాలని టీడీపీ, జనసేన, నిర్ణయించాయని కూటమి విజయంతో ఆంధ్రప్రదేశ్‌లో మంచి రోజులు రానున్నాయన్నారు. కూటమి విజయానికి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు వేపాడ చిరంజీవితో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కేజీహెచ్‌లో ఘనంగా ప్రపంచ నోటి ఆరోగ్య సంరక్షణ దినోత్సవం

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

ప్రపంచ నోటి ఆరోగ్య సంరక్షణ దినోత్సవం సందర్భంగా కేజీ హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో దంత వైద్య విభాగంలో బుధవారం చిన్న పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించారు. దంత వైద్య విభాగ అధిపతి డా. త్రివేణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చిన్న పిల్లలకు దంత పరీక్షలు చేసి దంత సమస్యలు రాకుండా సీటి వినియోగాలలో భాగంగా ఫ్లోరైడ్ అప్లికేషన్, బ్రష్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. పెద్దలకు వెల్ స్పాన్ ఆనంసరీకరణ ద్వారా నోటి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారు. నోటి క్యాన్సర్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. నోటి క్యాన్సర్ లక్షణాలు గురించి తగు సూచనలు ఇచ్చారు. బుధవారం నుండి నెల రోజులు పాటు నోటి క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌కుమార్ డా వినోద్‌కుమార్ లావణ్య డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ సుకుమార్ పాల్గొన్నారు.

## వైభవ్ జ్యూయలర్స్ ఇప్పుడు రాజాంలో...గొప్ప ప్రారంభం



విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

కోస్తా ఆంధ్రా తెలంగాణలో ప్రముఖ ప్రాధాన్యత కలిగి వినియోగదారుల ఆధరాభిమానాలతో విశాఖప ట్నం, గాజువాక,.గోపాలపట్నం అనకాపల్లి, కాకినాడ, రాజమండ్రి, తుని, పార్వతీపురం, బొబ్బిలి, శ్రీకాకు ళం, విజయనగరం దిల్‌షుక్‌నగర్ అండ్ ఎ ఎన్ రావ్ నగర్ హైదరాబాద్‌లలో బ్రాంచీలతో వైభవ్ జ్యూయ లర్స్ (మనోజ్ వైభవ్ జెమ్స్, ఎన్ జ్యూయ లర్స్ లిమిటెడ్) ప్రసిద్ధి పొందింది ఉత్తమ నాణ్యత, అనువైన ధరలతో విభిన్న డిజైన్ లలో బంగారు ఆభరణాలు వజ్రాభరణములు, ప్లాటినం రత్నాలు, వెండి ఆభరణములు పూజా వస్తువులతో అసంఖ్యాక ఆభరణాల శ్రేణి కలిగవి అసాధారణ అమ్మకాలతో కస్టమర్ల ఆమోదం పొందిన విషయం విదితమే బుధవారం రాజాం శ్రీ సీతారామ కాంప్లెక్స్ పాలకొండ రోడ్‌లో వైభవ్ జ్యూయలరీ 14వ షోరూమ్‌ను విశిష్ట అతిధి సి వి జగన్నాధస్వామి (మేనేజింగ్ డైరెక్టర్ సీతరామ (గ్రూప్) ప్రారంభించగా వైభవ్ సంస్థల సిఎమ్‌డి భారత మల్లికా రత్నకుమారి గ్రంధి అమరేంద్ర గ్రంధి, సిఓఓ గొంట్ల రాఖాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింధూరి వెంకటేష్, కంకటాల మల్లిక్, సిఎండి కంకటాల టెక్స టైల్స్ ప్రైలిమిటెడ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా విశిష్ట అతిధులు మాట్లాడుతూ రాజాం పట్టణవాసులకు



సుపరిచితమైన విశాఖ వైభవ్ జ్యూయలర్స్ తమ విస్తృతమైన శ్రేణి అద్భుతమైన పనితనంగల ఆభరణాలను ఇప్పుడు రాజాం, చుట్టుప్రక్కల ఉన్న వినియోగదారులకు అంధ్దఇంచడం శుభపరిణామమని అభినందనీయమని ప్రశంసిం చారు. ఈసందర్భంగా వైభవ్ సిఎమ్‌డి భారత మల్లికా రత్నకుమారి గ్రంధీ మాట్లాడుతూ వినియోగదా రులకు అద్భుత శ్రేణిషాపింగ్ అనుభవంతో పాటు విస్తృత శ్రేణిలో 916 హాల్‌మార్ క్డ్ బంగారు ఆభరణాలు సర్టిఫైడ్ డైమండ్స్ ఫైన్ జ్యూయలరీ 925స్వచ్ఛత కలిగి 100శాతం తిరిగి కొనుగోలు హామీగల స్టెర్లింగ్ సిల్వర్ వస్తువులను సాధారణ వెండి వస్తువులు, జ్యూయలరీ అందించాలనే ఉద్ధేశంతో నేడు తమ వైభవ్ జ్యూయలరీ 14వ షోరూమ్‌ను రాజాంలో ప్రారంభించుచున్నామని తెలియజేశారు. ప్రారంభోత్స వ కానుకగా బంగారు ఆభరణలములపై తరుగు 9శాతం నుంచి రూ.150వరకు తగ్గింపు ప్రతి గ్రాముకు బంగారు ఆభరణములపై సాధారణ వెండి వస్తువులను తయారీ ఛార్జీలు లేకుండా తమ రాజాం షోరూమ్‌లో అందిస్తున్నామని వినియోగదారులు తమ సేవలను వినియెగించుకోవాలని తెలియజేశారు. ఈసందర్భంగా జరిగిన మన రాజాం గురించి తెలుసుకుందాం కాంటెస్ట్ డ్రాలో గెలుపొందిన 10మంది విజేతలు ఒక్కొక్కరికి 1గ్రాము 22క్యారెట్ బంగారు కాయిన్) లనుఅందజేస్తారు.

## డిఆర్ఎంచే భద్రతా తనిఖీ ఆడిట్

జగదాంబ, మార్చి 20, ప్రభాతవార్త

డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరబ్‌ప్రసాద్ సీనియర్ అధికారులతోకలిసి బుధవారం స్టేషన్‌లో పనిచేస్తున్న రైల్వే సిబ్బంది వివిధ భద్రతా నియమాలు, యోగ్యతను తనిఖీ చేసేందుకు లెవెల్ క్రాసింగ్‌లలోను, శివలింగపురం రైల్వేస్టేషన్‌లో డివిజనల్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించారు. డిఆర్ఎం సిబ్బందితో సంభాషించారు. డిఆర్ఎం వాల్తేరు సీనియర్ అధికారులతో కలిసి శృంగవరపుకోట-బొడ్డవర మధ్య ఉన్న లెవెల్‌క్రాసింగ్ గేట్ కెకె17 భద్రతాసామాగ్రిని,గేట్ వర్కింగ్ నియమాల సమ్మతిని తనిఖీ చేయడానికి, గేట్‌కీపర్ బి.సునీతతో సంభాషించారు. డిఆర్ఎం వాల్తేరు రైలు కార్యకలాపాలలో భద్రత, స్టేషన్‌లోని సౌకర్యాలు, యార్డ్ లే అవుట్‌ను సమీక్షించడానికి బొడ్డవర స్టేషన్‌ను తనిఖీ చేసారు. ఫ్రంట్‌లైన్ స్టేషన్ సిబ్బందితో సంభాషించారు. ఒవర్ హెడ్ ఎక్విప్‌మెంట్ (ఒహెచ్‌ఇ), పాయింట్‌లు, క్రాసింగ్‌లు, ట్రాక్ సర్క్యూట్‌లు మొదలైన వాటికి సంబంధించిన వివిధ భద్రతా అంశాలను తనిఖీచేయడానికి శివలింగపురం స్టేషన్ యార్డ్‌లో భద్రతా ఆడిట్ కూడా నిర్వహించబడింది. డిఆర్ఎం యార్డ్ లే అవుట్, ట్రాక్‌లు రిలే గదికి సంబంధించిన వివిధ భద్రతా అంశాలను తనిఖీచేసారు. కొత్తవలస-కిరండోల్ లైన్‌లోని శివలింగపురం స్టేషన్ ఆర్‌డలో బ్యాటరీ గది, సిగ్నల్స్ సమ్మతిని తనిఖీచేయడానికి, భద్రతా నియమాలపై వారి అవగాహనను అంచనా వేయడానికి స్టేషన్ సిబ్బందితో ఆయన సంభాషించారు, భద్రతా పద్దతుల గురించి అడిగి తెల్సు కున్నారు. సేఫ్టీ ఆడిట్ యొకక నినాదం నిర్దేశిత ప్రదేశాలు, స్టేషన్ యార్డుల వద్ద భద్రతా ప్రోటోకాల్‌లు మరియు నియమాలను శ్రద్ధగా అనుసరించడం, రైల్వే కార్యకలాపాలలో భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం. ఇంకా ఎస్.కోట మరియు శివలింగపురం మధ్య బండరాళ్ళు పడిపోయే అవకాశం ఉన్న ప్రదేశాలలో డిఆర్ఎం, అధికారుల బృందం తనిఖీలు నిర్వహించింది. బండరాళ్ళు పడిపోవడం వల్ల రైల్వే కార్యకలాపాలకు ప్రమాదాలు లేదా అతరా యాలను నివారించడానికి నిర్వహణ లేదా పటిష్టతకు అవసరమయ్యే ప్రాంతాలను గుర్తించడం ఈ అంచనా లక్ష్యం అని డిఆర్ఎం పేర్కొన్నట్టు సీనియర్ డివిజనల్ కమర్షియల మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు.

## నగరంలో తేలికపాటి వర్షం

విశాఖసిటీ, మార్చి 20 ప్రభాతవార్త

వేసవిప్రారంభంతో కొంత వేడికి ఉక్కిరిబిక్కిరవుతున్న నగరవాసులు వరుణుడు ఉపశమనం కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బుధవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురియని వాతావరణ కేంద్రం తెలిపింది. కిందస్థాయిగాలులు దక్షిణ ఆగ్నేయ దిశ నుంచి రాష్ట్రం వైపునకు వీస్తున్నాయని పశ్చిమ విదర్భదాని పరిసర ప్రాంతాలల్లో సముద్రమట్టానికి 1.5కిలో ఎత్తులో కేంద్రీకృతమై ఉన్న ఉపరితల ఆవర్తనం అదేప్రాంత ంలో కొనసాగుతుందని తెలిపారు. అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఇప్పటికే హెచ్చరించారు. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని ఉరుములతో కూడిన భారీ వర్షం పడేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు గోర్రెల కాపరులు చెట్ల క్రింద,బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ హెచ్చరించారు.

## సేవా కార్యక్రమాల్లో ముందున్న అరకుమాజీ ఎంపి కొత్తపల్లి గీత

7వ పేజీ తరువాయి..

భరోసా కల్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు.ప్రతీ సంవత్స రం వంద మంది విద్యార్ధులకు విన్యనందిస్తూ వారికి సహకరిస్తూ వస్తున్నారు.గత సంవత్స రం గిరిజనులకు త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో 50 బోర్లను పలు గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి గిరిజనుల త్రాగునీటి సమస్యను తీర్చారు.అలాగే అడ్డతీగల కేంద్రంలో ఆదివాసీ భవనం నిర్మాణం చేపట్టారు.గిరిజన యువతకు ఉపాధి అవకాశాలుకల్పించాలనే లక్ష్యంతో డ్రైవ్స్ చేపట్టడం క్రీడలను ప్రోత్సా యించడానికి క్రీడాకారులకు క్రికెట్,వాలీబాల్‌కిట్లు అందజేయడమే కాకుండా క్రీడా పోటీలను మాజీ ఎంపి గీత సొసైటీ ద్వారా నిర్వహిస్తూ వస్తున్నారు.అరకు పార్లమెంట్ పరిధిలో మాజీ ఎంపి కొత్తపల్లి గీత ఎలాంటి వ్యాపార లావాదేవీలు చేపట్టకుండా ఒక సెంట్ భూమి కూడా కొనుగోలు చేయకుండా నిస్వార్ధంగా గిరిజనులకు సేవలు అందజేస్తున్నారు.సేవాతత్వం ఉన్న మాజీ ఎంపి గీత ఈ సారి ఎన్నికల్లో మళ్లీ అరకు పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా బరిలో దిగటానికి సిద్ధంగా ఉన్నారు.

## అనకాపల్లి పై కొనసాగుతున్న సస్పెన్స్

7వ పేజీ తరువాయి..

సబ్బం హరి, గుడివాడ గురునాధరావు వంటి ప్రముఖులు అనకాపల్లి నుంచి బరిలోకి దిగినవారే. తాజాగా జరిగే ఎన్నికల్లో కూడా అనకాపల్లి పేరు. మరోసారి వార్తల్లోకి వచ్చింది. అధికార వైసీపీ పార్టీ పార్లమెంటు 24 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. కాని ఒక్క అనకాపల్లి ని మాత్రమే పెండింగ్ పెట్టింది. ఈ స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ప్రతిష్టంభన నెలకొంది. ముందుగా మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు కుమారుడు విజయ్ దేశం పార్టీ నుంచి బరిలోకి దిగుతారనే ప్రచారం జరిగింది. గత ఎన్నికల్లో కూడా విజయ్ బరిలోకి దిగుతారని ప్రచారం జరిగింది. అయితే సమీకరణాల నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక సోషల్ మీడియా రాష్ట్ర విభాగంలో విజయ్ కీలకపాత్ర పోషించారు. కేసులకు భయపడకుండా సాగించిన పోరాటం పార్టీ శ్రేణులను ఆకట్టుకుంది. ఎంపీ టిక్కెట్ ఖచ్చితంగా విజయ్ దేనని అంతా భావించారు. కాని చంద్రబాబు మరోసారి మొండిచేయి చూపారు. అయితే దేశం పార్టీనుంచి అనూహ్యంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త బైరా దిలీప్ చక్రవర్తి దూసుకువచ్చారు. ఈయన మూడు నెలల క్రితమే ప్రచారం మొదలు పెట్టి పార్లమెంటు నియోజకవర్గంలో అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలు చుట్టేశారు. అయితే బీజేపీతో పొత్తు ఏర్పడడంతో బైరా అవకాశాలకు గండిపడింది. తెలుగు దేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ పేరు దాదాపుగా ఖరారు అయినట్లు తెలిసింది. ఆయన భారీ స్థాయిలో ప్రచార ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. అనకా పల్లిలో భారీ హోర్డింగులు సైతం ఏర్పాటు చేసుకున్నారు. మూడు పార్టీల మద్దతుతో పాటు ఆర్థికంగా బలీ యమైన స్థితిలో ఉన్న రమేష్‌ను ఢీ కొట్టాలంటే అన్ని కోణాల్లో బలమైన ఒక లోకల్ నాయకుల్ని బరి లోకి దించాలని వైసీపీ అధినేత ఆలోచన. ఈ నేపథ్యంలో పలు పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడును రంగంలోకి దిగుతారని, మాడుగుల నుంచి ఆయన కుమార్తె అనూరాధ బరిలోకి దిగుతారనే ప్రచారం జరిగింది. కాగా తెలుగుదేశం పార్టీలో టిక్కెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ సీఎం జగన్ తో పూర్తి స్థాయిలో పరిచయాలు ఉండడమే కాకుండా స్థానికుడు కూడా కావడంతో బాబ్జీని బరిలోకి దించాలని వైసీపీ అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం.

## నగరంలో తేలికపాటి వర్షం

విశాఖసిటీ, మార్చి 20 ప్రభాతవార్త

వేసవిప్రారంభంతో కొంత వేడికి ఉక్కిరిబిక్కిరవుతున్న నగరవాసులు వరుణుడు ఉపశమనం కల్పిం చారు. నగరంలో బుధవారం ఉదయం నుంచి ఓ మోస్తరు జల్లులు కురుస్తూనే ఉన్నాయి. బంగాళా ఖాతంలో ఏర్పడిన అప్పపీడనం కారణంగా విశాఖజిల్లా తోపాటు రాష్ట్రం మొత్తం పలు చోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భీమిలిలో కూడా ఓ మోస్తరు వర్షం పడింది. గురువారం కూడా ఇదే పరిస్థితి ఉంటుందని విశాఖలో వాతావరణ కేంద్రం తెలిపింది. కిందస్థాయి గాలులు దక్షిణ ఆగ్నేయ దిశ నుంచి రాష్ట్రం వైపునకు వీస్తున్నాయని పశ్చిమ విదర్భదాని పరిసర ప్రాంతాలల్లో సముద్రమట్టానికి 1.5 కిలో ఎత్తులో కేంద్రీకృతమై ఉన్న ఉపరితల ఆవర్తనం అదేప్రాంతంలో కొనసాగుతుందని తెలిపారు. అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఇప్పటికే హెచ్చరించారు. శ్రీకాకుళం, విజయ నగరం, అనకాపల్లి జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని ఉరుములతో కూడిన భారీ వర్షం పడేట ప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు గోర్రెల కాపరులు చెట్ల క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ హెచ్చరించారు.

## ఎ.పి ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి పరీక్షలో...

### ఒకరికి బదులు మరోకరు పరీక్ష రాస్తుండగా పట్టుకున్న స్క్వాడ్

ఆరిలోవ, మార్చి 20, ప్రభాతవార్త

ఎపీ ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి పరీక్షల్లో బుధవారం తోటగరువు ఉన్నత పాఠశాలలో జరిగిన పరీక్షలో... పరీక్ష రాయవల్సి న విద్యార్థి బదులు మరోకరు పరీక్ష రాస్తుండగా స్క్వాడ్ బృందం తనిఖీలో ఆ యువకున్ని పట్టుకున్నారు. వెంటనే విద్యాశాఖాధికారులు ఆ విద్యార్థిని డిబార్ చేసి ఆరిలోవ పోలీసులకు అప్పగించినట్లు డిఈఓ ఎల్. చంద్రకళ తెలిపారు.

## రోడ్డుపై చెత్త తొలగించంతో విఫలమైన జీవిఎంసీ సిబ్బంది

విశాఖసిటీ, మార్చి 20 ప్రభాతవార్త



రోడ్డుపై వేస్తూన్నా చెత్తలు తొలగించడంలో జీవిఎంసీ సిబ్బంది విఫలమౌతున్నారు. జీవిఎంసీ పరిధిలోగల సీతమ్మపేట వినాయకాలయం వెనుక ఉన్న ప్రభుత్వ పాఠశాల గేటువద్దనే చెత్తలు వేస్తూన్నారు. అక్కడ చెత్త వేయటం వలన పాఠశాలలో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కుక్కలు కూడా ఆ చెత్తలు లాగటం వలన రోడ్డు అంతా చెత్తమయంగా మారిపోతుంది. గతంలో అక్కడ చెత్తలు వేయకుండా చూడాలని జీవిఎంసీకి పలుమార్లు అక్కడ ప్రజలు తెలపడంతో చెత్తకుండీని తొలగించారు.కానీ ఇప్పటికీ కొంతమంది అక్కడ చెత్తలు వేయటం వలన ఇబ్బందులు ఏర్పాడుతు న్నాయి. ఈ చెత్తల వలన ఈగలు, దోమలుతో పాఠశాల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే అక్కడ చెత్తలు తొలగించి ఎవరూ అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తనిఖీల్లో లక్ష నగదు సీజ్



గొలుగొండ, మార్చి 20, ప్రభాతవార్త

ఇటువంటి ఆధారాలు లేని లక్ష నగదు సీజ్ చేసినట్లు కృష్ణదేవిపేట ఎస్సై ఎం.ఉపేంద్ర తెలిపారు. స్టేషన్ పరిధిలో ఏఎల్ పురం చెక్ పోస్టు వద్ద తమ సిబ్బంది తనిఖీల్లో ఎటువంటి ఆధారాలు లేని లక్ష రూపాల నగదు పట్టు బడగా సీజ్ చేశామన్నారు. రాజవొమ్మంగి మండలం శరభరం గ్రామానికి చెందిన నిరుజ్యోగి నాని బాబు, తన స్నేహితుడు సదాన దుర్గాశివప్రసాద్ ఇద్దరు కారులో వెళుతుండగా చెక్ పోస్టు వద్ద లక్ష రూపాయలు ఆధారాలు లేకపోవటంతో నాగబాబు స్వాధీనం చేసుకుందామన్నారు. సీజ్ చేసి నగదు వివరాలు గొలుగొండ తహశీల్దార్‌కి తెలియజేసి స్థానిక పంచాయితీ కార్యదర్శి ద్వారా వివరాలను నమోదు చేశామన్నారు. నిరుజ్యోగి నానిబాబు దగ్గర లక్ష నగదు ఉన్నట్లు పంచాయితీకి కార్యదర్శి ఫిర్యాదుల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.



## తృటిలో తప్పిన ఘోర ప్రమాదం..

యలమంచిలి, మార్చి 20, ప్రభాతవార్త

పట్టణంలో బుధవారం మధ్యాహ్నం నుండి ఈదురుగాలితో భారీ వర్షం పడింది. యలమంచిలి మండలం పులపర్తి గ్రామంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా మధ్యాహ్నం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో రెండు కొబ్బరి చెట్లు విరిగి కరెంట్ తీగలపై పడ్డాయి. ఆ సమయంలో విద్యుత్ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో పులపర్తి, పిఎన్ఆర్ పేట గ్రామాల్లో సాయంత్రం వరకు విద్యుత్ నిలిచి పోయింది. తెలుసుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే ప్రదేశానికి వెళ్లి విద్యుత్ తీగలపై పడిన కొబ్బరి చెట్టును తొలగించి గ్రామాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధించారు.

## వైసీపీలో చేరిన 50 టీడీపీ కుటుంబాలు

నర్సీపట్నం, మార్చి 20, ప్రభాతవార్త



బుధవారం నాతవరం మండలం ఎంబి. పట్నం గ్రామంలోని 50 టీడీపీ కి చెందిన కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పార్టీ కండువా వేసి ఆహ్వానిం చారు. అనంతరం ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడుతూ మాట్లాడుతూ వైసీపీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరారన్నారు. రాబోయే రోజుల్లో 30 గ్రామాల నుంచి పార్టీలో చేరనున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి మూడోసారి తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారన్నారు. రాబోయే ఎన్నికల్లో 30వేల భారీ మెజార్టీతో గెలుస్తామనే నమ్మకమన్నారు. నూటికి నూరుశాతం మహిళలు జగన్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ మల్లు స్వరాజ్యం వర్ధంతి





నర్సీపట్నం, మార్చి 20,ప్రభాతవార్త

నర్సీపట్నం సీఐటీయూ కార్యాలయంలో వీర తెలంగాణ పోరాట యోధురాలు, ఐద్వా పూర్వ నాయకులు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండోవ వర్ధంతి జరిగింది. ముందు స్వరాజ్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గౌరి మాట్లాడుతూ ఉన్నతమైన కుటుంబంలో పుట్టి కడుపేదల కొరకు జీవితాంతం పోరాడిన యోధురాలు స్వరాజ్యం అన్నారు. చిన్నతనంలోనే తమ పోలంలో పని చేస్తున్న కూలీల కష్టాలను తెలుసుకొని, వారి కూలి రేట్లు కోసం కూలీల తరుపున పోరాడారన్నారు. తెలంగాణా సాయుధ పోరాటంలో నైజాంకు వ్యతిరేక సాయుధ పోరాటంలో పని చేశారని చెప్పారు. అలాగే అలాగే వృత్తిదారుల, మహిళలు ఎదుర్కొంటున్న దాడులపై, సారా వ్యతిరేక ఉద్యమాలలో, ఇతర సమస్యల పరిష్కారం కోసం పని చేశారన్నారు. ఆమె ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ట్రెజరర్ కెవి. సూర్యప్రభ, మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం నాయకులు కె.ప్రసన్న, అంగన్వాడీ నాయకులు వి.సామ్రాజ్యం, పర్వీన్, ఏసి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పేటలో వైసిపి అభ్యర్థి విజయానికి విధిగా కృషి చేయాలి

### అనకాపల్లి ఎంపీ బీవీ సత్యవతి -పేటలో వైఎస్ఆర్‌సీపీ కార్యాలయం ప్రారంభం

పాయకరావుపేట, మార్చి 20, ప్రభాతవార్త



త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్సిపి అభ్యర్థి కంబాల జోగులు విజయానికి ప్రతి ఒక్కరూ విధిగా కృషి చేయాలని అనకాపల్లి ఎంపీ బీవీ సత్యవతి వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావు అధ్వర్యంలో బుధవారం ఆమె వైసిపి నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్ఆర్‌సిపి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సీఎం జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, జెడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, సీనియర్ నాయకులు దనిశెట్టి బాబురావు, జిల్లా ప్రసార పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దేవవరపు వెంకటేశ్వర రావు, మండల వైసిపి నాయకులు, ఉప సర్పంచ్ జగత భవాని శ్రీనివాస రావు, పట్టణ శాఖ అధ్యక్షులు ధనిశెట్టి బాబి, పిఎసిఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, ఆ పార్టీ నాయకులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## చీడిగుమ్మల ఘటనపై పోలీసులకు ఫిర్యాదు

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామంలో జరిగిన ఘటనపై బాధితుల తరపున టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఎస్సై కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భగా విజయ్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఉత్తర్వులను పట్టించుకోకుండా వాలంటీర్స్, వైసీపీ నాయకులు చేస్తున్న ప్రచార అత్యుత్సాహంతో వాలంటీర్ ఉద్యోగం కొల్పోవటమే కాదు, మునుముందు ఎలాంటి గవర్నమెంట్ ఉద్యోగం చేయటానికి కానీ, ఎటువంటి ప్రైవేటు కంపెనీలకి అప్లై చేయటానికి కానీ అనర్హులని ఈ సందర్భంగా తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం చేసిన కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు జవహర్ లాల్ నగర్లో జవహర్ లాల్ నగర్ యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను సంఘం సభ్యులు మహిళలతో కలిసి గెలుపు వైసిపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ మేరకు స్థానిక సంఘం సభ్యులతో పలు విషయాలు చర్చించారు. రానున్న ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం లో తనకు మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలుపుకి సహకరించాలని కె కె రాజు కోరారు.సంఘం సభ్యులను మహిళలను కోరారు. ఈకార్యక్రమంలో వసంతల అప్పారావు, కర్రి రామారెడ్డి,అంబటి శైలేష్, రాజనాగంరాజు కండిపల్లి శ్రీను, భరత్, పద్మ, జగరపు అప్పారావు, అనిల్, చందు, జానకిరామ్ రామారెడ్డి, రాజు ఈశ్వరరావు, నూకరాజు, ఎల్లాజి, సింహాద్రి గాంధీ, శ్రీను, సతీష్, శేఖర్, కామేశ్వరావు పావని,పద్మా, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 47, 54వార్డుల్లో ఎన్నికల పార్టీ కార్యాలయాలు ప్రారంభోత్సవం

## ప్రజల్లో మమేకం కావలి....ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త



స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజల్లో మమేకం కావలని వైసీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విశాఖ ఉత్తర నియోజవకర్గం 47వ వార్డు కప్పరాడలో , 54వ వార్డు మర్రిపాలెం వద్ద వార్డు స్టాండింగ్ కమిటీ మెంబర్లు కంటిపాము కామేశ్వరి చల్లా రజినీ ఈశ్వరరావు, ఆధ్వర్యంలో వార్డు ఎన్నికల కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి వార్డు కార్యాలయాలు బుధవారం ప్రారంబించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ప్రజలను కార్యకర్తలను సమన్వయపరుస్తూ సమిష్టి కృషితో ముందుకు సాగాలని సూచించారు. ఈకార్యక్రమంలో జివి రమణి, కె పి రత్నాకర్, అమర్రెడ్డి, వసంతల అప్పారావు, చిరంజీవి, సుకుమార్, కోరుబిల్లి విజయ్, కృప రాఘవులు లక్ష్మణ్, సురేష్, రమేష్ ఏ సురేష్, కనకరాజు, సధా, అనిల్ చందు భోగి సాయి పవన్ మురళి, ప్రసాద్, హరి. నర్సింగ్, సాగర్ వై రమేష్, తారకేసు దమయంతి ప్రశాంతి, అనసూయ, సంతోషి, అరుణ్, అచ్చుతరావు, రాధకృష్ణ, కళ్యాణ్, దంతు, హరినాథ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దేవరుల కళ్యాణోత్సవాలు

జగదాంబ, మార్చి 20, ప్రభాతవార్త



నగరంలోని వన్టౌన్ కన్యకాపరమేశ్వరి దేవాలయంలోనగరేశ్వరస్వామి , జనార్ధన స్వామి దేవేరుల పరిణయ మహోత్సవాలు ఘనం గా ప్రారంభమైనట్లు దేవాలయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఆరిశెట్టి దినకర్ గ్రంధి రామకృష్ణారావు, కోశాధికారి సుగ్గు శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 20వతేదీ నుంచి 26వరకు నిర్వహించే శ్రీనగరేశ్వరస్వామి -వింధ్య వాసిని, శ్రీజనార్ధనస్వామ-కోనకమలాదేవిల పరిణయ కార్యక్రమం యావత్తు శైవాగమ విద్యాన్ శ్రీచంద్రమౌళి ప్రభాకర సత్యనారాయణ శర్మ చంద్రమౌళి మల్లీశ్వరి శర్మ బ్రహ్మోత్సవంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరాంబిల్లి బుచ్చి భాస్కర కుమారశర్మనేతృత్వంలో శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్టు పరిణయ మహోత్సవాల ఆహ్వాన కమిటీ అధ్యక్షులు సివిఎన్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు దుర్గాసోమేశ్వరరావు తెలిపారు.

# స్ప్లాష్ విజేతగా విశాఖ విద్యార్ధిని అక్షిత

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా ఏడు నుంచి 14ఏళ్ల బాలలకు యాక్సిస్ బ్యాంకు నిర్వహించిన వార్షిక ఆర్ట్ క్రాఫ్ట్ సాహిత్య పోటీ స్ప్లాష్ విజేతగా విశాఖపట్నం కి చెందిన ప్రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థిని అక్షిత నిలిచారు.ఈ పోటీలకు సంబంధించి మొత్తం ఆరుగురు విజేతలుగా నిలిచారు.వీరికి ఒక్కొక్కరికి రూ.1లక్షల చొప్పున స్కాలర్షిప్లతో పాటు భాగస్వాము లైన హ్యామ్షిప్లతో పాటు భాగస్వాములైన హ్యామ్లీస్ ఫేబర్ క్యాజిల్, అమెరికన్ టూరిస్టర్ బోట్ వంటి సంస్థల నుంచి ఆకర్షణీయమైన హ్యాంపర్లు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ లభిస్తాయి ని యాక్సిస్ బ్యాంకు ప్రతినిధి అనూప్ మనోహర్ చెప్పారు. రన్నర్స్ ఆప్లకు తలో రూ.50వేల బహుమతి లభిస్తుందన్నారు. ఏడు నుంచి పదేళ్ళ విభాగంలో ఆర్ట్లో న్యూఢిల్లీ చెందిన శివాష్, సోనీ, క్రాఫ్ట్ లో తమిళనాడుకు చెందిన యశస్వి ప్రేమకుమార్ సాహిత్యం లో మహారాష్ట్ర నుంచి క్రితికా రెడ్డి విజేతల కాగా పదకొండ నుంచి 14ఏళ్ల గ్రూప్కి ఆర్ట్లో విశాఖ నగరానికి చెందిన పి అక్షిత క్రాఫ్ట్ లో పశ్చిమ బెంగాల్కు చెందిన దేవాయుధ్దాస్ షాహిత్యం లో పంజాబ్ నుంచి స్తుతి జైన్ విజేతలుగా నిలిచారన్నారు. దేశవ్యాప్తంగా ఈ పోటీకి 6.8లక్షల మంది నుంచి ఎంట్రీలు వచ్చాయిని తెలిపారు.

# ఘనంగా జరిగిన శ్రీ ఋణ విమోచన లక్ష్మీ గణపతి స్వామి ఆలయ చతుర్ధ వార్షికోత్సవం



అగనంపూడి, మార్చి 20, ప్రభాతవార్త

జీవీఎంసీ 85వ వార్డు టాటా హోమి బాబా క్యాన్సర్ ఆసుపత్రి దారిలో ఉన్న శ్రీ ఋణవిమోచన లక్ష్మీగణపతి స్వామి ఆలయం చతుర్ధి వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దానబోయిన అప్పలనాయుడు ఆధ్వర్యంలో తెల్లవారుజామున ఆలయ అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అగనంపూడి శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో సామూహిక లలిత సహస్రనామం పారాయణం నిర్వహించారు.రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ గాజువాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ రాష్ట్ర వైఎస్సార్సీపీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాద్ 85వవార్డు టిడిపి నాయకులు గంతకోరు అప్పారావు, పలక అచ్యుత్ కామాడ వాసు కత్తి, ప్రదీప్, చంద్రతిలక్,అగంపూడి శ్రీ సత్యభజన మండలి కన్వీనరు విందుల పైడి నాయుడు, స్థానిక పెద్దలు పరసర ప్రాంత భక్తులు ఆలయమునకు వచ్చేసిన అతిధులను ఆలయ కమిటీ చైర్మన్ దాన బోయిన అప్పలనాయుడు చేతుల మీదుగా అన్నసమారాధన జరిగింది.

# సమస్యల పరిష్కారంపై సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు

గోపాలపట్నం, మార్చి 20, ప్రభాతవార్తః



స్థానిక సమస్యల పరిష్కారంపై చొరవ చూపిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టి రీజనల్ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డికి జీవిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు బుధవారం కృత జ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్యకార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులయిన గునిశెట్టి శ్రీనివాసరావు తనకు పదవి రావడంలో సహకరించినందుకు ధన్యవాదాలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో సింహాచలం కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ గేదెల మురళీకృష్ణ పాల్గొన్నారు.

# గ్యాస్ ఎక్స్ఛేంజీలద్వారా గెయిల్ విస్తరణ ప్రణాళికలు

జగదాంబ, మార్చి 20, ప్రభాతవార్త

భారతదేశం తమ సహజవాయువు వాటాను 6 శాతంనుండి 15 శాతంకి పెంచాలనే 2030 లక్ష్యాన్ని సాధించడంలో దేశంలోని దక్షిణపాంతంలో సహజవాయువు మౌలిక సదుపాయాల అభవృద్ధి కీలకపాత్ర పోసిస్తుంది. గెయిల్ యొక్క ధబోల్-బెంగుళూరు మకొచ్చి-కూటటానాడ్-మంగ్లూర్-బెంగుళూరు పైప్లైన్లు వంటి క్లిష్టమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,తమిళనాడు, కరాణటక, కేరళ వంటి రాష్ట్రాలలోగ్యాస్ గ్రిడ్ను చురుకుగా విస్తరించాయి.అదనంగా,ఐఒసియొక్క ఎన్నూర్-టటికోరిన్ గ్యాస్ పప్లైన్ త్వరలో ప్రారంభించబడుతుందని భావిస్తున్నారు.ఇదిదశంలోనిదక్షిణ భాగంలో గ్యాస వినియోగాన్ని మరింత పెంచనుంది, ఈవిస్తరణ దక్షిణాధి రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్,తెలగాణ, తమిళనాడు, కర్నాటక, కేరలలో 5వేల కి.మి.పైప్లైన్ పరిధిలో ఉన్న పరిశ్రమలకు మార్కెట్నుండి సరసమైన ధరలకు సహజవాయువును పొందేందుకు విస్తృతస్థాయి అవకాశాలను అందిస్తుంది. గ్యాస్గ్రిడ్లు,ఈ పైప్లైన్లు పూర్తిచేయడంతోపాటుగా, ప్రాంతీయ నెట్వర్క్తో కనెక్టివిటీ, ఎనూనర్ కొచ్చిలో నిర్వహణలున్న ఎల్ఎన్జి టెర్మినల్స్ తోఈప్రాంతం అభివృద్ధి చెందుతున్న గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థదావరా బలమైన ఆర్థివృద్ధికి సిద్దంగాఉంది.

# ఉత్సవ కమిటీ నూతన అధ్యక్ష,కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నిక:

## ఉత్సవకమిటీ అధ్యక్షులుగా కొట్టగుళ్ల రామారావు:





పాడేరు, మార్చి20,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లా ఆరాధ్యదేవత, మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఉత్సవాలు మే 19,20,21 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ నిర్ణయించింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీచైర్పర్సన్,పాడేరుఎమ్మెల్యే కొట్ట గుళ్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో బుధవారం శ్రీ మోదకొండమ్మఅమ్మవారి నూతన ఉత్స వ కమిటీని ఎన్నుకున్నారు.ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షులుగా కొట్టగుళ్లి రామారావు,ప్రధానకార్యదర్శులుగా తమర్భ ప్రసాదనాయుడు, యాద గిరి శ్రీను,కొమ్మోజు వెంకటరమణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని వర్గాల ప్రజలు వ్యాపారులు,ఉద్యోగులు,ప్రజా ప్రతిని ధులు వివిధ సంఘాలు సహకరించాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుళ్ల రామారావు విజ్ఞప్తి చేసారు.

# అఖండ మెజార్టీని కెకె రాజు అందిస్తాం





విశాఖసిటీ, మార్చి 20 ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం కి కెకె రాజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎమ్మెల్యేగా అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ తోపాటు ఆయన బృందం కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి కెకె రాజు ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. రానున్న ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా కెకె రాజు పూర్తి స్థాయిలో శ్రమించి అఖండ మెజారిటీతో మెట్టదమయంతి పైడిప్రతాప్, ప్రసున్నారెడ్డి, కరిమిరెడ్డిశ్యామ్, నూకరాజు, రత్న, ధర్మావతి, పి. చంద్రశేఖర్రెడ్డి, వై. వరలక్ష్మి, బి. రాజేశ్వరరావు, రాణి, గణేష్, ఆర్. అప్పారావు, ఆర్. వెంకటరమణ, యూ. అప్పలరాజు, వినోద్, సుధాకర్, సంతోష్ పాల్గొన్నారు.

# అవార్డులన్నీ వెనక్కి....

గోపాలపట్నం, మార్చి 20, ప్రభాతవార్త



విధి నిర్వహణలో చూపిన సేవలకు గాను లభించిన అవార్డులను స్థానిక వెంకటాపురం గ్రామంలో నివాసముంటున్న జీవిఎంసి పారిశుధ్య కార్మికుడు దమ్ము శ్రీనివాసరావు వెనక్కి ఇచ్చేసారు. గత పధ్నాలుగేళ్ళుగా జివిఎంసిలోని పలు విభాగాలలో విధులు నిర్వహిస్తూ వస్తున్న శ్రీనివాసరావు కరోనా వంటి మహమ్మారి విలయతాండవం చేస్తున్న సమయంలోను కూడా అంకితభావంతో సేవలందించి ఎందరో ప్రాణాలను కాపాడిన గుర్తింపు పొందాడు. కాలువల పూడిక తీతలో స్వయంగా విధులు నిర్వహించడం, సొంత నిధులతో అనాధ మృతదేహాల దహనసంస్కారం వంటి విధులు నిర్వర్తిస్తూ గౌరవ్ హ్యూమన్ ఎక్స్లెన్స్ అవార్డు, స్వచ్ఛభారత్ ప్రతిభ పురస్కారం, స్వచ్ఛసర్వేక్షన్ బెస్ట్ సూపర్వైజర్ వంటి పురస్కారాలను అందుకున్నాడు. రిపబ్లిక్ డే, ఇండిపెండెంట్ డే సంధర్భాలలో పలు స్వచ్ఛంధ సంఘాలు అవార్డులను అందజేసాయి. విధుల నిర్వహణలో ఖరాఖండిగా వ్యవహరించే శ్రీనివాసరావుపై కొందరు సాటి సిబ్బంది కక్ష పెట్టుకుని గతంలో మూకుమ్మడి దాడి చేయడంతో ఎడమ కన్ను పూర్తిగా కోల్పోయాడు. తీవ్ర గాయాల పాలయిన శ్రీనివాసరావు మరణం అంచుల దాకా వెళ్ళి అదృష్టవశాత్తు తిరిగివచ్చాడు. తనకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాల్సి ఒదిగా అనేక మార్లు వేడుకున్నప్పటికి జివిఎంసి ఉన్నతాధికారులు స్పందించకపోవడంతో మన స్తాపం చెందిన శ్రీనివాసరావు గతంలో జివిఎంసి నుంచి అందుకున్న అవార్డులన్నింటిని 8వ జోన్ వైద్య విభాగ అధికారికి తిరిగి ఇచ్చేసాడు. ఇప్పుడు ఈ అంశం కాస్తా స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమయ్యింది.

# బిహెచ్.ఇఎల్ లో సిఎంఆర్ షాపింగ్మాల్ 31వ స్టోర్ ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త



తెలుగు రాష్ట్రాల లో అతిపెద్ద వస్త్రవ్యాపార సంస్థ సిఎంఆర్ షాపింగ్ మాల్ ను హెచ్ పి పెట్రోల్ బంక్ పక్కన బిహెచ్ఇఎల్ సర్కిల్లో బుధ వారం ఉదయం 10. 19 గంటల కు వైద్య,ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఘనంగా ప్రారంభించారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిధు లుగా ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్,తెలంగాణా టిపిసి సిసి జనరల్ సెక్రెటరీ సి.జైపాల్రెడ్డి,పటాన్ చెరు నియోజకవర్గం ఇన్ చార్జి కట్టాశ్రీనివాస్ గౌడ్, ల్యాండ్ లార్డ్ నదీం ఉల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.వజ్రం కనస్ట్రక్షన్స్ చైర్మన్ కోల ఆంజనేయులు మొదటి కొనుగోలు చేసారు.సిఎంఆర్ ఫౌండర్ అండ్చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థను గత 40 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలు



ఆదరిస్తున్నారని తెలుపుతూ మా సంస్థ యొక్క 31వ షోరూమ్ను బిహెచ్ఇఎల్లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్లో షాపింగ్ అంటే ప్రపంచస్థాయి అనుభూతి కలిగేలా ఉంటుందన్నారు. ప్రజలు తమకు కావాలిసన అన్నిరకాల వేడుకలకు సిఎంఆర్ తగు విధంగా అన్ని మోడల్స్లో కుటుంబమంతటికి నచేచ విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతితక్కువ ధరలకే అందించడం సిఎంఆర్ ప్రత్యేకత అన్నారు. తమ సొంత మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సిఎంఆర్ అందిస్తుందన్నారు. సిఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ తన 31వ షోరూమ్ను బిహెచ్ఇఎల్లో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. సిఎంఆర్ అంటే ది వన్ స్టాప్ అంటే ఫ్యామిలీ అందరికి నచ్చే విధంగా అన్ని రకాల వెరైటీలు, డిజైన్స్ లభిస్తాయన్నారు.తమ వద్ద అందరికీ అందుబాటు ధరలలో లక్షలతో నేయించిన వస్త్రాలను మార్కెట్లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సిఎంఆర్ అందిస్తుందన్నారు. సిఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ తన 31వ షోరూమ్ను బిహెచ్ఇఎల్లో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. సిఎంఆర్ అంటే ది వన్ స్టాప్ షాప్ అంటే ఫ్యామిలీ అందరికీ నచ్చే విధంగాఅన్ని రకాల వెరైటీలు,డిజైన్స్ లభిస్తాయనా న్నరు. తమ వద్ద అందరికీ అందుబాటులో లక్షలలో డిజైన్లు వేలల్లో వెరైటీలు లభిస్తాయన్నారు. సినీ హీరో రామ్పోతినేని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సిఎంఆర్ గత 40 సంవత్సరాలుగా వస్త్ర వ్యాపార రంగంలో క్వాలిటీకి, డిజైన్లకు ప్రత్యేకతగా నిలుస్తూ తెలుగు రాష్ట్రాలలో అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. సిఎంఆర్ అంటే కుటుంబమంతటికి మెచ్చే కంప్లీట్ ఫ్యామిలీ షాపింగ్మాల్ అని చెప్పారు. అభిమానులతో సెల్ఫీలు తీసుకుని ఫ్యాన్స్లో ఉత్సాహాన్ని నింపారు.

# గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో

## ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ప్రశంసలు



అనకాపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

అత్యంత చాకచక్యంగా గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ ప్రసంసించారు. నగదు రివార్డులు అందజేశారు. మార్చి 19 వతేదీన తెల్లవారుజామున సబ్బవరం పిఎస్ క్రైమ్ నెంబర్ 82/24 గంజాయి కేసలో పోలీస్ సిబ్బంది పిసి 2008, పి పరదేశి నాయుడు, హెచ్జీ 557 జె నాగేశ్వరరావు, లు విధులు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తూ, పోలీసులను చూసి తప్పించుకునే క్రమంలో ఎంతో చాకచక్యంతో ఆటోను నిలువరించి తనిఖీ చేయగా (16ప్యాకెట్లు)32.980కేజీల గంజాయి లభ్యమయింది. చింతపల్లి నుంచి సబ్బవరం మీదుగా తునికి గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి గంజాయిని ఒక ఆటో,2మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఎస్పీ ప్రశంసించి నగదు రావార్డులు అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసులు స్టాటిక్ చెక్ పోస్టలు డైనమిక్ చెక్ పోస్టు లు గస్తీ పోలీస్ సిబ్బంది ముమ్మర తనిఖీలు నిర్వహించి అక్రమ గంజాయి నాటుసారా, మద్యం రవాణా అరికట్టాలని నగదు ఇతర ఉచిత కానుకలు పంపిణీ నిరోధించడానికి పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.

# పదోతరగతి ఇంగ్లీషు పరీక్షకు తొమ్మిది మంది గైర్హాజరు : యంఇఓ .2 టి,సూరయ్యరెడ్డి

రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల నాలుగు పరీక్షాకేంద్రాల్లో బుధవారం జరిగిన ఇంగ్లీషు పరీక్షకు తొమ్మిది మంది గైర్హా.జరయ్యారని యంఇఒ 2 తూము సూరయ్యరెడ్డి తెలిపారు. రాజవొమ్మంగి జెడ్పి ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 146 మందికి 143 మంది, రాజవొమ్మంగి బాలురు ఆశ్రమోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 120 మందికి 117మంది, సింగంపల్లి పరీక్షాకేంద్రంలో 58 మందికి 58 మంది, జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 123 మంది 120 మంది విద్యార్థులు హాజరైనట్లు యంఇఒ సూరయ్యరెడ్డి వెల్లడించారు.

## నేడు పదోతరగతి పరీక్ష సెలవు : యంఇఓ .2 సూరయ్యరెడ్డి

పదోతరగతి పరీక్షల్లో భాష పరీక్షలు అయిన తరువాత ఒక రోజు సెలవుని ఇస్తున్నారని యంఇఒ .2 తూము సూరయ్యరెడ్డి తెలిపారు. శుక్రవారం యదావిధిగా లెక్కలు పరీక్షలు జరుగుతాయని అన్నారు.

# గీతం ఎంబిఏ కోర్సులలో ప్రవేశాలు



విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

గీతమ్ డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా నిర్వహి స్తున్న ఎంబిఎ కోర్సులలో ప్రవేశాలకు గాను గీతం బిజినెస్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్ 2024 (జిబాట్) ను జాతీయ స్థాయిలో నిర్వహి స్తున్నట్లు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు తెలిపారు. గీతంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించార. జిబాట్ 2024ప్రవేశ పరీక్షను ఈనెల 24వ తేదీన దేశ వ్యాప్తంగా 80పట్టణాలలో ఆన్లైన్ లో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. రెండు గంటల కాలవ్యవధి గల ఈ ప్రవేశ పరీక్ష 200 మార్కులకు ఉంటుందన్నారు. ఎంబిఎలో మార్కెటింగ్ ఫైనాన్స్ ఆపరేషన్స్ సప్లైచైన్ మేనేజ్మెంట్ హ్యూమన్ రీసోర్స్ ఇంటర్నేషనల్ బిజినెస్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఎకౌంటింగ్ స్పెషలైజేషన్లను ఆఫర్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఎంబిఎ హెల్త్కేర్ మరియు హాస్పిటల్ మేనేజ్మెంట్ కోర్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. విశాఖలోని ఆంధ్రప్రదేశ్ మెడ్టెక్జోన్తో కలిసి ఈ కోర్సును రూపొందించి నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. డీగ్రీలో ఉత్తీర్ణలైనవారు దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 24వ తేదీన జరిగే అడ్మిషన్ టెస్ట్ 2024 కు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. ప్రవేశ పరీక్షలో లభించిన మార్కుల ఆధారంగా వ్యక్తి గత ఇంటర్వ్యూలను నిర్వహించి ప్రవేశాలు కల్పిస్తామన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందజేస్తామన్నారు. పూర్తి వివిరాలకు గీతం వెబ్సైట్ను సందర్శించి వలసిందిగా కోరారు. గీతం స్కూల్ ఆఫ్ డిజినెస్ నిర్వహించే కోర్సులలో కేస్ స్టడీస్ ఆధారంగా విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంతో పాటు ప్రతి విద్యార్థిపైన వ్యక్తి గత శ్రద్ధను చూపుతున్నట్లు డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు తెలిపారు. విద్యార్థులను ఔత్సహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి వెంచర్ డవలప్మెంట్ సెంటర్ (విడిసి) ద్వారా కృషి చేస్తున్నామన్నారు. ఎంబిఎ విద్యార్థుల శిక్షణకు ఎనలిటిక్స్ ప్రయోగశాల అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ంజ్ మరియు బ్లూంబర్గ్తో కలిసి పనిచేస్తున్నామని వెల్లడించారు విలేకరుల సమావేశంలో డాక్టర్ వెంకటేశ్వరులు, డాక్టర్ బంగారరాజు, ప్రొఫెసర్ పి శీలా జగదీష్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# 23న తెలుగు, హిందీ చిత్రగీతికలు

జగదాంబ, మార్చి 20, ప్రభాతవార్త

మెలోడి, రసరాగమాధురి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23వతేదీ సాయంత్రం 6 గంటలకు డాబాగార్డెన్స్లోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంగీతాభిమానులు అంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.


**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**
అక్కయపాలెం బ్రాంచ్, విశాఖపట్నం

**బహిరంగ ప్రకటన**

మా ఖాతాదారులకు మా సేవలను ఏకీకృతం చేసేందుకు మరియు పటిష్టపరిచేందుకు మరియు కొన్ని పాలనాపరమైన సౌకర్యాలు అందించే కృషిలో భాగంగా మా అక్కయపాలెం బ్రాంచ్, బట్టాస్ వైష్ణవి లెజెండ్ కాంప్లెక్స్, 45-40-21, అక్కయపాలెం, విశాఖపట్నం - 530016 నుండి డి.నెం.45-40-28/ఎ, 80 అ॥ల రోడ్డు, అక్కయపాలెం, విశాఖపట్నం - 530016 నకు తరలించబడుతుంది. తేది.15-04-2024 నుండి సదరు చిరునామా ఆవరణ నుండి పనిచేస్తూ అన్ని రకాల సాధారణ బ్యాంకింగ్ వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

మా బ్రాంచ్ యొక్క లాకర్ హోల్డర్ ఖాతాదారులందరికీ ప్రతిపాదిత ఆవరణకు లాకర్లు తరలించేటప్పుడు అత్యంత జాగ్రత్త తీసుకోబడునని కూడా మేము తెలియజేస్తున్నాము. అయితే, తరలింపు జరిగే సమయంలో ఇబ్బంది మరియు నష్టాన్ని తగ్గించే క్రమంలో ఒకవేళ లాకర్ ఖాతాదార్లు అందులోని వస్తువులను స్వాధీనం చేసుకొని, ప్రతిపాదిత ప్రాంతానికి లాకర్లు తరలించిన తరువాత వాటిని తిరిగి డిపాజిట్ చేయదలిస్తే బ్రాంచ్ హెడ్ ను సంప్రదించి తేది.06-04-2024న లేదా ఆలోగా మీరు ఆవిధంగా చేయవచ్చునని మేము కోరుతున్నాము.

పైన తెలిపిన బదిలీ కొరకు మా ప్రస్తుత కస్టమర్లను సహకరించవలసినదిగా కోరుచున్నాము మరియు మా ఉత్తమమైన సేవలను మీకు అన్ని వేళలా అందించగలమని మేము మీకు హామీ ఇస్తున్నాము.

ప్రదేశం : అక్కయపాలెం, తేది : 20-03-2024 సం/- బ్రాంచి హెడ్



**इंडियन बैंक ఇండియన్ బ్యాంక్**

**గాజువాక శాఖ**
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్హెచ్-5, బిహెచ్పివి ఎదురుగా, రామ్నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.24-04-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖకు బకాయి మొత్తం ది.16-02-2024 నాటికి రూ.57,18,758/- (అక్షరాల యాభై ఏడు లక్షల పద్దెనిమిది వేల ఏడు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు తేది.17.02.2024 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత: 1. శ్రీ గుజ్జు పోతన రెడ్డి (ఋణగ్రహీత), 2. శ్రీ గుజ్జు వెంకట రెడ్డి (సహ-ఋణగ్రహీత), 3. శ్రీ గుజ్జు తోట రెడ్డి (సహ-ఋణగ్రహీత), చిరునామా-1: తండ్రి : జి. పోలిరెడ్డి, డి.నెం.13-41-30/5, ఇండస్ట్రియల్ ఎస్టేట్, 104 ఏరియా, మర్రిపాలెం, లక్ష్మీ నరసింహ థియేటర్ దగ్గర, విశాఖపట్నం - 530007. చిరునామా-2: డి.నెం.38-39-89/1, ఇండస్ట్రియల్ ఎస్టేట్, బాపూజీ నగర్, 104 ఏరియా, మర్రిపాలెం, విశాఖపట్నం - 530007. 4. గుజ్జు లావణ్య (హామీదారు), భర్త : జి. పోతన రెడ్డి, 5. గుజ్జు శ్రీదేవి (హామీదారు), భర్త : జి. వెంకట రెడ్డి, 6. జి. భవాని (హామీదారు), భర్త : జి. తోట రెడ్డి, డి.నెం.13-41-30/5, ఇండస్ట్రియల్ ఎస్టేట్, 104 ఏరియా, మర్రిపాలెం, లక్ష్మీ నరసింహ థియేటర్ దగ్గర, విశాఖపట్నం - 530007.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| ఎ) విశాఖపట్నం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కప్పరాడ గ్రామం, బాపూజీనగర్ ఏరియా పాత సర్వే నెం.43/1, కొత్త సవరించిన సర్వే నెం.43/1డి, పట్టా నెం.6లోని 200 చ॥గ॥లులో 66.66చ॥గ॥ల అవిభాజ్య వాటాతో గల స్థలం అందు డోర్ నెం.38-39-89/1, అసెస్మెంట్ నెం.70427తో స్టిల్ట్, క్రింద+రెండు అంతస్తులతో కూడిన రెసిడెన్షియల్ భవనం శ్రీ గుజ్జు పోతనరెడ్డి, తండ్రి: పోలిరెడ్డిగారి పేరున కలదు. బి) విశాఖపట్నం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కప్పరాడ గ్రామం, బాపూజీనగర్ ఏరియా పాత సర్వే నెం.43/1, కొత్త సవరించిన సర్వే నెం.43/1డి, పట్టా నెం.6లోని 200 చ॥గ॥లులో 66.66చ॥గ॥ల అవిభాజ్య వాటాతో గల స్థలం అందు డోర్ నెం.38-39-89/1, అసెస్మెంట్ నెం.70427తో స్టిల్ట్, క్రింద+రెండు అంతస్తులతో కూడిన రెసిడెన్షియల్ భవనం శ్రీ గుజ్జు వెంకటరెడ్డి, తండ్రి: పోలిరెడ్డిగారి పేరున కలదు. సి) విశాఖపట్నం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కప్పరాడ | రూ. 1,30,56,000/- (అక్షరాల ఒక కోటి ముప్పై లక్షల యాభై ఆరు వేల రూపాయలు మాత్రమే) | రూ. 13,06,000/- (అక్షరాల పదమూడు లక్షల ఆరు వేల రూపాయలు మాత్రమే) | 24-04-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం) బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

గ్రామం, బాపూజీనగర్ ఏరియా పాత సర్వే నెం.43/1, కొత్త సవరించిన సర్వే నెం.43/1డి, పట్టా నెం.6లోని 200 చ॥గ॥లులో 66.66చ॥గ॥ల అవిభాజ్య వాటాతో గల స్థలం అందు డోర్ నెం.38-39-89/1, అసెస్మెంట్ నెం.70427తో స్టిల్ట్, క్రింద+రెండు అంతస్తులతో కూడిన రెసిడెన్షియల్ భవనం శ్రీ గుజ్జు తోటరెడ్డి, తండ్రి: పోలిరెడ్డిగారి పేరున కలదు.

2. మొత్తం ఆస్తి విస్తీర్ణం: విశాఖపట్నం, ద్వారకానగర్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కప్పరాడ గ్రామం, బాపూజీనగర్ ఏరియా పాత సర్వే నెం.43/1, కొత్త సవరించిన సర్వే నెం.43/1డి, పట్టా నెం.6లోని 200 చ॥గ॥లు లేదా 182.72 చ॥గ॥ల స్థలం అందు డోర్ నెం.38-39-89/1, అసెస్మెంట్ నెం.70427తో స్టిల్ట్, క్రింద+రెండు అంతస్తులతో కూడిన రెసిడెన్షియల్ భవనం శ్రీ గుజ్జు వెంకటరెడ్డి, తండ్రి: పోలిరెడ్డిగారి పేరున కలదు. హద్దులు: తూర్పు: అసి ప్రభాకర రావు గారి ఇల్లు, దక్షిణం: గుజ్జి పైడితల్లి గారి కుమారుల ఆస్తి, పడమర: అభిష్ ఎన్క్లేవ్ కొంతభాగం మరియు అసి వెంకట వర నరసింహ ప్రసాద రెడ్డి గారి ఆస్తి భాగం కొంతమేర, ఉత్తరం: 30' రోడ్డు కొంతమేర మరియు అసి వెంకట వర నరసింహ ప్రసాద రెడ్డి భాగం ఆస్తి కొంతమేర.

ఆస్తి ఐడి నెం.: IDIB30165567149

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.23.04.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్లైన్ బిడ్లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్లో లభించు ఇతర హెల్ప్లైన్ నెంబర్లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్సైట్లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : గాజువాక
తేది : 15-03-2024

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నం

## శ్రీశ్రీశ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న సుందరపు విజయకుమార్



మునగపాక, మార్చి 20, ప్రభాతవార్త

మండలంలో టి.సిరసపల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయానికి బుధవారం యలమంచిలి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయకుమార్ విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్, మండల ఉపాధ్యక్షులు మొల్లేటి ఆనంద్, వీర మహిళలు సరోజిని, సరస్వతి తదితరులు హాజరయ్యారు.

### ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకలు

మండలంలో చూచుకొండ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఏడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి భక్తులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. యలమంచిలి నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ చూచుకొండ గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు.గ్రామ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామన్నారు. ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సామ్రాధన కార్యక్రమం నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్, మాజీ సర్పంచ్ పెంటకోట నర్సింగరావు, గ్రామశాఖ అధ్యక్షులు బి.కిరణ్, టిడిపి సీనియర్ నాయకులు కాండ్రేగుల లక్ష్మణరావు, పెంటకోట రామకోటేశ్వరరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు ఆడారి ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విపత్తుల నిర్వహణపై యువత ప్రచారం చేయాలి

గాజువాక,మార్చి 20,ప్రభాతవార్త



ప్రకృతి వైపరీత్యాలు పారిశ్రామిక వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి జాతీయ సేవా పథకం వాలంటీర్లు ప్రచారం చేయాలని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయా దేవి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల యూనిట్ 1,2ల ఆధ్వర్యంలో ఇందిరా కాలనీ, బర్మా కాలనీలలో నిర్వహిస్తున్న సేవా శిబిరాలను ఉద్దేశించి బుధవారం ఆమె మాట్లాడుతూ వైపరీత్యాలు పట్ల అప్రమత్తంగా ఉంటే, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించగలమని అన్నారు. ఆపదలో ఉన్నవారికి ఆహారం, నీరు, వసతి సౌకర్యాలను ఏర్పరచడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని ఆమె అన్నారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ గురించి వివరంగా తెలిపారు.గ్రామీణ అభివృద్ధిలో యువత పాత్రపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. అనేకమంది ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొని తమ అభిప్రాయా లను తెలిపారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి వ్యవహరించారు. అంతకుముందు ఇందిరా కాలనీ, బర్మా కాలనీలలో ఆడపిల్లలను ఆదరించాలని, వారిని చదివించాలని వాలంటీర్లు ఇంటింటి ప్రచారం చేశారు. దేశభక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమాలను జాతీయ సేవా పథకం జూనియర్ కళాశాల ప్రోగ్రాం అధికారులు ఎ.సంధ్యారాణి, నదియా సమన్వయం చేశారు.

## ప్రజాగళం సభలో భద్రత వైఫల్యాలపై దర్యాప్తు చేపట్టాలి

### గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా డిమాండ్



గాజువాక, మార్చి 20, ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరిపేట బొప్పుడి వద్ద జరిగిన ప్రజాగళం సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నత అధికారులపై సమగ్రమైన విచారణ జరిపి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ కఠినమైన చర్యలు తీసుకోవాలని టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం అందుబాటులో ఉన్న ముఖ్య నాయకులతో సమావేశమై భద్రత వైఫల్యాలకు పాల్పడిన పోలీస్ ఉన్నతాధికారుల తీరుని ఖండించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడు జరగలేని విధంగా టీడీపీ, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలు లక్షలాదిమంది సభకు తరలివస్తా ఉంటే, కనీస భద్రతా చర్యలు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టకుండా పోలీసులు చోద్యంగా చూడ్డం అనేక అనుమానాలకు త్రోవ హిస్తున్నాయని అన్నారు. బిజెపి, టిడిపి, జనసేన తొలి సభ ఈ రాష్ట్ర చరిత్రలోనే నభూతో నభవిష్యత్తుగా మిగిలిపోతుందని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ సక్రమంగా లేక పోవడంతో లక్షలాదిమంది ప్రజలు సభా ప్రాంగణానికి రాలేకపోయారని అన్నారు. ఈ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ రాష్ట్రంలో 5సం.లో జగన్మోహన్ రెడ్డి చేసిన, అరాచకాలు, అవినీతి, దుర్మా ర్గాలు, కుట్రలు, కుతంత్రాలు స్పష్టంగా తెలుసని అన్నారు. అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధానమంత్రి మోడీ పిలుపునిచ్చారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పని చేస్తున్న కొంతమంది అధికారులు ప్రధానమంత్రి పాల్గొన్న ప్రజాగలం సభకు ఆటంకాలు కలిగించాలని ఎన్ని కుట్రలు చేసినా, టిడిపి, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు సభను అద్భుతంగా విజయవంతం చేశారు అన్నారు. నియోజకవర్గ సమన్వకర్త ప్రసాదుల శ్రీనివాస్, జిల్లా పార్టీ కార్యదర్శి గోమాడు వాసు, 70వ వార్డ్ అధ్యక్షులు కోయిలాడు శంకరరావు, 65వ వార్డ్ అధ్యక్షులు రట్టి వాసు, గాజువాక టిడిపి నాయకులు అంగకృష్ణ, పోతిన వెంకటేశ్వరరావు, కదిరిపోల్ రాజు, వియ్యపు నరేష్ బుల్లెట్ శీను, పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజారోహణం

అనకాపల్లి, మార్చి 20, ప్రభాతవార్త



అనకాపల్లి దేవుని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఫాల్గుణ శుద్ద ఏకాదశి సందర్భంగా బుధవారం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ధ్వజారోహణం ఘనంగా జరిగింది. ఉదయం స్వామివారికి సుప్రభాత అర్చన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈవో టి.రాజ సులోచన, ఆలయ అర్చకులు పులఖండం విజయ్ బాబు, పులఖండం గిరిబాబు, ప్రసాదబాబు, రాజేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శోభన్ బాబు వర్ధంతి వేడుకలు



అనకాపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

విజయరామరాజుపేటలో బుధవారం ఆంధ్రుల అందాల నటుడు శోభన్‌బాబు 16 వర్ధంతి వేడుకలు ఆల్ ఇండియా శోభన్ బాబు అధ్యక్షులు ముగడ అప్పారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా శోభన్‌బాబు చిత్రపటానికి ఎన్టీరామ రాజుపేట పంచాయితీ పెద్దలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలక రాము, ఆళ్ల శివరామ సత్యనారాయణ కొయిలాడ జగప్పారావు, పిల్ల శ్రీను, పిట్ల రాజు, ఒమ్మి రాము, ఆడారి జగ్గారావు పిల్ల సూర్యనారాయణ, పి.రమణమూర్తి, పెట్ల సూర్యారావు, ఆళ్లసూర్య రామకృష్ణ పసుపులేటి అప్పారావు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

యలమంచిలి, మార్చి 20, ప్రభాతవార్త

యలమంచిలి జాతీయ రహదారి పులపర్తి హైవే జంక్షన్ వద్ద బుధవారం తెల్లవారుజామున డాక్టర్‌ను ప్రైవేట్ ట్రావెల్ బస్సు వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎస్.రాయవరం మండలం వోమ్మవరం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ షేక్ మీరా సాహెబ్(27) తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన షేక్ మేరా సాహెబ్‌ను యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని రూరల్ ఎస్సై సింహాచలం తెలిపారు. మృతుడికి ఆరు నెలల కిందటే వివాహం అవ్వగా మృతుని భార్య మూడు నెలల గర్భవతి. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.


## కోడిపందెం రాయుళ్ల అరెస్టు

నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

గుట్టు చప్పుడు కాకుండా రాత్రి సమయంలో కోడి పందాలు నిర్వహిస్తున్న ప్రదేశాన్ని నక్కపల్లి పోలీసులు సిఐ అంబటి విజయకుమార్ సారథ్యంలో దాడి చేశారు. నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో 9 మందిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.51 వేల 49 నగదు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు.

## ప్రసాదం, మజ్జిగ పంపిణీ

నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త



ఉపమాక కళ్యాణోత్సవంలో భాగంగా వచ్చే భక్తుల కోసం నక్కపల్లి సత్యసాయి భజనమండలి ఆధ్వర్యంలో పెద్దఎత్తున మజ్జిగ ప్రసాదం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పంపిణీ చేశారు. ఈ పంపిణీ చేస్తున్న సమయంలో వైకాపా సమన్వయకర్త కంబాల జోగులు, వీసం రామకృష్ణలు పాల్గొని భక్తులకు పంపిణీ చేశారు. ఇది ఇలా ఉండగా హెట్రోరో ఉద్యోగులు కార్మికులు వేలాది మంది భక్తులకు అన్న సమారాధన మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

## యానాద్రి కాలువ పూడికతీత పనులను ప్రారంభం



యలమంచిలి, మార్చి 20, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో కొద్దిరోజులు కిందట యానాద్రి కాలువ పూడికతీత పనులను ప్రారంభించారు. కానీ కాలువలోని సిల్ట్‌ను రోడ్డుపైన వేయడంతో, కొద్ది రోజుల నుంచి వాసన భరించలేక ప్రజలు నానా అవస్థలు పడ్డారు. బుధవారం ఒక్కసారిగా వాతావరణం మారిపోయి వర్షం పడటంతో మొత్తం ఆ ప్రాంతం అంతా సిల్ట్‌తో బురద మయంగా మారింది. దీంతో అటుగా వెళ్లేవారు నానా ఇబ్బందులు పడవలసిన పరిస్థితి నెలకొంది. మున్సిపల్ శానిటేషన్ అధికారులు పూడికతీత వెంటనే ట్రాక్టర్లో తరలించి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని రోజులు తరబడి తీసిన దగ్గర వదిలేయడంతో ఒక్కసారిగా వర్షాలు పడడంతో ఆ ప్రాంతం ఇబ్బందికరంగా మారిందని ఇప్పటికైనా శానిటేషన్ అధికారులు మున్సిపల్ అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని, సిల్ట్‌తో తీసిన ప్రాంతంలో బ్లీచింగ్ వెయ్యాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## బండిమాంబ అమ్మవారికి సుందరపు విజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు

యలమంచిలి, మార్చి 20, ప్రభాతవార్త



యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో శ్రీశ్రీ బండిమాంబ అమ్మవారిని యలమంచిలి నియోజక వర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ దర్శించుకున్నారు. యలమంచిలి నియోజవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ కుటుంబ సమేతంగా శ్రీ శ్రీ బండిమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోయే ఎన్నికలకు ఎన్నికల శంఖారావం మొదలు పెట్టారు. యలమంచిలి నియోజకవర్గంలో ఏ రాజకీయ నాయకులైన బండిమాంబ ఆలయం వద్ద నుండే మొదలుపెట్టే ఆనవాయితీ గత కొంతకాలంగా కొనసాగుతుంది అదే విధంగా సుందరపు విజయ్‌కుమార్ కూడా ఎన్నికల ప్రచారం అమ్మవారి గుడి ప్రాంగణం నుండి పెట్టారు. ఈ కార్యక్రమంలో విశాఖ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం సోము జిల్లా కార్యదర్శి మోటూరి శ్రీవేణి, రూరల్ మండల అధ్యక్షులు అన్నం బాబ్జి, అచ్చుతాపురం మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామదాసు జరగడం నాగార్జున కోరుకొండ ప్రసాద్ పప్పల రమణ చౌడపల్లి సన్యాసినాయుడు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకన్నను దర్శించుకున్న డీఐజీ, ఎస్పీలు





నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

ఉపమాక వేంకటేశ్వరస్వామిని బుధవారం మధ్యాహ్నం డీఐజీ విశాల్ గున్నీ, జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామిని, ఉభయదేవేరులతో కూడిన స్వామివారిని వారు దర్శించుకున్నారు. స్వామివారి చిత్రపటాన్ని, శేష వస్త్రాని బహూకరించి, వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయం బయట డీఐజీ విశాల్ గున్నీ స్థానిక విలేకర్లతో మాట్లాడారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వారి వెంట డీఎస్పీ జీఆర్ఆర్ మోహన్, సీఐ ఎ.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## స్వర్ణాలంకరణలో శ్రీనివాసుని దర్శనం

నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త



ఉపమాక వేంకటేశ్వరస్వామి బుధవారం ఉదయం నుంచి స్వర్ణాలంకరణలో భక్తులకు విశిష్ట దర్శనమిచ్చారు. ప్రతీ ఏటా ఫాల్గుణ శుద్ధ ఏకాదశి (కల్యాణోత్సవం) రోజున మాత్రమే ఉభయదేవేరులతో కూడిన స్వామివారు వజ్ర, వైఢూర్యాలు, పచ్చలు, కెంపులతో పొదిగిన బంగారు కిరీటాలు, చింతాకు పతకాలు, కంఠిలు, తదితర ఆభరణాలతో భక్తులకు దర్శనమిస్తుంటారు. అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## మూడవరోజు 960 మంది హాజరు : మండల విద్యాశాఖాధికారి కె.నరేష్

నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

స్థానిక మండలంలో పలు పాఠశాలల్లో పదవతరగతి పరీక్షలు బుధవారం మూడవరోజు ప్రశాంతంగా జరిగినట్లు ఎం.ఈ.వో. కె.నరేష్ తెలిపారు. మండలంలో 991మంది హాజరుకావాల్సి ఉండగా 961 మంది పరీక్షకు హాజరయ్యారని 31 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక గురు స్కూల్‌లో ఛీఫ్ రామప్రతాపరావు ఆధ్వర్యంలో ఇంగ్లీషు పరీక్షకు 197మందికి గాను 195 మంది హాజరయ్యారని, స్థానిక గురుకుల పాఠశాలలో ఛీఫ్ కె.ఎస్.ఆర్.కుమారి ఆధ్వర్యంలో 237కి గాను 231 మంది, బాలురు ఉన్నతపాఠశాలలో 100 మందికి గాను 90 మంది, వేంపాడు హైస్కూలులో చీఫ్ సత్తిబాబు ఆధ్వర్యంలో 214కి గాను 208, గొడిచర్ల హైస్కూలు కేంద్రంలో 243కి గాను 236 మంది హాజరయ్యారని మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ పేర్కొన్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా అన్ని కేంద్రాలలో ఇన్విజిలేటర్లుకు జంబ్లింగ్ పద్ధతి అమలుచేయడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు.

## స్వర్ణాలంకరణలో శ్రీనివాసుని దర్శనం

### బారులు తీరిన భక్తులు -గోవింద నామస్మరణతో మారు మ్రోగిన వెంకన్న ఆలయం



నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

ఉపమాక వేంకటేశ్వరస్వామి బుధవారం ఉదయం నుంచి స్వర్ణాలంకరణలో భక్తులకు విశిష్ట దర్శనమిచ్చారు. ప్రతీ ఏటా ఫాల్గుణ శుద్ధ ఏకాదశి (కల్యాణోత్సవం) రోజున మాత్రమే ఉభయదేవేరులతో కూడిన స్వామివారు వజ్ర, వైఢూర్యాలు, పచ్చలు, కెంపులతో పొదిగిన బంగారు కిరీటాలు, చింతాకు పతకాలు, కంఠిలు, తదితర ఆభరణాలతో భక్తులకు దర్శనమిస్తుంటారు. తెల్లవారుజాము నుంచే పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు సరస్సులో భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానం ఆచరించి దర్శించుకోవడానికి వేలాదిమంది భక్తులు క్యూలైన్లో వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి మొక్కుబడులను చెల్లించారు.

### నేత్రపర్వంగా ధ్వజారోహణం..



మండలంలోని ఉపమాక క్షేత్రంలో స్వామి వారి కళ్యాణోత్సవాల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమా చార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయిగోపాలాచార్యులు, నందూరి రాజగోపాలాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ముందు పెద్దపల్లకీపై ధ్వజాన్ని అమర్చి, ఉభయదేవేరులతో కూడిన స్వామి వారిని అలంకరించి మాఢవీధుల్లో ఊరేగింపు చేశారు. తదుపరి ధ్వజస్తంభం వద్ద పూజలు చేసి, ధ్వజారోహణం చేశారు. ధూప, దీప నైవేద్య నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి, భక్తులకు పొంగలి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

### వెంకన్నను దర్శించుకున్న డీఐజీ, ఎస్పీ...



ఉపమాక వేంకటేశ్వరస్వామిని బుధవారం మధ్యాహ్నం డీఐజీ విశాల్ గున్నీ, జిల్లా ఎస్పీ కేవీ మురళీ కృష్ణ దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామిని, ఉభయదేవేరులతో కూడిన స్వామివారిని వారు దర్శించుకున్నారు. స్వామివారి చిత్రపటాన్ని, శేష వస్త్రాని బహూకరించి, వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయం బయట డీఐజీ విశాల్ గున్నీ స్థానిక విలేక ర్లతో మాట్లాడారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వారి వెంట డీఎస్పీ జీఆర్ఆర్ మోహన్, సీఐ ఎ.విజయ్ మార్ పాల్గొన్నారు.

### అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు..

ఉపమాక వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాలు సందర్భంగా బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అనేక సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా అలరించాయి. యలమంచిలి గౌరీ శంకర్ కూచిపూడి బృందం చేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేంపాడు, ఎన్.నర్సాపురం సహా మరికొన్ని గ్రామాలకు చెందిన కోలాట బృందాలు చేసిన ప్రదర్శనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఇది ఇలా ఉండగా ఉత్సవాలు ఉదయం నుండి ప్రారంభంతో నర్సీపట్నం డిఎస్పి మోహన్ ఆధ్వర్యంలో సీఐ అంబటి విజయకుమార్ నేతృత్వంలో సుమారు 200 మంది సిబ్బంది అన్ని రహదారులు వారి ఆధీనంలోకి తీసుకొని భక్తులను దర్శనాలకు వెళ్లేటట్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ..



నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలకు వచ్చిన భక్తుల కోసం మదర్ తెరిషా ఫౌండేషన్ సభ్యులు జాతీయ ఆదరణ ఆనుకొని ఉపమాక్కు వెళ్లే రహదారిలో బుధవారం ఉదయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సాగర్, సాయి, కుమార్ రాజు, అనిల్ సుమంత్, సుధీర్, మణికంత, ఖాదర్, కాశీలు ఉన్నారు.

## రెండు లక్షలు సీజ్

నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న విస్తృత తనిఖీల్లో భాగంగా మంగళవారం రాత్రి తుని నుంచి విశాఖ వైపు వెళుతున్న కారును మండలంలోని వేంపాడు- కాగిత టోల్ ప్లాజా వద్ద పోలీసులు తనిఖీ మంగళవారం రాత్రి నిర్వహించారు. ఎటువంటి పత్రాలు లేకుండా రెండు లక్షల రూపాయలు నగదు ఉండడంతో సీజ్ చేశారు. ఈ నగదును మహారాష్ట్రకు చెందిన రితేష్ సీతారాంజి పార్వర్కర్ అలాగే శక్తి సింగ్ మహేంద్ర సింగ్‌లు కలిసి కారులో తీసుకెళ్తున్నట్లు గుర్తించారు ఆర్వో గీతాంజలి సూచన మేరకు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టినట్లు సీఐ అంబటి విజయకుమార్ తెలిపారు.

## ఉపమాక వెంకన్న దర్శించుకున్న కంబాల జోగులు



నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాల్లో భాగంగా స్వామివారిని రాజాం శాసనసభ్యులు, వైకాపా పాయకరావుపేట నియోజకవర్గపు సమన్వయకర్త కంబాల జోగులు బుధవారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చి ఆయనకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబులు స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనతోపాటు దర్శించుకున్న వారిలో పార్టీ నాయకులు పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, సురకాసుల గోవిందు, గొర్ల బాబురావు, కొప్పిశెట్టి హరిబాబు, కొల్లాటి బుజ్జి, ఏరుపల్లి ముసలయ్య, సిద్ధ బత్తుల నూకతాత, లోడగల చందర్రావు, గొర్ల గోవిందు, ఎంపిటిసి దేవుళ్ళు ఉన్నారు.

## ఎన్నికలలో పోలీసుల పాత్ర కీలకం

7వ పేజీ తరువాయి...

పాల్పడినట్లయితే వెంటనే ఆ ప్రదేశంనకు వెళ్ళడం అక్కడ విషయాలన్నిటిని వీడియోగ్రఫీ చేయడం, సదరు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీంలో ఉన్న ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ పవర్స్ ఉన్న అధికారి వారిని ఆధీనంలోకి తీసుకొని వారి వద్ద ఉన్న వస్తువులను సీజ్ చేయుటకు పూర్తి అధికారం కలిగి ఉన్నారు.

### ఫ్లయింగ్ స్క్వాడ్ టీం..

ఈ టీంలో ఒక ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, ఒక పోలీస్ అధికారి, ముగ్గురు సాయుధదళానికి చెందిన పోలీస్ సిబ్బంది, ఒక వీడియోగ్రాఫర్ మొత్తం ఆరుగురు ఉంటారు. వీరు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించి భయాందోళనలు కలిగించి, భయభ్రాంతులకు గురి చేసే చట్ట వ్యతిరేక వ్యక్తులపైన దృష్టి పెట్టడం, మద్యం, అక్రమ ఆయుధాలు, తూటాలు సీజ్ చేయడం, పెద్ద మొత్తంలో నగదును ఓటర్లకు తాయిలాలుగా ఉపయోగించే వారిపై నిఘా ఉంచడం, అలాగే పొలిటికల్ పార్టీలు నిర్వహించే భారీ ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లను వీడియోగ్రఫీ చేయడం, ఓటర్లకు నగదు, మద్యం పంపిణీ ఇలాంటి తాయిళాలకు సంబంధించి, వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆ ప్రదేశమునకు వెళ్లడం అక్కడ జరిగిన విషయాలన్నింటినీ వీడియోగ్రఫీ చేయడం, ప్రజలను ఎప్పటికప్పుడు అవగాహన కలిగించడం చేస్తారు.

### స్టాటిక్ సర్వేలెన్సు టీం...

ఈ టీంలో ఒక ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, ఒక ఎ.ఎస్ఐ.,హెచ్.సి., ఒక వీడియోగ్రాఫర్ ఉంటారు. ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు లేదా అంతకంటే ఎక్కువ స్టాటిక్ సర్వేలెన్సు టీమ్లు ఉంటాయి. వీరు అక్రమ మద్యం, పెద్ద మొత్తంలో నగదు, తాయిలాలకు ఉపయోగించేటటువంటి వస్తువులు, ఆయుధాలు, తూటాలు రవాణాపై దృష్టి కేంద్రీకరిస్తారు. వీరు వాహనాలు తనిఖీ చేసేటప్పుడు వీడియోగ్రఫీ చేయబడుతుంది. ఈ తనిఖీలలో భాగంగా సభ్యుడు లేదా అతని ఏజెంట్ లేదా పార్టీ వర్కరు రూ.50వేలకు మించి నగదు, పోస్టర్లు లేదా ఎలక్షన్ మెటీరియల్ లేదా ఏమైనా డ్రగ్స్ మద్యం ఆయుధాలు లేదా బహుమతులను (పదివేలకు మించి) ఓటర్లను ప్రలోభాలకు గురి చేయటానికి తీసుకువెళుతున్నట్లయితే వాటిని సీజ్ చేయడం చేస్తుంటారు.

### సువిధ యాప్ ద్వారా అనుమతులు పొందవచ్చు..

అన్ని పట్టదగిన నేరాలను పోలీసులు కేసులు నమోదు చేస్తారు. కానీ పట్టదగని నేరములలో, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీంలు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, స్టాటిక్ సర్వేలెన్సు టీంలలో ఉన్న ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌నకు వాటిని సీజ్ చేయుటకు పూర్తి అధికారం కలిగి ఉన్నారు. అంతేగాక వారు ఎస్‌హెచ్‌ఓకి రిపోర్ట్ పూర్వకంగా ఇచ్చి కేసు నమోదు చేయగలరు. అంతేగాని పోలీసులు ఈ విషయంలలో ఎటువంటి చర్యలను తమకు తాముగా తీసుకోలేరు, ఆ విధంగా గతంలో చర్యలు తీసుకున్న సందర్భాలలో కోర్టు వాటిని ఆమోదించలేదు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న సమయంలో ఎవరైనా రాజకీయ పార్టీ సభ్యుడు అయినా సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించడానికి, లౌడ్ స్పీకర్ వినియోగానికి పోలీసువారి వద్దకు అనుమతుల కోసం ప్రత్యేకముగా రానవసరం లేదు, వారు సువిధ యాప్ ద్వారా అనుమతులు పొందుటకు దరఖాస్తు చేసుకొనవచ్చును, వాటిని పరిశీలన కొరకు ఆర్వో పోలీసుల వద్దకు పంపి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పోలీసు ఆర్వోకి సమర్పించడం ద్వారా ఆర్వో అనుమతులు జారీ చేస్తారు.

## ప్రాధాన్యతా రంగాలపై బ్యాంకులు దృష్టి పెట్టాలి : జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, మార్చి20, ప్రభాతవార్త



జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే బ్యాంకులు వ్యవసాయం, చిన్న పరిశ్రమలు, స్వల్పకాలిక వ్యవసాయ రుణాలపై మరింత దృష్టి సారించాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన డి.సి.సి., డి.ఎల్.ఆర్.సి మూడవ త్రైమాసిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం ప్రధాన రంగంగా వుందని, కాబట్టి వ్యవసాయం అనుబంధ రంగాలకు స్వల్పకాలిక రుణాలను ఎక్కువగా మంజూరు చేయాలన్నారు. తోటలు, కూరగాయలు, పశు సంవర్ధక, డైరీ, మత్స్య పరిశ్రమలలో కాలానుగుణంగా ఉత్పత్తి సాధించే రంగాలకు ఆర్థిక చేయూత నివ్వాలన్నారు. ఆయా శాఖల అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో వ్యవసాయ, అనుబంధ రంగ రైతులను ప్రోత్సహించాలన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ రుణ ప్రణాళిక అమలు నివేదికను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.5088.12 కోట్లు ఎం.ఎస్.ఎం.ఈ.కి రూ.1566.9 కోట్లు కేటాయించడం జరిగిందని, ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సులు రూ.6802.32 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ.6,800.62కోట్లుతో కలిపి మొత్తం రూ.13,602.94 కోట్లని వివరించారు. అనంతరం ఆర్.బి.ఐ. ఎ.జి.ఎం. ఆర్.కె.హనుమకుమారి వివిధ బ్యాంకుల ద్వారా అమలు చేస్తున్న రుణాలను సమీక్షించారు. బ్యాంకర్లు లక్ష్యాలను సాధించాలని, ఏమైనా సమస్యలుంటే జిల్లా అధికారులతో కలసి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ అధికారి పి.నరేష్, నాబార్డ్ డిడియం సమంత్ కుమార్ మెప్మా పి.డి. ఎన్. సరోజిని కె.వి.ఐ.బి. ఏ.డి., వి.పద్మ, ఎపిటిడ్కో డిఈఈ బి.సంధ్య, పశు సంవర్ధక శాఖ టెక్నికల్ అధికారి పి.భానుబాబు, మత్స్యశాఖ డిడి పి.ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి జి.ప్రభాకారరావు, డిఐసి ఏడి జి.జోగినాథ్, డి.సి.సి.బి. సి.ఈ.ఓ. డివిఎస్ వర్మ, ఇతర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 22న మండల పరిషత్ సమావేశం : ఎంపీడీవో రత్నకుమారి

గొలుగొండ,మార్చి 20, ప్రభాతవార్త

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 22 శుక్రవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో డిఎస్ రత్నకుమారి తెలిపారు. ఎంపీపీ గజ్జల మణికుమారి అధ్యక్షతన జరిగే సాధారణ సమావేశంలో పలు అంశాలపై చర్చ ఉంటుందని అన్నారు. ఎంపీటీసీలు సర్పంచులతో పాటు ఈ సమావేశానికి మండల శాఖ అధికారులు సహాయ అధికారులు ఇంజనీరింగ్ సిబ్బంది, కార్యదర్శులు, వీఆర్వోలు సచివాలయం సిబ్బంది తప్పక హాజరు కావాలని ఆమె అన్నారు.

## సింగిల్ విండో విధానంలో అనుమతులు

పాడేరు, మార్చి20, ప్రభాతవార్త



పొలిటికల్ పార్టీల అభ్యర్థులకు సింగిల్ విండో విధానంలో అనుమతులు జారీ చేస్తామని పాడేరు రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ భావనా వశిస్ట్, అరకు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బృందాలకు ఎన్నికల పోర్టల్స్ నిర్వహణపై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. సువిధ, సివిజిల్, ఎన్ కోర్, ఈఎస్ఎంఎస్ యాప్‌పై అవగాహన కల్పించారు. సువిధ యాప్ నుండి దరఖాస్తులు స్వీకరించి, ఎన్ కోర్ యాప్ నుండి అనుమతులు జారీ చేస్తామన్నారు. రిటర్నింగ్ అధికారుల ఆమోదం లేకుండా ఎటుంటి అనుమతులు జారీ చేయకూడదన్నారు. సిబ్బంది అనుమతులు జారీ చేయడానికి స్వయం నిర్ణయాలు తీసుకోకూడదని చెప్పారు. అన్ని రకాల ప్రచార కార్యక్రమాలకు రాజకీయ పార్టీలు రిటర్నింగ్ అధికారులు అనుమతులు పొందాలన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు ఎన్నికల యాప్లపై అవగాహ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసీలు బివి ఎస్ శర్మ, పి.అంబేద్కర్, సిపిఓ ఎస్.ఎస్.ఆర్.కె.పట్నాయక్, పాడేరు ఎంపిడిఓ సాయినవీన్ జి.డబ్ల్యూ ఎస్ జిల్లా సమన్వయకర్త సునీల్, పాల్గొన్నారు.

# సంఘు'విద్రోహశక్తులకు' దూరంకండి..!

## ప్రశాంతఎన్నికలకు సహకరించండి-చింతపల్లి ఎఎస్పీ ప్రతాప్శివకిశోర్



కొయ్యూరు, మార్చి20, ప్రభాతవార్త

గిరిజనులు ముఖ్యంగా యువత సంఘవిద్రోహశక్తులకు, గంజాయివంటి చెడువ్యసనాలకు దూరంగా ఉంటూ, రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని చింతపల్లి ఎఎస్పీ ప్రతాప్శివకిశోర్ కోరారు. బుధవారం మండలకేంద్రంలోని కొయ్యూరు, మంప పోలీసుస్టేషన్లను సందర్శించిన ఆయన ముందుగా స్టేషన్పరిసరాలను పరిశీలించి,సిబ్బంది వివరాలను ఆరాతీసి, రికార్డులను తనిఖీచేసారు. అటుపై కొయ్యూరు సిఐ పి.వెంకటరమణ,ఎస్ఐ రామకృష్ణ,మంప ఎస్ఐ లోకేష్కుమార్, అదనపు ఎస్ఐ దేవుడులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఇలా అన్నారు.సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్నవేళ ప్రతీఒక్కరూ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా,ప్రతీఒక్కరూ నిర్భయంగా తమతమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా యువత గంజాయి,నాటుసారా,జూదాలువంటి చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని,అలాగే సంఘవిద్రోహశక్తులకు ఆకర్షితులుకాకుండా వ్యవహరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం గిరిజనులకు, అందులో ముఖ్యంగా యువతకు ఎన్నో ఉపాధి,ఉద్యోగ అవకాశాలను కల్పిస్తోందని,వాటిని గిరిజనులంతా సద్వినియోగపర్చుకుని జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించి, తద్వారా ఉన్నఊరుకు,కన్న తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రెండుపోలీసుస్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.26లక్షల60వేల 'గంజాయి' పట్టివేత..!

## 532కిలోల గంజాయితో పట్టుబడ్డ ముగ్గురునిందితులు,ఒకరు పరార్



కొయ్యూరు, మార్చి20, ప్రభాతవార్త

ఒరిస్సా నుండి అటవీమార్గాన, కాలినడకన మండలంలోని బచ్చింతకు చేరవేసిన రూ.26లక్షల 60వేల విలువగల 532కిలోల గంజాయిని రహస్యంగా దాచేప్రయత్నంలో ముగ్గురునిందితులు పోలీసులకు పట్టుబడిన సంఘటనపై చింతపల్లి ఎఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ విలేకరులకు అందించిన వివరాలిలా ఉన్నాయి. ఒరిస్సా రాష్ట్రంలోని నేరేడుపల్లి గ్రామంనుండి కిలో రూ.1200చొప్పున 532కిలోలు గంజాయిని కొనుగోలుచేసిన నలుగురు నిందితులు అటవీమార్గంద్వారా మండలంలోని డౌనూరు బచ్చింత గ్రామానికిచేర్చి, ఎక్కువ ధరకు విక్రయించే ఉద్దేశ్యంతో గంజాయిని దాచిఉంచగా సమచారం అందుకున్న స్థానిక పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. ఈ దాడిలో గంజాయితోపాటు బచ్చింత గ్రామానికి నిందితులు పాంగి సుదర్శనరావు, వంతలచిన్నా, పాంగిమాణిక్యం పట్టుబడగా, మరో నిందితుడు పోలీసుల కళ్లుగప్పి పరారయ్యాడు. కాగా పరారైన నిందితుడికోసం పోలీసులు గాలిస్తున్నట్టు తెలిపారు. ఇదిలాఉండగా బుధవారం పట్టుబడిన గంజాయితోపాటు నిందితులను చింతపల్లి ఎఎస్పీ ప్రతాప్శివకిశోర్ సమక్షంలో ప్రదర్శించిన స్థానిక పోలీసులు, నిందితులపై కేసునమోదుచేసి రిమాండ్కు తరలిస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో కొయ్యూరు సిఐ పి.వెంకటరమణ, ఎస్ఐ రామకృష్ణ, మంప ఎస్ఐ లోకేష్కుమార్, అదనపు ఎస్ఐ దేవుడు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీనామా చేస్తారా..అందుకు ససేమిరా..!

## యు.చీడిపాలెంసర్పంచ్ దడాలరమేష్కు వార్డుమెంబర్ల మద్దతు



కొయ్యూరు, మార్చి20, ప్రభాతవార్త

సర్పంచ్గా నిత్యంప్రజల్లో ఉంటూ, ప్రజాసమస్యలపై స్పందిస్తూ, పంచాయితీని అభివృద్ధిపధాన ముందుకునడిపిస్తున్న పంచాయితీ సర్పంచ్ దడాలరమేష్ పదవికి రాజీనామా చేసేందుకు తాము ససేమిరా అంగీకరించేదిలేదని, సర్పంచ్ రమేష్ రాజీనామా యోచన విరమించుకోవాలని మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీ వార్డుమెంబర్లు, గ్రామపెద్దలు కోరుతున్నారు. సర్పంచ్ దడాలరమేష్ తన పదవికి రాజీనామా చేయనున్నట్టు 'వార్త'లో ప్రచురితమైన కథనం నేపథ్యంలో ఈమేరకు బుధవారం వీరంతా పంచాయితీపరిధిలోని పలకజీడిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పంచాయితీ అభివృద్ధికి నిత్యం కృషిచేయడంతోపాటు, ప్రజాసమస్యలపై స్పందిస్తూ ముందుకు సాగుతున్న సర్పంచ్ దడాలరమేష్ రాజీనామాచేస్తే పంచాయితీ అభివృద్ధి కుటుంపడుతుందని వారు ఆవేదన వ్యక్తంచేసారు.పంచాయితీకి రోడ్లు, వంతెనలు, సెల్టవర్లు, మంచినీటిట్యాంకులు ఇలా ఎన్నో అభివృద్ధిపనులు తీసుకువచ్చిప సర్పంచ్ రమేష్, కేవలం వ్యక్తిగత కారణాలతో పదవికి రాజీనామా చేసేందుకు తాము ఎట్టిపరిస్థితిలో అంగీకరించేదిలేదన్నారు. సర్పంచ్కు ఎటువంటికష్టమొచ్చినా తామంతా అండగా ఉంటామని వార్డుమెంబర్లు, పంచాయితీపెద్దలు భరోసానిస్తూ, సర్పంచ్ రమేష్ తన నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని కోరారు.

**పంచాయితీప్రజల అభీష్టాన్ని గౌరవిస్తాను :**

తన రాజీనామా నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరుతున్న పంచాయితీప్రజల నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని, తన వ్యక్తిగతసమస్యలు పక్కనబెట్టి రాజీనామా నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు పంచాయితీసర్పంచ్ దడాలరమేష్ తెలిపారు. తనపట్ల ఇంతటి అభిమానాన్ని చూపుతున్న పంచాయితీప్రజలకోసం తాను వెనక్కితగ్గుతున్నట్లు అభిప్రాయపడ్డారు. కాగా తన రాజీనామాగుర్చి తెలుసుకుని వెంటనే స్వయంగావచ్చి తనను ఓదార్చిన కొండగోకిరి, కినపర్తి, చీడిపాలెం, బకులూరు, ఎం.మాకవరం సర్పంచులు, మొల్లిసినాయుడు, రిమెల్లశ్రీను, నత్తురుసోమన్నదొర, పొట్టిక్రిష్ణ, కోడూరుసాయులు కృతజ్ఞతలు తెలిపారు, అలాగే తనకు ఫోన్చేసి, భరోసానిచ్చిన ఎంపిపి బడుగురమేష్కు రుణపడిఉంటానన్నారు. కాగా వైసిపి సర్పంచ్గా తనకు కష్టంవచ్చిందని తెలిసికూడా పార్టీనేతలనుండి ఎటువంటి స్పందన లేకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తంచేసారు.

# అంగన్వాడికేంద్రాల్లో 'పోషణపక్వాడ్'



కొయ్యూరు, మార్చి20, ప్రభాతవార్త

బుధవారం మండలంలోని కొయ్యూరు ఐసిడిఎస్ప్రాజెక్టుపరిధిలోని నడింపాలెం, ఎం. మాకవరం,బూసాల, భలభద్రం తదితర అంగన్వాడి కేంద్రాల్లో పోషణపక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక బాలింతలు, గర్భిణీలు, పిల్లలకు పౌష్ఠికాహారం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. 1000రోజుల్లో పిల్లల్లో పోషణ,ఆరోగ్యవిషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.వేర్వేరుగా జరిగిన ఈ పోషణపక్వాడ్ వేడుకల్లో నడింపాలెం ఎఎన్ఎం కామేశ్వరి, జి.రాజేశ్వరి,ఎంఎల్హెచ్పి నారాయణమ్మ, అంగన్వాడీసూపర్వైజర్లు కొండమ్మ, సునీత, ఆయా అంగన్వాడికేంద్రాల కార్యకర్తలు, హెల్పర్లు, పలువురు గర్భిణీలు,బాలింతలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# రంపచోడవరం డివిజన్లో 101 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు : ఎఎస్పీ జగదీష్ అదహాల్లి



రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో రంపచోడవరం డివిజన్ ఏడు మండలాల్లో 101 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని రంపచోడవరం ఎఎస్పీ జగదీష్ అదహాల్లి అన్నారు. బుధవారం రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్లో నూతనంగా నిర్మించిన పోలీస్ డార్మెటరీనిజగదీష్ అదహాల్లి ప్రారంభించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ఏడు మండలాల్లో 258 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు.గిరిజనులకు స్వచ్ఛందంగా ఏడు మండలాల్లో 50 నాటు తుపాకులను స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించారన్నారు. ఎన్నికల నేపధ్యంలో ప్రతీ ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలన్నారు. రవాణా సమయంలో నగదు ఉంటే దానికి సంబంధించిన ఆధారాలు ఉండాలన్నారు. ఎన్నికల ప్రచారంలో మైకులు, లౌడ్ స్పీకర్లకు తప్పనిసరిగా అనుమతిని తీసుకోవాలన్నారు.రాష్ట్ర, జిల్లా ,మండల సరిహద్దుల్లో పోలీస్ చెక్పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారాన్ని ఉదయం ఆరుగంటల నుండి రాత్రి పదిగంటల వరకూ మాత్రమే చేయాలన్నారు. మీటింగులు, రోడ్షోలకు పోలీసులఅనుమతిని తీసుకోవాలన్నారు. బైండోవర్ కేసులు కూడా నమోదు జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సిఐ సన్యాసినాయుడు, రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు, అడిషినల్ ఎస్ఐ జాన్కుమార్, యస్బి హెడ్కానిస్టేబుల్ దుర్గారావు, హెడ్కానిస్టేబుల్ మధన్, కానిస్టేబుల్స్ పెద్దబ్బాయి, చందు, ప్రకాష్, మహిళా కానిస్టేబుల్లు మీనాకుమారి, నాగమణి, హోంగార్డు నూకరాజు, నాగమణి సిబ్బంది పాల్గొన్నారు..

# జిల్లాలో 2 లక్షల 98 వేల రేషన్కార్డులను నిత్యావసర వస్తువులు సరఫరా

## మద్యాహ్న భోజన పధక బియ్యంపై తనిఖీల బృందం : జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి శ్యామ్కుమార్



రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22 మండలాల్లో గల 671 డిపోలు, 33 ఆన్లైన్ డిపోలు ద్వారా 2 లక్షల 98 వేల రేషన్ కార్డుదారులకు నిత్యావసర వస్తువులను అందించడం జరుగుతుందని అల్లూరి జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి శ్యామ్కుమార్ తెలిపారు. జిసిసి డిపోలు ద్వారా పాఠశాలలకు అందించాల్సిన మద్యాహ్నభోజన పధక బియ్యం అందటం లేదనే పిర్యాదులపై జిల్లా జాయింట్ కలెక్టర్, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే వారి ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారిలో జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి, రంపచోడవరం జిసిసి డివిజనల్ మేనేజర్ పార్వతీశం, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరక్టర్ కె.అబ్బులేమ్, రంపచోడవరం అసిస్టెంట్ సివిల్ సప్లయిస్ అధికారి శ్రీహరి బృందంగా డిపోల్లో నిల్వలను తనిఖీలను చేస్తున్నామన్నారు. రాజవొమ్మంగి మండలంలో చెరుకుంపాలెం, వాతంగి, కొమరాపురండిపోలను తనిఖీలను చేసామన్నారు. నెలవారీ లక్ష్యం అయిన తరువాత పాఠశాలల ఉపాధ్యాయులు డిపోలకు వచ్చి బియ్యం అడుగుతున్నారని, అప్పుడు ఇవ్వడానికి ఆన్లైన్ గడువు అయిపోతుందని సేల్స్మెన్లు, డీలర్లు అంటున్నారన్నారు. బియ్యంను తీసుకుని వెళ్ళినా నిల్వ ఉన్నట్లుగా ఉంటుందని సేల్స్మెన్లు, కాంట్రాక్ట్ సేల్స్మెన్లు, డీలర్లు అంటున్నట్లు శ్యామ్కుమార్ తనిఖీల అనంతరం వెల్లడించారు. జిల్లాలో ప్రతీ నెలా అన్ని కార్డులకు కలిపి 5వేల 500 టన్నులు బియ్యాన్ని ఇస్తున్నామన్నారు. బియ్యంను తీసుకున్న తరువాత ఉపాధ్యాయులు బయోమెట్రిక్ వేలిముద్రను వేయాలన్నారు. ఈవివరాలన్నీ ఉన్నతస్థాయి అధికారులకు తెలుపుతామన్నారు. 22 మండలాల్లో 14 మండల లెవిల్ సివిల్ సప్లయిస్ స్టాక్ గోడౌన్లు ఉన్నాయన్నారు. 3,214 అంగన్వాడీ కేంద్రాలకుబియ్యం, పప్పు, నిత్యావసర వస్తువులను ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో యండియు వాహనాలు 221 ఉన్నాయని వెల్లడించారు. ప్రతీ కార్డుకు అర కిలో పంచదారతో బాటు కందిపప్పు, గోదుమపండి నిర్ణీత ధరలకు ఇస్తారన్నారు. ఎన్నికల నిబందనలు నేపద్యంలో యండియు వాహనాలు,ఎల్పిజి గ్యాస్లపై ప్రధానమంత్రి, ముఖ్య మంత్రి, ప్రజాప్రతినిధులు ఎవ్వరి పోటోలు ఉండరాదన్నారు. కోడ్ రీత్యా కొత్త రేషన్కార్డులు నిలుపుదల జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో రంపచోడవరం జిసిసి డియం పార్వతీశం, ఏయస్ఓ శ్రీహరి, తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ, డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారాయణ, జిసిసి మేనేజర్ విజయలక్ష్మి, సీనియర్ జిసిసి మేనేజర్ రాజారెడ్డి, గోడౌన్సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, అక్కౌండెంట్ గౌరమ్మ, జూనియర్ అసిస్టెంట్ మాతయ్యమ్మ, ప్రమీలారాణి, సేల్స్మెన్లు, డీలర్లు పాల్గొన్నారు,

# పదోతరగతి పరీక్షలను వ్రాస్తున్న 1,030 మంది గిరిజన విద్యార్ధినీ, విద్యార్ధులు

## గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్ కె.అబ్బులేమ్



రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం, చింతూరు డివిజన్లలో గల 47 గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న 1030 మంది గిరిజన విద్యార్ధినీ, విద్యార్ధులు పరీక్షలకు వ్రాస్తున్నట్లు గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరక్టర్ కె.అబ్బులేమ్ అన్నారు. బుధవారం మండలంలో జెడ్డంగి, రాజవొమ్మంగి బాలురు, బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలు, సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలను తనిఖీలు చేసారు. 100 అంశాలు ప్రామాణికంగా తనిఖీలను చేసి నమోదు చేసారు. విద్యార్ధులకు యూనిఫామ్, బెల్టులు, బాత్రూమ్లు, అదనపుగదులు, స్టోర్రూమ్, ఉపాధ్యాయులు వివరాలు ఇలా 100 అంశాలను చూసారు.రాజవొమ్మంగి బాలికోన్నత ఆశ్రమపాఠశాలలో పదోతరగతి విద్యార్ధినులుతో డిడి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆశయాలను అనుగుణంగా అత్యున్నత మార్కులను పొంది ఉన్నతస్థాయి చదువులకు వెళ్ళాలన్నారు. ఉపాధ్యాయులుతో మాట్లాడుతూ మీపిల్లలుగా వీరందరినీ చూసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో హెచ్.ఎం నాగసుశీల, వార్డెన్ పద్మావతి, ఎన్.వి.ఎల్.దేవి, యం.చంద్రావతి, యం.శిరోమణి, యస్.చిన్నికుమారి, అలీషారాణి, డి.శ్రీదేవి, సిఆర్టీలు స్వర్ణలత, మధులత పాల్గొన్నారు. సింగంపల్లి బాలికోన్నత ఆశ్రమపాఠశాలను తనిఖీ చేసి పదోతరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్ధినుల వివరాలను హెచ్ఎం సుబ్రమణ్యేశ్వరిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులనూరుశాతం ఉత్తీర్ణత సాదించడం జరుగుతుందని తెలుపడంతో అభినందించారు. అన్ని రికార్డులు తనిఖీ చేసారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం సుబ్రమణ్యేశ్వరి, వార్డెన్ భవాని, ఉపాధ్యాయులు శాంతిపాప, ప్లారెన్స్మణి, లక్ష్మి, గౌతమి, కుమారి, లక్ష్మి, విక్టోరియారాణి, స్రవంతి, అటెండర్ లక్ష్మి పాల్గొన్నారు. జెడ్డంగిలోహెచ్.ఎం శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టిడిపిలో వరుస చేర్పులకు - వైసిపి నిరంకుస పాలనే కారణం



మాకవరపాలెం మార్చి 20 ప్రభాతవార్త

అభివృద్ధి చేసాను కాబట్టే ఎన్నికల్లో ఓట్లు ధైర్యంగా అడుగుతున్నామని,వైసిపి ప్రభుత్వ నిరంకుస వైఖరికే టిడిపి వరుస చేరుకలకు కారణమని మాజీ మ ంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు.ఈమేరకు బుధ వారం మండలంలోని రామన్నపాలెం తోపాటు చినరాచపల్లి ఎంకయ్యపాలెం గ్రామాలకు చెందిన సుమారు 65కుటుంబాలు వైసిపి నుంచి తెలుగుదేశంపార్టీలో అయ్యన్న సమక్షంలో కండువా వేసుకొన్నారు. ఈసందర్భంగా వెంకయ్య పాలెంలో ఎన్నికల శంఖారావంలో భాగంగా భారీ భహిరంగసభ నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు శెట్టిపాలెం సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రామన్నపాలెం చినరాచపల్లి వెంకయ్యపాలెం గ్రామాలకు చెందిన టిడిపి శ్రేణులు వైసిపి అసమ్మతి వర్గీయులతో అయ్యన్న కాన్వాయికి గ్రామానికి రెండు కిలమీటర్లు ముందునుంచే భారీ స్వాగతసన్నాహాలు చేసారు.రామన్నపాలెం చినరాచపల్లి జెంక్షన్ మీదగా వెంకయ్య పాలెం చేరుకున్న అయ్యన్నపాత్రుడు తనయుడు విజయ్లకు అడుగడునా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. వెంకయ్యపాలెంలో జరిగిన బహిరంగ సభలో ముందుగా గ్రామానికి చెందిన వైసిపి సీనియర్నాయకులు మండల వైస్సార్పార్టీ బి.సి.సెల్ అద్యక్షులు అడిగర్ల శ్రీనివాసరావు నాగమణి దంపతులకు అయ్యన్నపాత్రుడు కండువా చేసి పార్టీలోనికి చేర్చుకున్నారు. అదే క్రమంలో వార్డు మెంబరు కొంద్రు సత్తిబాబుసహా 35కుటుంబాలకు చెందిన వైసిపి కార్యకర్తలు అయ్యన్న సమక్షంలో టిడిపిలోనికి చేరారు.రామన్నపాలెం మాజీ సర్పంచ్ నక్కిన ప్రకాష్రావు చల్లా గణేష్ యాక వామునాయుడు ఏకా అప్పలనాయుడుతోపాటు వైసిపి నుంచి 10కుటుంబాలు టిడిపి కండువా వేసుకున్నారు. అదే విధంగా చినరాచపల్లికి చెందిన చింతల హరిచంద్ర అప్పలనాయుడు చింతలరాజేశ్వరి చింతలరాంబాబుతో సహా 20కుటుంబాలకు చెందినవారు వైసిపి నుంచి అయ్యన్నసమక్షంలో టిడిపి తీర్ధం పుచ్చుకున్నారు. దీంతో రామన్నపాలెం పంచాయితీలో 65కుటుంబాలకు చెందిన 150మంది ఓటర్లు వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు టిడపి వర్గాలు ప్రకటించాయి.ఒక్కసారిగా పంచాయితీ పరిదిలో మూడుగ్రామాలకు చెందిన వైసిపి కార్యకర్తలు నాయకులు తన స్వాగతం పలికి పార్టీచేరినందు అయ్యన్నపాత్రుడు మత్రముగ్ధుడయ్యారు.సభలో వారి ఉద్దేశించి రెటింపు ఉత్సాహంతో మాట్లాడా సభికులను అకట్టుకున్నారు. రామన్నపాలెం పంచాయితీలో పూర్వవైభం వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను తొలిత టిడిపి ఎమెల్యేగా పోటీలో ఉన్నప్పుడు ఇదే తరహాలో ఈప్రాంతం ఇటువంటి మద్దత్తు పలికి ఎంతో ప్రోత్సహించిదన్నారు. ఈప్రాంతాన్ని మరింత అభివృద్ధితోపాటు అతాకుతలమైన రాష్ట్రాన్ని కాపాడేందుకు చ ంద్రబాబునాయుడుని ముఖ్యమ ంత్రి చేయాలని పిలుపు నిచ్చారు.అంతకు ముందు టిడిపి ప్రధాన కార్యదర్శి చింకాలయ అయ్యన్నపాత్రుడు అంటే అభివృద్ధి అన్న విషయం అందరికి తెలుసున్నారు. నర్సీపట్నం నియోజవర్గంలో దమ్మున్న నాయుడు అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన నాయుడు అయ్యన్నపాత్రుడే అన్నారు. వైసిపి నాయకులు కనీసం రూ,10లక్షలు నిధులు తీసుకురాలేని దమ్ములేని నాయకత్వం అన్నారు. ఈరోజు జరుగుతున్న సభను అడ్డుకునేందుకు వైసిపి నాయకులు చేసిన కుతంత్రాలు మాకు తెలుసన్నారు. మరో 50రోజుల్లో రాష్ట్రంలో టిడిపి అధికారం చేపట్టడం ఖామని అప్పడు ఈనాయకులకు అంతకు అంతగా బుద్దిచెప్పడం జరిగుతుందని హెచ్చకరించారు. కార్యక్రమంలో బీమబోయినపాలె సర్పంచ్ రుత్తల నందకిషోర్ టిపిపి నాయకులు రుత్తల జోగిపాద్రుతు చిరంజీవి మాజీ సర్పంచ్ పోతురాజు శీరంరెడ్డి చినబాబు లక్ష్మినాయుడు జనసేన నాయకులు టిడిపి శ్రేణులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# విఅర్ఓ సూరిబాబు తల్లిదండ్రులను పరామర్శించిన అయ్యన్నపాత్రుడు



మాకవరపాలెం మార్చి20 ప్రభాతవార్త

ఇటీవల అరోగ్యంతో మృతిచెం దిన విఅర్ఒలాలం సూరిబాబు కుటుంబ సభ్యులు మాజీ మ ంత్రి అయ్యన్నపాత్రుడు పరామర్శిం చారు.ఈమేరకు బుదవారం మండంలోని శెట్టిపాలెంలో సూరిబాబు తల్లిదండ్రులు లాలం తాతలు దేవుడమ్మ దంపతులకు అయ్యన్న ఓదార్చారు .అందివచ్చి ప్రభుత్వం ఉద్యోగం సాధించి ప్రయోజకుడైన కొడుకు అకారణ ంగా మృతిచెందడం తల్లిదండ్రులకు తీరని శోకమన్నారు.శెట్టిపాలెం సర్పంచ్ అల్లురామునాయుడు అధ్వర్యంలో శెట్టిపాలెం టిడిపి నాయకులు కార్యకర్తలు సహకారంతో సమకూర్చిన లక్షరూయిలు నగదును అయ్యన్నపాత్రుడు చేతుల మీదగా సూరిబాబు తల్లిదండ్రులకు అందజేసారు.కార్యక్రమంలో మండల టిడిపి అధ ్యక్షులు అర్.వై.పాత్రుడు టిడిపి నాయకులు చిటికిల రామచంద్రరావు(చంద్ర) దుంగలరామునాయుడు పైలశ్రీను కామిరెడ్డి అచ్చియ్యానాయుడు దుంగల నారాయణరావు చిరంజీవిరాజు తదితరులు పాల్గోన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఓటు వినియోగానికి ప్రత్యేక కమిటి



మాకవరపాలెం మార్చి20 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు తప్పసరిగా వినియోగించుకునే చర్యలు పట్టాలని తహాశీల్ధార్ బి.మురళీమోహన్రావు తెలియజేసారు. ఈమేరకు బుదవారం స్ధానిక రెవిన్యూ కార్యలయంలో మండలంలోని పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా ప్రతీ ఒక్క ఉద్యోగికి తెలియజేయాలన్నారు. మండలంలో ఉన్న పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకునేలా ప్రత్యే కమిటీకి భాధ్యత అప్పగించడం జరిగిందన్నారు.కమిటి సభ్యులు భాధ్యతగా తమకు అప్పటించిన పని నిర్వర్తించాలని తహాశీల్ధార్ అదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్ధార్ కె.శంకరరావు పోస్టల్ బ్యాలెట్ కమిటి సభ్యులు పాల్గోన్నారు.

# కెజిబివిలో ప్రవేశానికి ధరఖాస్తుల ఆహ్వానం కెజిబివి ప్రిన్సిపాల్ ఎ.పరిమిళ వెల్లడి



కొయ్యూరు, మార్చి20, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు కెజిబివిలో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశించ డానికి ఈనెల12నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్న కెజిబివి ప్రిన్సిపాల్ ఎ.పరిమిళ ఒకప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆరోతరగతిలో 40సీట్లు, ఇంటర్ ఎంపిసి ప్రధమసంవత్సరానికి 40సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వీటికి ఆన్లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె వివరించారు. మరిన్ని వివరాలకు కొయ్యూరు కెజిబివిలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ పరిమిళ వివరించారు.

# కశింకోట పూసర్ల వీధిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్ధి భరత్ సతీమణీ మలసాల నివేదిత



కశింకోట మార్చి 20 ప్రభాతవార్త

అనకాపల్లి నియోజక వర్గ అసెంబ్లీ అభ్యర్థిగా ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు పొందిన మలసాల భరత్ కుమార్ ఇంటింట ప్రచారం ఏకాదశి సంద ర్భంగా బుధవారం ఉదయం ప్రారంభిం చారు.మెజర్ పంచాయతీ కశింకోట పూసర్ల వీధిలో భరత్ కుమార్ సతీమణి మలసాల నివేదిత గడపగడపకు వెళ్లి తన భర్తను ఆశీర్వదించాలని కోరారు.ఈ ప్రచారంలో ఆమెతోపాటు మాజీ ఆర్ఈసిఎస్ చైర్మన్ మలసాల రమణారావు,సర్పంచ్ మంత్రి జయరజిని,వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు,సడిపల్లి సన్యాసినాయుడు,పీటర్ వైస్ మెన్,ఏళ్ళపు శ్రీను,మారిసెట్టి శ్రీను,నడిపల్లి నాయుడు,కలగా శివానంద్,వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ కనకమాహాలక్ష్మి అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు

## బయ్యవరం శ్రీకాంత్ హాహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నా ఎంపీ సత్యవతి దంపతులు



కశింకోట మార్చి 20 ప్రభాతవార్త

మండలంలోని బయ్యవరం గ్రమాలో శ్రీ కనకమహాలక్ష్మి వార్షికొత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి,ఈ వేడుకల్లో భాగంగా అమ్మవారి ఆలయంలో గ్రామస్తులు భుక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నార్వహించారు.అనకాపల్లి ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు వీరిని ధర్మకర్త అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవెల్లి శ్రీనివాసరావు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో విద్యుత్ దీపాలతో అలంకరించి,రాత్రికి పలు సంస్కృతిగా కార్యక్రమాలు నార్వహించారు.


# జిసిసి డిపోల్లో నిల్వ సరుకులకు సేల్స్మెన్లు బాధ్యులు : డియం పార్వతీశం



రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ కార్యాలయంలో మేనేజర్ విజయలక్ష్మి అద్యక్షతన సేల్స్మెన్లు, డీలర్లు కాంట్రాక్ట్ సేల్స్మెన్లుతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా రంపచోడవరం డియం పార్వతీశం మాట్లాడుతూ ప్రతీ డిపోలో నిల్వలకు సంబందిత సేల్స్మెన్లు బ్యాధులని అన్నారు. ప్రతీపాఠశాల మద్యాహ్న బోజన పధక బియ్యానికి సంబందిత ప్రధానోపాధ్యాయులుతో వేలిముద్ర (బయోమెట్రిక్) వేసి ఇవ్వాలన్నారు.అలా కాకుండా బియ్యంను ఇచ్చినిల్వ ఉంటే దానికి బాద్యత వహించాల్సి ఉంటుందన్నా రు. అటవీ ఫలసాయ కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు.అసిస్టెంట్ సివిల్ సప్లయిస్ అధికారి శ్రీహరి మాట్లాడుతూ యండియు వాహనాలు, డిపోల్లో ప్రజాప్రతినిధులు పొటోలు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి,ప్రజాప్రతినిధులు పొటోలు ఉండరాదన్నారు.ఎన్నికల నిబందనలను ఖచ్చితంగా పాటించాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి శ్యామ్కుమార్,జిసిసి డియం పార్వతీశం, బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి,సీనియర్ మేనేజర్ (రంపచోడవరం) రాజారెడ్డి,జూనియర్ అసిస్టెంట్లు దళే మాతయ్యమ్మ, పమీలారాణి, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, అక్కౌండెంట్ గౌరమ్మ, డిఇఓ వీరభద్రరావు, కాంట్రాక్ట్సేల్స్మెన్లు, డీలర్లు పాల్గొన్నారు.


# శరభవరంలో వైద్యశిబిరం : 43 మందికి వైద్యసేవలు



రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం శరభవరంలో బుధవారం రాజవొ మ్మంగి పిహెచ్సి డా.నాగార్జున ఆద్వర్యంలో వైద్యశిబిరంజరిగింది. 43 మంది రోగులకు డా.నాగార్జున వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్య క్రమంలో డా,నాగార్జున సిహెచ్ఓ పద్మావతి,యం.పి.ెవాచ్.యస్,సుధాకర్, హెచ్ విలక్ష్మమ్మ, ఎఎన్ఎమ్ కృష్ణకుమారి, యం.యల్.హెచ్.పి దేవి,పాల్గొన్నారు.

# ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి



చింతూరు డిశంబర్ 20ప్రభాతవార్త

ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు జిల్లా యస్.పి. తుహీన్ సిన్హా స్పష్టం చేశారు. బుధవారం చింతూరు ఐటిడిఎ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయన చింతూరు సబ్డివిజన్ పోలీసులతో రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సిఐ.,యస్.ఐ.లు తప్పని సరిగా ప్రతి పోలింగ్ బూత్ను సందర్శించాలని,సిగ్నల్ లేని పోలింగ్ బూత్లపై,సమస్యాత్మక బూత్లపై ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని,మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక బలగాలతో పటిష్ట బందోబస్తు చేపట్టాలని,అల్లరి మూకలపై దృష్టి సారించి ముందుగానే బైండోవర్ కేసులు పెట్టాలని,సరిహద్దు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి.మద్యం,సారాయి వంటి వాటిని నివారించాలని,రూ॥50వేల కంటె ఎక్కువ నగదు తీసుకెల్తున్నా,10వేల కంటె ఎక్కువ సమాగ్రి తీసుకెల్తున్నా కేసులు నమోదు చేయాలని,అధికారులు,లేదా సిబ్బంది ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తె కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో రంపచోడవరం ఒయస్డి మహేశ్వర్రెడ్డి,చింతూరు ఎయస్పి రాహుల్ మీనా,చింతూరు సిఐ గజేంద్రా,ఎటపాక సిఐ రామారావు,సబ్డివిజన్ యస్.ఐ.లు పాల్గోన్నారు.

# విశాఖలో జావా యెజ్డీ మోటర్ సైకిల్స్ సర్వీస్ క్యాంపు

ఆరిలోవ, మార్చి 20, ప్రభాతవార్త

జావా యెజ్డీ మోటర్ సైకిల్స్ తమ అత్యంత విజయవంతమైన మెగా సర్వీస్ క్యాంపును ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంకు విస్తరించిందని, పలు రాష్ట్రాలు వ్యాప్తంగా అనేక సేవా శిబిరాలను నిర్వహించిన తర్వాత,మూడు రోజుల ఈవెంట్ విశాఖలో మార్చి 22 నుంచి 24 వరకు రేసపువాని పాలెం ఆంధ్రా మోటార్స్లో జరగనున్నట్లు మీడియా ప్రతినిధి తెలిపారు. 2019-20 జావా మోటర్ సైకిళ్ల యజమానులు సమగ్ర వాహన తనిఖీకి మరియు ఎంపిక చేసిన విడి భాగాలను ఉచితంగా పొందడానికి అర్హులు మోతుల్,అమరాన్ ,సియట్ టైరలతో సహా ప్రముఖ ఒరిజినల్ ఎక్విప్మెంట్ సప్లయర్లు, కస్టమర్లకు సహాయం చేయడానికి చురుకుగా పాల్గొంటారన్నారు. దీర్ఘకాలిక కస్టమర్ సంతృప్తి కోసం నిరంతరం నిబద్ధతతో,జావా యెజ్డీ మోటర్సైకిల్స్,కాంప్లిమెంటరీ పొడిగించిన వారంటీలను అందిస్తోంది. అదనంగా, మార్పిడి విలువను అంచనా వేయడానికి వారి మోటర్ సైకిళ్లను అప్గ్రేడ్ చేయడానికి ఆసక్తి ఉన్న యజమానులు జోన్ ఏర్పాటు చేయబడుతుం దన్నారు.3,455 జావా మోటర్సైకిళ్ల సర్వీస్అందించిన 17 సర్వీస్ క్యాంపుల విజయాన్ని పురస్కరించుకుని, మార్చి చివరి నాటికి దాదాపు 10వేలు బైక్లకు సర్వీస్ అందించా లని భావిస్తున్నారు. ఈ కార్యక్రమం కస్టమర్ సంతృప్తికి ప్రాధాన్యత ఇవ్వడం, అసమానమైన యాజమాన్య అనుభవాన్ని అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు.

# పేద మహిళలు, పిల్లలకు ఉచిత కోర్సులు..



రెనీ జాయ్ ఢిల్లోలో కార్పోరేట్ అడ్వకేట్. రాయల్ బ్యాంక్ ఆఫ్ స్కాట్‌లాండ్‌కు వైస్‌ప్రెసిడెంట్ జీవితం నేర్పిన పాఠాలతో అలేఖ్ ఫౌండేషన్ పేరుతో పేద మహిళలు, పిల్లలకు ఉచితంగా వృత్తి విద్యాకోర్సులు నేర్పించి, వారి కాళ్లపై వారు నిలబడేలా సహాయం చేస్తోంది. అవసరమైనప్పుడు వారి కోసం న్యాయపోరాటాలు చేస్తుంది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రచారం చేస్తోంది. ఈ ప్రయాణంలో ఏదీ సవ్యంగా లేదని, ఒడిదొడుకులతో నడిచిన తన జీవితాన్ని, తిరిగి దిద్దుకున్న విధానాన్ని పరిచయం చేస్తోంది.

మా తాతగారు ఆర్మీ ఉద్యోగి, దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసి, చివరకు ఢిల్లీలో స్థిరపడ్డారు. మా అమ్మనాన్నలకు నేను ఒక్కదాన్నే సంతానం, నా చిన్నతనంలో మా అమ్మానాన్నలు విడివిడిగా ఉండేవారు. దీంతో నాన్న నుంచి ఎలాంటి సపోర్ట్, సాయం లభించలేదు. మా అమ్మనాన్నలు అంటే అమ్మమ్మ తాతయ్యలే. దీంతో కుటుంబం అసంపూర్తిగా ఉందని ఎప్పుడూ భావించలేదు. మా అమ్మనాన్నలు విడి విడిగా ఉన్న విషయం ఎవరికీ తెలియలేదు. ఆ రోజుల్లో విడాకులు తీసుకోవడం అనేది సమాజం దృష్ట్యా మంచిది కాదు అనే అభిప్రాయం ఉండేది. అందుకే వాళ్లు చాలా ఏళ్లు విడాకులు తీసుకోలేదు. నేను కాలేజీకి వెళ్లిన తర్వాత వారు చట్టబద్ధంగా విడిపోయారు. సమాజం ఇలా ఆలోచించడం వల్ల ఆ సమయంలో నా తల్లిదండ్రులు విడిపోయారని ఎవరికీ చెప్పుకోలేకపోయాను. ఎందుకంటే ఈ విషయం తెలిస్తే వెంటనే నా పట్ల వారి దృక్పథం మారుపోతుందనే భయం ఉండేది.

**చిన్న వయసులోనే..** నా తల్లిదండ్రులు విడిపోవడానికి గల కారణాలన్నీ చూసిన తర్వాత, ఆడపిల్లలు తమ కాళ్లపై తాము నిలబడాలని నాకు చాలా చిన్న వయసులోనే అర్థమైంది. మా అమ్మమ్మ ఎప్పుడూ ఎంత సంపాదించినా, ఏ పని చేసినా ఫర్వాలేదు. కానీ, నీ కాళ్లమీద నువ్వు నిలబడటమే ముఖ్యం అనేది. కుటుంబంలో ఏ సమస్య వచ్చినా దానిని నివారించే ఉపాయాలను కనుక్కోమనేది. అలాంటి వాతావరణంలో పెరగడం వల్ల పెద్దయ్యాక మహిళల హక్కుల కోసం పోరాడాలని అనుకునేదాన్ని. చదువు తర్వాత బ్యాంకింగ్ రంగంలో సేల్స్ అండ్ మార్కెటింగ్ టీమ్‌లో చేరి, నా కెరీర్‌ను ప్రారంభించాను.

**నష్టం తెచ్చిన కష్టాలు :** మా అమ్మ జాతీయ బ్యాంకులో పనిచేసేది. ఆ ఉద్యోగంలో ఒత్తిడి ఎక్కువ కాబట్టి బ్యాంకులో చేరవద్దని ఎప్పుడూ చెబుతుండేది. కానీ, మార్కెటింగ్ రంగంలో ఏదైనా చేయాలనుకున్నాను కాబట్టి బ్యాంకులో అవకాశం రాగానే వదలలేదు. ప్రతి పనినీ నేర్చుకున్నాను. పదకొండేళ్లపాటు బ్యాంకులో పనిచేశాను అక్కడ పనితీరుతో అతి పిన్నవయసులో బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్‌గా పదోన్నతి పొందాను. ఒకనొక సమయంలో ఉద్యోగంపై విసుగు అనిపించి స్టాక్ మార్కెట్‌లో కన్సల్టింగ్ పనిని ప్రారంభించాను. స్టాక్ మార్కెట్ క్రాష్ అయ్యి, తీవ్ర నష్టం చవిచూశాను. వ్యాపార భాగస్వాములు మోసం చేశారు. ఉద్యోగం మానేసిన ఏడాదిన్నర కాలం చాలా దారుణంగా గడిచింది. తిరిగి తక్కువ జీతం, ఎక్కువ పనిగంటలు చేసేలా బ్యాంక్ ఉద్యోగంలో చేరాల్సి వచ్చింది. అయితే, బ్యాంకింగ్ అనుభవాన్ని సద్వినియోగం చేసుకోవడానికి సీనియర్ల సలహాతో 'లా' చదివాను. అప్పటికి నా కూతురికి నాలుగేళ్లు. ఒ వైపు ఉద్యోగం, మరో వైపు చదువు, ఇంటిపని.. అంత తేలికయ్యేది కాదు. స్త్రీలపనికి సమాజంలో అంత త్వరగా అంగీకారం లభించదు. ఎందుకంటే స్త్రీ సామర్థ్యాల పట్ల ప్రజల వైపు ఎప్పుడూ చిన్నచూపే ఉంటుంది. అటువంటి పరిస్థితుల్లో క్లయింట్స్‌ను ఒప్పించడానికి, వారిలో విశ్వాసం కలిగించడానికి నేను రెండు రెట్లు ఎక్కువ కష్టపడాల్సి వచ్చింది. నా దృక్పథాన్ని, పని విధానాన్ని మార్చుకున్నాను. నన్ను నేను ఉత్సాహపరచుకుంటూనే ఉన్నాను. మెల్లగా నా గమ్యం వైపు కదిలి ఈ రోజు ఈ స్థితికి చేరుకున్నాను.



**అభిప్రాయ భేదాలు తలెత్తినా..** నా భర్తకు నాకు మధ్య అనేక విషయాల్లో అభిప్రాయ భేదాలు తలెత్తడంతో మేమిద్దరం విడిపోవాలనుకన్నాం. భార్యాభర్తలుగా కాకుండా స్నేహితులుగా మారడం ద్వారా మా సంబంధాన్ని మరింత మెరుగ్గా కొనసాగించవచ్చని భావించాను. నాకూతురికి మంచి పెంపకాన్ని అందించడానికి అన్ని ముఖ్యమైన నిర్ణయాలుకలిసి తీసుకుంటాం. కానీ, మేం విడిగానే ఉంటాం మా కుటుంబంలో 'లా' చదివినవారు ఎవరూ లేరు. నేను చాలా కేసుల్లో మహిళల తరపున నిలబడి న్యాయం చేశాను. ఈ రంగంలో లీగల్ అడ్వైజర్‌గా నాదైన ముద్ర వేయగలిగాను. 2015లో అలేఖ్ ఫౌండేషన్‌ను ప్రారంభించి మహిళల జీవితాలను మెరుగుపరిచే పనిని చేపట్టాను. లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, మహిళలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాను. ఫౌండేషన్ ద్వారాబాలికా విద్య, వృత్తి విద్యలలో నైపుణ్యాలకు సంబంధించిన కోర్సులు ఇవ్వడంలో కృషి చేస్తున్నారు. రొమ్ము, క్యాన్సర్, పీరియడ్స్, శానిటేషన్ వంటి ఆరోగ్య సమ్యలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్నాను.

**పర్యావరణ పరిరక్షణ...** నిరుపేద బాలికల చదువుకు బాధ్యత తీసుకున్నాను. ఇటీవల నాగాలాండ్‌లో సౌండ్ ఇంజినీరింగ్‌లో శిక్షణ ఇవ్వడానికి ఒక కాలేజీతో టై అప్ అయ్యాం. దీనికి అయ్యే ఖర్చులను ఫౌండేషన్ భరిస్తుంది. పర్యావరణానికి మేలు కలిగేలా అవగాహన ప్రచారం నిర్వహిస్తున్నాను. వాతావరణ మార్పుల నుండి చెట్లను రక్షించడం, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించడం పేపర్‌లెస్ జీవనశైలిని ప్రోత్సహించడం చేస్తుంటారు అని తన ప్రస్థానాన్ని వివరించెంది రెనీ.

# ఏ వయసులో మొదలు పెడుతున్నారు..



యుక్త వయసులో తరచూ హార్మోన్లలో మార్పులు, నూనె ఉత్పత్తులు పెరిగి మొటిమలు, మంట ఏర్పడతాయి. ఈ వయసే ప్రధానం కాబట్టి జాగ్రత్తలు తీసుకోకపోతే ముందస్తు వృద్ధాప్య ఛాయలు వచ్చే అవకాశం ఉంది. ఇందుకుగానూ..

❖. ముందుగా మీ చర్మ తత్వాన్ని తెలుసుకోవాలి. సాధారణంగా యుక్త వయసులో చర్మం పొడిగా, జిడ్డుగా అనిపిస్తుంటే మీ చర్మానికి సరిపడే వాటిని ఎంపిక చేసుకోవాలి.

❖. ముఖాన్ని రోజుకు రెండుసార్లు శుభ్రపరచుకోవాలి. దీనికి సల్ఫేట్ లేని క్లెన్సర్‌ను ఎంపిక చేసుకోవాలి. ఇవి మన చర్మం పొడిబారడానినన తగ్గించి ముఖంపై పేరుకున్న మురికి, నూనె, ఇతర కాలుష్య కారకాలను తొలగించడానికి సాయపడతాయి. చర్మాన్ని మృదువుగానూ ఉంచుతాయి.

❖ మాయిశ్చరైజర్‌ను బెస్ట్ ఫ్రెండ్‌గా చేసుకోవాలి. జిడ్డు, చర్మం ఉన్నప్పటికీ మాయిశ్చరైజర్‌ను రోజూ రాయడం అలవాటు చేసుకోవాలి. ఇది చర్మాన్ని బిగుతుగా కాకుండా హైడ్రేట్గా ఉంచుతుంది. అదనపు నూనెల ఉత్పత్తిని అడ్డుకుని చర్మాన్ని జిడ్డు లేకుండా సమతుల్యం చేస్తుంది.

❖ రసాయనాలు, ఆల్కహాల్, పరిమళాలతో కూడిన సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. ఇవి చర్మాన్ని పొడిగా చేసి చికాకు పెడుతుంటాయి. ఉత్పత్తులను ఎంచుకునే ముందు బిపిఎ, థాలేట్స్, పారాబెన్‌లు, సువాసనలు లేని, గాఢతకునతక్కువ ఉండే సౌందర్య ఉత్పత్తులను ఎంచుకుంటే చర్మంపై వచ్చే మంట, ఎర్రబడటం తగ్గి ముఖానికి నిగారింపునిస్తాయి.

# తరగతిలో తక్కువ మంది ఉంటే..



చాలా స్కూళ్లు మేం తరగతి గదుల్లో ఎక్కువ మంది పిల్లల్ని కూర్చోబెట్టం. మా బోధనే ప్రత్యేకం అంటూ ఢంకా బజాయిస్తూ చెబుతుంటాయి. అయితే వాస్తవానికి తరగతి గదుల్లో తక్కువమంది విద్యార్థులకే బోధించినా, ఆర్థికంగా వెనకబడిన పిల్లల మార్కుల్లో ఎటువంటి పురోగతీ లేదని ఫైజు యూనివర్సిటీ చేసిన పరిశోధనల్లో వెల్లడైంది. అంతేకాదు పైగా ఇది పిల్లలు విజయం సాధించే అవకాశాల్నీ తగ్గిస్తుందట. మొత్తం 2700 మంది హైస్కూల్ విద్యార్థులపై ఈ అధ్యయనం చేశారు. వారందరూ ప్రోగ్రామ్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టూడెంట్ అసెస్‌మెంట్ అనే సర్వేలో పాల్గొన్నారు. అందులో రీడింగ్, గణితం, సైన్సులలో వారికున్న పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే సామర్థ్యం ఎలా ఉందో అంచనా వేశారు. దాంతోపాటు క్లాస్ రూమ్ పరిస్థితులు, స్కూల్ రిసోర్సులు, సంస్కృతీ వంటి భిన్న అంశాలను పరిగణనలోకి తీసుకున్నారట. మరో ముఖ్య విషయం ఏంటంటే.. పిల్లల సంఖ్యకూ, వాళ్ల మార్కులకీ సంబంధం లేదట. అందుకే క్లాస్ రూముల్లో పిల్లల సంఖ్యను తగ్గించే విధానం కంటే నైపుణ్యాలున్న టీచర్లను నియమించుకోవడం వల్ల మంచి ఫలితాలు అందుకోవచ్చని స్కూలు యాజమాన్యాలకు సూచిస్తున్నారు పరిశోధకులు. అప్పుడే పిల్లల్లోనూ స్థిత ప్రజ్ఞత పెరుగుతుందని చెబుతున్నారు.


# వెండికి టెంపుల్ డిజైన్



నగలంటే మక్కువ లేని మగువ ఉంటుందా? ఎప్పటికప్పుడు వచ్చే ట్రెండ్‌లను ఒడిసి పట్టుకుని మేనుపై మెరిపించనిదే మనసు ఊరుకుంటుందా?అయితే, ఆధునిక వస్త్రధారణ మీదకు ఆదిరే లుక్ కావలంటే.. అనినన సార్లూ పసిడి నగలే అక్కర్లేదు. వెండి మెరుపులా సరిపోతాయంటోంది ఈ తరం, అందుకే వారి ఆలోచనల్ని పసిగట్టిన తయారీ దారులు.. టెంపుల్ స్టైల్ డిజైన్‌లతో, పచ్చులూ, కెంపులూ, ముత్యాలు వంటి మేలు జాతి రత్నాలతో పొదిగిన వెండి నెక్లెస్‌లను తీసుకొచ్చారు. ఇప్పుడు అవి అందరి మనస్సై దోచుకుంటున్నాయి. వాటిపై ఓ లుక్కేయండి.














# మోహం హింసకు దారితీయవచ్చు..



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: నేను ఒక పేరున్న స్వచ్ఛంధ సంస్థలో కుటుంబ సలహా కేంద్రం బాధ్యతలు చూస్తున్నాను. సోషల్‌వర్క్‌లో పిజి పిహెచ్ చేశాను. ఎక్కువగా ప్రేమ సమస్యలు, కుటుంబ కలహాలు చిన్న చిన్న మానసిక సమస్యలకు సలహాలు ఇస్తుంటాను. అయితే మంచి ఎంత చెప్పినా మారడం లేదు. ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలు, వివాహేతరబంధాలు ఉన్న వారిని మార్చడం కష్టంగా ఉంది. ఐదారు దఫాలు కౌన్సెలింగ్ చేసినా మారడం లేదు. ఈ మధ్య కాలంలో ఇలాంటి వ్యవహారాలు హత్యలకు దారితీస్తున్న సందర్భాలను చూస్తున్నాము. అన్నమయ్య జిల్లాలోని ఒక గ్రామంలో వారం క్రితం కన్న కూతురు తన ప్రియునితో కలిసి తండ్రిని హత్య చేసింది. మొదట ఎవరోకానివారు ఈ దారుణానికి పాల్పట్టారని భావించారు. అయితే పోలీసుల దర్యాప్తులో కూతురు, ఆమె ప్రియునితో కలిపి హత్య చేశారని వెల్లడయింది. ఇద్దరిని అరెస్టు చేశారు. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలకు చెందిన 19 ఏళ్ళ ఇంజినీరింగ్ విద్యార్థిని హత్య సంచనంగా మారింది. ఆమెను తల్లికొట్టి చంపినట్లు ఆమె సోదరుడు ఫిర్యాదు చేశారు. అయితే ఆమెకు పెళ్ళి నిర్ణయించడంతో ప్రియుడు హత్య చేశారని ఆమె తండ్రి ఆరోపిస్తున్నారు. రెండు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీనికి కారణం మాత్రం ప్రేమ వ్యవహారమే అన్నది గమనించాలి. ఇది పరువు కోసం తల్లి చేసిన హత్యా లేక ప్రియుడే యముడయ్యాడా అన్నది తేలాల్సి ఉంది. ఇలాంటి సంఘటనలు చూసినప్పుడు పలుఅనుమానాలు సందేహాలు తలెత్తుతున్నాయి. ప్రేమ మోహం వివాహేతర బంధం కోసం కొందరు కిరాతకులుగా ఎందుకు మారుతున్నారో అర్థం కావడం లేదు. తండ్రిని కూతురు, కూతుర్ని తల్లి లేదా కుటుంబ సభ్యులు ఒకరిని ఒకరు చంపుకోవడానికి ప్రధాన కారణాలు ఏవి? అన్నది అంతు పట్టడం లేదు. ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్తగా కర్తవ్యం బోధపడటం లేదు. కాబట్టి వ్యామోహం తగ్గంచి, వివేకం పెంచే మార్గాలు చూచించండి. **- ఒక సోదరి, ఆంధ్రప్రదేశ్.**



**జవాబు :** అమ్మా మీ సందేహాలు సహేతుకంగా ఉన్నాయి. ప్రతి వ్యక్తిలో సానుకూల, ప్రతికూల ఉద్వేగాలు ఉంటాయి. అధిక శాతం మంది ఉద్వేగాలను నియంత్రించుకుంటుంటారు. వ్యక్తిత్వం కుటుంబ నేపథ్యం, పరిసరాలు ఇతర అంశాలు ఉద్వేగాల నియంత్రణకు దోహద పడుతుంటాయి. కొందరు ఉద్వేగాల నిర్వహణ తెలిసి ప్రవర్తిస్తుంటారు. ఇలాంటి వారిని ఉద్వేగ ప్రజ్ఞావంతులు అంటాము. అలాంటి వారి స్థిత ప్రజ్ఞులు అని కూడ అనవచ్చు. అవి తక్కువ మంది తమలోని ఉద్వేగాలకు బానిసలుగా మారుతుంటారు. వ్యవన పరుల ప్రవర్తన వీరి ప్రవర్తన ఒకలాగే ఉంటుంది. కొద్దిమందిలో ప్రేమ వ్యామోహం తపన, తాపం తీవ్ర రూపం దాలుస్తాయి. కోపం, ఆవేశం, పగ, ప్రతీకారంతో చెలరేగుతుంటారు. ఇలాంటి వారిలో ప్రవర్తనా లోపాలు ఉద్వేగ లోపాలు, హార్మోన్ల అసమతల్యత ఉంటుంది. అతి కొద్దిమందిలో మానసిక రుగ్మతలు కూడ ఉంటాయి. కాబట్టి కేవలం అందరిని హితోపదేశాలు చెప్పి మార్చడం సాధ్యం కాదు. కౌన్సెలింగ్ అంటే కేవలం మంచి మాటలు చెప్పడమే కాదు. వారిలోని లోపాలను వారే గుర్తించి వారంతకు వారు బయట పడటానికి తోడ్పాటు అందించడం అన్నది గమనించాలి. ఒక మోస్తరు ప్రవర్తనా లోపాలు లేదా దృక్పథంలో లోపాలను కౌన్సెలింగ్‌తో తగించవచ్చు. అయితే తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు మూలాలు తెలుసుకుని తగిన చికిత్సా పద్ధతులు ఆచరించాలి. అవసరం అయితే మందులు కూడా వాడాలి. కాబట్టి కొంత జటిలమైన వ్యక్తులను సైకాలజిస్టు లేదా సైకియాంనరటిస్టుల వద్దకు పంపండి.

వ్యధ

# వీగన్ గుడ్డు !


ప్రతి ఏడాదీ కొన్ని ఫుడ్ ట్రెండ్స్ మనల్ని పలకరిస్తుంటాయి కదా! అలా ఈ సంవత్సరం వచ్చిన వాటిల్లో వీగన్ గుడ్డు ఒకటి. వంటకాల్లో గుడ్డుకు ప్రత్యామ్నాయంగా ఈ వీగన్ వాటిని వాడుతున్నారు. పోషకాలు కూడా అదే స్థాయిలో అందుతాయి. సాధారణ గుడ్లు తినడానికి ఇష్టపడని వారికి



రెస్టరంట్లలో ఈ వీగన్ గుడ్లని ఇప్పటికే ప్రత్యామ్నాయంగాం వాడుతున్నారు. కోళ్లతో గుడ్డు పెట్టించేందుకు హార్మోన్లని వాడటం, యాంటీబయాటిక్‌లు ఉపయోగించడం, ఈకొలి బ్యాక్టీరియా విస్తరాంచడం, పర్యావరణానికి చేటు వంటి కారణాలతో చాటామంది సాధారణ గుడ్లకి దూరమవుతున్న వేళ ఈ వీగన్ గుడ్లకి ప్రాధాన్యం పెరుగుతోంది. జస్ట్ ఎగ్, జీరోఎగ్, వీగన్ ఎగ్ వంటి సంస్థలు ఈ ఉత్పత్తులని అందిస్తు న్నాయి. టోఫు, అవిసె గింజలు వంటివాటితో వీటిని చేస్తున్నారు వినియాఎగించుకోవడమూ తేలిక.

# తప్పులు క్షమింపుము..

**భక్తికి కొలతలు లేవు.** భక్తుడు దైనిందిన జీవనంలో గాని, ప్రత్యేక సమయంలోగాని తన కోసంగాని, ఇతరుల కోసంగాని, దైవ సహాయం అర్థిస్తాడు జరుగుతుంది. ఆ దైవము కారణము ఏదైనా సరే, భక్తుని కోరికనుగాని, అభీష్ఠమునుగాని, సంకల్పమునుగాని నెరవేర్చుటకు సిద్ధపడతాడు. ఆహారము లభించక, శిష్యులతోపాటు పస్తులుండిన వ్యాసునకు ఆగ్రహము కలుగుట కూడ తగదన్నవి మన పురాణములు, ఇక ప్రత్యేక్ష దైవమైన సాయి విషయము అందులకు భిన్నముగా ఉండునా? ఉండదా?భాస్కర మగథి, ఆయన భార్య ఇరువురు సాయి భక్తులే. ప్రతి గురువారం ఒక పూలమాలను బాబాకు అర్పించి మరునాడు భార్యాభర్తలు ఇరువురు ఆ పూలమాలను చౌపాతి వద్ద గల సముద్రములో కలిపే వారు. ఆ రోజు మే 7, 1986, భార్యా భర్తలిరువురు మామూలుగా మాట్లాడుకొనుచుండగా ఆ మాటలు భక్తి వైపు మళ్లినవి. ఇక నుండి మీరు సాయిబాబా పూజ మానివేయండి. ఆయన మనకు ఏమి చేసినాడు? మనము ధనికులముగాము అని ఆయన భార్య అన్నది. ఇంకను ఆమెకు కోపము హెచ్చినది. సాయి పటము, ఆరతుల, స్థవనమంజరి పుస్తకములను, పూలమాలను సంచిలో పెట్టుకొని భర్తతో కలిసి చౌపాతి దగ్గరున్న సముద్రములో పారవేసినది. ఇంకను సంచిలో పుస్తకములు, పూవులు ఉన్నవేమోన్న అనుమానముతో సంచిని బోర్లించినది సముద్రములోనికి. ఇక ఆ భార్యాభర్తలు ఇంటికి చేరారు. భాస్కర మగథి మనసులోనే సాయిని ప్రార్థించుకున్నాడు.



తరువాత శుక్రవారము నాడు భాస్కర మగథి ఆ సంచీని ఒకసారి తెమ్మన్నాడు. భార్య తెస్తున్నాను అని జవాబిచ్చింది. వెంటనే ఆమె కెవ్వున కేక వేసింది. ఆమె వద్దకు భర్తపోగా, ఆమె ఆ సంచిని చూపినది. ఆ సంచిలో సముద్రములో పారవేసిన సాయి పటము. ఆరతుల, స్థవనమంజరి పుస్తకములు, పూలమాల మొదలైనవి ఉన్నాయి. ఆమెకు సాయి మహత్తు తెలిసినది. క్షమింపుమని భర్తని కోరినది. క్షమించు వాడు సాయియే అనినాడు భార్యతో. ఆ భార్యాభర్తలు సాయిని క్షమింపుమని కోరిన, ఆ సిద్ధ పురుషుడు అందుకు సిద్ధమే !

**- యం.పి.సాయినాథ్**

ఆధ్యాత్మికం

## అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు

శృంగవరపుకోట, మార్చి 20 ప్రభాతవార్త



అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సును ఎస్.కోట మోహంతీస్ కౌముది గ్లోబల్ పాఠశాలలో బుధవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతి మోహంతీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఎస్.కోట ఫైర్‌స్టేషన్ అధికారి షేక్ మదీనా ము ఖ్య అతిథిగా పాల్గొని అగ్ని ప్రమాదాలు సంభవిం చినప్పుడు ముందుస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై ఆయన విద్యార్థులకు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహనతోనే క్షయవ్యాధి దూరం

రామభద్రపురం, మార్చి 20 ప్రభాతవార్త



అవగాహనతోనే క్షయవ్యాధిని దూరం చేసుకోవచ్చని మండల అభివృద్ధి అధికారి చుక్క ఈశ్వరమ్మ అన్నారు. ప్రపంచ క్షయవ్యాధి వారోత్సవాల్లో భాగంగా టీవీ సూపర్‌వైజర్ ఆర్.శ్రీదేవి ఆధ్వర్యంలో దుప్పలపూడి గ్రామం ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే దగ్గరలో ఉన్న పిహెచ్‌సిలో కఫం పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఆరు నెలలు పాటు సక్రమంగా మందులు వాడినట్లయితే ఈ క్షయవ్యాధిని నిరోధించవచ్చన్నారు. ఈ ర్యాలీలో మల్లేకేశ్వరరావు, పిటిపి ఆర్.డి వెంకటరమణ, గ్రామ ఇన్‌చార్జి కార్యదర్శి ఆడప ఈశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్ పొట్ట కిశోర్, ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

## శ్రీ కొత్తమ్మతల్లి అన్నప్రసాదం స్వీకరించిన వేలాది భక్తులు

సాలూరు, మార్చి 20 ప్రభాతవార్త



సాలూరు పట్టణ మెంటాడవీధిలో నూతనంగా నిర్మించిన శ్రీ కొత్తమ్మతల్లి ఆలయం ప్రారంభోత్సం సందర్భంగా అమ్మవారి అన్న ప్రసాదం వేలాది మంది భక్తులు స్వీకరించారు. శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ అభివృద్ధి కమిటీ పెద్దలు, సభ్యులు ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణ శర్మ సమక్షంలో వేద పండితులు ఈ నాలుగు రోజులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేశారు. అందులో భాగంగా బుధవారం ఉదయం అమ్మవారిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి అన్న ప్రసాదాన్ని సుమారు పది వేల మంది భక్తులు స్వీకరించారని కమిటీ వారు చెప్పారు. ఎంతో కన్నుల పండువుగా జరిగిన శ్రీ కొత్తమ్మ తల్లి ఆల ప్రారంభోత్సవానికి అన్నప్రసాదం స్వీకరించడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి లోటుపాటులు లేకుండా శ్రీ కోదండరామ టెంపుల్ డెవలప్‌మెంటు అండ్ చారిటబుల్ ట్రస్టు కమిటీ వారు చక్కగా నిర్వహించారు.

## పొరలిలో మొక్కజొన్న పంటల నేలమట్టం

దత్తిరాజేరు, మార్చి 20 ప్రభాతవార్త



మండలంలోని పోరలి గ్రామంలో అకాల వర్షాలు, ఈదురు గాలులకు పది ఎకరాలలో మొక్కజొన్న నేటమట్టమై పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. పడిపోయిన మొక్కజొన్నను బుధవారం విలేజ్ వ్యవసాయ అసిస్టెంట్ అధికారి బాస్కరరావు పంటను పరిశీలించారు. పంట వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. చేతికొచ్చిన పంట నేలమట్టం కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వమే ఆదుకోవాలని అధికారుల ముందు రైతులు మొరపెట్టుకున్నారు. దెబ్బతిన్న మొక్కజొన్న పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఆమె తెలిపారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వటం ఖాయం :శత్రుచర్ల

కురుపాం, మార్చి 20 ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం ఖాయమని మాజీ మంత్రి, సీనియర్ నాయకులు శత్రుచర్ల విజయరామరాజు అన్నారు. బుధవారం కురుపాం నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వైరుచర్ల వీరేష్‌చంద్రదేవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యాలయానికి మాజీ మంత్రి విజయరామరాజు ప్రారంభించారు. అనంతరం ర్యాలీగా కార్యాలయం నుంచి గ్రామ శివారు గల దూళికేశ్వర దేవాలయానికి వెళ్ళి మళ్ళీ కార్యాలయానికి ర్యాలీగా చేరారు. అనంతరం జరిగిన సమావేశంలో విజయరామరాజు మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆగడాలు ఇక సాగవని, కాలగర్భంలో కలిసిపోయే రోజులు ఆయనకు దగ్గర పడ్డాయన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం ఎంతో అవసరమని ఆయన పిలుపునిచ్చారు. శత్రుచర్ల కలిసి టీడీపీ అభ్యర్థి తోయక జగదీశ్వరికి మద్దతు పలుకుతున్నామని కాబట్టి అందరూ ఓటు వేసి గెలిపించాలన్నారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరేష్‌దేవ్ మాట్లాడుతూ జనసేన, బిజెపి, టీడీపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా తోయక జగదీశ్వరి నిలబడుతున్నారని ఆమె గెలుపునకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ రోజు నుంచి ప్రతి గ్రామంలో ప్రచారం సాగే విధంగా ఒక ప్రణాళికను రూపొందించుకోవాలని ఆన కోరారు. కురుపాం, చినమేరంగి కోటల నుంచి వైరుచర్ల, శత్రుచర్ల కుటుంబాలు మద్దతుతో జగదీశ్వరి గెలుపు ఖాయమని మెజారిటీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ఎన్నో కల్లబొల్లి మాటలతో మీ ముందుకు వస్తారని పది సంవత్సరాలు ఎమ్మెల్గేఆ ఉండి నియోజకవర్గ అభివృద్ధిలో శూన్యమన్నారు. తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార ్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లేష్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థికి గెలిపించాలని ఆయన అన్నారు. అనంతరం కిచ్చాడ గ్రామానికి చెందిన 25 కుటుంబాలు, గుమ్మలక్ష్మీపురం కాసంగి గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైసిపిని వీడి టీడీపీలో తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంటు అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, రాష్ట్ర యువత అధికారి ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికలో 57 మంది అవంతీస్ విద్యార్థులకు ఉద్యోగాలు

గరివిడి, మార్చి 20 ప్రభాతవార్త



స్థానిక అవంతీస్ సెయింట్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 57 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రాంగణ ఎంపికలో ఉద్యోగాలుకి ఎంపికయ్యారు. హైదరాబాద్‌కి చెందిన దాట్స్ సోల్ ఐటి ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు బుధవారం కళాశాలలో నిర్వహించిన క్యాంపెస్ ఇంటర్వ్యూ ్యలో 57 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆ సంస్థలో ఉద్యోగాలు పొందారు 177 మంది విద్యార్థులు ఇంటర్వ్యూకి హాజరుకాగా వారిలో 57 మంది ఉద్యోగాలు పొందేందుకు అర్హత సాధించారు. దాట్స్‌సోల్ సంస్థ ప్రతినిధి ప్రసాద్ తదితరులు విద్యార్థులకు ఇంటర్వ్యూ ఇతర పరీక్షలు నిర్వహించారు. కాగా తమ కళాశాల విద్యార్థులు ప్రాంగణం ఎంపికలో ఉద్యోగాలు పొందడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలన అధికారి జి.అనిల్ కుమార్, ప్లేస్‌మెంటు అధికారి ఎస్.చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.

## యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్దరణ : ఏఈ శంకరరావు

గరుగుబిల్లి, మార్చి 20 ప్రభాతవార్త



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావం వల్ల బుధవారం ఉదయం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వర్షంతో పాటు వీచిన బారీ గాలులకు పలు చోట్ల విద్యుత్ వైర్లుపై చెట్లు పడ్డాయి. దీంతో మండల విద్యుత్‌శాఖాధికారులు యుద్ధ ప్రాతిపదికన ఆయా గ్రామాలలో విద్యుత్‌వైర్లపై పడిన చెట్లను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. మండల పరిధిలోని గొట్టివలస తదితర గ్రామాల్లో పలు చోట్ల విద్యుత్ వైర్లుపై చెట్లు పడటంతో వాటిని తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్దరించడం జరిగిందని మండల విద్యుత్ శాఖ ఏఈ బొంతాడ శంకరరావు తెలిపారు. అదేవిధంగా వైర్లుపై చెట్లు పడిన కొద్ది గంటల వ్యవధిలోనే తొలగించి ముద్ద ప్రాతిపదికన విద్యుత్ సరఫరాను పునరుద్దరించడం జరిగిందని ఏఈ శంకరరావు పేర్కొన్నారు.

## ముగిసిన ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు

గరుగుబిల్లి, మార్చి 20 ప్రభాతవార్త



మండల పరిధిలో మరుపెంట గ్రామంలో నిర్వహించిన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట ఏకాహ్నిక మహోత్సవాలు బుధవారంతో ముగిశాయి. గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల ఆధ్వర్యంలో గ్రామస్తులు సహకారంతో నిర్మాణం చేపట్టిన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావును, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజలు జరిపారు. శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు సందర్భంగా విఘ్నేశ్వరపూజ, మండల మండపారాధన, ప్రతిష్ట కార్యక్రమం, పూర్ణహుతి, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు గ్రామ పురోహితులు, వేదమూర్తులు అంపోలు శ్రీనివాసరావు శర్మ ఆధ్వర్యంలో రుత్విక్‌లు వేద మూర్తులు రేజిటి నిరంజన్‌కుమార్, రేజేటి వెంకటరమేష్, మామిడి సురేష్‌కుమార్‌శర్మ, పొందూరు బాల వెంకటసాయి శర్మల సహకారంతో ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరిగాఇ. అదే విధంగా శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## మరిడిమాంబ అమ్మవారికి ఆలయ శంకుస్థాపన : కోళ్ల రాంప్రసాద్

కొత్తవలస, మార్చి 20 ప్రభాతవార్త



మండలంలో కంటకాపల్లి పంచాయతీ సాంబయ్యపాలెం గ్రామంలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ శంకుస్థాపన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పలరాం ప్రసాద్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జునరావు, మాజీ జడ్పీటీసీ కోళ్ళ శ్రీను, వేపాడ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, బీసీ అయ్యారక సమితి కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షుడు లెంకశ్రీను, క్లస్టర్ ఇన్‌చార్జి పొట్నూరు వెంకటరత్నాజీ, విశాఖ పార్లమెంటు బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అప్పారావు, తుమికాపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్, గొంప దుర్గా ఉమేష్, కాశీ, పైడిరాజు, బాదిరెడ్డి వెంకటరమణ, సత్యనారాయణ, సిమ్మ కన్నారావు, గంగునాయుడు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బొబ్బిలిలో కదిలిన టీడీపీ ప్రచార రథం

బొబ్బిలి, మార్చి 20 ప్రభాతవార్త



బొబ్బిలి టీడీపీ,బీజేపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) ప్రచారం ప్రారంబించారు. బుదవారం స్థానిక 8వార్డు రాజానగర కాల నీలో ముందుగా సరేపోలమ్మగుడికి వెళ్ళి గ్రామ దేవత ఆశీస్సులు పొంది కాల నీలో తన అభిమాన కార్యకర్తలతో మాటమంతీతో ఇంటింటికివెళ్ళి అమ్మా మీఓటును సైకిలు గుర్తుపై ఓటువేయాలని అభ్యర్థించారు. వీరితో పాటు జనసేన బాబు ,మాజీ ఎమ్మెల్యే తెంటులక్ష్మం నాయుడు. పార్టీనాయకులు రాంబర్కిశరత్,జనసేనపార్టీ పెద్దింటి మనోజ్‌కుమార్, అల్లాడబాస్కరరావు, పువ్వలశ్రీనివాసరావు,గెంబలిశ్రీనివాసరావు,మాజీ ప్రస్తుత మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీకార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 350 కేజీల గంజాయి స్వాధీనం డ్రైవర్ అరెస్టు

శృంగవరపుకోట, మార్చి 20 ప్రభాతవార్త



మండలంలోని బొడ్డవర పోలీసు చెక్‌పోస్టు వద్ద ఒక వాహనంలో అక్రమం గా గంజాయిని తరలిస్తుండుగా పట్టుకున్నామని జిల్లా అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్ మెంటు సూపరింటెండెంట్ డివిజి.రాజు తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మంగళగిరి ఎస్‌ఈబి ఉన్నతాధికారులు నుంచి వచ్చిన సమాచారం మేరకు ఎస్.కోట ఎస్‌ఈబి అధికారులు, సిబ్బందితో మండలంలోని బొడ్డవర పోలీసు చెక్‌పోస్టు వద్ద కాపుగాసి ఒక లారీనీ తనిఖీలు నిర్వహించగా లారీడ్రైవర్ పైభాగాన క్యాబిన్‌లో సుమారు 350 కేజీల గంజాయిని పట్టుకున్నామని తెలిపారు. లారీడ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. డ్రైవర్ వద్ద రెండు సెల్‌ఫోన్లు, మూడు వేల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండల ప్రాంతంలో గంజాయిని కొనుగోలు చేసి అక్కడ నుంచి అరుకు, బొడ్డవర మీదుగా బెనారస్ తరలించేందుకు ప్లాన్ చేసుకున్నారని డ్రైవర్ నుంచి సమాచారాన్ని రాబట్టామని తెలిపారు. లారీ డ్రైవర్ రాజస్థాన్‌కు చెందిన ఖాన్ ముస్తాగా గుర్తించామన్నారు.ఈ గంజాయి అక్రమ రవాణా వెనుక ఇంకెవరి హస్తముందో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎస్‌ఈబీ సిఐ ఎ.సంతోష్, ఎస్.ఐ జి.ఫణీంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వరకోవెల ప్రతిష్ట మహోత్సవంలో చిన్న శ్రీను

గుర్ల, మార్చి 20 ప్రభాతవార్త



గుర్ల గ్రామంలో శ్రీదేవి, భూమేత సమేత వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ దేవాలయ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను), వైఎస్సార్‌సిపి రాష్ట్ర కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, ఎంపిపి పొటూ న్నరు సన్యాసినాయుడు, పశుసంవర్ధక చైర్మన్ బెల్లాన బంగారునాయుడులు పాల్గొని పూజలు నిర్వహించారు. గత రెండు రోజులుగా ఆలయ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితులు నడుమ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రతిష్ట కార్యక్రమం గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. బుధవారం జరిగిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, భక్తులు గ్రామ పెద్దలు కిలారి సూర్యనారాయణ, ఇజ్జిరోతు ప్రసాద్, చందక రమేష్, ఎంపిటిసి సీతారాం, మంత్రి రమణ పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఎఫెక్ట్‌తో సమస్యలు జరగని చర్చ

గరుగుబిల్లి, మార్చి 20 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందువల్ల స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం సభ్యుల సంతకాల తో ముగించారు.మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవా రం మండల ఉప ఎంపిపి బత్త లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. అయితే ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఎటువంటి సమస్యలపై సర్వసభ్య సమావేశంలో చర్చించలేమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ సభ్యులకు తెలియజేశారు. మండల పరషత్ సర్వసభ్య సమావేశం 90 రజులలోపు నిర్వహించాల్సి ఉన్న నేపథ్యంలో నిబంధనల మేరకు ఈ సమావేశంను నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, ఉప ఎంపిపి నేరేడుబిల్లి లక్ష్మి, ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ, దేవాతి నారాయణమ్మ, గంద్రెడ్డి అన్నపూర్ణమ్మ, చితల రూపవతి, సర్పంచ్‌లు బొంతాడ మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలుచేయాలి

నెల్లిమర్ల, మార్చి 20 ప్రభాతవార్త

మండలంలోని సతివాడ, బొప్పడాం సచివాలయ పరిధిల్లో ఎంపీడీఓ జి.రామారావు బుధవారం పర్యటించారు.ఎన్నికల కోడ్ అమ లును పరిశీలించారు.రాజకీయ నాయకులకు సం బంధించి ఎలాంటి పోస్టర్లు గాని, హోర్డింగ్‌లు గాని, ఫ్లెక్సీలు గాని లేకుండా చర్యలు చేపట్టాలని సచివాలయాల సిబ్బందిని ఆదేశించారు. ఈ విషయంలో సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష ్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామారావుతో పాటు విఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారు : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త



నిరంతర ప్రజాసేవ, నిబద్దత గల అభివృద్దే తమ విజయానికి సోపానాలుగా నిలువగలవని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. బుధవారం స్థానిక పూల్‌బాగ్ ప్రాంతంలో ఉన్న శ్రీరస్తు కల్యాణ మండపంలో పార్టీ విస్తృత స్థాయి జోనల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల పాల్గొని ప్రసంగించారు. నగరంలో ఎన్నడూ లేని అభివృద్ధి ఈ నాలుగు సంవత్సరాల పది నెలల కాలంలో జరిగిందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడా రూపాయి లంచం లేకుండా అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన జరుగుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఒక్కటేనన్నారు. కరోనా సమయంలో ప్రజలకు తాను అండగా నిలిచానన్నారు. తనపై లేని పోని ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ది కోసం పాకులాడుతున్న కొంతమంది దీనస్థితిని చూసి జాలేస్తోందన్నారు. అటువంటి వారి కోసం మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార క్రమంలో డెప్యూటీ మేయర్ లయ యాదవ్, జోనల్ ఇన్‌చార్జి ముచ్చు శ్రీనివాసరావు, కార్పొరేటర్లు బండారు ఆనంద్, గదుల సత్యలత పాల్గొన్నారు.

### పార్టీ కార్యాలయం ప్రారంభం :

సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలన్నా నగరాభివృద్ధి కావాలన్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు అనివార్యమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. బుధవారం కమ్మ వీధిలో పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనను శాసనసభ్యునిగా గెలపించినట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానన్నారు. ఇప్పటికే నగరంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించానన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా నగరం పల్లెటూరు వాతావరణంగా ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డెప్యూటీ మేయర్ లయయాదవ్, కార్పొరేటర్లు గుజ్జుల నారాయణరావు, అల్లు చాణక్య పాల్గొన్నారు.

## సామూహిక ఉపనయనాలు

విజయనగరం అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త



ఉపనయన కార్యక్రమం బ్రాహ్మణులకు అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం.అత్యంత భక్తి శ్రద్దలతో నిష్టలతో ఈ కార్యక్రమాన్ని జరుపుకొంటారు. బుధవారం స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సామూహిక ఉపనయనాల కార్యక్రమాన్ని బ్రాహ్మణ సమాఖ్య అత్యంత వైభవోపేతంగా నిర్వహించింది.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది బ్రాహ్మణులకు ఉపనయనాలు జరిగాయి. తదనంతరం పేద ప్రజలకు అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఉన్న బ్రాహ్మణులు ఉపనయనాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచముఖ ఆంజనేయస్వామి ఆల సిబ్బందితో పాటు పలువురు బ్రాహ్మణ సభ్యులు హాజరయ్యారు.

## ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవాలు

బలిజిపేట, మార్చి 20 ప్రభాతవార్త



మండలంలో బుధవారం అంగన్వాడీ పిడి ఎం.ఎన్.రాణి పౌష్టికాహార పక్షోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సుడిగాలి పర్యటన చేసి నాలుగు సెంటర్లను సందర్శించారు. బలిజిపేట మండలంలో పలగర అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాల్లో పాల్గొని ఆ సెంటర్లో ఉన్నటువంటి గర్భిణీ ఆహార పదార్థాలు సక్రమంగా అందుతున్నాయా లేదా ఆమె తెలుసుకున్నారు. బాలింతలకు క్రమ తప్పకుండా ఆహారాన్ని అందిస్తున్నారా లేదా వచ్చిన స్టాకు హాజరు పట్టికను పరిశీలించి అంగన్వాడీ కార్యకర్తలకు సూచనలిచ్చారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సరైన సమయంలో ఆహారం అందేటట్లు చర్య తీసుకోవాలని అంగన్వాడీ కార్యకర్తలకు హెచ్చరించడం జరిగింది. ప్రతి అంగన్వాడీ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. వీరితో పాటు సులేఖ పద్మ, పూర్ణిమ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## భారీగా వైసిపి నుంచి టీడీపీలోకి చేరికలు

పార్వతీపురం, మార్చి 20 ప్రభాతవార్త



గెలుపే ముఖ్యంగా స్థానిక టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్‌చంద్ర ముందుకు దూసుకెళుతున్నారు. బుధవారం పట్టణం జగన్నాథపురంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలో బారీగా మహిళలు, యువకులు చేరారు. వారిని నియోజకవర్గ ఇన్‌చార్జి టీడీపీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ మద్దతు తెలుపుతున్నామన్నారు. అభ్యర్థి విజయేంద్ర గెలుపే లక్ష్యంగా తామందరూ కలిసికట్టుగా పని చేస్తామని అన్నారు. విజయ్‌చంద్ర మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే మహిళలు పెద్దపీట వేశారని, మహిళలు ఎప్పుడూ టీడీపీ పక్షపాతులని అన్నారు. యువతరానికి టీడీపీతోనే భవిష్యత్ అన్న విషయం తెలుసునని, తమ టీడీపీ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. యువతకు ఉద్యోగాలు రావాలంటే టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వమే రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీష్, బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 50 కుటుంబాల టీడీపీలో చేరిక

దత్తిరాజేరు, మార్చి 20 ప్రభాతవార్త



మండలంలోని మరడాం గ్రామ మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి కర్రి అప్పలనాయుడు పైడమ్మ ఆయనతోపాటు మరో 50 కుటుంబాలు టీడీలో చేరారు. వారికి ఉమ్మడి కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావు కండువావేసి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు విసుగు చెందారని శ్రీనివాస గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకురాలు పడాల అరుణమ్మ, గంట్యాడ మాజీ ఎంపిపి కొండలరావు,మండల పార్టీ అద్యక్షుడు చప్ప చంద్రశేఖర్ ప్రదాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు, బెజవాడ బంగారం సలాది గోపి పాల్గొన్నారు.

## అచ్చిమాంబ తీర్థంలో అలరించిన గుర్రపు పందాలు

లక్కవరపుకోట, మార్చి 20 ప్రభాతవార్త




మండలంలోని ఎల్.కోట తలారి గ్రామంలో వెలసిన శ్రీ అచ్చిమాంబ పేరంటాలు తీర్థం రెండవ రోజు వైభవంగా జరిగింది. వర్షం కారణంగా కొంత జనసాంద్రత తగ్గినా వివిధ కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. బుధవారం నిర్వహించిన గుర్రపు పందాలు ఆహుతుల్ని అలరించాయి. జిల్లాస్థాయి పోటీలు కావడంతో వీటిని చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గుర్రాలు ఒకదాని వెంట ఒకటి పురుగులు పెట్టి తమ సత్తా చూపేంచాయి. ఈ పందాలలో గెలుపొదిన వారికి గ్రామ పెద్దలు మరోతి రామారావు గుమ్మడి ప్రసాద్ తదితరులు అందజేశారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

emptpy file:Layout 1 1/1/02 6:19 AM Page 1



# మోహన్‌బాబు బర్త్‌డే సందర్భంగా 'కన్నప్ప' కామిక్ బుక్ రిలీజ్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప... రెండో షెడ్యూల్ ఇటీవల పూర్తయిన సంగతి తెలిసిందే.. తదుపరి షెడ్యూల్ త్వరలో ప్రారంభంకానుంది. కాగా తండ్రి మోహన్‌బాబు పుట్టినరోజు సందర్భంగా విష్ణు మంచు మార్చి 19న కన్నప్ప స్టోరీ బుక్ వాల్యూమ్1ను లాంచ్ చేశారు.. ఇది భక్తకన్నప్ప పురాణకథను కామిక్ రూపంలో చూపిస్తుంది.. ఈవినూత్న ప్రాజెక్టు కన్నప్ప కథను తెలుసుకోవటానికి ఉపయోగపడుతుంది. ఇందులో కన్నప్ప సాహసం, భావోద్వేగం,



ఆధ్యాత్మిక భావనలను చూపించనున్నారు. ఈ కామిక్ పుస్తకంతో విష్ణు భక్తకన్నప్ప చరిత్రను ఈ తరానికి అందుబాటులో ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో డిఎం చేసిన వారికి, వారి చిరునామాకు మెసేజ్ చేసిన వారికి ఉచితంగా పుస్తకాలు అందుతాయని తెలిపారు. విష్ణు మంచు మాట్లాడుతూ, ఈ కథ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. కామిక్ పుస్తకం సినిమాలానే ఉంటుందన్నారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.

# 'కలియుగం పట్టణంలో' ట్రైలర్ లాంచ్

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వరనయంలో విశ్వకార్తికేయ, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం కలియుగం పట్టణంలో... డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతోంది.. ఈమూవీ కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అన్ని బాధ్యతలను రమాకాంత్‌రెడ్డి చూసుకునానసరు.. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, టి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు నిర్మిస్తున్నారు. మార్చి 29న ఈచిత్రం రాబోతోంది.. తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు.



నిర్మాతలు మాట్లాడుతూ, మా కలియుగం పట్టణంలో.. సినిమా అంతా కూడ కడపలోనే తీశామన్నారు. దర్శకుడు రమాకాంత్‌రెడ్డి చెప్పిన కథ నచ్చటంతో ఈప్రాజెక్టును స్టార్ట్‌చేశామని, సినిమా చాలా బాగా వచ్చిందని తెలిపారు.. హీరో విశ్వకార్తికేయ మాకు ఎంతో సపోర్ట్‌చేశారని తెలిపారు. ఈచిత్రాన్నిప్రేక్షకులు సక్సెస్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, సినిమాలో క్రైమ్ ఉంటుందని, అలా అని స్టూడెంట్స్ దాన్ని ఫాలో అవ్వొద్దని అన్నారు. విశ్వకార్తికేయ మాట్లాడుతూ, ఈచిత్రంలో ప్రతిపాత్రకు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. కచ్చితంగా యూనిక్ పాయింట్ అని అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆయుషి పటేల్ తదితరులు మాట్లాడారు.

# 'టిల్లు స్క్వేర్' నుంచి సాంగ్ రిలీజ్

స్టార్‌బాయ్ సిద్ధ జొన్నలగడ్డ 'డీజే టిల్లు' చిత్రంతో సంచలన బ్లాక్‌బస్టర్‌ను అందుకున్నారు ఆ సినిమాలోఆయన పోషించిన టల్లు పాత్ర యువతలో కల్ట్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. టిల్లుగా సిద్ధు పంచిన వినోదాన్ని ప్రేక్షకులు అంత తేలికగా మర్చిపోలేరు. .ఇపుడు డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా టిల్లు స్క్వేర్ ' వస్తోంది.. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రానికి మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించారు.. ఈసినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి టిల్లుని అతని చేష్టలను మళ్లీ వెండితెరపై చూడటం కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈచిత్రం నుంచి తాజాగా ఓ మై లిల్లీ అనే పాట విడుదలైంది..తాజాగా హైదరాబాద్ ఏఎంబి మాల్‌లో అభిమానుల కోలాహలం మధ్య ఈ



వేడుక జరిగింది.. అచ్చు రాజమణి సంగీతం అందించారు.. దర్శకుడు మల్లిక్ రామ్ మాట్లాడుతూ, ఈ పాట అందరికీ నచ్చిందని భావిస్తున్నానని అన్నారు. మాకు మంచి టీం దొరికిందని చెప్పారు.. అందరం కలిసి మంచి అవుట్‌పుట్‌ను తీసుకొచ్చా మన్నా రు. ఈచిత్రం మార్చి 29న థియేటర్లలో విడుదలకానుందని తెలిపారు. హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, ఈచిత్రంపై ప్రేక్షకుల్లో చాలా అంచనాలున్నాయని, అందుకే చాలా జాగ్రత్తగా మొదటి భాగాన్ని మించేలా సినిమాను రూపొందించటం జరిగిందన్నారు.. టిల్లు పాత్ర అలాగే ఉంటుందని కానీ, కథ మాత్రం వేరేలా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అనుపరమ పరమేశ్వరన్, నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, మార్చి 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుం దని తెలిపారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. రామ్ మిరియాల, అచ్చు రాజమణి నేపథ్య

# షాహిద్ కపూర్ 'అశ్వత్థామ ది సాగా కంటిన్యూస్'

పురాణాల్లో అద్భుతమైన పాత్రను ఆ ఆధునిక యుగానికి పరిచయంచేసేందుకు , థ్రిల్లింగ్ జర్నీని ప్రేక్షకులను ఇచ్చేందుకు పూజా ఎంటర్‌టైన్‌మెంట్ సిద్ధమవుతోంది.. షాహిద్ కపూర్ హీరోగా, ఈమాగ్నమ్ ఓవస్‌ను సచిన్‌రవి తెరకెక్కిస్తున్నారు. ఊహకు, వాస్తవాలకు మధ్యఉండే అద్భుతమైన కథను, గాథను అశ్వద్ధామ ది సాగా కంటిన్యూస్' ద్వారా చూపించబోతున్నారు. ఈ అత్యంత



ప్రతిష్టాత్మక చిత్రం హిందీ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో రానుంది.. మహాభారతంలోని చిరంజీవి అయిన ఓ యోధుడు (అశ్వత్థామ) కథను చెప్పబోతోంది.. ఈప్రస్తుత యుగంలో అశ్వత్థామ ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటాడు. అనేది చూపించబోతున్నారు. ఆయన అమరజీవిగా ఇన్నివేల సంవత్సరాలుఎలా బతికి ఉన్నారు అనే పాయింట్‌ను కూడ చూపించబోతున్నామని నిర్మాత జాకీ భగ్నాని తెలిపారు. మేం చేపట్టే ప్రతి ప్రాజెక్టు వినోదం మాత్రమే కాదు.. ప్రేక్షకులను మర్చిపోలేని ఓ అద్భుతమైన అనుభవాన్ని ఇవ్వాలని ప్రయత్నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సచిన్ రవి తదితరులు మాట్లాడారు. పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వాసు భగ్నానీ, జాకీ భగ్నానీ, దీప్షికా దేశ్‌ముఖ్ నిర్మించారు. త్వరలో ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.

# మెగాస్టార్ చిరంజీవి క్లాప్‌తో ఆర్‌సి16..చిత్రం ప్రారంభం

ప్రపంచ వ్యాప్తంగా సుపరిచితుడైన గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, ఆర్‌ఆర్‌ఆర్ ఘన విజయం తర్వాత ప్రేక్షకులను ఆకట్టుకునే కథలను ఎంచుకుంటున్నారు. రామ్‌చరణ్ తన 16వ సినిమా కోసం ఉప్పెన బ్లాక్‌బస్టర్‌తో సంచలనం సృష్టించిన దర్శకుడు బుచ్చిబాబు సానతో కలిసి పనిచేస్తునానసరు. పాన్‌ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సగర్వ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై మెగా బడ్జెట్ హై క్లాస్ ప్రొడక్షన్, సాంకేతిక విలువలతో భారీ కాన్వాయ్‌పై నిర్మిస్తున్న ఆర్‌సి16..తోనిర్మాత వెంకట సతీష్ కిలారు గ్రాండ్‌గా చిత్ర నిర్మాణంలోకి అడుగుపెడుతున్నారు. బుధవారం ఈ చిత్రం టీం, ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖుల సమక్షంలో అద్భుతంగా లాంచ్ అయ్యింది.. మెగాస్టార్ చిరంజీవి









హాజరయ్యారు. గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్, జాన్వీకపూర్‌లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి మెగాస్టార్ క్లాప్ ఇచ్చారు.. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ స్క్రిప్టు అందించారు. బోనీ కపూర్ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. ప్రముఖ దర్శకుడు శంకర్ తొలి షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు.ఏఆర్ రెహమాన్ కూడ పాల్గొన్నారు. దర్శకుడు బుచ్చిబాబు సాన మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవిగారికి, నా గురువు సుకుమార్‌గారికి థాంక్స్ అని అన్నారు. ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటానని అన్నారు. ఏఆర్ రెహమాన్‌గారితో కలిసి పనిచేయాలనే నా కోరిక నాకు రెండో చిత్రంతోనే లభిస్తుందని ఊహించలేదన్నారు. సుకుమార్ మాట్లాడుతూ, బుచ్చికి సబ్జెక్టు మీద నమ్మకం ఉందని, కష్టపడి పనిచేస్తాడని అన్నారు. కథ విన్న తర్వాత చరణ్ ఒకే చెప్పారని అన్నారు. రామ్‌చరణ్ మాట్లాడుతూ, రెహమాన్ సార్ చెప్పినట్టు బుచ్చి నిజంగా క్రేజీ మాన్ అని అన్నారు. స్క్రిప్టును సొంతం చేసుకుని కథలో లీనం చేస్తారన్నారు. ఇంత పెద్ద టీంను పొందటం అంత సులభం కాదని అన్నారు. సుకుమార్‌గారి బెస్ట్ ప్రొటీజ్ బుచ్చిబాబుతో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. జాన్వీకపూర్ మాట్లాడుతూ, నా కెరీర్ ప్రారంభం దశలో నేను ఇష్టపడే, ఆరాధించే చాలా మంది వ్యకుతలతో స్టేజ్‌పై ఉండటం చాలా ఆనందంగా ఉందన్నారు. దీన్ని ఆశీర్వాదంగా భావిస్తానని తెలిపారు. బుచ్చి కళ్లలో క్రేజీ, ప్యాషన్ కన్పించాయని, టీంలో భాగమైనందుకు ఆనందంగా ఉందని, నేను మీ అందరిరనీ గర్వపడేలా చేస్తానని ఆశిస్తున్నానని తెలిపారు. బోనీకపూర్ మాట్లాడుతూ, హైదరాబాద్ నాకు రెండో ఇల్లు అని, ఇక్కడే దాదాపు 10-12 సినిమాలు చేశానని అనానసరు. తెలుగులోకూడా 3,4 సినిమాలు చేశానని గుర్తుచేశారు. ఈసినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. బుచ్చిబాబు అద్భుతమైన సినిమా తీస్తాడని నమ్ముతున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత నవీన్‌యెర్నేని తదితరులు మాట్లాడారు.

# అరుణ్ ఆదిత్య-అప్సర రాణి జంటగా కొత్త సినిమా

అరుణ్ ఆదిత్య, అప్సర రాణి జంటగా సెల్యూలాయిడ్ ఇండియా ప్రై.లి బ్యానర్‌పై కృష్ణబాబు దర్శకత్వంలో కొత్త సినిమా ప్రొడక్షన్ నెం1 ప్రారంభోత్సవం ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలో జరిగింది. జస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దర్శకుడు వి.సముద్ర తొలిషాట్‌కు గౌరవదర్శకత్వం వహించారు.. ప్రముఖ రైటర్ పరుచూరి గోపాలకృష్ణ హీరోయిన్‌పై క్లాప్ ఇచ్చారు. తొలిషాట్‌కు సంగీత దర్శకురాలు ఎంఎం శ్రీలేఖ కెమెరా స్విచ్చాన్ చేశారు..



తెలంగాణ స్టా బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం ,కృష్ణమోహన్‌రావు, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ కార్యక్రమంలో కార్యక్రమంలో దర్శకుడు కృష్ణబాబు మాట్లాడుతూ, ఏప్రిల్ 20 నుంచి 10 రోజులపాటు షెడ్యూల్ చేస్తామని అన్నారు. కథ బాగా వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో అప్సరరాణి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వెంకటేష్, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి సిఎన్ గోపీనాథ్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

# సుహాస్ హీరోగా దిల్‌రాజు ప్రొడక్షన్స్ మూవీ

ప్రముఖ నిర్మాణ సంస్థ దిల్‌రాజు ప్రొడక్షన్స్ ఇపుడు క్రేజీ చిత్రాలను నిర్మిస్తోంది.. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమానురూపొందిస్తున్న ఈ నిర్మాణ సంస్థలో సుహాస్ హీరోగా ఓ సినిమాను నిర్మిస్తున్నారు. దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం4గా గత ఏడాది ఈచిత్రం ప్రారంభమైంది.. ఇందులోసంకీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. నిర్మాత శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్సితారెడ్డి సమర్పిస్తున్నారు. తాజాగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. మే 24న ఈచిత్రం విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. సుహాస్ మాట్లాడుతూ, మేం ఈచిత్రంలో అద్భుతమైన కామెడీతో వేడి పుట్టించ టానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దీనికి సంబం ధించిన పోస్టర్‌ను యూనిట్ విడుదల చేసింది. పోస్టర్ ఆకట్టుకుంటోంది. త్వరలోనే టైటిల్‌ను ప్రకటిస్తామని తెలిపారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.



**హీరో శ్రీవిష్ణుప, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ. శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'ఓం భీమ్ బుష్'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. వి.సెల్యూలాయిడ్, సునీల్ బలుసు కలిసి నిర్మిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది. ఈచిత్రం మార్చి 22న విడుదల కానుంది. ఈనేపథ్యంలోహీరో శ్రీవిష్ణు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**



## హిలేరియస్ ఎంటర్‌టైనర్: హీరో శ్రీవిష్ణు

ఇందులో కొత్తపాయింట్, ఐడియాచెప్పటం జరిగింది.. ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని పాయింట్.. చాలా సార్లు కొత్త పాయింట్ దొరికినపుడు ఒకే జోనర్‌కి కట్టుబడి ఉండిపోతాం.. మేంచెప్పే కొత్త పాయింట్ రివీల్ అయినపుడు ఆడియెన్స్ తప్పకుండా ఎంటర్‌టైన్ అవుతారు. ఆ సమయానికి కథలో మా పాత్రల పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ సినిమా చూస్తున్న ఆడియెన్స్ మాత్రం హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తారు. మొదట్లో రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం.. నేను మాత్రం ఓం భీం బుష్ వైపే ఉన్నాను.. ఇది చాలా క్యాచీ టైటిల్. అందరూ కూడ దీనికి ఫిక్స్‌అయ్యారు.. ఈచిత్రం పాయింట్ ఇప్పటి వరకు ఎక్కడా రాలేదు. ఇందులోమిస్టరీ, థ్రిల్, ఇలా అన్నీ ఎలిమెంట్స్ ఉంటాయి. ఇవన్నీఎలా వర్కవుట్ అవుతాయో ప్రేక్షకులు చూస్తున్నపుడు తెలుస్తుంది. అయితే ఎంటర్‌టైన్‌మెంట్ పక్కాగా ఉంటుంది. సమయం ఉంది కాబట్టి ప్రీమియర్స్ చేయాలనే ఆలోచన ఉంది.. కొత్తగా 'శ్వాగ్' దాదాపు పూర్తయింది.. దీంతో పాటు ఓ థ్రిల్లర్ మూవీ చేస్తునానను. అలాగే గీతా ఆర్ట్స్‌లో ఒక సినిమా ,కోనగారితో ఒక సినిమా చేస్తున్నాను.

# 'ఆయ్' నుంచి తొలిపాట రిలీజ్



జిఎ2 పిక్చర్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం9గా రూపొందుతున్నచిత్రం ఆయ్... నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తునానసరు. అంజి కంచిపల్లి ఈచిత్రంతో దర్శకుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బన్నీ, విద్యా కొప్పినీడి ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ఆయ్ సినిమాకు సంబంధించిన పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే ఫస్ట్‌లుక్‌కు మంచిస్పందన వచ్చింది.. ఈచిత్రం నుంచి ఆకట్టుకునేలా మెలొడీ ఆఫ్ ది సీజన్ అన్పించేలా సూఫియానా.. అనే పాటను మేకర్స్ విడుదలచేశారు.. రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నారు. అందమైన లొకేషన్స్, బ్యాగ్రౌండ్‌తో అలరించే గోదావరి అందాలు, నార్నేనితిన్, నయన్ సారిక మధ్య కెమిస్ట్రీ మైమరపించేలా ఉంది.. ఈచిత్రం ప్రారంభం నుంచి వైవిధ్యంగా ప్రమోషన్స్ నిర్వహిస్తన్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో ఈచిత్రం రాబోతోంది.

# 'మెర్సి కిల్లింగ్' ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్

సాయి సిద్ధార్థ్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కిన సినిమా మెర్సి కిల్లింగ్.. సాయికుమార్, పార్వతీశం, ఐశ్వర్య, హారిక ప్రధాన పాత్రలోన్ల సిద్ధార్థ్ హరియల, మాధవి తాలబత్తుల నిర్మిస్తున్నారు. ఈసినిమాను వేదుల బాల కామేశ్వరి సమర్పిస్తున్నారు. సూరపల్లి వెంకటరమణ దర్శకత్వం వహిస్తున్నారు. ఎంఎల్ రాజా సంగీతం అందిస్తున్నారు. తాజాగా



ఈచిత్రం ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ను యువ హీరో ఆకాష్ పూరి విడుదల చేశారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ, కాన్సెప్ట్ బాగుందన్నారు. ఈచిత్రం మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఆధారంగా తెరకెక్కిన చిత్రమని మేకర్స్ తెలిపారు. స్వేచ్ఛ అనే అనాథ బాలిక తనకు న్యాయం జరగాలంటూ ఈ కథ ప్రారంభం అవుతుందని దర్శకుడు తెలిపారు.

# ప్రభుదేవా 'ప్రేమికుడు' రీరిలీజ్

కేటి కుంజుమోహన్ నిరానమతగా, ఎస్.శంకర్ దర్శకత్వంలో ఏఆర్ రెహమాన్ సంగీతం అందించగా డాన్సర్ యాక్టర్ ప్రభుదేవా అందాలనటి నగ్మ నటించిన చిత్రం ప్రేమికుడు.. ఇపుడు ఇది రీరిలీజ్‌కు రాబోతోంది.. ఈసినిమా రిలీజ్ నిర్మాతలుగా రమణ, మురళీధర్ వ్యవహరిస్తున్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, కోశాధికారి రామసత్యనారాయణ, దర్శకుడు ముప్పలనేని శివ, శివనాగు నర్రా, శోభారాణి, నిర్మాతలు రమణ, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు. ముప్పలనేని మాట్లాడుతూ,



30 ఏళ్ల క్రితం వచ్చిన ప్రేమికుడు సినిమా ఇపుడు రీరిలీజ్ అవ్వటం చాలా ఆనందంగా ఉందన్నారు.. ఇపుడు మళ్లీ ప్రేక్షకులను అలరిస్తుందని అన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ఈసినిమా రీరిలీజ్‌లో కూడా మంచి విజయం అందుకుంటుందని చెప్పారు. శివనాగు, రమణ, మురళీధర్ తదితరులు మాట్లాడారు.

## ఘనంగా పంచముఖ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట

ఇచ్ఛాపురం, మార్చి 20 ప్రభాతవార్త



స్థానిక డబ్బూరివీధి జంక్షన్‌లో పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. దక్షిణ కాళీమాత ఆలయ వార్షికోత్సవ సందర్భంగా సమీపంలో పంచ ముఖ ఆంజనేయ విగ్రహాన్ని నిర్మించారు. విశిష్ట పూజ, హారతి, హోమం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

## ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి



ఇచ్ఛాపురం, మార్చి 20 ప్రభాతవార్త

ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ మన్‌జీర్ జిలాని సమూన్ కోరారు. ఆయన స్థానిక నియోజకవర్గ రిటర్నింగ అధికారి కార్యాలయాన్ని పరిశీలించారు. భద్రత బలగాలతో సమీక్షించారు. నామినేషన్ల సమయంలో రిటర్నింగ్ కార్యాలయానికి వచ్చే వాహనాలు లోపలకు అనుమతించే అభ్యర్థుల సంఖ్య తదితర అంశాలపై సాధ్యసాధ్యాలను పరిశీలించారు. కంట్రోల్ రూంలో విధులు సక్రమంగా నిర్వహించాలని, బిఎల ఓలు, ఇతర రూట్ ఆఫీసర్లు, ఎంసీసీ ఆఫీసర్ల ఫ్లయింగ్ స్క్వాడ్, సెక్టార్ ఆఫీసర్లు, బూత్ ఆఫీసర్ల ఫోన్ నెంబర్లుతో సిద్ధంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని అందుబాటులో ఉంచాలని చెప్పారు. అనంతరం పురుషోత్తపురం సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఒడిశా బోర్డర్ కావడంతో నిఘా మరింత పటిష్టంగా ఉండాలని అన్నారు. 299 పోలింగ్ స్టేషన్లు ఉన్న నియోజకవర్గంలో 80 వరకు సమస్యాత్మకంగా,అత్యంత సమస్యాత్మక ప్రాంతాలు ఉండడంతో మరోసారి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాలని ఆదేశించారు.ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఉండాలని సూచిం చారు దాసన్నపేట జంక్షన్ నుంచి బస్టాండ్ వరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ పర్యటనలో నియోజ కవర్గ ఎన్నికల అధికారి సుదర్శన దొర, తహశీల్దార్ అప్పారావు, డిఎస్పీ నాగేశ్వరరెడ్డి, సీఐ ఇమ్మాన్యూ యెల్ రాజు,టౌన్ ఎస్సై సత్యన్నారాయణ, రూరల్ ఎస్సై లక్ష్మణరావు, కవిటి ఎస్సై రాము, పాల్గొన్నారు.

## సన్యాసిపుట్టుగలో ఘనంగా వెంకటేశ్వర ఆలయ ప్రతిష్ట

ఇచ్ఛాపురం, మార్చి 20 ప్రభాతవార్త



మండలం కేశుపురం పంచాయతీ సన్యాసి పుట్టుగ గ్రామంలో ఘనంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. నాలుగు రోజుల పాటు ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. జలయాత్ర, ధాన్యాదివాసం, హోమాలు, అభిషేకాలు, విశేష పూజలు, మండపారాధన నిర్వహిస్తు న్నారు.ఎమ్మెల్యే బెందాళం అశోక్ పూజల్లో పాల్గొన్నారు.

## తక్కువ కాంతిలో ఫోటోగ్రఫీ ప్రమాణాలతో రియల్‌మీ నార్జో 70 ప్రో 5జీ రూ.18,999 నుంచి ప్రారంభం

టెక్కలి, మార్చి 20 ప్రభాతవార్త

రియల్‌మీ అనేది భారతదేశంలో అత్యంత నమ్మదగ్గ స్మార్ట్‌ఫోన్. ఇది రియల్‌మీ నార్జో అనేది ఒక స్టైలిష్ స్మార్ట్‌ఫోన్. అది మెరుగైన వినియోగదారుని అనుభవాన్ని ఇస్తుంది. భారతదేశంలో 16 మిలియన్ల వరకు పెరుగుతున్న వినియోగదారులను కలిగి ఉన్న రియల్‌మీ నార్జో తరువాత తరం స్మార్ట్‌ఫోన్‌లను సూచిస్తోంది. ఈ పరికరాలు మెరుగైన టెక్నాలజీ ప్రీమియం ఫిచర్స్‌తో వినియోగదారుల వ్యక్తిగత అభిప్రాయాన్ని తెలియజేస్తూ కర్వ్‌లో ముందు ఉండడానికి వినియోగదారులకి సహాయం చేస్తోంది. కొత్త రియల్‌మీ నార్జో 70 ప్రో 5జీ తక్కువ కాంతిలో కూడా ఫోటోలు తీయగలిగే ప్రమాణాలను కలిగి ఉంది. ఇది రియల్‌మీ ఆధునీకరణ, గొప్పతనాన్ని మరింత ప్రమాణాలను కలిగి ఉంది. ఇది రియల్‌మీ ఆధునీకరణ, గొప్పతనాన్ని మరింత మెరుగైన విధంగా చేస్తోంది.

## స్వతంత్ర అభ్యర్థిగా సువ్వారి గాంధీ



ఆముదాలవలస, మార్చి 20 ప్రభాతవార్త

వైకాపా టికెట్ ఆశించి భంగపడ్డ సువ్వారి గాంధీ ఆ పార్టీకి రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలబడాలని నిర్ణయించారు. అందులో భాగంగా నియోజకవర్గంలోని పొందూరు మండలం రాపాక గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉంటున్నట్లు ప్రకటించి ఎన్నికల శంఖారావం పూరించి బుధవారం బుధవారం ప్రచారాన్ని ప్రారంభించారు. రాపాక గ్రామంలో మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, యువతతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలో కుటుంబ రాజకీయాలతో భ్రష్టు పట్టిపోయిందన్నారు. అవినీతి రాజకీయాలకు వ్యతిరేకంగా బావ బామ్మర్దుల అవినీతిపై ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతానన్నారు. గడచిన కొన్ని దశాబ్దాలుగా నియోజకవర్గంలో జరుగుతున్న కుటుంబ రాజకీయాలు అవినీతి అక్రమాలపై అలుపెరగని పోరాటం చేస్తానన్నారు. ఆముదాలవలస ఆత్మగౌరవం కోసమే తాను పోటీ చేస్తున్నానని తెలిపారు. కుటుంబ రాజకీయాలకు చరమగీతం పాడి ఆత్మ గౌరవాన్ని నిలబెడతానన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గుడ్ మార్నింగ్ పాతపట్నం

పాతపట్నం, మార్చి 20 ప్రభాతవార్త



పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయులు వైఎస్సార్ సీపీ యువ నాయకులు రెడ్డి శ్రావణ్, రెడ్డి ఓం శ్రీకృష్ణ బుధవారం పాతపట్నం బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో గుడ్ మార్నింగ్ పాతపట్నం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ మరియు ఓం శ్రీకృష్ణలు స్థానిక ప్రజలను కలిసి 2024 సార్వత్రిక ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ వైఎస్సార్ సీపీ అభ్యర్థి రెడ్డి శాంతికి మీ మద్దతు తెలపాలని కోరుతూ మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో మళ్లీ గెలిపించాలని వారిని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా శ్రీకృష్ణ ఆలయ ప్రతిష్ట మహోత్సవం



కంచిలి, మార్చి 20 ప్రభాతవార్త

కంచిలి మండలం పోలేరు గ్రామంలో శ్రీకృష్ణ విగ్రహ ఆలయ ప్రతిష్ట మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ ప్రతిష్ట మహోత్సవంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, రైతు భరోసా కేంద్ర అధ్యక్షులు లడ్డుకేశవపాత్రో, మండల జెసిఎస్ అధ్యక్షులు కొనపల సురేష్, సర్పంచ్ మల్లాపురెడ్డి పద్మావతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవు

వీరఘట్టం, మార్చి 20 ప్రభాతవార్త

10వ తరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖా ధికారి జి.పగడాలమ్మ అన్నారు. బుధవారం మండలంలో పలు పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా తనను కలిసిన విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో 66 కేంద్రాలలో పరీక్షలు జరుగుతున్నాయని ఈ కేంద్రాల్లో ఇప్పటికే 144 సెక్షన్ అమల్లో ఉందని అన్నారు. అధికారులు కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని ఆమె అన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా అన్ని కేంద్రాల్లో మౌళిక సదుపాయాలను కల్పించమని అన్నారు.

## కన్నుల పండుగగా శ్రీవేంకటేశ్వరుని కళ్యాణం

సంతబొమ్మాళి, మార్చి 20 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమిత శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏటా వార్షికోత్సవం సందర్భంగా వేద పండితులచే స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహిస్తు న్నారు. ముందు రోజు సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను సంతబొమ్మాళి పురవీధుల్లో తిరువీధి నిర్వహించి బుధవారం విఘ్నేశ్వరపూజ, పుణ్యావచన, అంకురార్పణ, మండప ఆరాధన, సహస్ర నామ పూజ కార్యక్రమం చేశారు. సంతబొమ్మాళి పండితులు బంకుపల్లి వెంకన్నబాబు ఆధ్వర్యంలో వేద పండితులు అంపోలు గోపాలకృష్ణశర్మ, మాపూడూరు విజయబాబు స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిపించారు. కోటబొమ్మాళి వాస్తవ్యులు బోయిన గోవిందరాజులు దంపతులు సౌజన్యంతో ప్రతి ఏటా ఈ స్వామి వారి కళ్యాణం దగ్గరుండి జరిపించడం విశేషం. అలాగే గ్రామస్తులు, వందలాది మంది శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తులు ఈకళ్యాణంను తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాత్రి వేళ భజన కాలక్షేపం జరిగింది.

## రాజాంలో వైభవ్ జ్యూయలరీ షోరూం ప్రారంభం



రాజాం, మార్చి 20 ప్రభాతవార్త

రాజాం పట్టణంలోని శ్రీసీతారామ కాంప్లెక్స్, పాలకొండ రోడ్‌లో బుధవారం వైభవ్ జ్యూయలరీ 14వ షోరూంను సీతారామ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సి.ఐ.జగన్నాధస్వామి విశిష్ట అతిథిగా హాజరై ప్రారంభించగా వైభవ్ సంస్థల సిఎండి భారత మల్లికా రత్నకుమారి గ్రంధి, అమరేంద్ర గ్రంధి, సీఓఓ గొంట్ల రాఖాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింధూరి వెంకటేష్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథులు మాట్లాడుతూ రాజాం పట్టణవాసులకు సుపరిచితమైన విశాఖపట్నం వైభవ్ జ్యూయలర్స్ తమ విస్తృతమైన శ్రేణి మరియు అద్భుతమైన పనితనం గల ఆభరణాలను ఇప్పుడు రాజాం మరియు చుట్టుప్రక్కల ఉన్న వినియోగదారులకు అందించడం శుభపరిణామమని ప్రశంసించారు. ఈ సందర్భంగా వైభవ్ సంస్థల సిఎండి భారత మల్లికా రత్నకుమారి గ్రంధి మాట్లాడుతూ వినియోగదారులకు 916 హాల్ మార్క్‌డ్ బంగారు ఆభరణాలు, సర్టిఫైడ్ డైమాండ్స్, ఫైన్ జ్యూయలరీ, స్టెర్లింగ్ సిల్వర్ వస్తువులు, సాధారణ వెండి వస్తువులు మరియు జ్యూయలరీ అందించాలనే ఉద్దేశ్యంతో నేడు తమ వైభవ్ జ్యూయలరీ 14వ షోరూంను రాజాంలో ప్రారంభించుచున్నామని తెలిపారు.



## శతశాతం మహిళా ఓటు మీ పిల్లల భవిష్యత్తుకు చోటు ఏపీఎం పైడి కూర్మారావు




ఆముదాలవలస, మార్చి 20 ప్రభాతవార్త

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికల విధానంలో శతశాతం మహిళా ఓటే మీ పిల్లల భవిష్యత్తుకు చోటు అని వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. బుధవారం మండల పరిధిలో గల సైలాడ, గాజుల కొల్లివలస, శ్రీనివాసాచార్యులపేట మరియు చింతలపేట గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వయోజనులంతా తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు మీ పిల్లల భవిష్యత్తు కోసం మంచి వ్యక్తులను ఎన్నుకోవడానికి అందరూ పోలింగ్ రోజున మీ ఓటునే వజ్రాయుధంగా మలచుకోవాలని సూచించారు. తమ కుటుంబ సభ్యులతో పాటు స్వయంశక్తి సంఘాలు గ్రామ సంఘాలలో అర్హత గల వారందరినీ ఓటర్లుగా చేర్పించుకుని పోలింగ రోజు క్రమశిక్షణగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అన్ని గ్రామ సంఘాలలో కూడా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకుల వారి సూచనల మేరకు స్వీప్ యాక్టివిటీస్, సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రాల్ పార్టిసిపేషన్ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. మండల పరిధిలో గల అన్ని ప్రభుత్వ రంగ కార్యాలయాలు, కళాశాలలు, బ్యాంకులు, పోస్టాఫీసులు, బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్ తదితర ప్రజలు ఎక్కువగా సంచరిస్తున్న ప్రాంతాల్లో పోస్టర్లను అంటించి, స్వయంశక్తి సంఘ మహిళలతో ర్యాలీలు నిర్వహించి ఓటర్లుకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు ఉమా రామప్పడు, వివో ఏలు జుజాత, గురుమూర్తి, సుశీల, కళ్యాణితో పాటు గ్రామ సంఘం లీడర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణలో భాగస్వాములు కావాలి

### రాజకీయ ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలాని సమూన్

శ్రీకాకుళం, మార్చి 20 ప్రభాతవార్త



కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్క రాజకీయ పార్టీ భాగస్వాములై సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఆయా పార్టీల ప్రతినిధులకు సూచించారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సన్నద్ధతపై గుర్తింపు పొందిన రాజకీయపార్టీ ప్రతినిధులతో 38వ వారపు సమీక్ష కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను నిష్పక్షపాతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో వివిధ రకాల పర్మిషన్ల కొరకు సువిధ యాప్ ద్వారా ఎలా ధరఖాస్తు చేసుకోవాలనే విషయంపై ఆయా పార్టీల ప్రతినిధులకు వివరించారు. జిల్లాలో ఎక్కడైనా అధికారులు కానీ, పార్టీల ప్రతినిధులు కానీ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే సి.విజిల యాప్ ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ టోల్‌ఫ్రీ నెంబర్ 1950 లేదా కాల్ సెంటర్ నెంబర్ 18000425662‌5కు కాల్ చేసి తెలిపితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి ఓటర్ల జాబితాలో తొలగింపులు, మార్పులు ఉండవని, వాటి కోసం వచ్చే ధరఖాస్తులను పరిశీలించడం జరగదని చెప్పారు. జాబితాలో కొత్తగా పేర్లు చేర్చడానికి, ఒక చోట నుంచి మరోచోటుకి బదిలీకి మాత్రమే అవకాశం ఉందని అన్నారు. 85 ఏళ్లు దాటిన వారు జిల్లాలో 11455 మంది, దివ్యాంగ ఓటర్లు 21486 మంది ఉన్నారని వీరు ఫారం 12డి సమర్పించడం ద్వారా ఇంటి నుంచే ఓటు వేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఇది తప్పనిసరి కాదని పోలింగ్ కేంద్రానికి వచ్చి కూడా వారు ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, రౌతు శంకరరావు (వైఎస్సార్‌సీపీ), పిఎంజె బాబు (టీడీపీ), సురేష్‌సింగ్ (బిజెపి), డి.గోవిందరావు (సిపిఎం), లాస సోమేశ్వరరావు (బిఎస్‌పి) తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసమే పొత్తులు



కోటబొమ్మాళి, మార్చి 20 ప్రభాతవార్త

రాష్ట్ర భవిష్యత్తు కోసమే తెలుగుదేశం పార్టీ భారతీయ జనతాపార్టీ, జనసేన పార్టీలతో పొత్తు పెట్టుకోవడం జరిగిందని టెక్కలి శాసనసభ్యుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడులు అన్నారు. బుధవారం మండలంలోని ఎండపేట, సోమనాథపురం, కొండపేట, కిట్టయ్యపేట, పట్టుపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు విసిగిపోయారని, రాజకీయ కక్షలతో రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. త్వరలో రాక్షస పాలనకు అంతమయ్యే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. గ్రామాల పొలిమేరలో ప్రజలంతా అచ్చెన్నాయుడుకు, రామ్మోహన్‌నాయుడులకు స్వాగతంపలికి పూలదండలతో ముంచెత్తారు. మహిళలు హారతులిచ్చి నుదుటన కుంకుమ దిద్దారు. వారిరువురు ఇంటింటికి వెళ్లి ప్రజలను అప్యాయంగా పలకరించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలుగుదేశం పార్టీకి ఆదరించాలని వారు కోరారు. వైకాపాలో అభివృద్ధి శూన్యమని ఈ గ్రామాలకు టీడీపీ హయాంలోనే వేసిన రోడ్లు తప్ప ఈ ప్రభుత్వంలో తట్టెడు మట్టి కూడా వేయలేదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస పోయారన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, కర్రి అప్పారావు, తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు, గొండు లక్ష్మణరావు, సంతబొమ్మాళి, నందిగాం మండల పార్టీ అధ్యక్షులు జీరు భీమారావు, పినకాన అజయ్‌కుమార్, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, పాగోటి ముత్తురాజు, అచ్చెయ్యరెడ్డి, మెట్ట మోహన్ తదితరులు ఉన్నారు.

### వైకాపాను వీడి టీడీపీలోకి..:

మండలంలోని పలు గ్రామాలకు చెందిన వైకాపా కార్యకర్తలు అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడుల సమక్షంలో వైకాపాను వీడి టీడీపీలో చేరారు. ఈ మేరకు కన్నేవలస పంచాయతీ చుట్టుగుండం గ్రామం నుంచి నాగళ్ల రమణ, ముద్ద బారికివాడు, పిట్ట ఎర్రయ్య, డొక్కరి కర్రయ్య, మోహన్, సైని హరిప్రసాద్, నాయుడు, పట్టుపురం పంచాయతీ సోమనాథపురం తదితర పంచాయతీల నుంచి జాడ శంకరరావు, జాడ బారికివాడు, బొడ్డపు అప్పలరాజు, దాసరి రుద్రయ్య, రామారావు, మన్మథరావు, శివ, లండ రామారావు, బొమ్మాళి చిన్నప్పుడు, బొడ్డాపు గోవింద, అప్పలస్వామి, సింహాచలం, దాసరి ఆనంద్ మరియు 20 కుటుంబాలు అక్కయ్యవలస గ్రామం నుంచి రావాడ నూకయ్య ఆధ్వర్యంలో 25 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడులు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## కిచ్చాడలో ఫ్లాగ్ మార్చ్

కురుపాం, మార్చి 20 ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు నిర్భయంగా ఓటు వేసే విధంగా కురుపాం మండలంలో కిచ్చాడ గ్రామంలో కేంద్ర అదనపు బలగాలతో ఎల్విన్ పేట సి.ఐ సత్యనారాయణ, ఎస్.ఐ షణ్ముఖరావు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

శ్రీకాకుళం వార్త



## తెదేపాను వీడి వైకాపాలోకి



కోటబొమ్మాళి, మార్చి 20 ప్రభాతవార్త

మండలంలోని నీలంపేట పంచాయతీకి చెందిన నీలంపేట, సోమనాథపురం గ్రామాలకు చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సమక్షంలో వైకాపాలో కలిసారు. ఈ మేరకు బొట్ట చిన్నప్పుడు, పిట్ట అప్పయ్య, పల్ల రాజారావు, బుర్లి సూర్యనారాయణ, కొల్లి రాము, బొట్ట అప్పలరాజు, బొమ్మాళి తవిటయ్య, కొర్రాయి చిన్నారావు, వంజరాపు సన్యాసిరావు, మాసాపొత్తుల వేణు, బొట్ట కృష్ణ, బొడ్డాపు చిన్నారావు, తుల దేవుడు, సిరిగిడి బాలరాజు, గుమ్మడి రామస్వామి, గుమ్మడి అప్పలస్వామిలో పాటు వంద కుటుంబాలు చేరారు. వీరందరికీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారంతా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైస జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాన్ని మెచ్చి వైకాపాలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, పట్టుపురం ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డు చెంచులు, ఎఎంసి ఉపాధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## పనుల పర్యవేక్షణ తప్పనిసరి




కోటబొమ్మాళి, మార్చి 20 ప్రభాతవార్త

వేతనదారులు పని చేసేటప్పుడు ఏపీఓ, ఈసీ, టిఎ, ఎఫ్ఎ రెండు పూటలా పర్యవేక్షణ తప్పనిసరి అని డ్వామా పీడీ జి.వి.చిట్టిరాజు కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మార్చి చివరినాటికి ప్రతి కుటుంబానికి వంద రోజుల పని పూర్తి చేయాలన్నారు. ఆదివారం కూడా పని కల్పించాలన్నారు. ప్రతి వేతనదారుకు సరాసరి 258 రూపాయలు అందే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. 2024-25 సంవత్సరంనకు గాను పనులు గుర్తించాలన్నారు. ఫోరం పనులు, కూరగాయల సాగు, బండ్ ప్లాంటేషన్ తదితర పనులు గుర్తించాలన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో ఏపీడీ శైలజ, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాల ఏపీఓలు జి.హరిప్రసాద్, వాసునాయుడు, ఈసీలు టి.రాంబాబు, యు.ధర్మారావు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, సిబ్బంది పాల్నొవారిలో ఉన్నారు.

## పూజారికి జన్మదిన శుభాకాంక్షలు

కోటబొమ్మాళి, మార్చి 20 ప్రభాతవార్త



మండలం హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యనారాయణకు బుధవారం పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, సంతబొమ్మాళి మాజీ జెడ్పీటీసీ బాడాన రమణమ్మ, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి, తంగుడు సునీల్, మాజీ సర్పంచ కోనారి సింహాచలం, టిఎన్‌టియుసి టెక్కలి నియోజక వర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, బెండి అన్నపూర్ణ, వాన లక్ష్మి తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## కొత్తూరులో జిల్లా ఎస్పీ జీఆర రాధిక ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్

### ప్రజల్లో ధైర్యం నింపేందుకు పోలీసుల ఫ్లాగ్‌మార్చ్-సరిహద్దు మాతల చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు పరిశీలించిన ఎస్పీ



కొత్తూరు మార్చి 20 ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడంతో పాటు ప్రజలు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే భరోసా కల్పించడమే లక్ష్యంగా కొత్తూరులో రైల్వే రిజర్వ్ పోలీసు దళాలతో కలిసి బుధవారం జిల్లా ఎస్పీ జీఆర్ రాధిక, అడిషనల ఎస్పీ టీపీ విఠలేశ్వరరావు, టెక్కలి డిఎస్పీ బాలచంద్రారెడ్డి, స్థానిక సీఐ ఆర్.వేణుగోపాల్, కొత్తూరు, హిరమండలం, ఎస్సైలు ఎం.ఎ.అహమ్మద్, నారాయణస్వామి ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాధిక మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాపూరితమైన వాతావరణంలో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు. అందుకు కావల్సిన సహకారం మా పోలీసుల నుంచి ఎల్లప్పుడూ ఉంటుందని తెలుపుతూ అటువంటి వాతావరణం మేము కల్పిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు చేపడితే అటువంటి వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. అదే విధంగా కొత్తూరు నాలుగు రోడ్ల కూడలి నుంచి నివగాం ప్రధాన రహదారి మార్గంలోని శ్రీవెంకటేవ్వరస్వామి ఆలయం వరకు పోలీస్ కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. అనంతరం ఒడిషా సరిహద్దు మాతల చెక్‌పోస్టును సందర్శించి వాహనాల తనిఖీలు నిర్వహించి వాహన చోదకులకు రోడ్డు భద్రత గురించి వాహన చోదకులకు ఆమె పలు సూచనలు చేశారు.

## నన్ను గెలిపించండి విశాఖను అభివృద్ధి చేస్తాను : కెఏపాల్

శృంగవరపుకోట, మార్చి 20 ప్రభాతవార్త :




విశాఖ ఎంపిగా నన్ను గెలిపిస్తే విశాఖను అభివృద్ధి చేస్తానని ప్రజాశాంతి పార్టీ పార్టీ అధ్యఓఉడు కె.ఎ పాల్ తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని క్రైస్తవులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో విశాఖ నుంచి ఎంపిగా పోటీ చేస్తున్నానని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నన్ను గెలిపిస్తే విశాఖ పార్లమెంటు పరిధిలో ఉన్న ఎస్.కోటతో అన్ని నియోజకవర్గాలను నా సొంత సొమ్ముతో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.



నరసన్నపేట మండలం నడగాం శ్రీశ్రీశ్రీ కోదండరామస్వామి ఆలయం నుంచి ఉత్సవ మూర్తులను పల్లకిలో కళ్యాణంకు తీసుకు వెళ్తున్న భక్తులు ఎల్.త్రినాధరావు,సర్పంచ ప్రతినిధిరవికుమార్, భక్తులు పాల్గొన్నారు. -ప్రభాతవార్త-జలుమూరునరసన్నపేట

21-3pg10.qxd:21-3pg10.qxd 1/1/02 5:50 AM Page 1






### ఐపిఎల్ 17 సీజనులో

# స్మార్ట్ రీప్లేస్ సిస్టమ్

## హాక్ ఐ గ్రాఫిక్స్‌తో స్పష్టమైన పిక్చర్లు

## నిర్ణయాల్లో కచ్చితత్వం, వేగాన్ని పెంచేలా సరికొత్త టెక్నాలజి

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటే యావత్ ప్రపంచ క్రికెట్ అభిమానులకు పండుగ లాంటిది. ఇదే సమయంలో ఈ మ్యాచ్‌లు నరాలు తెగే ఉత్కంఠను సైతం అందిస్తాయి. ఈ నెల 22 నుండి ప్రారంభం కాబోతున్న ఐపీఎల్-2024కు సంబంధించి 17 సీజన్ కోసం అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తూ టెన్షన్ తట్టుకోలేకపోతున్నారు. అటువంటి క్రికెట్‌లో ఒక్క పరుగు, ఒక్క వికెట్, ఒక్క క్యాచ్ కూడా మొత్తం మ్యాచ్ స్వరూపాన్నే మార్చేస్తాయి. ఇలాంటి క్రికెట్ లీగ్‌లో అంపైర్ నిర్ణయం అత్యంత కీలకమవుతుంది. అంపైర్ తీసుకునే ఒక తప్పుడు నిర్ణయం మ్యాచ్‌నే కాదు టైటిల్‌ను కూడా దూరం చేయవచ్చు. ?లాంటి పొరపాట్లకు తావు లేకుండా ఉండేందుకు ఐపీఎల్ 17వ సీజనులో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిబిసి) అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెడుతోంది. అంపైర్‌లు వేగంగా, కచ్చితమైన నిర్ణయాలు తీసుకునేందుకు స్మార్ట్ రీప్లే సిస్టమ్ (ఎస్ఆర్ఎస్)ను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఎనిమిది హాక్ హై స్పీడ్ కెమెరాలు గ్రౌండ్ చుట్టూ ఉంటాయి. ఈ కెమెరాలను పెయిర్స్‌గా ఉంచుతారు. గ్రౌండ్ రెండు వైపులా, స్ట్రైట్ బౌండరీల వద్ద రెండు, స్క్వేర్ లెగ్ పొజిషన్ రెండు వైపులా ఉంటాయి. హాక్ ఐ అనేది ప్రధానంగా క్రికెట్, టెన్నిస్ వంటి స్పోర్ట్స్‌లో ఆబ్జెక్ట్స్‌ను ట్రాక్ చేయడానికి ఉపయోగించే కంప్యూటర్ సిస్టమ్. వాస్తవానికి క్రికెట్ కోసం ఈ సిస్టమ్‌ను డెవలప్ చేశారు. హాక్ ఐ, బాల్ మూవ్‌మెంట్స్‌ను క్యాప్చర్ చేయడానికి గ్రౌండ్ చుట్టూ ఉంచిన హై స్పీడ్ కెమెరాలను ఉపయోగిస్తుంది. క్రికెట్‌లో హాక్ ఐ ప్రధానంగా రెండు అవసరాలకు ఉపయోగిస్తారు. మొదటిది డెసిషన్ రివ్యూ సిస్టమ్ (డిఆర్ఎస్) ఉంటుంది. డిఆర్ఎస్‌లో హాక్ ఐ చాలా కీలకంగా వ్యవహరిస్తుంది. ఎల్‌బీడబ్ల్యూ రివ్యూ సమయంలో బాల్ వికెట్స్ తాకిందా, ప్యాడ్‌లు మిస్ అయిందా వంటివి అంచనా వేయడంలో సహాయపడుతుంది. అలానే బ్రాడ్‌కాస్ట్ అనాలసిస్ కోసం ఉపయోగిస్తారు. వ్యూవర్స్‌కి బాల్ స్వింగ్, స్పిన్ మూవ్‌మెంటన్స్‌ను చూపిస్తుంది. బ్రాడ్‌కాస్టర్‌లు తరచుగా డెలివరీలను అనలైజ్ చేయడానికి హాక్ ఐ గ్రాఫిక్స్ ఉపయోగిస్తారు. కాగా కొత్త సిస్టమ్‌లో టీవీ అంపైర్ ఇద్దరు హాక్ ఐ ఆపరేటర్లు ఒకే గతిలో కలిసి పని చేస్తారు. ఇద్దరు ఆపరేటర్లు, గ్రౌండ్‌లోని ఎనిమిది హాక్ ఐ హై స్పీడ్ కెమెరాల ద్వారా క్యాప్చర్ చేసిన ఇమేజ్‌లను టీవీ అంపైకి అందచేస్తారు. గతంలో హాక్ ఐ ఆపరేటర్లు, థర్డ్ అంపైర్ మధ్య మధ్యవర్తిగా వ్యవహరించిన టీవీ బ్రాడ్‌కాస్ట్ డైరెక్టర్ రోల్ కొత్త సిస్థమ్‌లో అవసరం లేదు. అలాగే అంపైర్‌కి మరిన్ని ఆప్షన్లు ఉంటాయి. టీవీ అంపైర్ ఇప్పుడు మునుపటి కంటే స్ప్లిట్ స్క్రీన్ ఇమేజ్‌లు సహా మరిన్నో విజువల్స్‌కు యాక్సెస్ పొందుతాడు. బౌండరీ రోప్‌పై ఉన్న ఫీల్డర్ మిడ్ ఎయిర్‌లో ఓవర్ హెడ్ క్యాచ్ అందుకోవడం వంటి విజువల్స్ గతంలో పొందడం కష్టంగా ఉండేది. అయితే క్యాచ్ సమయంలో ఫీల్డర్ పాదాలు, చేతుల స్ప్లిట్ స్క్రీన్ వ్యూస్, సింక్రనైజ్డ్ వీడియో ఫుటేజ్‌తో, బౌండరీ క్యాచ్‌లకు సంబంధించిన నిర్ణయాలు మరింత కచ్చితమైనవిగా, వేగంగా మారనున్నాయి. అదేవిధంగా ఓవర్ త్రో ద్వారా ఫోర్ వచ్చినప్పుడు త్రో సమయంలో బ్యాటర్‌లు క్రాస్ అవుతున్నారో లేదో స్ప్లిట్ స్క్రీన్ డిస్‌ప్లే చేస్తుంది. ఆ నిర్దిష్ట సమయంలో మూమెంట్‌లో క్యాప్చర్ చేసిన సింక్రనైజ్డ్ వీడియో, ఇమేజ్‌లతో హాక్ ఐ ఆపరేటర్లు టీవీ అంపైర్‌కు స్పష్టమైన చిత్రాలను అందించగలరు. గత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ల్లో ఇటువంటి అవకాశం ఉండేది కాదు. ?ఇండియన్ ప్రీమియర్ లీగ్-2023 వరకు, హాక్ ఐ కెమెరాలు బాల్ ట్రాకింగ్, అల్ట్రా ఎడ్జ్ కోసం మాత్రమే ఉపయోగించారు. ఇటీవల ఎంపిక చేసిన అంపైర్లకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు రెండు రోఉల వర్క్‌షాప్‌ను నిర్వహించింది. వారిలో దాదాపు 15 మంది భారత్, విదేశీ అంపైర్లు ఐపీఎల్-2024లో స్మార్ట్ రీప్లే సిస్టమ్‌తో పని చేస్తారు. ది హండ్రెడ్ కాంపిటేషన్‌లో ఇంగ్లండ్, వేల్స్ క్రికెట్ బోర్డ్ ఇదే విధమన రిఫరల్ సిస్టమ్‌ని టెస్ట్ చేసింది.

## కొత్త యాంథమ్‌ను విడుదల చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్

### ఐపిఎల్‌లో వివిధ జట్లతో నాలుగు సార్లు ఢీ

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆరంభానికి మరి కొద్ది గంటల ముందు మాజీ చాంపియన్స్ సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) కొత్త ఆంథెమ్‌ను విడుదల చేసింది. 'సన్ రైజర్ మేము బ్రో..పక్కా ఇంకో రేంజ్ బ్రో..' అంటూ సాగే ఈ పాట మాస్ బీట్‌తో ఆరెంజ్ ఆర్మీ అభిమానులను అలరిస్తోంది. సన్ రైజర్స్ హైదరాబాద్ బుధవారం దీన్ని విడుదల చేసింది. క్యాచీ లిరిక్స్‌తో పాటు, మాస్ బీట్స్ అభిమానులను ఉర్రూతలూగిస్తున్నాయి. ఈ వీడియోలో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు సారధి పాట్




కమిన్స్, ఎయిడెన్ మార్క్‌రమ్, భువనేశ్వర్ కుమార్, ట్రావిస్ హెచ్, వాషింగ్టన్ సుందర్, అభిషేక్ వర్మ, ఉమ్రాన్ మాలిక్, రాహుల్ త్రిపాఠిలతో పాటు, ఇతర క్రికెటర్లూ కనిపించారు. పాటల తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా హైదరాబాద్‌లోని చారిత్రాత్మక ప్రదేశాలైన చార్మినార్, మొజంజాహీ మార్కెట్, దుర్గం చెరువులను చూపించారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17లో భాగంగా ఈ నెల 23న సన్ రైజర్స్ హైదరాబాద్ టైటిల్ వేట మొదలుపెట్టనుంది. ఫస్ట్ షెడ్యూల్ ఈ నెల 22 నుండి ఏప్రియల్ 7వ తేదీ వరకూ జరగనుండగా, సన్ రైజర్స్ హైదరాబాద్ నాలుగు సార్లు వివిధ జట్లతో పోటీ పడనుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ తొలి మ్యాచ్ ఈ నెల 23న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఈడెన్ గార్డెన్ వేదికగా ఆడనుంది. ఆ తర్వాత ఈ నెల 27వ తేదీన సొంత గ్రౌండ్ ఉప్పల్‌లో ముంబై ఇండియన్స్‌తో రెండో మ్యాచ్ ఆడాల్సి ఉండగా, గుజరాత్ టైటాన్స్‌తో ఈ నెల 31వ తేదీన అహ్మదాబాద్‌లో మ్యాచ్ ఆడుతుంది. ఇక ఏప్రిల్ 5వ తేదీన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలోనే చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది.




# గ్రాండ్‌గా ఐపిఎల్ ఓపెనింగ్

### ఏర్పాట్లలో తలమునకలై ఉన్న ఐపిఎల్‌బి

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024కు (ఐపీఎల్) సంబంధించిన 17వ సీజను మరి కొన్ని గంటల వ్యవధిలో ప్రారంభం కానుండి. ఈ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ బోర్డు (ఐపీఎల్‌బి) సన్నాహాలు చేస్తోంది. ప్రతీ ఏడాది కంటే ఈ సీజన్‌ను మరింత ఘనంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయడంలో తలమునకలై ఉంది. అందు కోసం సీజన్ ప్రారంభం రోజు ఈ నెల 22వ తేదీన చెన్నై చిదంబరం స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ సిర్మనీ నిర్వహించనుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు అంటే మార్చి 22వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ఈ వెంట్ ప్రారంభం కానుంది. ఈ ఈవెంట్‌లో భారీ లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అలాగే ఈ ఐపీఎల్ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ సింగర్, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహమాన్, సింగర్ సోనూ నిగమ్ పాల్గొననున్నారు. ఇక వీరితో పాటు, బాలీవుడ్ స్టార్స్ అక్షయ్ కుమార్, టైగర్ జాకీ ష్రాఫ్ కూడా ఓపెనింగ్ ఈవెంట్‌లో పాల్గొని సందడి చేయనున్నారు. ప్రోగ్రామ్‌లో సింగర్ సోనూ నిగమ్ ముందుగా ఆట పాటలతో ప్రేక్షలను అలరించనున్నారు. తదుపరి సింగర్ రెహమాన్ గ్రూప్ స్టేజ్ పెర్ఫార్మెన్స్ ఉంటుంది. ఇక చివరి 30 నిముషాల్లో బాలీవుడ్ హీరోలు అక్షయ్, టైగర్ కలసి సూపర్ హిట్ పాటలకు డ్యాన్స్ వేయనున్నారు. చివర్లో రెహమాన్, సోనూ వీరితో కలిసి స్టేజీపై స్టెప్పులేయనున్నారు. కాగా అసలే హై వోల్టేజ్‌గా భావిస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మధ్య మ్యాచ్, మామూలుగానే చెన్నై సూపర్ కింగ్స్‌కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మ్యాచ్‌కు ఫ్యాన్స్ ఫీవర్ ఎక్కువ. అందులో సోనూ నిగమ్, రెహమాన్, అక్షయ్ కుమార్, టైగర్ ఫెర్ఫార్మెన్స్ అంటే సీజన్‌కు ఈవెంట్‌కు ప్రత్యేకం కానుట్టే అవుతుంది. ఈవెంట్ అనంతరం సిఎస్‌కెకు, ఆర్సీబీకి మధ్య మ్యాచ్‌తో ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుంది. అయితే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ బోర్డు తొలుత 21 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను మాత్రమే విడుదల చేసింది. రెండో విడత షెడ్యూల్ త్వరలోనే విడుదల చేయనుంది.

### ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై

## శ్రీలంక క్రికెటర్ హసరంగపై వేటు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** టెస్టు క్రికెట్ మ్యాచ్‌లకు రిటైర్మెంట్ ప్రకటించి మళ్లీ దాన్ని వెనక్కి తీసుకున్న శ్రీలంక లెగ్ స్పిన్నర్, స్టార్ ఆల్ రౌండర్ వానిందు హసరంగపై వేటు పడింది. బంగ్లాదేశ్‌తో రాబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో పాల్గొనకుండా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సస్పెండ్ చేసింది. ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గాను ఐసీసీ సీరియస్‌గా తీసుకుంది. రెండు రోజుల క్రితం బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో వన్డేలో అంపైర్ నిర్ణయంపై హసరంగ అసహనం వ్యక్తం చేశారు. అలాగే అంపైర్ చేతిలో ఉన్న తన క్యాప్‌ను బలంగా లాక్కొని వెళ్లిపోయాడు. దీనిపై జరిపిన విచారణలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నియమ, నిబంధనలను ఉల్లంఘించినట్లు ఐసీసీ నిర్ధారణ చేసిన తదుపరి అతన్ని రెండు మ్యాచ్‌ల్లో ఆడకుండా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. ఫలితంగా సుదీర్ఘ



ఫార్మాట్‌లో ఆతిథ్య బ్యాటర్‌లను ఇబ్బంది పెట్టడానికి అనుభవజ్ఞుడైన హసరంగ పై వేటు పడటం శ్రీలంక జట్టుకు ఇబ్బందిగా మారింది. కాగా ఇటీవల టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన వనిందు హసరంగ తమ జట్టు సూచన మేరకు ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. అనంతరం బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో పాల్గొన్నాడు. అయితే ఈ మ్యాచ్‌లో అంపైర్ వివాదం చోటు చేసుకోవడంతో వేటుకు గురికావాల్సి వచ్చింది.

# బులియన్ మార్కెట్ ర్యాలీ

**న్యూఢిల్లీ, మార్చి 20:** దాదాపు రెండువారాల్లో 10 గ్రాముల పసిడి ధరలు రూ.2వేల వరకు పెరిగాయి. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రేటు 70వేల మార్క్ దిశగా పరిగెడుతోంది. బుధవారం బులియన్ మార్కెట్ తాజా ధరల ప్రకారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.65,795 వద్ద ఆల్ టైమ్ గరిష్టం వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. బంగారం కొత్త శిఖరాలను తాకడం ఇది నాలుగోసారి కావడం విశేషం. బుధవారం ఢిల్లీ, ముంబై, లక్నో, జైపూర్, కోల్‌కతా సహా అన్ని నగరాల్లో బంగారం సరికొత్త ఆల్-టైమ్ గరిష్టమైన రూ.66వేల మార్కుకు సమీపించింది. ఇదే క్రమంలో వెండి ధరలు కూడా కొండెక్కి కూర్చున్నాయి. కేజీ ధర దాదాపుగా రూ.80 వేల మార్కును అధిగమించడం కొనుగోలుదారులకు నిరాశకు గురిచేస్తోంది. బంగారం ధర పెరుగుదల వెనుక మూడు ప్రధాన కారణాలు ఉన్నా



యని కేడియా కమోడిటీస్ పేర్కొన్నారు. ఆయన అంచనాల ప్రకారం, ప్రపంచాన్ని కలవరపెడుతున్న ఆర్థిక మాంద్యం గోల్డ్ రేట్ల పెరుగుదలకు అతిపెద్ద కారణంగా ఉంది. దీనికి తోడు పెళ్లిళ్ల సీజన్, షాపింగ్ సమయంలోనూ ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు తమ పసిడి నిల్వలను పెంచుకోవడం డిమాండ్ పెరుగుదలకు తద్వారా రేట్ల పెంపుకు కారణంగా నిలిచినట్లు కేడియా అభిప్రాయ పడ్డారు. ఇండియా బులియన్ అండ్ జ్యుయెల్లర్స్ అసోసియేషన్ ప్రకారం, బుధవారం కొత్త ఆల్‌టైమ్ గరిష్టస్థాయికి చేరుకుంది. ఈ నెలలో బంగారం కొత్త శిఖరాన్ని తాకడం ఇది నాలుగో సారి. దీనికి ముందు మార్చి 11న కొత్త ఆల్‌టైమ్ గరిష్టస్థాయిని నమోదు చేసింది. అయితే అందరిచూపులు ప్రస్తుతం ఫెడ్‌వడ్డీరేట్ల ప్రకటనవైపు ఉన్నందున రేట్లు తగ్గే అవకాశాలు కూడా ఉన్నట్లు నిపుణులు అభిప్రాయం.

## వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 20:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల నుంచి బుధవారం కోలుకున్నాయి. రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ స్వల్ప లాభాల్లోనే ముగిసాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో ఏకంగా 700 పాయింట్ల మేర పెరిగింది. మరోవైపు వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ నిర్ణయం వెలువడనున్న క్రమంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఫెడ్ నిర్ణయాలు గురువారం మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఉదయం 72,036.86 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 71,674.42-72,402.67 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి 89.64 పాయింట్లు లాభపడి 72,101.69 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 21.65 పాయింట్లు పెరిగి 21,839.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.17గా ఉంది. మారుతి సుజుకి, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.




టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్‌ధర 86.79 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,156 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

## తప్పుడు ధ్రువీకరణలున్న 21 లక్షల సిమ్‌కార్డులు రద్దు!

**ముంబై, మార్చి 20:** దేశ మార్చి వ్యాప్తంగా తప్పుడు లో ప్రూఫ్‌ల ఆధారంగా సుమారు 21 లక్షల సిమ్ కార్డులు జారీ అయినట్లు తమ విశ్లేషణలో తేలిందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ తెలిపింది. ఈ మేరకు ఎయిర్‌టెల్, ఎంటిఎన్ఎల్, బిఎస్ఎన్ఎల్, జియో, వొడాఫోన్ సంస్థలకు అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది. కొన్ని అను మానాస్పద నంబర్ల జాబితాను విడుదల చేసి వాటి పత్రాలను తక్షణమే రీవెరిఫికేషన్ చేయాలని ఆదేశించినట్లు చెబుతోంది. ఒకవేళ అవి బోగస్ ప్రూఫ్‌లని తేలితే సిమ్‌లను రద్దు చేయాలని పేర్కొంది. సంచార్ సాతీ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా 114 కోట్ల మొబైల్ కనెక్షన్లను డివోటికి చెందిన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డిజిటల్ ఇంటెలిజెన్స్ విభాగం విశ్లేషించింది. వీటిల్లో 21 లక్షల సిమ్‌కార్డులను యాక్టివేట్ చేసుకోవడానికి తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సమర్పించినట్లు గుర్తించింది. వీటిలో చాలా సిమ్ కార్డులను సైబర్‌నేరాలకు వాడుతున్నట్లు అనుమానిస్తోంది. ఇవి నిరూపితమైతే ఆ సిమ్‌కార్డును రద్దు చేయడంతో పాటు దానిని వినియోగించిన ఫోన్‌ను కూడా పనిచేయకుండా చేస్తామని ఏఐ అండ్ డిఐయూ డైరెక్టర్ జనరల్ ముఖేశ్ మంగళ్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా 1.92 కోట్ల మంది తొమ్మిది సిమ్ కార్డుల పరిమితికి మించి కనెక్షన్లు తీసుకొన్నారు. వీరిలో చాలా మంది సర్వీసు ప్రొవైడర్లకు ఇచ్చిన డేటాలో చాలా తప్పులున్నాయి. ప్రజలకు తెలియకుండా వారిపేరిట తీసుకొనే సిమ్‌కార్డులను గుర్తించి వాటిని రద్దు చేయించడానికి సంచార్ సాతీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.



ఈ నంబర్లపై దర్యాప్తు సహా ఇతర చర్యలకు డివోటి ఇప్పటికే సర్వీసు ప్రొవైడర్లకు డెడ్‌లైన్ విధించింది. వీటిని పూర్తిచేసే క్రమంలో భారీ సంఖ్యలో సిమ్‌కార్డులు డిస్‌కనెక్ట్ అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఈ మొత్తం ఆపరేషన్‌లో ఏఐ అండ్ డిఐయూ సంస్థ ఇతర చట్ట సంస్థలతో కలిసి పనిచేస్తోంది. ఇప్పటివరకు 1.8 లక్షల మొబైల్ హ్యాండ్‌సెట్లను పనిచేయకుండా చేశామని అధికారులు చెబుతున్నారు. మరోవైపు తమిళనాడు డిజిపి శంకర్ జివాల్ మాట్లాడుతూ 90శాతం సైబర్ నేరాలకు తప్పుడు సిమ్ కార్డులనే వాడుతున్నట్లు పేర్కొన్నారు.

## భారతీ హెక్సాకామ్ ఐపిఒ

**ముంబై, మార్చి 20:** భారతీ హెక్సాకామ్ కంపెనీ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ యూనిట్. ఐపిఒ ద్వారా నిధులను సేకరించేందుకు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి నుంచి తాజాగా అనుమతి పొందడంతో పెట్టుబడిదారుల్లో కోలాహలం నెలకొంది. ఐపిఒలో కొత్త ఈక్విటీ షేర్ల ఇష్యూ ఉండదు. ఇది పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో కొనసాగనుంది. ఐపిఒలో ఆఫర్ ఫర్ సేల్ కింద 10 కోట్ల షేర్లను టెలికం కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ విక్రయించనుంది.

భారతీ హెక్సాకామ్ జనవరిలో సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకి ఐపిఒ కోసం పత్రాలను దాఖలు చేసింది. భారతీ హెక్సాకామ్ రాజస్థాన్, నార్త్ ఈస్ట్‌లోని వినియోగదారులకు ఎయిర్‌టెల్ బ్రాండ్ కింద వినియోగదారు మొబైల్ సేవలు, ఫిక్స్‌డ్ లైన్ టెలిఫోన్ అండ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందిస్తుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.549.2 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఇది గత యేడాదితో పోలిస్తే 67.2 శాతం తక్కువ. ఐపిఒకి ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్, యాక్సిస్ కేపిటల్, బిఒబి కేపిటల్ మార్కెట్స్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ బుక్-రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.




## అనిల్ అంబానీ రుణాల రీపేమెంట్ ..షేర్ల ర్యాలీ

**ముంబై, మార్చి 20:** అప్పుల ఊబిలో కూరుకుపోయి దివాలా తీసిన అనిల్ అంబానీకి ప్రస్తుతం మంచి రోజులు వస్తున్నాయి. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ కంపెనీ షేర్లు తిరిగి పుంజుకున్నాయి. బుధవారం కంపెనీషేర్లు 5శాతం పెరిగి రూ.23.83 స్థాయికి చేరు కున్నాయి. గడచిన 5 రోజుల్లో కంపెనీ షేర్లు ఏకంగా 20శాతానికిపైగా పెరుగుదలను నమోదు చేశాయి. దీనికి కారణం రిలయన్స్ పవర్ గత వారం ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, డిబిఎస్ బ్యాంక్‌లకు చెల్లించాల్సిన రుణాన్ని సెటిల్ చేశారు. ఇక కంపెనీ పుస్తకాల ప్రకారం ఇక చెల్లించాల్సింది కేవలం ఐడిబిఐ బ్యాంకు నుంచి తీసుకున్న వర్కింగ్ కేపిటల్ లోన్ మాత్రమేనని, ఈ యేడాది చివరి నాటికి కంపెనీ పూర్తిగా రుణ విముక్తిని పొందాలను కుంటున్నట్లు తెలుస్తోంది. పవర్ షేర్లు గత 4 యేళ్లలో విపరీతమైన పెరుగుదలను చూశాయి. ఈ కాలంలో కంపెనీ షేర్లు దాదాపు 2000శాతం మేర పెరిగాయి. రిలయన్స్ పవర్ షేర్లు మార్చి 27, 2020న కేవలం 1.13 రేటు వద్ద ట్రేడయ్యాయి. అనిల్ అంబానీకి చెందిన కంపెనీ షేర్లు బుధవారం రూ.23.83కి చేరుకున్నాయి. గత యేడాది కాలంలో రిలయన్స్ పవర్ షేర్లు దాదాపు 130శాతం పెరిగాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్లు యేడాది గరిష్ట స్థాయి ధర రూ.33.10 వద్ద ఉండగా, యేడాది కనిష్ట స్థాయి ధర రూ.9.05గా ఉంది. రిలయన్స్ పవర్ మాతృసంస్థ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా జెసి పవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన రూ.2,100 కోట్ల బకాయిలను చెల్లించేందుకు సిద్ధమవుతోంది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లు కూడా బుధవారం 2శాతం పెరిగి రూ.248.10కి చేరాయి. గత 4 యేళ్ల కాలంలో రిలయన్స్ ఇన్‌ఫ్రా షేర్లు దాదాపు 2,550శాతం పెరిగాయి. మార్చి 27, 2020న కంపెనీ షేర్లు రూ.9.20 వద్ద ఉండగా, బుధ




వారం ఇంట్రాడేలో ఒక్కో షేరు ధర రూ.248.10కి చేరుకుంది. రిలయన్స్ ఇన్‌ఫ్రా షేర్లు యేడాది గరిష్టస్థాయి 264 రూపాయల వద్ద ఉంది.

## జెఎస్‌డబ్ల్యూ-ఎంజి మోటార్స్ జాయింట్ వెంచర్ షురూ

**ముంబై, మార్చి 20:** జెఎస్‌డబ్ల్యూ గ్రూప్-ఎంజి మోటార్స్ మధ్య ఏర్పడినటువంటి జాయింట్ వెంచర్ 2030 నాటికి భారతదేశంలో 10 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుందని జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ బుధవారం తెలిపారు. ఈ వెంచర్ ప్రీమియం ప్యాసింజర్ వాహన విభాగంలోకి




ప్రవేశించాలని చూస్తుందని కంపెనీలు సంయుక్త ప్రకటనలో తెలిపాయి. ప్రస్తుతం ఎంజి మోటార్స్ రెండు ఎలక్ట్రిక్ కార్లను విక్రయిస్తుంది. అవి కామెంట్ ఈవీ, మరో ఎస్‌యువి మోడల్ జెడ్ఎస్ ఈవీ. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ వారసుడు పార్త్ జిందాల్ మాట్లాడుతూ దశాబ్దం చివరి నాటికి కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్లో 33శాతం దృష్టి పెట్టిందని చెప్పారు. భారత్ చమురు దిగుమతి చేసుకునే దేశం, దీంతో అధిక కరెంట్ ఖాతాలోటు ఉంది. దేశం నిజమైన ఆత్మనిర్భర్‌గా మారడానికి ఎలక్ట్రిక్‌వాహనాలకు మారడం ఉత్తమమైన మార్గం అని అన్నారు. రాబోయే 10సంవత్సరాలలో ప్రభుత్వ మద్దతుతో భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం భారీగా వృద్ధి చెందుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త ఎలక్ట్రిక్ వాహనాల పాలసీకి ఆమోదం తెలపడంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి దిగ్గజ ఎలక్ట్రిక్ వాహనాలు తమ పెట్టుబడులను భారత్‌లో పెట్టడానికి ముందుకు వస్తాయని పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.